


మనసులో
# మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 212: మంగళవారం 31 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



ఏఐ వీడియోలతో
## జాగ్రత్త

- అస్సాం బీజేపీ కార్యకర్తలకు ప్రధాని మోదీ హెచ్చరిక!
- 'మేరా బూత్ సబ్‌సే మజబూత్' కార్యక్రమంలో నమో యాప్ ద్వారా దిశానిర్దేశం
- - ఏప్రిల్ 9న అస్సాం అసెంబ్లీ ఎన్నికలు.. మే 4న ఫలితాలు

వివరాలు 4వ పేజీలో

## కువైట్ ప్లాంట్‌పై ఇరాన్ డ్రోన్ దాడి

- భారతీయ కార్మికుడు మృతి!.. మరికొంతమందికి గాయాలు
- విద్యుత్, నీటి శుద్ధి కర్మాగారమే లక్ష్యంగా విరుచుకుపడ్డ డ్రోన్లు
- పశ్చిమాసియా యుద్ధ జ్వాలల్లో నలుగుతున్న గల్ఫ్ దేశాలు
- భారతీయుల భద్రతపై పెరుగుతున్న ఆందోళన

4



### ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం: ట్రంప్



రెండు విడతల్లో
## జనగణన

ఏపీ, తెలంగాణ షెడ్యూల్ విడుదల

మే 1 నుంచి ఏపీలో.. మే 11 నుంచి తెలంగాణలో ఇళ్ల సర్వే

- తొలిసారిగా 'సెల్ఫ్ ఎన్యుమరేషన్'కు అవకాశం..
- 16 భాషల్లో మొబైల్ యాప్ ద్వారా సేకరణ
- సెన్సస్ రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ

2

# ప్రతీ పేదోడికి ఇల్లే లక్ష్యం

2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపుకుంటున్నాం.. ఇది ఒక చరిత్ర



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సొంతింటి కల సాకారం చేస్తూ సోమవారం నాయుడుపేటలో భారీ గృహ ప్రవేశాల ఉత్సవాన్ని నిర్వహించారు. సూళ్లూరుపేట నియోజక వర్గం వేదికగా మొత్తం 2,50,893 ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసి, వారితో సామూహికంగా గృహ ప్రవేశాలు చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంతటి భారీ స్థాయిలో ఇళ్ల పంపిణీ చేపట్టడం ఇది రెండోసారి. గతేడాది నవంబర్‌లో మొదటి విడత కింద 3 లక్షలకు పైగా ఇళ్లను అందించగా, తాజాగా నేడు మరో 2.50 లక్షల కుటుంబాలకు గూడు కల్పించి రికార్డు సృష్టించారు.

- రెండో విడతలో 1,00,875 టిడ్కో గృహాలు
- 1.50 లక్షల సాధారణ ఇళ్ల అందజేత
- ఈ ఏడాది చివరికల్లా 10 లక్షల ఇళ్లే లక్ష్యం..
- లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ. 82 కోట్ల వాపసు
- మత్స్యకారులకు అన్యాయం జరిగితే సహించను!
- నాయుడుపేట గడ్డపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గర్జన
- పొరుగు రాష్ట్రాల జాలర్ల వేటపై ఉక్కుపాదం.. నెల్లూరు తీరానికి గస్తీ బోట్లు మంజూరు



**తిరుపతి, మార్చి 30 (మనసులో మాట):** 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో ఇళ్లు లేని పేదవాడు ఉండకూడదనేదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నాయుడుపేట వేదికగా చంద్రబాబు ఒకేసారి 2.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గేటెడ్ కమ్యూనిటీ తరహాలో పార్కులు, అంతర్గత రోడ్లు, పాఠశాలలు, అంగన్‌వాడీల వంటి మౌలిక సదుపాయాలతో ఈ గృహ సముదాయాలను నిర్మించారు. కేవలం ఇళ్లు ఇవ్వడమే కాకుండా సౌర విద్యుత్, ఉచిత గ్యాస్ వంటి ఆధునిక వసతులతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా చర్యలు తీసుకున్నట్లు చంద్రబాబు తెలిపారు. 2,50,893 పేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేసి వారితో గృహ ప్రవేశం చేయించారు.

మిగతా 2 లో



నవనీత కృష్ణాలంకారంలో
## రాములవారు

- స్వామిని దర్శించుకుని పులకించిన భక్తులు
- ఒంటిమిట్ట కల్యాణానికి తిరుమల శ్రీవారి లడ్డూ

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం నవనీత కృష్ణాలంకారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది.

2

లొంగిపోయిన మవోయిస్ట్
## నారాయణరావు

- వారికి పరిహారం అందిస్తామన్న డీజీపీ
- ఏపీ నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని ప్రకటన
- మావోయిస్ట్ ఉద్యమం కనుమరుగైందన్న నారాయణ

2





ప్రైవేట్ బస్సుల తనిఖీలు
## ముమ్మరం

- 976 ప్రైవేట్ బస్సుల తనిఖీ
- నిబంధనలు ఉల్లంఘించిన 193 బస్సులపై కేసులు
- ప్రయాణికుల భద్రత కోసమే అన్న మంత్రి రాంప్రసాద్

2

## చివరి ధాన్యం గింజా కొంటాం

8గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు

మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం

కోవూరు మండలంలో కొనుగోలు కేంద్రం

3



మనసులో మాట — KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# రెండు విడతల్లో జనగణన

## ఏపీ, తెలంగాణ షెడ్యూల్ విడుదల

## మే 1 నుంచి ఏపీలో.. మే 11 నుంచి తెలంగాణలో ఇళ్ల సర్వే

**ఢిల్లీ, మార్చి 30:** దేశవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జనగణన ప్రక్రియకు రంగం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రెండు విడతల్లో ఈ జనగణన జరుగుతుందని సెన్సస్ రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ సోమవారం ఢిల్లీలో వెల్లడించారు. ఈసారి మొత్తం రూ. 11,718 కోట్ల భారీ వ్యయంతో, అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ 16 భాషల్లో మొబైల్ యాప్ ద్వారా వివరాలను సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఇళ్ల సర్వే జరుగుతుందని, దీనికి ముందుగా ఏప్రిల్ 16 నుంచి 30 వరకు ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే 'సెల్ఫ్ ఎన్యుమరేషన్'కు అవకాశం కల్పించినట్లు వివరించారు. అలాగే తెలంగాణలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో ఇళ్ల సర్వే నిర్వహిస్తారని, ఇక్కడ ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు స్వయంగా వివరాలు నమోదు చేసుకోవచ్చని షెడ్యూల్ ఖరారు చేశారు. తొలి విడతలో భాగంగా గృహాల లెక్కింపు చేపడతారని, ఇందులో ఇంటి పరిస్థితి, వసతులు, ఆస్తులు మరియు ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు సంబంధించిన వివరాలతో కూడిన మొత్తం 34 ప్రశ్నలకు ప్రజలు సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రెండో దశలో కులగణనతో పాటు వలసలు, సంతానోత్పత్తి వంటి సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సమాచారాన్ని సేకరిస్తామని రిజిస్ట్రార్ జనరల్ వివరించారు. ప్రజలు అందించే సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు తమ సొంత మొబైల్స్ ద్వారానే డేటాను సేకరిస్తారని, ప్రజలు నేరుగా https://se.census.gov.in వెబ్ పోర్టల్ ద్వారా కూడా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య దేశవ్యాప్తంగా వివిధ దశల్లో ఈ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి కానుంది.

# ప్రైవేట్ బస్సుల తనిఖీలు ముమ్మరం

## 976 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల తనిఖీ

## నిబంధనలు ఉల్లంఘించిన 193 బస్సులపై కేసులు

## ప్రయాణికుల భద్రత కోసమే అన్న మంత్రి రాంప్రసాద్





**అమరావతి, మార్చి 30:** ఏపీలో రోడ్డు ప్రమాదాల నివారణె ధ్యేయంగా రవాణ శాఖ తనిఖీలను ముమ్మరం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా.. ఓవర్ లోడ్‌తో నడుపుతున్న ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాలు, సరిహద్దు చెక్ పోస్టుల వద్ద రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 976 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న, నిబంధనలు ఉల్లంఘించిన 193 బస్సులపై కేసులు నమోదు చేసి, భారీగా జరిమానాలు విధించినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రధాన పాయింట్లలో ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కొంతమంది బస్సు యజమానులు ఇష్టానుసారంగా వాణిజ్య సరుకులను తరలిస్తూ.. అధిక లోడ్‌తో బస్సులను నడుపుతున్నారని చెప్పారు. భద్రతా నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ విధిగా నిబంధనలను పాటించాలని చెప్పారు. ప్రయాణికుల క్షేమమే తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని మంత్రి పేర్కొన్నారు.

# కరువు మండల విద్యార్థులకు డ్రై రేషన్



**అమరావతి, మార్చి 30:** కరువు మండలాల్లోని విద్యార్థుల ఆకలిని తీర్చేందుకు వేసవిలో డ్రై రేషన్ పంపిణీకి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం గతేడాది గుర్తించిన 51 కరువు మండలాల్లో విద్యార్థులకు వేసవిలో డ్రై రేషన్ ఇవ్వాలని మధ్యాహ్న భోజన విభాగం ఉత్తర్వులు జారీచేసింది. ఒక్కో విద్యార్థికి... ప్రాథమిక పాఠశాలల్లో 4 కిలోల బియ్యం, ఉన్నత పాఠశాలల్లో 6కిలోల బియ్యం, 35 గుడ్లు, 21 చిక్కీలు అందజేస్తారు. రెండు నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు ఇది వర్తిస్తుంది.

# ప్రతీ పేదోడికి ఇల్లే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇంత భారీ మట్నత్తంలో గృహ ప్రవేశాలు చేయించడం ఇది రెండోసారి. మట్నదటి విడత కింద 12 నవంబర్ 2025న 3,00,192 ఇళ్లను పంపిణీ చేసింది. తాజాగా నేడు 1,00,875 టిడ్కో ఇళ్లతోపాటు మరో 1,50,018 ఇళ్లను మట్నత్తం 2,50,893 గృహాలను పేదలకు సీఎం చంద్రబాబు సర్కార్ అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 'మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నాం. ఇవాళ 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపుకుంటున్నాం. ఇది ఒక చరిత్ర. మీ అందరిలో ఆనందం చూస్తుంటే, నా జన్మ ధన్యమైందని అనిపిస్తోంది. భవిష్యత్తులో మీకన్నీ శుభాలే జరగాలని, అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. ఒకప్పుడు గుడిసెల్లో ఉండేవారం. ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇవ్వాలని, పక్కా ఇళ్ల నిర్మాణాలకి యుగపురుషుడు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనేది టీడీపీ సిద్ధాంతం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. వ్యవస్థలని అస్తవ్యస్తం చేశారు. అన్నింటినీ సరిచేస్తున్నాం. ధనికవర్గాలు ఉండే మాదిరిగా టిడ్కో ఇళ్లని నిర్మించిన ఘనత టీడీపీదే. మంచి ఇళ్లు కడితే పాడు చేశారు. పేదల పొట్ట కొట్టారు. ఈ ఏడాది చివరికి పది లక్షల ఇళ్లు ప్రజలకి అందివ్వడమే లక్ష్యం. గత ప్రభుత్వం ప్రజావేదిక విధ్వంసంతో మొదలెట్టి రాష్ట్రం మొత్తాన్ని విధ్వంసం చేసింది. ఎక్కడ చూసినా అవినీతి, అధికార దుర్వినియోగం. రూ.174కోట్లు లబ్ధిదారులు





కడితే వాటినీ మాయం చేశారు. 82 వేల కుటుంబాలకి ఆ డబ్బును అకౌంట్లలో వేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులని దారి మళ్లించారు. నివాస యోగ్యంకాని స్థలాల్లో ఇళ్లు కట్టించారు. వైజాగ్‌లో ప్యాలెస్ నిర్మించుకున్నారు కానీ పేదలకి ఇళ్లు ఇవ్వడానికి మనసు రాలేదు. అంత పనికిమాలిన ప్రభుత్వాన్ని నేను నా జీవితంలో చూడలేదు. పేదలు ఉండాల్సింది మురికివాడల్లో కాదు. ఇలాంటి టిడ్కో ఇళ్లలో ఉండాలి. మీలో ఆశలు చిగురించాలి. ఇంటి జాగాలేని వారికి జాగా ఇస్తాం. బ్రహ్మాండంగా ఇళ్లు కట్టించి, పేదలకి ఒక ఆస్తి కల్పిస్తాం. ప్రతి ఇంటికీ సీఎన్జీ కనెక్షన్ ఉండాలి. దానికి కూడా రాయితీ ఇస్తాం. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి. ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వాలని పథకం మొదలెడితే దాన్నీ పాడు చేశారు. ప్రతి ఒక్క కుటుంబానికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. ప్రతి ఇంట్లో ఎక్కడికక్కడ విద్యుత్ తయారు చేసుకునే అవకాశం కల్పించాం. ఎస్సీలు, ఎస్టీలకి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకి రూ.20 వేలు రాయితీ ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ఈ ఏడాది 5 లక్షల మంది మహిళలని పారిశ్రామికవేత్తలని చేస్తాం. రాబోయే ఎన్నికల్లో మహిళలకి సీట్లు పెరగబోతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరాన్ని నాశనం చేశారు. గోదావరి పుష్కరాలకంటే ముందుగానే పోలవరాన్ని పూర్తి చేస్తాం. అమరావతిని హైదరాబాద్, చెన్నై కంటే గొప్పగా తయారు చేసే బాధ్యత మేము తీసుకుంటాం. యువతకు ఇదే ఆహ్వానం. టీడీపీలోకి వస్తే అవకాశాలు కల్పిస్తాం. వైసీపీలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రజలకు కోపం రావడం వల్లే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారు. ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు చేస్తాం. బాగా పనిచేయని అధికారులను ప్రజల ముందే నిలదీస్తాం. ప్రజలు మెచ్చేలా నాయకులు, అధికారులు పనిచేయాలి. ఎమ్మెల్యేల పనితీరు బాగాలేకపోతే ఊరుకునేది లేదు. టెక్నాలజీ ఉపయోగించి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం. పెన్షన్ల పంపిణీని రియల్‌టైమ్ మానిటర్ చేస్తున్నాం. బాగా పనిచేస్తున్న అధికారులను అభినందిస్తాం. పనిచేయని అధికారులతో పని చేయించడం మా బాధ్యత' అని అన్నారు.

### మత్స్యకారులకు అండగా మనం ఉన్నాం!

తీర ప్రాంత మత్స్యకారుల ప్రయోజనాలపై స్పందిస్తూ.. "మన మత్స్య సంపద మన మత్స్యకారులకే ఉపయోగపడాలి. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చి మన జలాల్లో వేటాడుతుంటే చూస్తూ ఊరుకోం. నెల్లూరు తీరానికి తక్షణమే రెండు గస్తీ బోట్లను మంజూరు చేస్తున్నా. అవసరమైతే మరో నాలుగు పంపిస్తా. మన జాలర్లకు అన్యాయం జరిగితే సహించేది లేదు. గత ప్రభుత్వం 12 బోట్లను నాశనం చేసి నిఘాను గాలికి వదిలేసింది. ఇకపై ఆ పరిస్థితి ఉండదు." అని స్పష్టం చేశారు.

### అభివృద్ధి - సంక్షేమమే మన లక్ష్యం!

"అమరావతిని హైదరాబాద్, చెన్నై కంటే గొప్పగా తయారు చేస్తాం. ఈ ఏడాది 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలను చేస్తాం. పని చేయని అధికారులను, ఎమ్మెల్యేలను వదిలిపెట్టను. ఏప్రిల్ నుంచి నేనే ఆకస్మిక తనిఖీలకు వస్తా. ప్రజలు మెచ్చేలా పనిచేస్తేనే గౌరవం. టెక్నాలజీని ఉపయోగించి ప్రతి పథకాన్ని మీ ఇంటికే చేరుస్తాం. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం." అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ భారీ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు లక్షలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

# నవనీత కృష్ణాలంకారంలో రాములవారు

- స్వామిని దర్శించుకుని పులకించిన భక్తులు
- ఒంటిమిట్ట కల్యాణానికి తిరుమల శ్రీవారి లడ్డూ





**ఒంటిమిట్ట, మార్చి 30:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం నవనీత కృష్ణాలంకారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.పురాణాల ప్రకారం.. కృష్ణుడు వెన్నదొంగ. రేపల్లెలో బాలకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే గాక అందరి ఇళ్లలోకి వెళ్లి వెన్న ఆరగించేవారు. ఈ చిన్నికృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఏప్రిల్ 1వ తేదీన ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒంటిమిట్టలో జరిగే శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు 85 వేల తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేశారు. తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ 1లో శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యాకింగ్‌ను టీటీడీ ఒక బృహత్కార్యక్రమంగా నిర్వహించింది. ఈ లడ్డూల ప్యాకింగ్ కార్యక్రమంలో సుమారు 300 మంది శ్రీవారి సేవకులు అపార భక్తి, శ్రద్ధలతో పాల్గొన్నారు. తిరుమల ఎస్టేట్స్ అధికారి,డిప్యూటీ ఈవో వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో లడ్డూ ప్యాకింగ్ నిరంతరాయంగా సాగింది. లడ్డూల ప్యాకింగ్, లోడింగ్, రవాణా వంటి అన్ని కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు.

# లొంగిపోయిన మావోయిస్ట్ నారాయణరావు

## వారికి పరిహారం అందిస్తామన్న డిజిపి

## ఏపీ నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని ప్రకటన

## మావోయిస్ట్ ఉద్యమం కనుమరుగైందన్న నారాయణ

**అమరావతి, మార్చి 30:** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెన్నూరు నారాయణ రావు అలియాస్ సోమన్న ఏపీ డీజీపీ ముందు లొంగిపోయారు. దాదాపు 36 సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన నారాయణ సహా మొత్తం 9 మంది సభ్యులు పోలీసుల ఎదుట లొంగి పోయారు. లొంగిపోయిన వారిలో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ, డివిజనల్, ఏరియా కమిటీలకు చెందిన మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టుల లొంగుబాటుపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు కార్యకలాపాలు ముగింపు దశకు చేరుకున్నాయని, ఏపీ ఇప్పుడు నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని డిజిపి అన్నారు. అందరి కృషితో ఇది సాధ్యమైంది. కాల్పులు కూడా జరిగాయి, లొంగుబాట్లు కూడా జరిగాయి. మా పిలుపునకు స్పందించి 9 మంది లొంగిపోయారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాల సదుపాయాలు అందిస్తామని వెల్లడించారు. చెన్నూరు నారాయణకు ప్రభుత్వం నుంచి రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందుతుంది. మిగతా వారికి 24.20 లక్షలు అందిస్తున్నాం' అని చెప్పారు. మావోయిస్టు అగ్రనేత గణపతి కార్యకలాపాలు కూడా రాష్ట్రంలో లేవని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతి, భద్రతలు మరింత బలపడుతున్నాయని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మావోయిస్టు నారాయణ మాట్లాడుతూ.. గతంలో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారాయని చెప్పారు. దేశంలో మావోయిస్టు ఉద్యమం ఇప్పుడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. సాయుధ పోరాటాన్ని వదిలి.. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని తాను లొంగిపోయినట్లు నారాయణ చెప్పుకొచ్చారు. 1990లో ఉద్దానంలో ప్రజా ఉద్యమానికి ఆకర్షితులు అయ్యాను. అప్పుడే మావోయిస్టు పార్టీలో చేరాను. పార్టీ తీర్మానాలకు అనుకూలంగా పనిచేశాను. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖలో పనిచేశాను. నేను మావోయిస్టు ఉద్యమాల్లో చేరినపుడు పరిస్థితులు, ఇప్పుడు చాలా మారాయి. మేం పనిచేసిన ఆదివాసీ అటవీ ప్రాంతంలో అనేక మార్పులు వచ్చాయి. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందిస్తోంది. ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా పార్టీ అప్డేట్ కాకపోవటమే ఈ వైఫల్యానికి కారణం. వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా పార్టీ నిర్ణయాలు తీసుకోవటంతో ఈ పరిస్థితి వచ్చింది. మావోయిస్టు పార్టీ పరిస్థితులకు అనుగుణంగా అప్డేట్ అవలేదు, అందుకే ఏవోబీ సహా దేశ వ్యాప్తంగా పార్టీ కనుమరుగు అయింది' అని నారాయణ వివరించారు. 'సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పార్టీ సిద్ధాంతాలు మారలేదు. అందువల్లే పార్టీ ఇలా



అయింది. పార్టీ హత్య చేసిన ఘటనల్లో నేను కూడా భాగస్వామి అయ్యాను. అయితే పార్టీ నిర్ణయాల్లో భాగంగా మాత్రమే అవి జరిగాయి. నాకు ఎవరితో వ్యక్తిగత విభేదాలు, శత్రువుత్వం లేదు. జరిగిన ఘటనకు నేను పశ్చాత్తాపపడుతున్నా' అని మావోయిస్టు నారాయణ చెప్పారు. నారాయణరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం. ఆయన దాదాపు 35 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. 1990లో పీపుల్స్ వార్‌లో చేరి అంచెలంచెలుగా ఎదిగారు. మిలిటరీ ఆపరేషన్స్‌లో దిట్ట అనే పేరు నారాయణకు ఉంది. ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీలో కీలకంగా వ్యవహరిస్తూ.. పార్టీ ఎదుగుదలకు కృషి చేశారు. ఏపీ, ఒడిశాల్లో అనేక కేసులు ఆయనపై ఉన్నాయి.



# నరసరావుపేట కుటుంబ ఆత్మహత్యాయత్నం కేసు

### చికిత్స పొందుతూ డాక్టర్ గోపి మృతి

### ఇప్పటికే మృతి చెందిన భార్య, కూతురు

**పల్నాడు, మార్చి 30:** నరసరావుపేటలో డాక్టర్ కుటుంబం ఆత్మహత్యాయత్నం ఘటనలో మరొకరు మృతి చెందారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వైద్యుడు గోపి సోమవారం చనిపోయారు. నరసరావుపేటలో డాక్టర్ కుటుంబం ఆత్మహత్య తీవ్ర విషాదాన్ని నింపింది. నాదెండ్ల మండలానికి చెందిన డాక్టర్ కుంభ గోపి కుటుంబం ఆదివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో మూడేళ్ల చిన్నారి మౌనిక, భార్య శంకర కుమారి మృతి చెందగా.. డాక్టర్ గోపి ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉదయం కన్నుమూశారు. గోపి కుటుంబం భోపాల్‌లో నివాసం ఉంటోంది. భోపాల్ ఎయిమ్స్‌లో గోపి డాక్టర్‌గా, అతడి భార్య శంకర కుమారి నర్స్‌గా పనిచేస్తున్నారు. వారికి మూడేళ్ల కుమార్తె మౌనిక ఉంది. చిన్నారి మౌనికకు పుట్టినప్పటి నుంచి డౌన్ సిండ్రోమ్ అనే అనారోగ్య సమస్య ఉండటంతో తండ్రి గోపి తీవ్ర మనస్తాపం చెందారు. ఈ కారణంగా గోపి కుటుంబంతో సహా ఆత్మహత్యాయత్రం చేసినట్లు తెలుస్తోంది. గోపి కుటుంబం శనివారం రాత్రి భోపాల్ నుంచి నరసరావుపేటకు వచ్చింది. ఓ లాడ్జిలో రూమ్ తీసుకుని చిన్నారితో సహా భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. మత్తు ఇంజెక్షన్ తీసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మౌనిక హత్య కేసులో దర్యాప్తు ముమ్మరం

### హత్యకు ముందే కత్తులు కొనుగోలు చేసిన రవీంద్ర

### డబ్బుల కోసం వేధింపులు తట్టకోలేక హత్య చేసినట్లు వెల్లడి





**విశాఖపట్టణం, మార్చి 30:** విశాఖపట్నంలోని ఎల్.వి.నగర్‌లో దారుణ హత్యకు గురైన యువతి మౌనిక (29) కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ప్రాథమిక విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. లాక్‌డౌన్ సమయంలో నిందితుడు చింతాడ రవీంద్రకు డేటింగ్ యాప్‌లో మౌనిక పరిచయమైనట్లు తెలిసింది. ఆమెకు రూ.3.50లక్షల ఇచ్చినట్లు రవీంద్ర తెలిపాడు. డబ్బు కోసం మౌనిక వేధించేదని.. హింస భరించలేకే ఆమెను హతమార్చినట్లు పోలీసులకు చెప్పాడు. గాజువాక ప్రాంతంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ప్రేమ పేరుతో ఒక యువతిని హత్య చేసిన దారుణ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గాజువాక 70వ వార్డు పరిధిలోని ఎల్‌బీ నగర్‌లో ఈ ఘటన జరిగింది. ఈ హత్యతో గాజువాక ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి.. నేవీ ఉద్యోగి అయిన ప్రియుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం శ్రీకాకుళం జిల్లా పాలకొండకు చెందిన నేవీ ఉద్యోగి రవీందర్ తన ప్రియురాలిని ఇంటికి పిలిపించి దారుణంగా హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికి.. కొంత భాగాన్ని ఫ్రిజ్‌లో, మరో భాగాన్ని గోనె సంచిలో దాచాడు. ప్రియురాలిని దారుణంగా హత్య చేసిన అనంతరం నిందితుడు స్వయంగా గాజువాక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. దాంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రవీందర్ ఇంటికి వెళ్లిన పోలీసులు మృతదేహాన్ని స్వాదీనం చేసుకున్నారు. ఈ దారుణానికి కారణంగా కుటుంబ పరిస్థితులు, వ్యక్తిగత వివాదాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిందితుడు రవీందర్ భార్య పుట్టింటికి వెళ్లిన సమయంలో ప్రియురాలిని ఇంటికి పిలిపించుకొని ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని పోలీసులు ప్రాథమికంగా తెలిపారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్.వి.నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌కు మౌనికను రవీంద్ర పిలిచాడు. అక్కడికి వచ్చిన కాసేపటికే వారిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఆ తర్వాత ఆమెను రవీంద్ర కిరాతకంగా హతమార్చాడు. హత్యకు ముందే గాజువాకలో కత్తులు కొనుగోలు చేశాడు. మౌనికను చంపిన తర్వాత రక్తపు మరకలు కడిగేశాడు. రక్తపు వాసన రాకుండా ఇంట్లో సెంటు కొట్టాడు. శరీర భాగాలను ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో పెట్టాడు. తల, ఆమె ఫోన్‌ను దారపాలెం తోటల్లో తగులబెట్టాడు. అనంతరం స్నేహితుడికి ఫోన్ చేసి హత్య విషయాన్ని చెప్పాడు. స్నేహితుడు హెచ్చరించడంతో గాజువాక పోలీసులకు రవీంద్ర లొంగిపోయాడు.

# చివరి ధాన్యం గింజ వరకు కొంటాం

- 8గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు
- ఎమ్మెల్యే ప్రశాంతితో కలిసి పరిశీలించిన మంత్రి నాదెండ్ల
- కోవూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం



**నెల్లూరు, మార్చి 30:** చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం అమ్మిన ఎనిమిది గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడేలా చూస్తున్నామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలోనూ రైతులు.. డబ్బులు వేగంగా పడుతున్నాయని చెప్పడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా కల్లాలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. నెల్లూరు జిల్లా సాగు చాలా ప్రత్యేకమైనదని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే 40 నుంచి 60 రోజులు ఆలస్యంగా దిగుబడి వచ్చే ప్రాంతమిది అని చెప్పుకొచ్చారు. సోమవారం ఉదయం కోవూరు మండలం ఇనమడుగులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాల్లో రైతులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతుల నుంచి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పక్కా ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లా నుంచి ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదని, రైతులను నిలువునా ముంచేశారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోలు విషయంలో అప్పటి నేతలు గోల్‌మాల్ చేసి రూ.82 కోట్ల మేర అవినీతి చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు వ్యవస్థలను క్రమబద్ధీకరిస్తున్నామని చెప్పారు. గత ఏడాది 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా, ఈ ఏడాది 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే 60 వేల మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. రైతులందరూ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. రైతులకు తేమ సమస్య ఉందని, 22 శాతం తేమ ఉన్నా ధాన్యం తీసుకునేలా ఆదేశాలు ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆధునిక డ్రోన్లు ఇచ్చిన తరహాలో డ్రయర్లు కూడా రైతులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లులన్నీ వెంటనే బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలని, అలా చేయని పక్షంలో వాటిని బ్లాక్ లిస్ట్‌లో పెడతామని మంత్రి హెచ్చరించారు. మిల్లర్ల అవకతవకలు, నిర్లక్ష్యం సహించేది లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# ఆళ్లకు హైకోర్టులో చుక్కెదురు

### మూడు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు



**అమరావతి, మార్చి 30:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో వైసీపీ నేత, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మూడు పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని, విజయవాడ ఏసీబీ కోర్టు నుంచి ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు కేసును బదిలీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని వైసీపీ నేత పిటిషన్ వేశారు. అలాగే ఈ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి వేర్వేరుగా వ్యాజ్యాలను దాఖలు చేశారు. ఈ పిటిషన్లంటిపై హైకోర్టులో విచారణ జరిగింది. దాదాపు మూడు వారాల పాటు విచారణ జరిగిన అనంతం సోమవారం ఉదయం ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ వ్యాజ్యాలన్నింటినీ కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అలాగే వ్యాజ్యాల విచారణార్హతపై కూడా ఇటీవల న్యాయస్థానంలో వాదనలు ముగిశాయి. ప్రభుత్వం తరఫున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఇలాంటి పిటిషన్లకు విచారణార్హత లేదని సిద్దార్థ లూథ్రా వాదించారు. ఈ వాదనలు పరిగణలోకి తీసుకున్న ఏపీ హైకోర్టు.. ఈ పిటిషన్లకు విచారణార్హత లేదంటూ వేర్వేరుగా దాఖలు చేసిన మూడు పిటిషన్లను డిస్మిస్ చేసింది.

# ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు కట్టిచ్చాం

### విజయవాడలో టిడ్కో ఇళ్ల పంపిణీలో బోండా ఉమ




**విజయవాడ, మార్చి 30:** టిడ్కో ఇళ్లలో ఉన్న 10 శాతం వసతులు కూడా సెంట్‌లో కట్టిన ఇళ్లలో లేవని ఎమ్మెల్యే బొండా ఉమ అన్నారు. సోమవారం విజయవాడ సమీపం లోని జక్కంపూడిలో టిడ్కో ఇళ్ల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమ, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.. ఈ ఇళ్ల నిర్మాణం కోసం గత 5 ఏళ్లలో ఎన్నో బాధలు, కష్టాలు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను ఇచ్చామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లు రద్దు చేసుకోమని బలవంతం చేశారని.. కానీ చాలా మంది ప్రజలు వారి అబద్ధపు మాటలు నమ్మకుండా నిలబడ్డారని ఎమ్మెల్యే బొండా ఉమ తెలిపారు. పార్టీలకు అతీతంగా టిడ్కో ఇళ్లకు లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 2019 - 24 మధ్య జగన్ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని విమర్శించారు. జగన్ వైరస్ వల్ల అన్ని వ్యవస్థలు కుంగిపోయాయని వ్యాఖ్యలు చేశారు. వ్యవస్థలను గాడిలో పెట్టడానికి ఇంత కాలం పట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. సొంత ఇంటిని సాకారం చేస్తున్న ప్రభుత్వానికి కలెక్టర్ లక్ష్మీశా కృతజ్ఞతలు తెలియజేశారు. రోడ్లు, డ్రైనేజ్, నీటి సదుపాయం సహా అన్ని వసతులు కల్పించామని చెప్పారు. టిడ్కో ఇళ్లలో విడతల వారీగా ప్రజలు గృహ ప్రవేశాలు చేస్తున్నారని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# 10న ఏపీ కేబినెట్ భేటీ

- వెలగపూడి సచివాలయంలో మంత్రుల మండలి సమావేశం
- కీలక అంశాలపై చర్చించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు



**అమరావతి, మార్చి 30:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రుల మండలి (కేబినెట్) సమావేశం వచ్చే నెల ఏప్రిల్ 10వ తేదీన జరగనుంది. వెలగపూడిలోని ఏపీ సచివాలయం, మొదటి అంతస్తులోని కేబినెట్ మీటింగ్ హాల్‌లో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ సోమవారం అధికారికంగా నోట్ విడుదల చేశారు. కేబినెట్ చర్చకు రావలసిన అంశాలకు సంబంధించి ఆయా శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు తమ ప్రతిపాదనలను నిర్ణీత ఫార్మాట్‌లో సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. ఏప్రిల్ 8వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు ప్రతిపాదనల హార్డ్ కాపీలతో పాటు సాఫ్ట్ కాపీలను సాధారణ పరిపాలన (కేబినెట్) విభాగానికి అందజేయాలని స్పష్టం చేశారు. ప్రతి అంశానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటేషన్లను గరిష్టంగా 4 స్లైడ్లకు మించకుండా సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు, తాజా అభివృద్ధి పనులు మరియు పరిపాలనాపరమైన కీలక మార్పులపై ఈ సమావేశంలో చర్చించి ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. సమావేశం ముగిసిన వెంటనే చర్చించిన అంశాలకు సంబంధించిన డ్రాఫ్ట్ రిజల్యూషన్, ప్రెస్ నోట్లను ఐఅండ్‌పీఆర్ అధికారులకు అందజేయాలని సెక్రటరీలకు దిశానిర్దేశం చేశారు. ఈ భేటీలో తీసుకోబోయే నిర్ణయాలపై రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అమరావతిపై వైసీపీ స్టాండ్ ఏంటి?

### హోంమంత్రి అనిత!

**విజయనగరం:** రాజధాని అమరావతి విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే, వారు అమరావతిని రాజధానిగా మనస్ఫూర్తిగా ఒప్పుకుంటున్నారో లేదో స్పష్టం చేయాలని హోంమంత్రి వంగలపూడి అనిత డిమాండ్ చేశారు. సోమవారం విజయనగరంలో మీడియాతో మాట్లాడిన ఆమె, మండలిలో తీర్మానాలు చేయాలని కోరుతున్న వైసీపీ నేతలు, అసలు అమరావతిని రాజధానిగా గుర్తిస్తున్నారా అని ప్రశ్నించారు. ఒకవేళ రాజధానిని స్వాగతిస్తే అసెంబ్లీకి రావడానికి ఎందుకు భయపడుతున్నారని ఆమె నిలదీశారు. “కూటమి ప్రభుత్వం అంటే పని చేసే ప్రభుత్వం.. వాటాలు అడగని ప్రభుత్వం” అని అనిత స్పష్టం చేశారు. మూలపేట పోర్టు పనుల్లో 70 శాతం పూర్తి చేసింది తమ ప్రభుత్వమేనని, అయితే ప్రతి విషయంలోనూ ‘క్రెడిట్’ దొంగిలించడానికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల్లో వాటాలు, భాగస్వామ్యాలు అడిగినందు వల్లే అనేక పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిపోయాయని ఆరోపించారు. రైతులు కన్నీరు కారుస్తూ భూములు ఇచ్చే పరిస్థితి తమ పాలనలో ఉండదని, భూసేకరణ విషయంలో రైతులకు అన్యాయం జరగకుండా చూడటమే తమ పాలసీ అని చెప్పారు.



సంపాదకీయం

# ముంచుకొస్తున్న మంచినీటి సమస్య!

ఎండలు ముదురుతున్నాయి. ఇప్పుడే 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాం. రానున్న రెండు నెలలు దారుణంగా ఉండే పరిస్థితులు కానవస్తున్నాయి. వాతావరణశాఖ కూడా ఇదే హెచ్చరిక చేస్తోంది. పశ్చిమాసియా యుద్ధం వల్ల వాతావరణంలో వేడి పెరిగిందని కూడా ఆందోళన వస్తోంది. అయితే ఇది ఎంతవరకు నిజమన్నది పక్కన పెడితే ఎండలు మాత్రం ముదురుతున్నాయి. ఇప్పటికే వేసవి మొదలు కావడంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తాగునీటి కొరత తీవ్రమైంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే ప్రమాదం వుందని గణాంకాలు చెబుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కూడా దీనికి ప్రధాన కారణం. మనం భూగర్భ జలాలను, నీటి వనరులను కోల్పోవడమే కాదు, ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వాలున్నాయి. దేశంలో ఏటా 3.77 కోట్ల మంది కలుషిత నీటి వల్ల వ్యాధుల బారిన పడుతున్నారు. డయేరియా వంటి వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు. లక్ష్యాలు గొప్ప వుంటే సరిపోదు, వాటి అమలు కూడా అంతే గొప్పగా వుండాలి. కాగితాలపై కనిపించే ప్రణాళికలు ఆచరణలో అమలుకు నోచుకోవాలి. పారదర్శకత లేని వ్యవస్థలో ప్రజాప్రయోజనం కనిపించదని తెలుసుకోవాలి. ఈ క్రమంలో ప్రజలు జాగరూకులై ఉండాల్సిందే. ఏటా ఎండాకలం అనగానే మంచినీటి సమస్య, సాగునీట సమస్యలు వస్తున్నాయి. ఏళ్లు గడుస్తున్నా పక్కా ప్రణాళికలు లేకపోవడం వల్ల ఈ సమస్యలు వస్తున్నారు. దేశవ్యాప్తంగానూ, తెలుగు రాష్ట్రాల్లోనూ సాగు,తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. చివరి భూములకు నీరు అందక అప్పుడే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం అనేక జిల్లాల్లో సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు చేపట్టడం లేదు. జనాభా పెరుగుదల కారణంగా నీటి సరఫరా సమస్యలు వస్తున్నాయి. నీటి వనరులు లేని ప్రాంతాల్లో తీవ్రమైన నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రభావితం చేస్తున్నది. భవిష్యత్తరాలకు సురక్షిత నీటిని అందించాలన్న లక్ష్యం నీరుగారి పోతోంది. నీటిని సంరక్షించుకోకపోతే, భవిష్యత్ అంధకారమౌతుందని, జీవకోటి మనుగడ ప్రశ్నార్థకమవుతుందని గుర్తించడం లేదు. భూమిలో బోర్లు వేసి నీటిని తోడుతున్నా, నీటిని రీఛార్జ్ చేయలేక పోతున్నాం. మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం. అని గుర్తించి అందుకు అనుగుణంగా గట్టి చర్యలు తీసుకోవడం లేదు. నీరు లేకుండా జీవం లేదు. నీటి లభ్యత వున్న నదీ పరివాహక ప్రాంతాలు, తీరప్రాంతాల్లోనే ప్రాచీన నాగరికతలు, ఆధునిక సమాజాలు అభివృద్ధి చెందాయి. భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరగడం లేదు. నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్ల మందికి పైగా ప్రజలకు రక్షిత తాగునీరు అందుబాటులో లేదు. నీటి సమస్య ముందుగా బాధించేది మహిళలనే. ఇప్పటికీ ట్రైబల్ ఏరియాలో నీటికోసం నానా అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజూ 20కోట్ల మంది భారతీయులు సుదూరాలకు నడిచివెళ్లి నీటిని తెచ్చుకుంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వీరిలో అత్యధికులు మహిళలు, బాలికలే. ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందిస్తామని 2019లో ఆర్భాటంగా 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం 2024 నాటికి పూర్తికావాల్సి వుండగా, చాలా రాష్ట్రాల్లో అసలు అమలుకే నోచుకోలేదు. దీంతో ఈ పథకం కాలపరిమితిని 2028 వరకూ పొడిగించడంతో పాటు, కేటాయిం పులను కూడా రూ.8.69 లక్షల కోట్లకు పెంచుతూ ఇటీవల ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మిషన్ భగీరథ ప ఏరుతో భారీ కుంభ కోణం చేసిన గత బిఆర్ఎస్ పాలకులు దానిని కప్పిపుచ్చుకునేందుకు నానా గడ్డీ కరుస్తున్నారు. చెరువుల పునరుద్దరణ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు దండుకున్నారు. మనకు జీవనదులు, సహజ నీటి చెరువులు పుష్కలంగా ఉన్నా వాటి నీటిని పూర్తిస్థాయిలో వాడుకునేలా ప్రయత్నాలు జరగడం లేదు. జరిగే ప్రయత్నాల వెనక భారీ కుంభకోణాలు దాగి వుంటున్నాయి. జల్ జీవన్ మిషన్ సహా ప్రభుత్వ నీటి పథకాలన్నిటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తే, బొట్టు బొట్టు భద్రం చేస్తే.. ప్రజలు నీటి గండం నుంచి గట్టెక్కుతారు. నదీ జలాలలను సక్రమంగా పొలాలు, ఇళ్లకు మళ్లించేలా ప్రణాకలు చేపట్టలి. రాష్ట్రాల మధ్య జలజగడాలను ఆపి, నీటి సద్వినియోగం చేసుకోవాలి. ఏటా లక్షల క్యూసెక్కులు సముద్రం లో కలిసి పోకుండా ప్రణాళికులు చేపట్టాలి. అప్పుడే సాగు, తాగునీటి సమస్యలకు చెక్ పడుఉతంది.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 30: ఇరాన్‌కు అత్యంత కీలకమైన, ఆర్థిక జీవనాడి అయిన ఖర్గ్ ద్వీపాన్ని అమెరికా స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఒక్కసారి తీవ్ర దాడులు మొదలుపెడితే, ఖర్గ్ ద్వీపాన్ని చాలా తేలికగా స్వాధీనం చేసుకుంటామని అన్నారు. 'ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడం అమెరికాకు పెద్ద విషయం కాదు. మా ఎదుట చాలా ఆప్షన్లు ఉన్నాయి. ఆ ద్వీపాన్ని మేం స్వాధీనం చేసుకోవచ్చు.. చేసుకోకపోవచ్చు. కొన్నాళ్లు మా ఆధీనంలో ఉంచుకోవచ్చు. ఇరాన్ వద్ద ఆత్మరక్షణ కోసం ఇంకేమీ మిగలలేదని అనుకోవడం లేదు. కానీ, ఒక్కసారి మేం దాడి మొదలుపెడితే.. ఖర్గ్ ద్వీపాన్ని చాలా సులభంగా స్వాధీనం చేసుకుంటాం. ఇరాన్‌పై భూతల దాడులు చిట్టచివరి ఆప్షన్ మాత్రమే' అని ట్రంప్ పేర్కొన్నారు అంతేకాదు.. ఇరాన్ హర్మూజ్‌లో టోలు వసూలుచేస్తున్నట్లు వచ్చిన వార్తల పైనా ట్రంప్ స్పందించారు. అదే నిజమైతే అమెరికా దానిని రెండు నిమిషాల్లో మూసేయిస్తాయని భరోసా ఇచ్చారు. సౌదీ, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్ దేశాలు ఇరాన్‌పై తిరగబడుతున్నాయన్నారు. ఇక అమెరికా యుద్ధనౌక యూఎస్ఎస్ ట్రిపోలి దాదాపు 3,500 మంది మెరైన్లతో పశ్చిమాసియాకు చేరుకొంది. ఇది ఈనెల 27న తమ సెంట్రల్ కమాండ్ పరిధిలోకి వచ్చినట్లు అధికారులు ధ్రువీకరించారు. యూఎస్ఎస్ ట్రిపోలిపై




ఎఫ్-31లు సహా పలు యుద్ధ విమానాలను మోహరించవచ్చు. యూఎస్ఎస్ బాక్సర్‌తోపాటు శాన్‌డిగో నుంచి వచ్చిన ఇతర నౌకాదళ యూనిట్లు, అదనపు బలగాలూ పశ్చిమాసియాకు చేరుకున్నాయి.

# కువైట్ ప్లాంట్‌పై ఇరాన్ డ్రోన్ దాడి

- భారతీయ కార్మికుడు మృతి!
- విద్యుత్, నీటి శుద్ధి కర్మాగారమే లక్ష్యంగా విరుచుకుపడ్డ డ్రోన్లు
- పశ్చిమాసియా యుద్ధ జ్వాలల్లో నలుగుతున్న గల్ఫ్ దేశాలు
- భారతీయుల భద్రతపై పెరుగుతున్న ఆందోళన

**ఢిల్లీ:** పశ్చిమాసియాలో ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య రాజుకున్న యుద్ధ జ్వాలలు ఇప్పుడు పొరుగున ఉన్న గల్ఫ్ దేశాలకు పెను శాపంగా మారుతున్నాయి. కువైట్‌లోని ఒక కీలక విద్యుత్ మరియు నీటి శుద్ధీకరణ ప్లాంట్‌పై ఇరాన్ నిర్వహించిన డ్రోన్ దాడుల్లో ఒక భారతీయ కార్మికుడు (టెక్నీషియన్) మరణించడం తీవ్ర విషాదాన్ని నింపింది. కువైట్ విద్యుత్, నీరు, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖకు చెందిన ప్రధాన ప్లాంట్‌లోని సర్వీస్ భవనాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది. డ్రోన్ నేరుగా భవనాన్ని ఢీకొనడంతో కంట్రోల్ రూమ్ తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ ఘటనలో విధి నిర్వహణలో ఉన్న భారతీయ పౌరుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరికొంతమంది సిబ్బంది గాయపడినట్లు సమాచారం. ఈ దాడి కారణంగా కువైట్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అమెరికా తన యుద్ధనౌకలు, సైనిక బలగాలను గల్ఫ్





దేశాలలోని స్థావరాల నుంచి తమపై దాడులకు ఉపయోగిస్తోందని ఇరాన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే అమెరికాకు సహకరిస్తున్న దేశాల ఆర్థిక మూలాలను, ముఖ్యంగా విద్యుత్ మరియు నీటి ప్లాంట్లపై దాడులు చేస్తామని ఇరాన్ చేసిన హెచ్చరికలు ఇప్పుడు వాస్తవ రూపం దాల్చుతున్నాయి.

### భారతీయ కార్మికుల భద్రతపై నీలి నీడలు

పశ్చిమాసియాలో సాగుతున్న ఈ భీకర యుద్ధంలో ఇప్పటివరకు సుమారు 8 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత గురువారం యూఏఈలో జరిగిన క్షిపణి దాడిలో ఒక భారతీయుడు మరణించగా, ఇప్పుడు కువైట్‌లో మరో ప్రాణం పోవడం గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల కుటుంబాల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. యుద్ధం కేవలం రెండు దేశాల మధ్య కాకుండా కువైట్, యూఏఈ, బహ్రెయిన్ వంటి దేశాలకు విస్తరిస్తుండటం అంతర్జాతీయ సమాజాన్ని కలవరపెడుతోంది.

# ఢిల్లీ పోలీసులకు చిక్కిన లష్కరే ఉగ్రవాది

- బంగ్లాదేశ్ కేంద్రంగా భారత్‌పై కుట్ర!
- 26/11 మాస్టర్ మైండ్ హాఫీజ్ సయీద్‌తో షబ్బీర్ అహ్మద్ లోన్‌కు సంబంధాలు
- తీహార్ జైలు నుంచి విడుదలయ్యాక బంగ్లాలో నెట్‌వర్క్ పునర్నిర్మాణం

**ఢిల్లీ, మార్చి 30:** భారతదేశంపై దాడులకు వ్యూహరచన చేస్తున్న లష్కరే తోయిబా కీలక ఉగ్రవాది షబ్బీర్ అహ్మద్ లోన్‌ను ఢిల్లీ పోలీసులు వ్యూహాత్మకంగా అరెస్ట్ చేశారు. శ్రీనగర్‌కు చెందిన షబ్బీర్, పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ ఆదేశాల మేరకు లష్కరే తరపున దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అధికారులు ధృవీకరించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో తలదాచుకున్న ఇతడిని నిఘా వర్గాల సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. షబ్బీర్ అహ్మద్ లోన్ బంగ్లాదేశ్‌లో ఉంటూ భారత్‌పై దాడులకు ప్లాన్ చేస్తున్నట్లు విచారణలో తేలింది. ముఖ్యంగా భారత్‌లో అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశ్ జాతీయులను ఉగ్రవాద కార్యకలాపాల్లోకి నెట్టడం ఇతడి ప్రధాన ఎత్తుగడ. ఇలా చేయడం ద్వారా దాడుల వెనుక పాకిస్థాన్ పేరు బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. 2007లోనే భారీ ఆయుధాలతో పట్టుబడిన షబ్బీర్, 2018 వరకు తీహార్ జైల్లో శిక్ష అనుభవించాడు. 2018లో బెయిల్ పొందిన తర్వాత భారత్ నుంచి తప్పించుకుని బంగ్లాదేశ్ వెళ్ళిపోయాడు. అక్కడ మళ్లీ లష్కరే నెట్‌వర్క్‌ను పునర్నిర్మించి, విధ్వంసకర దాడులకు వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు నిఘా పెంచారు. ముంబై దాడుల



సూత్రధారి హాఫీజ్ సయీద్‌తో కూడా ఇతనికి ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. షబ్బీర్ అరెస్టుతో దేశంలో జరగబోయే పెద్ద ప్రమాదం తప్పిందని భద్రతా దళాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం నిందితుడిని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు.

# బంగారం ధరల్లో ఒడిదుడుకులు

### స్వల్పంగా తగ్గిన పసిడి రేట్లు

**హైదరాబాద్, మార్చి 30 :** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బంగారం ధరలు రోజు రోజుకూ తగ్గుతున్నాయి. డాలర్ రేటు పెరగటం బంగారం ధరలు పతనమవ్వడానికి మరో కారణంగా మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. గతేడాది పెట్టుబడిదారులకు అద్భుతమైన రిటర్న్స్ ఇచ్చిన బంగారం.. ఇప్పుడు కంటతడి పెట్టిస్తోంది. యుద్ధం మొదలవ్వడానికి ముందు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1.90 లక్షల రూపాయల వరకు వెళ్లింది. యుద్ధం మొదలవ్వగానే బంగారం ధరలు ఢమాల్ అని పడిపోయాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ బంగారం ధర 1,48,090 దగ్గర.. 22 క్యారెట్ బంగారం ధర 1,35,750 దగ్గర.. 18 క్యారెట్ బంగారం ధర 1,11,070 దగ్గర ట్రేడ్ అయింది. సోమవారం 24 క్యారెట్‌పై 810 రూపాయలు.. 22 క్యారెట్‌పై 750 రూపాయలు.. 18 క్యారెట్‌పై 610 రూపాయలు తగ్గింది. సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో.. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ బంగారం ధర 1,47,280 దగ్గర.. 22 క్యారెట్ బంగారం ధర 1,35,000 దగ్గర.. 18 క్యారెట్ బంగారం ధర 1,10,460 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# ఏఐ వీడియోలతో జాగ్రత్త

- అస్సాం బీజేపీ కార్యకర్తలకు ప్రధాని మోదీ హెచ్చరిక!
- 'మేరా బూత్ సబ్‌సే మజబూత్' కార్యక్రమంలో నమో యాప్ ద్వారా దిశానిర్దేశం
- - ఏప్రిల్ 9న అస్సాం అసెంబ్లీ ఎన్నికలు.. మే 4న ఫలితాలు

**ఢిల్లీ, మార్చి 30:** అస్సాం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం 'నమో యాప్' ద్వారా నిర్వహించిన 'మేరా బూత్ సబ్‌సే మజబూత్ సంవాద్' కార్యక్రమంలో పాల్గొన్నారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా అస్సాం బీజేపీ కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో బీజేపీ-ఎన్డీయే కూటమి మూడోసారి ఘనవిజయం సాధించేందుకు కార్యకర్తలు చేస్తున్న కృషిని ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఎన్నికల సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా సృష్టించే నకిలీ వీడియోల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రధాని కార్యకర్తలను హెచ్చరించారు. ఇలాంటి తప్పుడు సమాచారం ప్రజాస్వామ్య ప్రక్రియకు ముప్పు కలిగిస్తుందని, ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని సూచించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అస్సాంలో అస్థిరత, అశాంతి ఉండేవని.. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత ఆ పరిస్థితులను గమనించాలని



కోరారు. శాంతి, సుస్థిరత ఉంటేనే నిలకడైన అభివృద్ధి సాధ్యమని ప్రధాని స్పష్టం చేశారు.

### అస్సాం ఎన్నికల ముఖచిత్రం - 2026

నియోజకవర్గాల పునర్విభజన అనంతరం అస్సాంలో జరుగుతున్న మొదటి ఎన్నికలు ఇవే కావడం విశేషం. మొత్తం 126 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో బీజేపీకి 64 మంది సభ్యుల బలం ఉండగా, మిత్రపక్షాలైన ఏజీపీ (9), యూపీపీఎల్ (7), బీపీఎఫ్ (3) లతో కలిసి కూటమి పటిష్టంగా ఉంది. విపక్షంలో కాంగ్రెస్‌కు 26 మంది, ఏఐయూడీఎఫ్‌కు 15 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ప్రధాని పిలుపునిచ్చారు.

KANCHARLA

# మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

## అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

మంగళవారం 31 మార్చి 2026






# మీరు అలిగేతే ప్రమాదం..!!

- శాశ్వాత అధికారము లక్ష్యంగా పనిచేయాలి
- ఏ ఎన్నికలొచ్చినా మనదే అధికారంగా ఉండాలి
- మిమ్మల్ని పట్టించుకోని నాయకులు టిడిపికి వద్దు
- ఎంతటి నాయకడైనా మనకు అవసరం లేదు
- పార్టీకీ మీరే సుప్రీం..ఆతర్వాతే ఎవరైనా
- 2024లో 94 శాతం తో గెలిచాం..2029లో 98శాతం రావాలి
- 44 ఏళ్ళ ప్రయాణంలో 10 సార్లు ఎన్నికలొస్తే 6 సార్లు గెలిచాం
- కార్యకర్తలను చైతన్య ఉద్భోధ చేస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు







**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**

"తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత వచ్చిన 10 ఎన్నికల్లో 6 సార్లు విజయం సాధించామంటే మీ రెక్కల కష్టంతోనే వచ్చింది... అలాంటి కార్యకర్తలు నాయకులపై అలిగితే ఎంత ప్రమాదమో నాకు తెలుసు... కార్యకర్తలను విస్మరించే ఏ నాయకుడు మనకు అవసరం లేదు. ఈ విషయాలను ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాలి..మీరే పార్టీకీ సుప్రీం..చివరకు నేనైనా మీ తర్వాతే అంటూ టిడిపి అధినేత చంద్రబాబు పార్టీ కర్యకర్తలకు భరోసానిస్తూ వారిలో ఛైతన్యం నింపే ఉధ్భోద చేశారు...దీంతో కార్యకర్తలలో నూతన ఉత్సాహం కనిపించింది. చంద్రబాబు ఇలా భరోసా నిస్తుండగా, మరో వైపు నారా లోకేష్ కార్యకర్తలలో మరింత ఛైతన్యం నింపే వ్యాఖ్యలు చేశారు. పార్టీకీ కష్ట పడే నాయకులను పార్టీ వదిలిపెట్టదని వారికి సరైన గుర్తింపు ఉంటుందన్నారు. పునర్విభజన కారణంగా రాష్ట్రంలో 88 అసెంబ్లీ సీట్లు, 13 లోక్ సభ సీట్లు వస్తున్నాయన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా కేంద్ర లోక్ సభలో ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో వారికి కూడా 33 శాతం సీట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు పార్టీకీ సేవలు అందించిన మహిళలకు అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లలో ప్రాధాన్యత నిస్తామని లోకేష్ వెల్లడించిన నేపథ్యంలో టిడిపి యువతరం కేరింతలు కొడుతోంది. మహిళల్లో పార్టీ మరింత సేవలు అందించాలన్న భావన వారిలో వ్యక్తమవుతోంది. ఈ విషయంలో కార్యకర్తలు సిద్దంగా ఉండాలని చెప్పకనే చెబుతున్నారు. అదే విధంగా కార్యకర్తలను విస్మరించే నాయకుల విషయంలో కఠనంగా వ్యవహరిస్తామని పరోక్షంగా ఎమ్మెల్యేలను హెచ్చరించారు. మిమ్ములను వివక్షతకు గురి చేసే నాయకుల పేర్లను టిడిపి పొలిటికల్ వింగ్‌కు తెలియజేయాలని అదినా పరిధిలో నడుస్తుందని విషయం తెలుసుకున్న వెంటనే సదరు ఎమ్మెల్యే వద్ద వివరణ తీసుకుంటామని లోకేష్ కార్యకర్తలకు తెలియజేయటం చూస్తుంటే రానున్న ఎన్నికలే కాకుండా ప్రతి ఎన్నికల్లో టిడిపిదే విజయం కావాలన్న లక్ష్యంతో కార్యకర్తలకు పరోక్షంగా ఉధ్భోద చేసినట్లు భావిస్తున్నారు. దేశంలోనే ఏ పార్టీకీ లేని కార్యకర్తల సభ్యత్వం టిడిపికి ఉందని నేతలు చెప్పుకొస్తున్నారు.

**2024లో 94శాతంతో గెలిచాం..2029లో 98 శాతంతో గెలవాలి:**

44 ఏళ్ళ సుధీర్ఘ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొంది. కింద పట్ట ప్రతిసారి మళ్ళీ ఉవ్వెత్తున లేచింది. 2019 ఎన్నికల తర్వాత ఎంతో ఎదుర్కొంది, టిడిపి మళ్ళీ అధికారంలోకి రాదేమో అన్న భావనకు వచ్చిన నేపథ్యంలో జనసేన, బిజెపి కూటమితో రంగంలోకి సుమారు 94 శాతంతో విజయం సాధించిన విషయం విధితమే. ఈవిషయంలో కార్యకర్తల త్యాగాలు మరువలేవి. ఈవిషయాన్ని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగగానే వ్యాఖ్యానించారు. జనసేనతో కలయిక చారిత్రికం మని ఆయన చెప్పుకొచ్చారు. 2024 ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమేకాకుండా చారిత్రమైనదని చంద్రబాబు వ్యాఖ్యానించడం చూస్తే భౌవిష్యత్తులో కూడా జనసేన, టిడిపి, బీజేపి కూటమి ఉంటుందన్న విషయాన్ని ఉద్ఘాటించారు. కార్తకర్తల పోరాట స్పూర్తితో ఇప్పటి వరకు అనేక విజయాలు సాధించారు. టిడిపి 44 ఆవిర్భావ ప్రస్థానంలో 10 ఎన్నికలు జరిగాయి. వాటిలో 6 సార్లు విజయం సాధించింది. ఈ విజయంలో కార్యకర్తల త్యాగాలు అమోఘం. ఈవిషయాన్ని తెలుగుదేశం పార్టీ మర్చిపోకుండా వారిని ఆర్ధికంగా ఆదుకుంటూనే ఉంది. అధికారం వచ్చినప్పుడు వారిని విస్మరించకుండా చూసుకుంది. అదే విధంగా రానున్న రోజులలో వారికి సముచిత స్ధానం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

**నాయకత్వ లక్షణాలు పెంపొందించేకు శిక్షణా శిబిరాలు ఏర్పాటు:**

కార్యకర్తలు, ద్వితీయశ్రేణి నాయకుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు పార్టీ శిక్షణాశిబిరాలను ఏర్పాటు చేస్తుంది. ఏటా నిర్వహిస్తున్న నేపథ్యంలో అనేక మందికి నాయకత్వ లక్షణాలు అలవడ్డాయి. శిక్షణ తరువాత ఏ మాత్రం అవకావం ఉన్నా వారిని నామినేటెడ్, చట్ట సభలకు పంపిస్తున్నారు. ఇప్పటికే అనేక ఎమందికి అవకాశాలు కల్పించిన తెలగుదేశం పార్టీ పార్టీ సీనియర్ల సలహాలు తీసుకుంటూ యువనాయకత్వాన్ని ప్రోత్సహించాలని భావిస్తోంది. పునర్విభన పున్మఅని అనేక మంది యువకు లకు అవకాశం లభిస్తుంది. దీనిని పరిగణలోకి తీసుకుని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యువకులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పార్టీ వర్గాల ద్వార సమాచారం అందుతోంది. పునర్విభజన రిగితే రాష్ట్రంలో 263 అసెంబ్లీ స్థానాలు, 13 పారలమెంట్ స్థానాలు వచ్చే అవకాశం ఉంది. దీనిని పరిగణలోకి తీసుకుని సుమారు 100 నుంచి 150 స్థానాలు యువకులకు ఇచ్చఏ అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీటిలో రిజర్వు స్థానాలు కూడా ఉంటాయి. మొత్తం మీద రాష్ట్రంలోని అన్నీ పార్టీలు ఇదే స్టాటజిని అమలు పరిచే అవకాశం ఉంది. వీటన్నిటిని పరిగణలోకి తీసుకుంటే కూటమి పార్టీలు రాష్ట్రంలో శాశ్వత అధికారం దిశగా అడుగులు వేస్తున్నట్లుగా తెలుస్తోంది.

# జగన్ కలగా మార్చిన పేదల కలను చంద్రబాబు నిజం చేశారు

- టీడీపీ హాయాంలో నిర్మించిన ఇళ్లకు రంగులేసి, లబ్ధిదారులకు తలనొప్పులు సృష్టించిన జగన్ నిర్వాకంతో పేదలు ఇబ్బందులు పడ్డారు
- పట్టణ శివార్లల్లో 52 ఎకరాల సముదాయంలో నిర్మించిన టిడ్కో గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి
- ఇళ్లు పొందిన లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి, గృహ ప్రవేశాలు చేయించిన ప్రత్తిపాటి
- టిడ్కో గృహ సముదాయాన్ని మినీసిటీగా మారుస్తాం
- ఇప్పటికే రూ.11.79 కోట్లతో విద్య, వైద్య భవనాలు, దుకాణ సముదాయాలు, ఇతర మౌలిక వసతుల కల్పన పనుల నిర్మాణం చేపట్టాం : ప్రత్తిపాటి



**పల్నాడు, మార్చి 30, (మనసులో మాట):** లక్షలాది పేదల సొంతింటికలను నేడు కూటమిప్రభుత్వం సాకారం చేసిందని, 2.50 లక్షల ఇళ్లల్లో వెలుగులు నింపిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం పట్టణ శివార్లలోని 52 ఎకరాల సముదాయంలో ఫేజ్-2లో నిర్మించిన 1008 టిడ్కో ఇళ్లల్లో కొన్నింటిని లబ్ధిదారులు, కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి, వారితో గృహ ప్రవేశాలు చేయించారు.ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. టీడీపీ హాయాంలో 90శాతం పూర్తయిన ఇళ్లను జగన్ పాడు పెట్టాడని,2014-19లో టీడీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పేదలకోసం నిర్మించిన, 90 శాతం వరకు పూర్తయిన ఇళ్లను జగన్ అధికారంలో పాడుపెట్టాడన్నారు. కేవలం కొన్ని చోట్ల రంగులు వేయించి, టీడీపీ హాయాంలో ఇళ్లు పొందిన లబ్ధిదారుల్ని కాదని, ఇతరులకు వాటికి కేటాయించి తలనొప్పులు సృష్టించి, ఆర్భాటంగా అంతా తానే చేసినట్టు ప్రచారం చేసుకున్నాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కూటమిప్రభుత్వం ఏర్పడ్డాక ఈ 22 నెలల్లోనే 5లక్షల ఇళ్లను సకల హంగులతో లబ్ధిదారులకు అప్పగించిందన్నారు. చిలకలూరిపేటలో గతంలో 4,512 ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. వైసీపీ ప్రభుత్వం మిగిలిన ఇళ్లల్లో ఒక్కశాతం పనులు కూడా పూర్తిచేయకుండా లబ్ధిదారులకు వడ్డీల భారం పెంచితే, కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నింటినీ పూర్తిచేసి, పేదల సొంతింటి కలను సాకారం చేసిందన్నారు. నేడు ఫేజ్-2 లో పూర్తిచేసిన ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించామన్నారు. ఇళ్లు ఖాళీగా ఉంటే ఊరుకోబోమని లబ్ధిదారులకు స్పష్టం చేశామన్నారు. గృహాలు పొందిన వారంతా తప్పకుండా ఇళ్లల్లో ఉండాల్సిందేనని, ఉండటానికి వీలుపడని వారు మాత్రమే అద్దెలకు ఇవ్వాలని చెప్పామన్నారు. ఎవరైతే కచ్చితంగా ఇళ్లల్లో ఉంటారో వారికే ఇకపై ఇళ్లు కేటాయిస్తామని, దానిలో ఎలాంటి మినహాయింపు ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. విడిగా మద్ది నగర్లో ప్రభుత్వ పథకాల కింద ఇళ్లు నిర్మించుకున్నవారితో కూడా గృహ ప్రవేశాలు చేయించినట్టు ప్రత్తిపాటి చెప్పారు.

**టిడ్కో గృహ సముదాయాన్ని మినిసిటీగా అభివృద్ధి చేస్తాం**

పట్టణంలోని పేదలకోసం రెండోదశలో నిర్మించిన 1008 టిడ్కో ఇళ్లలో కొన్నింటిని నేడు లబ్ధిదారులకు అప్పగించామన్న ప్రత్తిపాటి.. రెండునెలల్లో అన్నింటినీ పూర్తిచేస్తామన్నారు. టిడ్కో గృహ సముదాయాల్లోనే దుకాణ సముదాయాలు, ప్రార్థనా మందిరాలు, శ్మశాన వాటికలు సహా అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామని, వాటికి సంబంధించిన పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. టిడ్కో గృహాల్లో ఉండేవారు కమిటీలుగా ఏర్పడితే, దశలవారీగా అన్ని సౌకర్యాలు సమకూరుతాయన్నారు. టిడ్కో గృహ సముదాయాన్ని మినిసిటీగా తీర్చిదిద్దుతామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఇప్పటికే రూ.11.79 కోట్లతో ప్రార్థనా మందిరాలు, దుకాణసముదాయాలు, విద్య, వైద్య భవనాలు నిర్మాణం చేపట్టినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా , షేక్ మస్తాన్ వలి, బేరింగ్ మౌలాలి మెప్మా పిడి, మున్సిపల్ డీఈ అబ్దుల్ రహీమ్, షాపుజి పల్లంజి అధికారులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, టీడీపీ, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట — సంచలన తెలుగు దిన పత్రిక — KANCHARLA









# పల్నాడుకే వన్నెతెచ్చిన..
# సామాజిక దేవాలయాలు



## నాడు తాత.. నేడు మనవడు

- ▶▶ ఒకరు నాగార్జున సాగర్‌కు అంకురార్పణ
- ▶▶ మరొకరుది ప్రభుత్వ మెడికల్ కాలేజి,హస్పటల్ తెచ్చిన ఘనత
- ▶▶ సాగర్ రాకతో పల్నాడు పులకించింది
- ▶▶ రాకతో పేదవానికి దక్కిన వైద్యం
- ▶▶ పల్నాడు కే మకుటాయమానంగా నిలిచిన సామాజిక దేవాలయాలు
- ▶▶ పల్నాడు అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన 'కాసు' కుటుంబం

**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**

అంగడి యూరలేదు. వరియన్నం లేదు శుచిత్వమేమిలే..!
దంగవలింపులేరు ప్రియమైన వనమ్ములు లేవు నీటికై..!
భంగపడంగ బాల్పడు కృ పాపరులెవ్వరు లేరుదాత..!
లెన్నంగను సున్నగాన పలినాటికి మాటికిబోవ నేటికన్..!

పల్నాటి ఊరిలో అంగడిలేదు, వరన్నం దొరకదు, శుభ్రతలేదు, ప్రేమానురాగాలులేవు, కనీసం మంచినీటి కోసం ప్రజలుపడే కష్టాలు వర్ణణాతీతం దాతలులేని ఈ ప్రాంతానికి మాటిమాటికి ఎందుకు వెళ్ళాలి అంటూ పల్నాడు భౌగోళిక స్వరూపాన్నీ తన ఆశు కవితతో 15 వశతాబ్దంలోనే చిత్రిక పట్టాడు శ్రీనాథ కవి. అలాంటి పల్నాడు నాగార్జునసాగర్ రాకతో వెలిగిపోతోంది. సజ్జన్నం పోయి వరన్నం వచ్చింది.నాగార్జునసాగర్ రాకతో పల్నాడు పులకించి పోయింది.నందికొండమీద ప్రాజెక్ట్ కట్టాలన్న వారిలో ధ్రమంగా కాసు బ్రహ్మానందరెడ్డి ఉన్నారు. నాడు ఆయన చేసిన కృషి కారణంగా నాగార్జున సాగర్ వచ్చిందని నేటికి పల్నాడు ప్రజలు చెప్పుకుంటారు. ఈ కుటంబం నుంచి మూడవ తరం వాడే కాసు మహేష్‌రెడ్డి. గురజాల నియోజవకర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన మహేష్‌రెడ్డి తాను ఎన్నికై అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయగానే పల్నాడు ప్రజలకు అత్యవరమైనది ఏమిటో పూర్తిగా అధ్యయనం చేశారు. ఏదైన ప్రమాదం జరిగినా, అత్యవర చికిత్స కావాలన్నా సుదూర ప్రాంతానికి వెళ్ళాఇ్సన పరిస్థితులు పల్నాడులో ఉన్నాయి. అత్యవసర వైద్య చికిత్స జరగకపోతే ప్రాణాలు కోల్పోవలసి వచ్చేది. ఇప్పటి వరకు పాలించిన ప్రభుత్వఅలు, ప్రజా ప్రతినిధులు పేదవాని వైద్యం విషయంలో నిర్లక్ష్యం చేశారని భావించిన కాసు మహేష్‌రెడ్డి ముఖ్యంమంత్రి వైఎస్ జగన్‌కు పల్నఆడు పరిస్థితులు వివరించి తొలి బడ్జెట్‌లోనే మెడికల్ కళాశాలను మంజూరు చేయించుకోగలిగారు.సుమారు రూ 500 కోట్లతో హేస్పటల్ కళాశాల నిర్మాణం చేపట్టారు.వైసిపి హయాంలో హస్పటల్ నిర్మాణం 80 శాతం కళాశాల 60 శాతం పూర్తయ్యాయి. ఆ తర్వాత వచ్చిన కూటమి ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేయడమేకాకుండా ఈ ఏడిది నుంచి కళాశాల, హస్పటల్ ప్రారంభానికి శ్రీకారం చుట్టింది. ఈనేఫధ్యంలో హస్పటల్ రావటానికి మూలకారణమైన కాసు మహేష్ రెడ్డికే మెడికల్ కళాశాల, హస్పటల్ తెచ్చిన ఘనతను సాధించుకున్నారు. నాడు కాసు బ్రహ్మానందరెడ్డి నాగార్జునసాగర్‌కు అంకురార్పణచేస్తే..నేడు ఆయన మనవడు కాసు మహేష్‌రెడ్డి పల్నాడుకు హస్పటల్, కళాశాల తెచ్చిన ఘనతను సాధించుకున్నారు. ఆధునిక సామాజిక దేవాలయాలు చెప్పబడుతోన్న నాగార్జునసాగర్, కళాశాల,హస్పటల్‌ను పల్నాడుకు మకుటాయమానంగా నిలుస్తుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. పల్నాడు అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన 'కాసు' కుటంబం:



పల్నాడు అభివృద్ధిలో కాసు కుటుంబం కీలక భూమిక ఫోషించదని చెప్పవచ్చు.కాసు బ్రహ్మానందరెడ్డి హయాంలో నాగర్జున సాగర్‌కు అంకురార్పుణ బుగ్గవాగు నిర్మాణం,మాచర్ల డిగ్రి కళాశాల, దాచేపల్లి, పిడుగు రాళ్ళ జూనియర్ కళాశాలు. మాచర్ల, చిలకలూరిపేట మున్సిపాలిటీలు ఉన్నాయి. కాసు వెంకట కృష్ణారెడ్డి హయాంలో అద్దంకి నార్కెట్ పల్లి హైవే నిర్మాణం,పోలీస్ సభ్ డివిజన్,గురజాల రెవిన్యూ డివిజన్ ఏర్పాటు,నర్సరావుపేటకు జేఎన్‌టియు కళాశాల,భూగర్భ డ్రైనేజి తదితర పనులు జరిగాయి. అదే విధంగా కాసు మహేష్ రెడ్డి హయాంలో పిడుగురాళ్ళ మెడికల్ కళాశాల, దాచేపల్లి, గురజాల మున్సిపాలిటీల ఏర్పాటు, పిడుగురాళ్ళ-జానపాడు రహదారిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి తీసుకొచ్చారు. పిడుగురాళ్ళ బైపాస్‌లు తీసుకొచ్చారు. మెత్తం మీద మూడు తరాలకు చెందని కాసు కుటుంబం పల్నాడులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు.

## ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలను
# వెంటనే ప్రారంభించాలి




**పల్నాడు, మార్చి 30, (మనసులో మాట):** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరిచి, ప్రభుత్వం ప్రకటించిన 2400 మద్దతు ధరకు, రైతు పండించిన మొత్తం పంటను కొనుగోలు చేయాలని రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేసి కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ పలనాడు జిల్లాలో దాదాపు లక్ష ఎకరాలకు పైగా మొక్కజొన్న సాగు చేయడం జరిగిందని, రైతులందరూ సన్నా చిన్నకారు రైతులు కావడంతో అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యాపారుల నుండి అప్పులు తీసుకొచ్చి పంట పండించడం జరిగింది. అదేవిధంగా మిగతా పంటలు దిగుబడి తగ్గడం, గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల మొక్కజొన్న సాగుకు రైతులు అధిక ప్రాధాన్యతనిచ్చి సాగు చేయడం జరిగిందన్నారు. తీరా పంట చేతికి వస్తున్న తరుణంలో ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలు తెరవకపోవడం వల్ల, రైతులు తమ కుటుంబ అవసరాల కోసం ప్రైవేటు దళారులకు 1500-- 1700 మధ్య అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ఈ రకంగా దాదాపుగా క్వింటాకు 700 రూపాయలు నష్టపోతున్నారు. దీనివల్ల రైతులు మరింత అప్పుల భారాలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరచి మద్దతు ధరకు పంటను కొని రైతులను ఆదుకొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. లేకుంటే రైతులు ఆగ్రహానికి ప్రభుత్వం గురి కావలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ, జిల్లా నాయకులు కె.వి.ఆర్ మోహన్ చందు, దర్శి . శేషారావు,చేకూరి సురేష్ రాజా, ముని వెంకటేశ్వర్లు, వై. సత్యనారాయణ, వెంకట రెడ్డి,బండారు వెంకట్రావు, పల్లపు శీను, రామకృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు పి మహేష్, జి.పిచ్చారావు, అమరలింగేశ్వరరావు పాల్గొన్నారు

# తండ్రి మృతి..
## కనురెప్ప మాటున కన్నీరు దిగమింగి పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థిని



**పల్నాడు, మార్చి 30, (మనసులో మాట):** పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం కుందూరు వారి పాలెం లో హృదయ విధారక సంఘటన చోటుచేసుకుంది. తండ్రి మృతి చెందిన బాధలో ఉన్న విధి ముందు నిలబడాల్సిన పరిస్థితి ఓ విద్యార్థిని జీవితంలో కనిపించింది. గ్రామానికి చెందిన భావన లక్ష్మి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తుంది. ఆదివారం రాత్రి ఆమె తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. తండ్రి మరణంతో కుటుంబం లో తీవ్ర విషాదం నెలకొని కుటుంబ సభ్యులు బంధువులు శ్లోక సముద్రంలో మునిగిపోయారు. క్లిష్ట సమయంలో భావన లక్ష్మి తీవ్ర మనోవేదనకు గురైనప్పటికీ తన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ధైర్యం కోల్పోకుండా కనురెప్ప మాటున కన్నీటిని దిగమింగుకొని సోమవారం ఉదయం పరీక్షా కేంద్రానికి వెళ్లి పదవ తరగతి పరీక్ష రాసింది. తండ్రి మృతి చెందిన పరిస్థితుల్లో కూడా పరీక్షకు హాజరై తన పట్టుదల విద్యపై నిబద్ధతను చాటుకుంది. ఈ ఘటన గ్రామస్తుల హృదయాలను కదిలించి కన్నీటి పర్యంతం చేసింది. ఆమె ధైర్య సాహసాలను గ్రామస్తులు ఉపాధ్యాయులు ప్రశంసిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వ లక్ష్యసాధన దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలి

**పల్నాడు, మార్చి 30, (మనసులో మాట):** పి4 పథకం ద్వారా 2047 నాటికి రాష్ట్రంలో ఒక్క పేద కుటుంబం కూడా ఉండకూడదు అనే కూటమి ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ అన్నారు. క్రోసూరు మార్కెట్ యార్డ్ లో జరిగిన పి4 జీరో పావర్టీ ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని .బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న తదితర మండలాల మార్గదర్శులు బెల్లంకొండ మండలానికి చెందిన పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావుకు ప్రశంసా పత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పి4 పథకం సాధారణ పథకం కాదని పేదల బ్రతుకులు మార్చే పథకం పై గ్రామ గ్రామాన అవగాన కల్పించాలన్నారు. పేదరికాన్ని నిర్మూలించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీతో తెచ్చిన పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు.మార్గదర్శులు పేద కుటుంబాలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి కృషి చేయాలనే ఉద్దేశంతో పి4 విధానాన్ని అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఐదు మండలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## నేషనల్ కెరీర్ సర్వీస్' పోర్టల్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పనకు
# కేంద్రం చర్యలు
### కాకినాడలో మోడల్ కెరీర్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం...
### ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానం...

**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..**
దేశవ్యాప్తంగా యువతకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే తెలిపారు. ఎన్.సి.ఎస్ పోర్టల్ ద్వారా నియమించిన ఉద్యోగాలు, ఖాళీల సంఖ్య, మోడల్ కెరీర్ సెంటర్లు ఏర్పాటు తదితర అంశాలపై సోమవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి బదులిచ్చారు. ఎన్. సి.ఎస్ పోర్టల్ ద్వారా దేశవ్యాప్తంగా 8.10 కోట్ల ఉద్యోగ ఖాళీలు సమీకరించగా, 4.47 కోట్ల నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పోర్టల్ లో నమోదు చేసుకోగా,ఇందులో ఆంధ్రప్రదేశ్ లో 18.68 లక్షల మంది నిరుద్యోగులు నమోదయ్యారని తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా 407 మోడల్ కెరీర్ సెంటర్లు ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలపగా, ఇందులో ఆంధ్రప్రదేశ్ లో 30 సెంటర్లు ఉండగా, కాకినాడలో ఒక మోడల్ కెరీర్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్. సి.ఎస్ పోర్టల్ ను అన్ని రాష్ట్రాలతో అనుసంధానం చేయడంతో పాటు, ఏఐ ఫీచర్లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం జోడించి మెరుగైన ఫలితాల కోసం ఇతర పోర్టల్స్ తో అనుసంధానం చేస్తున్నామని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వర్క్ షాపులు నిర్వహించడంతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్లు కేంద్రమంత్రి శోభా కరంద్లాజే వివరించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# గ్రామ అభివృద్ధికి సహకరిస్తుంటే మా బిల్లులే... కార్యదర్శి ఆపేసింది



**పల్నాడు, మార్చి 30,( మనసులో మాట):** గత స్థానిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచిగా గెలుపొందారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి గ్రామపంచాయతీ కార్యాలయానికి రావద్దంటూ పంచాయతీ కార్యదర్శి అడ్డుకుంటుంది. చేసిన పనులకు బిల్లులు చేయకుండా వేధిస్తుంది అంటూ పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూసాపురం గ్రామ సర్పంచ్ వేముల తిరుపతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉప సర్పంచ్ బత్తుల విజయలక్ష్మి, నాలుగో వార్డు సభ్యులు మేరుగా ఆదాం జ్యోతి, గ్రామ ప్రజలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. గ్రామంలో రూ. 3.75 లక్షలతో అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు ఇవ్వకుండా మనోవేదనకు కార్యదర్శి గురిచేస్తుందన్నారు. బిల్లులు మంజూరుకు పలుమార్లు పైకం ఇచ్చామనే ఆరోపణలు చేశారు. గ్రామపంచాయతీ నిధులను గ్రామ అభివృద్ధి కొరకు టిడిపి నేతలు పనులు చేస్తున్న ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా తీర్మానాలు ఇచ్చానని గుర్తు చేశారు. మేము చేసిన పనులకు బిల్లులు అడుగుతుంటే టిడిపి నేతలు అనుమతి కావాలని తెలుపుతున్నారని వాపోయారు. గత రెండు సంవత్సరాల నుండి పంచాయతీ కార్యాలయానికి రావద్దంటూ కార్యదర్శి హుకుం జారీ చేసింది అన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు గ్రామ పెద్దల విజ్ఞప్తి మేరకు పనులు ఎవరు చేసుకున్న సహకరించామని తెలిపారు. ప్రజల వద్ద నుండి ఇంటి పన్నులు ఆన్ లైన్ లో నమోదు చేయకుండా గ్రామస్తులు వద్ద నుండి నగదు స్వీకరించి రసీదులు ఇవ్వడం లేదన్నారు. కార్యదర్శి ఆగడాలపై గతంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన చర్యలు లేవు అన్నారు. ఎంపీడీవో కు ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. మేము చేసిన పనులకు వెంటనే బిల్లులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. వారి వెంట స్థానిక నాయకులు బత్తుల ఏడుకొండలు, సుబ్బారావు, వేముల బ్రహ్మేంద్ర, తమ్మిశెట్టి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
మంగళవారం 31 - 03 - 2026 

ఆర్థిక సంక్షోభంలో కూడా



# సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసాం

- బడ్జెట్‌ను సక్రమంగా వినియోగించుకోవాలి : జిల్లా ఇంచార్జ్ మంత్రి,హోం మంత్రి వంగలపూడి అనిత
- పరిమిత వనరులతో సమర్థవంతంగా పని చేయాలి
- రాష్ట్ర వాస్తవ ఆర్థిక పరిస్థితిని అవగాహన చేసుకోవాలి : ఎం.ఎస్.ఎం.ఈ మంత్రి కొండపల్లి
- జిల్లా గ్రోత్ రేట్ 15 శాతం సాదించడానికి కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ లక్ష్యం చేరాలి : జిల్లా కలెక్టర్

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 30 :** రాష్ట్రం లో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు ప్రాధాన్యతనిస్తూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసామని జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యక్రమాలను రూపొందించుకోవాలని, నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2026-27 బడ్జెట్ అవుట్ రీచ్ - మండల వారీగా కేటాయింపు కార్యక్రమం పై అవగాహనా సదస్సును ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో తొలుత జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి బడ్జెట్ అవుట్ రీచ్ లక్ష్యాలు - గత మరియు ప్రస్తుత పరిస్థితులపై పవర్ పాయింట్ ద్వారా వివరించారు. అనంతరం ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు కలిసి జిల్లాను ముందుకు తీసుకు వెళ్ళాలని అన్నారు. జిల్లాను పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా అభివృద్ధి చేయుడానికి ప్రణాళికలు వేయవలసి ఉందని, ఇటీవల కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఉద్యా నపంటల సాగుపై చక్కటి ప్రణాళికను రూపొం దించి ముఖ్యమంత్రికి వివరించారని తెలిపారు. శాఖల మధ్య సమన్వయం ఉండాలని , అప్పుడే నిధుల వృధాను నివారించి సక్రమంగా పని చేయ గాలుగుతామని తెలిపారు. ఖర్చు చేసిన నిధులకు వినియోగపత్రాలను కూడా అందజేయా లని, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ నిధులకు వినియోగప త్రాలను ఇవ్వకపోవడం వలన కేంద్ర నిధులు గతంలో రాలేదని, అంతే కాకుండా రాష్ట్రం కేటాయి ంచవలసిన వాటాను ఇవ్వకపోవడం వలన కూడా నిధులను రాబట్టలేక పోయామని అన్నారు. పథకాల అమలు లో శాసన సభ్యులతో చర్చించి ప్రాధాన్యత లను నిర్ణయించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ.,సెర్ప్ శాఖల మంత్రి కొండ పల్లి శ్రీనివాస్ మాట్లా డుతూ రాష్ట్ర విభజన తర్వాత మన రాష్టానికి ఆదాయ వనరులు తగ్గిపోయాయని, పరిమిత వనరులతో సమర్ధంగా పని చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.

అధికారు లు కూడా ప్రజా సేవకులు గానే భావించి బాధ్యతగా పని చేయాలనీ తెలిపారు. జిల్లా పెర్ కాపిటల్ ఆదాయాన్ని పెంచాల్సి ఉందని, ఉద్యాన సాగు ద్వారా ఇది సాధ్యమవుతుందని అన్నారు. బడ్జెట్ అవుట్ రీచ్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ఆర్థిక వాస్తవ పరిస్థితుల్ని ప్రజలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఉద్దేశ్యమని, ఇటువంటి ప్రయత్నం మొట్టమొదటి సారి చేయడం విశేషం అని అన్నారు. ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రా మిక వేత్త రావాలనే స్వయం ఉపాధిని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, దీని ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ప్రతి ఒక్క వ్యాపా రవేత్త మరో10 మందికి ఉద్యోగాలు కల్పించగలరని అన్నారు. జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా రాష్ట్ర, జిల్లా ఆర్థిక పరిస్తితుల్ని వివరించారు. ఆర్థిక అవాంతరాలు ఉన్నప్పటికీ అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత నిస్తోందని తెలిపారు. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లా 15 శాతం గ్రోత్ సాధించాలని లక్ష్యంగా పని చేస్తున్నా మని, అయితే అన్ని శాఖలు 'కీ' పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలను సాధిస్తే అనుకున్న 15 శాతం సాధ్యమవుతుందని తెలిపారు. 15 శాతం వృద్ధి సాధించడానికి మౌలిక వసతులు ముఖ్యమని, అలాగే పన్నుల సేకరణ శాఖలు శత శాతం పన్నులు వసూలు చేయాలనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, రుణాలను శత శాతం వినియోగించుకోవాలని, అప్పుడే కేంద్ర నిధులు విడుదల అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అవుట్ రీచ్ ప్రోగ్రాం లక్ష్యాలు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ - గత మరియు ప్రస్తుత పరిస్థితి , తీవ్రమైన ఆర్థిక పరిమితుల మధ్య సాధించిన ఘనమైన విజయాలు, బడ్జెట్ 2026-27 కీలక ముఖ్యాంశాలు , జిల్లాకు, నియోజక వర్గానికి, శాఖలకు కేటాయించిన నిధులపై సవివరంగా వివరించారు.

**జిల్లా సంక్షేమ పథకాలకు కేటాయింపు :**

జిల్లాకు సంక్షేమ పథకాల కోసం 2,265 .77 కోట్ల రూపాయలను కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్ టి ఆర్ భరోసా కోసం రూ. 1,417.77 కోట్లను, తల్లికి వందనం కోసం 341.95 కోట్లను , అన్నదాత సుఖీభవ కోసం 325.63 కోట్లు, దీపం - 2 క్రింద 118.62 కోట్లు, స్త్రీ శక్తీ -మహిళలకు ఉచిత బస్సు పథకం కు 30.37 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో పథకానికి 24.14 కోట్లు, మత్స్యకార భరోసాకు 7.60 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు.

**నియోజక వర్గాల వారీగా కేటాయింపు :**

ఈ బడ్జెట్ నందు బొబ్బిలి నియోజకవర్గానికి రూ. 325.94 కోట్లు , చీపురుపల్లి నియోజకవర్గానికి 297.43 కోట్లు, గజపతినగరం నియోజకవర్గానికి 427.43 కోట్లు , నెల్లిమర్ల నియోజకవర్గానికి 366.18 కోట్లు, రాజాం నియోజకవర్గానికి 301.92 కోట్లు, సాలూరు నియోజకవర్గానికి 63.47 కోట్లు, శృంగవరపుకోట నియోజకవర్గానికి 554.95 కోట్లు, విజయనగరం నియోజకవర్గానికి 765.68 కోట్లను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**శాఖల వారీగా కేటాయింపు :**

గ్రామీణ అభివృద్ధి శాఖకు 811.48 కోట్లు, వైద్య విద్య శాఖకు 350 కోట్లు, పోలవరం ప్రాజెక్ట్ కు 302.88 కోట్లు, ప్రజా రవాణా శాఖకు 186.53 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు 185.69 కోట్లు, బలహీన వర్గాల గృహ నిర్మాణానికి 155.73 కోట్లు, మహిళా అభివృద్ది మరియు శిశు సంక్షేమ శాఖకు 149.96 కోట్లు, కుటుంబ సంక్షేమ శాఖ కు 125.59 కోట్లు, పాటశాల విద్యా శాఖ కు 118.89 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో శాసన మండలి సభ్యులు డా. సూర్యనారాయణ రాజు, గాదె శ్రీనివాసులు నాయుడు, కావాలి గ్రీష్మ, ఇందుకూరి రఘురాజు, శాసన సభ్యులు కిమిడి కళా వెంకట రావు,నాగ మాధవి , అదితి గజపతి రాజు, కోళ్ళ లలిత కుమారి, బేబీ నాయన, జిల్లా ఎస్.పి ఏ.ఆర్. దామోదర్, కాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్వి, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ రత్నాజీ, డిసిసిబి చైర్మన్ నాగార్జున, మార్కెట్ చైర్మన్ బంగార్రాజు, ముఖ్య ప్రణాళికాధికారి బాలాజీ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 1112 గృహాలకు రూ.13.22 కోట్లు

## - శ్రీకాకుళం పట్టణంలో గృహ ప్రవేశం : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం , (మనసులో మాట) మార్చ్ 30 :** జిల్లాలో 1112 గృహాలకు రూ.13.22 కోట్లు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. 44వ వార్డులో ప్రధాన మంత్రి ఆవాస యోజన 2.0 కింద మంజూరైన గృహాన్ని సోమవారం స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ తో కలసి ఆయన గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఇల్లు మీ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదిగా, మీ కుటుంబానికి భద్రతగా ఉండాలని, మీ జీవితాల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం, అభివృద్ధి తీసుకురావాలని ఆశిస్తున్నట్లు లబ్ధిదారునికి చెప్పారు. పిఎంఎవై గ్రామీణ్ పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి ఏప్రిల్ నెలలో వస్తాయని, లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో 1112 గృహాలకు 13. 22 కోట్లు ఖర్చుఅయ్యిందన్నారు. పూర్తి అయిన గృహాలు నియోజక వర్గాల వారీగా చూస్తే ఆమదాల వలస నియోజకవర్గంలో 106, ఎచ్చెర్ల నియోజకవర్గంలో 112, ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 151, నరసన్నపేట నరసన్నపేట నియోజకవర్గంలో 55, పలాస నియోజకవర్గం లో 163, పాతపట్నం నియోజకవర్గంలో 201, శ్రీకాకుళం నియోజకవర్గంలో 324 గృహాలు పూర్తి చేసినట్లు చెప్పారు. లబ్దిదారుల కు పెండింగులో ఉన్న బిల్లులు సత్వరమే విడుదల చేయనున్నట్లు చెప్పారు. స్థానిక



శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ సొంతింటి కలను సాకారం చేసుకోవడం ప్రతి కుటుంబానికి ఒక గొప్ప ఆనందకరమైన క్షణమన్నారు. లబ్దిదారుల కలను నిజం చేయడం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని, పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా గృహ నిర్మాణాల్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 20 నెలల వ్యవధిలోనే మీ గృహాన్ని పూర్తి చేసినట్లు పేర్కొ న్నారు. రాష్ట్రంలో గత యేడాది 3 లక్షలు గృహ ప్రవేశాలు చేయగా, ఇందులో జిల్లాలో 12800 గృహ ప్రవేశాలు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం 2.50 గృహాలు గృహ ప్రవేశాలు చేస్తున్నట్లు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా గృహాలు మంజూరు జరుగుతుందన్నారు. పట్టణ హౌసింగ్ స్కీం కింద రూ.2.50 లక్షలను ప్రభుత్వం ఇస్తుం దన్నారు. ప్రభుత్వం పట్టాలు చేస్తే పట్టణంలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు వివరించారు. ఎపిఈఈడబ్ల్యుఐడిసి డెరక్టర్ పిఎంజె బాబు, గృహ నిర్మాణ శాఖ పిడి రమాకాంత్, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి డి. రమాకాంత్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కూర్మారావు, ఎపిఈఈడబ్ల్యుఐడిసి డెరక్టర్ పిఎంజె బాబు, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి, డిఈ సత్యాజి, ఎఈ మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో గ్యాస్ కొరత లేదు : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం , మార్చి 30 (మనసులో మాట) :** నర్సీపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మరిడి మహాలక్ష్మి అమ్మవారి పండుగ సందర్భంగా ప్రజలకు గ్యాస్ సిలిండర్ల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సరఫరాలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, వంట గ్యాస్ కోసం ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. పండుగకు సుమారు లక్ష మంది వరకు వస్తారు కాబట్టి, ప్రతి ఇంటికి బంధువుల రాకతో గ్యాస్ అవసరం పెరుగు తుందని గుర్తించి అధికారులతో మాట్లాడి ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు సుమారు 4,500 గ్యాస్ సిలిండర్లను నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోకి తెప్పించామని, మరో 2,000 సిలిండర్లు కూడా అందుబాటులోకి వచ్చాయని ఆయన వివరిం చారు. ఇంకా అవసరమైన మరో 2,000 సిలిండర్ల లోడ్ కూడా రాత్రికి చేరుకుంటుందని భరోసా ఇచ్చారు. నర్సీపట్నం పట్టణ ప్రజలకు గ్యాస్ విషయంలో ఎలాంటి ఇబ్బందీ ఉండదని, ఆన్లైన్లో బుక్ చేసుకుని స్థానిక ఎమ్మార్వోను సంప్రదిస్తే వెంటనే సిలిండర్ అందేలా చర్యలు తీసుకున్నామని ఆయన వెల్లడించారు. గ్యాస్ సమస్య ఉంటే నేరుగా ఎమ్మార్వోను కలిసి పరిష్కరిం చుకో వచ్చని, ఎవరూ ఆందోళన పడకుండా రెండు రోజుల పాటు ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆకాంక్షించారు.

## పిజిఆర్ఎస్ లో 14 అర్జీలు : అరకులోయ ఎంపీడీవో లోవరాజు

**అరకులోయ , మార్చి 30 (మనసులో మాట) :** అరకులోయ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం (పిజిఆర్ఎస్ )ప్రజా సమస్యలు పరిష్కారం వేదిక నిర్వహించడం జరిగిందని అరకులోయ మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి లోవరాజు తెలిపారు. అందులో భాగంగా 14 పంచాయతీలకును పలు పంచాయతీల నుండి 14 ఆర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. అరకులోయ మండలం మారుమూల పంచాయితీ బస్కి పరిధిలోగల జాకారవలస, కంజారాతోట, మరియు బస్కి గ్రామాల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందనిమరియు సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని అలాగేసుంకరమెట్టపంచాయతీ గందమెట్ట గ్రామంలో అంగన్వాడి భవనం నిర్మాణ బకాయి బిల్లులు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని పెదలబుడు జీపీ శురభాగూడ గ్రామంలో సీసీ రోడ్డు మరియు కల్వట్లు నిర్మించాలని పెదలబుడు గ్రామ పంచాయితీకి చెందినపాలకవర్గ వార్డు సభ్యులుపిర్యాదు చేసారన్నారు. అలాగే మారుమూల సిరగం పంచాయితీ కొడుపుంజువలస నుండి రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అలాగే వర్ర తోకవలస,మంచి నీటి సదుపాయము కల్పించాలని వర్ర గ్రామం లో సిసి రోడ్డు నిర్మించాలనివర్ర తోకవలస గ్రామం లో నూతన పాఠశాల భవనం మంజూరు కు చర్యలు చేపట్టాలనికొరకు, మాదల పంచాయితీ సరుబిడ్డ జంక్షన్ నుండి రాత్తగూడ వాయ పొట్టింగిపాడు పూర్తి కాకుండా నిలిచిపోయిన రోడ్డు ను పూర్తిచేయాలని ఫిర్యాదులు అందినట్టు ఎంపీడీవో లావరాజు స్పష్టం చేశారు.

# రహదారి పనులు గడువు లోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 30 :** ఏజెన్సీ ప్రాంత రహదారి పనులను ఉదాశీనత పనికిరాదని, గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం డోలి రోడ్ల నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ సోమవారం ఇంజినీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పనుల్లో జాప్యం పనికిరాదని, మెటీరియల్ సరఫరాలో లోపాలు లేకుండా కాంట్రాక్టర్లు త్వరితగతిన పనులు పూర్తిచేసేలా అధికారులు చొరవ చూపాలని అన్నారు. డెత్ వర్క్ ఫార్మేషన్, రోలింగ్, కాంపాక్షన్ పనులు పూర్తయినప్పటికీ, లేయర్ పనులు ఇంకా పూర్తి కాకపోవడం పట్ గ్రౌండ్ లెవల్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ పనులన్నీ వచ్చే నెల 10వ తేదీలోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముందస్తు ప్రణాళికతో మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా నిరంతరం ఫీల్డ్‌లో ఉండి పనులను పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజూ పనుల పురోగతికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సమర్పించాలని ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించి, యుద్ధ



ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు

## చంద్రబాబు ప్రభుత్వం సంకల్పం : ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం ,మార్చి 30 (మనసులో మాట) :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు సమకూర్చడం చంద్రబాబు ప్రభుత్వం సంకల్పమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం సోమవారం నిర్వహించిన నూతన గృహప్రవేశం కార్యక్రమం పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామంలో ఉత్సాహంగా జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర, నర్సిపురంలో కొత్తగా నిర్మించిన నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి రెండు లక్షల 50 వేల మంది అర్హులైన వారికి సొంత ఇల్లును చంద్రబాబు ప్రభుత్వం అప్పగించిందని తెలియజేశారు. పార్వతిపురం నియోజకవర్గం లో 23,000 మందికి ఇల్లు అందిస్తున్నామని నర్సిపురంలో 444 మందికి నూతన గృహప్రవేశాలు జరుగుతున్నాయని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం ఇల్లు పేరుతో ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. పట్టా ఒకరికి ఇచ్చి స్థలం మరొకరికి అప్పగించి గందరగోళానికి గురి చేసిందని మండిపడ్డారు.

ఆనాటి ఎమ్మెల్యే పట్టాలపై సంతకాలు చేసి ప్రజలను మోసం చేశారని మండి పడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు అప్పగిస్తుందని, పార్వతీపురం నియోజకవర్గంలో తాను ఆ బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇక్కడ జరుగుతున్న గృహప్రవేశాలు తమ సోదరీమణుల ఇళ్లల్లో జరుగుతున్నట్లు తాను ఆనంద పడుతున్నానని ఎమ్మెల్యే తెలియజేశారు. 2029 నాటికి అర్హులైన అందరికీ ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు అర్హత గల ఒంటరి మహిళలకు కూడా ఇల్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

# 2026-27 సంవత్సర బడ్జెట్ అంచనాల పై, జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమంలో సమీక్ష

## - జిల్లా ఇన్చార్జ్, స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**పాడేరు , మార్చి 30 (మనసులో మాట) :** జిల్లా అభివృద్ధి సంక్షేమ, ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ పనులపై సమీక్ష మరియు 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అంచనాల ఖరారుపై జిల్లా ఇంచార్జి మరియు స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్ అధ్యక్షతన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జిల్లా బడ్జెట్ అంచనాలపై రూ. 3,067.076కోట్లు, అరకు నియోజకవర్గనికి రూ.1,545.823కోట్లుగా, పాడేరు నియోజవర్గానికి రూ. 1,460.793 కోట్ల తో బడ్జెట్ అంచనాలు రూపొందించి నియోజకవర్గాల స్పెషల్ అధికారులతో 5 మంది సభ్యులతో నియోజకవర్గ స్థాయి కమిటీ ఏర్పాటుచేసి గ్రామ మండల నియోజకవర్గ అభివృద్ధి పనులు రూపొందించుకొని నిధులు ఖర్చు చేస్తారని తెలిపారు. జిల్లా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా అధికారులతో వ్యవసాయము, విద్య,వైద్య ఆరోగ్యము, ఉద్యానవన, స్త్రీ శిశు సంక్షేమం , అంగన్వాడి, డిఆర్డిఏ వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న రైతు భరోసా, అన్నదాత సుఖీభవ,పి ఏం కిసాన్,తల్లికి వందనం,ఎన్టీఆర్ భరోసా, దీపం, స్త్రీ శక్తి, వంటి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించారు . ఈ సమావేశంలో ప్రధానంగా గర్భిణీ స్త్రీలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జిల్లాలో వన్ స్టాప్ సెంటర్ల ద్వారా తీసుకుంటున్న చర్యలు, మార్మూల ప్రాంతాల రోడ్లు, డోలుమోత నివారణ అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బడ్జెట్



అంచనాల ఖరారు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలాలు, వివిధ శాఖలకు సంబంధించిన విభాగాల వారీగా బడ్జెట్ అంచనాలను కూలంకషంగా చర్చించి, తుది రూపం ఇచ్చారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. నిర్ణీత గడువులోగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శాఖల వారీ ప్రణాళికలు ముఖ్యంగా స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, తల్లికి వందనం పథకాలు పూర్తిచేశాలో అమలు జరిగాక చూడాలన్నారు. లబ్ధిదారులకు లబ్ధి ఏ విధంగా చేకూరాలని విషయాన్ని అధికారులు వివరించాలన్నారు. మార్మూల గ్రామీణ ప్రాంతాలలో ప్రతిపాదనలు పొంది ఇంతవరకు పెండింగ్ ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. స్కూల్ విద్యార్థులకు అమలు జరుగుతున్న భోజన,వసతి వంటి సౌకర్యాలు మౌలిక సదుపాయాలపై ఎటువంటి లోటు రాకుండా చూడాలన్నారు. ఏప్రిల్ 23 నుండి జూన్ 12 వరకు వేసవి సెలవు వెళ్లిన స్కూల్ పిల్లలకు తిరిగి స్కూలుకు రాగానే వారానికి రెండుసార్లు దగ్గరలో ఉన్న పి ఎస్ సి డాక్టర్లచే స్క్రీనింగ్ టెస్ట్ చేయించాలని సూచించారు. ఈ సమావేశాం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ26-27 సంవత్సరానికి అనుగుణంగా సకల సమన్వయంతో బడ్జెట్ ప్రణాళిక రూపొందించి వాటి ద్వారా రోడ్లు నీటి సదుపాయం ఇతర మౌలిక సదుపాయాల కు సంబంధించిన ప్రణాళికను రూపొందించి ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీపూజా, సహాయ కలెక్టర్ కె. సాకేత్, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్, రాష్ట్ర జానపద కలలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ ఒంపురు గంగలయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సతీష్ రెడ్డి, జిసిసి మెంబర్ బుర్ర నాగరాజు,ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందుల్లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం , మార్చి 30 (మనసులో మాట) :** నర్సీపట్నంలో ఈ నెల 31న పెద్ద జాతర, ఏప్రిల్ 1న జరిగే శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి పండుగకు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. సోమవారం ఆయన గుడి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించి, ఆలయ కమిటీకి పలు సూచనలు చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండు రోజుల పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా 70 సంవత్సరాలు దాటిన వృద్ధులకు కుడి పక్కన ఒక ప్రత్యేక క్యూలైన్, అలాగే ఎడమ పక్కన సాధారణ భక్తుల క్యూలైన్ ఏర్పాటు చేశామని, క్యూలైన్ల వద్ద భక్తులకు దారి చూపడానికి పోలీసులు, వలంటీర్లు అందుబాటులో ఉంటారని వివరించారు.

పవిత్రమైన ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు భక్తులు తమ చెప్పులను గుడి ముందు ఎక్కడ పడితే అక్కడ వదిలివేయకుండా, క్యూలైన్ ప్రారంభంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక టెంట్‌లో మాత్రమే విడిచిపెట్టి లోపలికి రావాలని సూచించారు. భక్తులు తమ వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలపాలని, పండుగ విజయవంతంగా జరగడానికి ఆలయ కమిటీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రసిద్ధ నాటక కళాకారులు శేషారావు ఆకస్మిక మృతి



**విజయనగరం , (మనసు లో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 30 :** నటులు దర్శకులు ప్రయోక్త అనువాదకులు రామాయణం భారతం గ్రంథాల ను ఇంగ్లీషు లోకి తర్జుమా చేసిన మహనీయులు కేవీ శేషా రావు. నాటక రంగమే కాదు విద్య రంగంలో సేవా రంగంలో అలాగే అనేక సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించిన మహనీయులు వారు మా నటరత్న నాటక పరిషత్ కి తొమ్మిది ఏళ్లుగా క్రమం తప్పకుండా ఆర్థిక సహాయం అందించిన మంచి మనిషి తన పుట్టిన రోజుకి కళాకారులను ఆహ్వానించి విందు భోజనం అందించి తృప్తి చెందిన మహానుభావుడు చదువుకునే పిల్లలను చేరదీసి వాళ్ళకు హాస్టల్ సదుపాయం కల్పించి వాళ్లకు ఎంతో సహకారం అందించిన మహా మనిషి ప్రేమ సమాజం ప్రాంగణానికి ఉన్న ఆ మహా ద్వారం నిర్మించిన మహనీయుడు అలాగే నటరత్న రంగస్థలం సేవ పురస్కారం తొలిసారిగా ఆయనను ఎన్నిక చేసి ఇవ్వడం మా అదృష్టం అలాగే కన్యాశుల్కం నాటకానికి సంపూర్ణ సహకారం అందించిన ఒక కళాభిపాసి నాటక పరిషత్తులు నిర్వహించిన ఘనులు ఇంకా ఎన్నో సామాజిక సేవలుచేసిన వారు లేని లోటు కళా రంగానికి తీరానిది.

## మన్యం జిల్లాలో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటన

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 30 :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేడు మన్యం జిల్లాలో పర్యటించనున్నారు.

ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరుగనున్న జీరో పవర్టీ P4 (పేదరిక నిర్మూలన) కార్యక్రమం ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా నిర్వహించే సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొననున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో కలిసి పథకం అమలు, పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై మంత్రి సమీక్షించనున్నారు. పేదరిక నిర్మూలన దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు.

## మౌన విస్ఫోటనం పతంజలి స్వరం : రచయిత్రి కుప్పిలి పద్మ



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 30 :** మౌన విస్ఫోటనం పతంజలి స్వరమని పతంజలి సాహితీ పురస్కార గ్రహీత కుప్పిలి పద్మ అన్నారు. భూమి గుండ్రంగా ఉందా? భూమి బల్లపరుపు గా ఉందా అన్న ప్రశ్న అలమండ గ్రామ కేంద్రంగా తలెత్తినా, అది విశ్వవ్యాపిత చర్చగా నేడు మారడం గమనించదగ్గ విషయమన్నారు. తన కవితలో ఫ్లైఓవర్ ని 'ఆకాశ వంతెన' అని రాసినందుకు పతంజలి ఫోన్ చేసి ప్రశంసించిన విధానం నాలో సమాజం పట్ల మానసిక క్రమశిక్షణకు దోహదపడిందన్నారు .గురజాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రచయిత్రి కుప్పిలి పద్మకి పతంజలి సాహిత్య పురస్కారాన్ని వేదిక ప్రతినిధులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వేదిక అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ అనేక రుగ్మలతో బాధపడుతున్న సమాజానికి తన అక్షరాలతో వైద్యం చేసిన హోమియోపతి కె.ఎన్.వై పతంజలి అని అన్నారు. తెలుగు భాష ఉన్నంత వరకూ సజీవం ఆయన రచనలు అన్నారు. జిల్లాకి చెందిన అంతటి గొప్ప రచయితని నేటి తరం ముందుకు తీసుకుని రావాలన్న సంకల్పంతోనే ఈ వేదికను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే అటు పాత్రికేయ రంగంలోనూ, ఇటు సాహిత్యంలోనూ తమదైన శైలిలో పతంజలిని అనుసరించిన వారిని ఎంపిక చేసి చిరు పురస్కారంతో గౌరవించుకోవడం మాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. వచ్చే ఏడాది పతంజలి 75వ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి సాహితీ సదస్సుని నిర్వహించనున్నామన్నారు. అలానే పతంజలి సాహిత్యాన్ని సాహితీవేత్త ఆల్తి మోహన్ పరామర్శించారు. రాజ్యాంగానికి గల నాలుగు ప్రధాన అంగాల లోపభూయిష్ట వ్యవహారాల మీద తన అక్షరాలతో దండెత్తారన్నారు.తను జీవిస్తున్న పాత్రికేయ రంగం వెనుక బాగోతాలను తూర్పారబట్టారన్నారు.స్వార్థం, అవినీతితనం నేటి సమాజంలో ఎంత అందవికారంగా ఉన్నదో తన నవలలో పట్టి చూపారన్నారు. ఆధునిక మహాభారతాన్ని 'గోపాత్రుడి ' రూపంలో రచించారన్నారు. స్థానికాంశంతో ఓ వ్యవస్థ లక్షణాన్ని విడమరిచి చెప్పారన్నారు. తన రచనా శైలికి వ్యంగ్యాన్ని జోడించి కొత్త తరం పాఠకులకు చూపన్నపాట అయ్యారన్నారు. ప్రజాసేవ పేరిట భూ వ్యాపారం చేస్తారని ఆనాడే ఊహించిన దార్శనికుడు పతంజలి అని రచయిత మహమ్మద్ ఖదీర్ బాబు వివరించారు. ప్రజా ఆహారపు అలవాట్లు తీర్పు కి లోబర చేటట్లు చేస్తున్న వర్తమానం మీద ఆనాడే తన కలంతో దండెత్తారన్నారు. భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకునే తరం రానురాను కనిపించని పరిస్థితి ఏర్పడుతోంది న్నారు. దీనికి ప్రధాన కారణం పెంపకంలో, విద్యాబోధన లో లోపమేనని అన్నారు. ఓర్పుతో తన ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన రచయిత్రి కుప్పిలి పద్మ అని అన్నారు. దారి తప్పిన పిల్లలను దగ్గరకు తీసుకుని పిల్లల్లో మార్పును తీసుకువచ్చే గొప్ప సంస్కర్త అన్నారు. పర్యావరణ స్పృహ ను సాహిత్యం కలిగి ఉండాలని చెప్పిన తొలి రచయిత్రి పద్మ అన్నారు. ఏ రంగంలో ఉన్నా కొనసాగించడం గొప్ప అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు ఎన్.కె.బాబు, వి.ఎం.కె. లక్ష్మణరావు, భళ్లమూడి నాగేంద్ర ప్రసాద్ పతంజలి కుటుంబ సభ్యులు డాక్టర్ ప్రతాప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం



**నర్సీపట్నం , మార్చి 30 (మనసులో మాట) :** నర్సీపట్నం మండలం మరియు, టౌన్ నాయకులకు కార్యకర్తలకు ప్రశిక్షణ కార్యక్రమం నర్సీపట్నం పార్టీ కార్యాలయంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు బోలెం అప్పన్న దొర, మండల అధ్యక్షులు నిద్ర శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు కిల్లాడ వెంకట సత్యనారాయణ విచ్చేసి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. బీజేపీ వక్తలు ఈ కార్యక్రమానికి విచ్చేసి కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కార్యకర్తలకు నాయకులకు, నాయకత్వ లక్షణాలు, మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలు, భారతీయ జనతా పార్టీ చరిత్ర గూర్చి ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరిగింది గ్రామీణ స్థాయి నుండి పార్టీని ఎలా బలోపేతం చేయాలి ప్రభుత్వ పథకాలు సామాన్య ప్రజలకు ఎలా చేరవేయాలని అనే విషయాలు ఈ శిక్షణ కార్యక్రమం లో వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు వందకు పైగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు . ఈ శిక్షణ కార్యక్రమంలో ఓబిసి జిల్లా కార్యదర్శి బోలెం శివ, సీనియర్ నాయకులు గాదే శ్రీనివాసరావు, కాళ్ళ సుబ్బారావు, గవిరెడ్డి త్రినాథ్, కోట్ని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు సేవలు చేయడమే మాతృభూమి సేవా సంఘం లక్ష్యం : అల్లక రాజు



**అనకావల్లి రూరల్ , మార్చి 30 (మనసులో మాట) :** పేద ప్రజలకు సేవలు చేయడానికి ఉత్తరాంధ్రలో మాతృభూమి సేవ సంఘం ఏర్పాటు అయినదని జిల్లా అధ్యక్షుడు అల్లక రాజు తెలిపారు. సోమవారం కారణం శ్రీను బండ బాలు భీముని శ్రీను తో కలిసి మండలంలో పేరొందిన హృదయ శాంతి వృద్ధాశ్రయంలో బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామంలో హృదయశాంతి వృద్ధుల ఆశ్రమం లో చీరల పంపిణీ చేయడం జరిగింది. దాదాపు 20 మందికి పేదలకు చీరల పంపిణీ జరిగింది. నిర్వాహకులు పొలమరశెట్టి ఆనందరావు తదితరులు నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాతృభూమి సేవా సభ్యులను సబ్బులు, షాంపూలు, బిపి షుగర్ మందులు అలాగే పరీక్షలు చేయించమని కోరారు. సంగం సభ్యులు స్పందిస్తూ త్వరలోనే ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్య సోదరులతో కలిసి మాతృభూమి సేవా సంఘం ద్వారా ఆ కార్యక్రమం కూడా చేస్తాము అని హామీ ఇచ్చారు.

## నీటి కొరతతో విద్యార్థుల ఇబ్బందులు
## పట్టించుకోని అధికారులు



**మాకవరపాలెం, మార్చి 30 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలం రామన్నపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో నీటి సమస్య గత రెండేళ్లుగా కొనసాగుతున్నప్పటికీ ఇప్పటికీ పరిష్కారం కాని పరిస్థితి నెలకొంది. పాఠశాలలో ఉన్న విద్యుత్ మోటార్ పూడిక కారణంగా పనిచేయకుండా నిలిచిపోయింది. దీంతో తాగునీరు, చేతులు కడుక్కోవడం, మరుగుదొడ్ల వినియోగం వంటి ప్రాథమిక అవసరాల కోసం విద్యార్థులు తీవ్ర కష్టాలు పడుతున్నారు. ప్రతిరోజూ సమీపంలోని చేతి బోరు నుంచి నీటిని తీసుకువచ్చి అవసరాలు తీర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నపిల్లలు ఇంతటి ఇబ్బందులు పడుతుండటం తల్లిదండ్రులను, గ్రామస్తులను కలవరపెడుతోంది. పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లభించలేదని విద్యార్థులు, గ్రామస్థులు వాపోతున్నారు. ప్రతిరోజూ ఇదే పరిస్థితి కొనసాగుతున్నా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ మాకిరెడ్డి అయ్యప్పను వివరణ కోరగా, "నా పదవీకాలం ముగిసే దశలో ఉండటంతో ఈ సమస్యపై పెట్టుబడి పెట్టలేము" అని సమాధానం ఇచ్చారు. మండల విద్యాశాఖ అధికారి స్పందిస్తూ, పాఠశాల నిర్వహణపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, పాడైన మోటార్‌ను మరమ్మతు చేసి పాఠశాలకు తక్షణమే నీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రభుత్వం చిరు వ్యాపారులను ఆదుకోవాలి

### - తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన చిరు వ్యాపారులు



**అనకాపల్లి రూరల్ , మార్చి 30 (మనసులో మాట) :** అనకాపల్లి పట్టణ పరిధిలో ఉన్న చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని చిరు వ్యాపారుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో చిరు వ్యాపారుల సంఘ సభ్యులు స్థానిక తహసీల్దార్ జి ఆనందరావుకు వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి పట్టణంలో ఎక్కువ గ్యాస్ (వాణిజ్య) వినియోగించుకుని చిన్నచిన్న హోటల్స్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్లు సకాలంలో అందించి ఆదుకోవాలని అన్నారు అలాగే ప్రభుత్వ బ్యాంకులు నుంచి తీసుకున్న రుణాల చెల్లింపు సులభ వాయిదాలను వాయిదా వేయాలని, అలాగే అధికారులు నిబంధనలు పేరుతో బనాయిస్తున్న అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, ఇబ్బందుల్లో ఉన్న మాకు ఆదుకోవాలని వారు ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కనిశెట్టి సురేష్ బాబు తో పాటు ఎన్ రాజు, కే రామకృష్ణ, కే రాజేశ్వరి, కే ధర్మేంద్ర, కాండ్రేగుల సూర్యనారాయణ, ఎం అప్పారావు, పి గణేష్, ఎస్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం : చింతకాయల పద్మావతి



**నర్సీపట్నం , మార్చి 30 (మనసులో మాట) :** మహిళలు పురుషులతో సమానంగా ఆర్థికంగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి స్పష్టం చేశారు. నర్సీపట్నం పురపాలక సంఘంలో రాష్ట్ర ప్రభుత్వం, మెప్మా మరియు ఎన్ఈసీసీ సంయుక్తంగా చేపట్టిన 'ఎగ్ కార్ట్' పథకాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, ప్రతి మహిళా సొంత కాళ్లపై నిలబడాలనే సదుద్దేశంతో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. అనకాపల్లి జిల్లాకు 10 ఎగ్ కార్టులు మంజూరు కాగా, నర్సీపట్నంలో ఐదుగురు అర్హులైన ఎస్హెచ్జీ మహిళలకు వీటిని పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. లబ్ధిదారులకు 35,000 విలువైన ఎగ్ కార్ట్, 15,000 విలువైన వంట సామాగ్రితో కలిపి మొత్తం 50,000 ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, దీనిని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని పద్మావతి వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె దిశానిర్దేశం చేశారు. వ్యాపారం చేసే క్రమంలో ప్రజల ఆరోగ్యంతో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, వంటకాల్లో ఎలాంటి కృత్రిమ రంగులు కలపకుండా, నాణ్యమైన నూనెలు వాడి ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే విక్రయించాలని పద్మావతి లబ్ధిదారులకు ప్రత్యేకంగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దనిమిరెడ్డి మధు, రాజ్ కుమార్, పైల గోవింద్, చింటూ, మార్కెట్ రాజ, మురళి, క్యాంటీన్ రాజు, రుత్తల కృష్ణ, ఎస్హెచ్జీ సభ్యులు, ఆర్పీలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్**
**- పార్వతీపురం మున్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా**




**పార్వతీపురం , (మనసులో మాట) మార్చ్ 30 :** మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) పార్వతీపురం మున్సిపల్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం పార్వతీపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట తెల్లవారి జామున మస్తరు సమయంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం శానిటేషన్ ఇన్స్పెక్టర్ టీ.ఫకీర్రాజుకు వినతి పత్రాన్ని అందించారు. మున్సిపల్ ప్రత్యేక అధికారి ఎన్.ప్రభాకర్ రెడ్డికు కార్మికుల సమస్యలును వివరించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, పార్వతీపురం మున్సిపల్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ సింహా చలం, నాగవంశం శంకర్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు 60 సంవత్సరాలకు రిటైర్ అయిన కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, చనిపోయిన కార్మికుని కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, 62 ఏళ్లకు రిటైర్మెంట్ వయస్సు పెంచాలని, చనిపోయిన కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా పిఆర్సి, వేతనాలు పెంచాలని, ప్రభుత్వమే నేరుగా కార్మికులకు జీతాలు చెల్లించే విధంగా చట్టబద్ధత చేయాలని, పట్టణ విస్తరణనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, కార్మికుల పనిముట్లను, క్యాబు ఆటో, ట్రాక్టర్ వాహనాలను మరమ్మతులు చేపట్టి తదితర సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.శివ, పి.వరద రాజు, బి.రవి, ఎం.మల్లేష్, జి.తిరుపతిరావు, గంపస్వామి, గంగ రాజు, సుజాత,ఇప్పలమ్మ, పాపాలమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ ఆకస్మిక తనిఖీ



**డుంబ్రిగుడ , మార్చి 30 (మనసులో మాట) :** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా శాఖా గ్రంథాలయంలో ఉమ్మడి జిల్లా చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను ,చదువరులను అడిగి ఈ గ్రంథాలయంలో గల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా



వారికి ఏమైనా కావలసిన అవసరాలను గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు కొత్తగా వచ్చిన పుస్తకాలు కొనుగోలు చేయమని కోరారు.వైఫై సేవలు ఆధునీకరణ చేస్తామని చైర్మన్ తెలియజేశారు.గ్రంథాలయ విధి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి సునీత, పాఠకులు,తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి రూ.25 వేల విరాళం



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 30 :** ప్రముఖ సేవాపరులు, వ్యాపారవేత్త గురాన సాధూరావు 10వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. చిల్ల పేట గ్రామంలో శ్రీ రామాలయ పునర్నిర్మాణం కోసం రూ. 25,000/- విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీకి అందజేశారు. సాధూరావు జ్ఞాపకార్థం వారి కుటుంబం చేసిన ఈ ఆర్థిక సాయాన్ని గ్రామస్థులు, భక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

## కార్గో హ్యాండ్లింగ్లో రికార్డు నెలకొల్పిన విశాఖపట్నం పోర్ట్ అథారిటీ




**విశాఖ / ఎంవిపి కాలని , మార్చి 30 (మనసులో మాట) :** కార్గ్ హ్యాండలింగ్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి విశాఖ పట్నం పోర్ట్ అథారిటీ రికార్డు నెలకొలిపింది. ఈ సంవత్సరం మార్చ్ నెల 28వ తేది నాటికీ 90.29 మిలయన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ చేసి రికార్డు నెలకొల్పి నట్లు విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అధికారులు తెలిపారు. ఈ కార్గోలో ఎక్కువగా రాక్ ఫాస్పేట్, అల్యూమినియం పౌడర్, మెగ్నీషియం ఓర్, స్టీల్ ప్లేట్, గ్రానైట్ బ్లాక్సు, ఆయిల్ తదితర ముఖ్యమైన సరుకులు ఉన్నాయ న్నారు. వీటి నౌకలు ఎగుమతి, దిగుమతలు పనులు కోసం ఎక్కువగా తమ పోర్టుకు వస్తున్నాయన్నారు. కేంద్ర నౌకాయాన మంత్రితవ్వ శాఖ ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేసి, ప్రగతి పథం వైపు విశాఖ పోర్ట్ అథారిటీ దూసుకు పోతుందన్నారు. పోర్టు యాజమాన్యం, అధికారులు, సిబ్బంది, కార్మికుల కృషి ఫలితంగా ఈ రికార్డు సాధ్యమైనట్లు పోర్టు యాజ మాన్యం తెలియజేసింది.

## వేసవిలో పరిశ్రమలు అప్రమత్తంగా ఉండాలి

### ఫ్యాక్టరీల తనిఖీ అధికారి రాంబాబు



**శ్రీకాకుళం , మార్చి 30 (మనసులో మాట) :** జిల్లాలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె. రాంబాబు ఒక ప్రకటనలో సూచించారు. ముఖ్యంగా ఫార్మా, రసాయన పరిశ్రమల్లోని రియాక్టర్లు, స్టోరేజ్ ట్యాంకుల వద్ద ఉష్ణోగ్రతలు పెరగకుండా శీతలీకరణ వ్యవస్థలు నిరంతరం పనిచేసేలా చూడాలని యాజమాన్యాలను ఆదేశించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ల వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, ఎలక్ట్రికల్ ఆడిట్ నిర్వహించి పాత వైరింగ్ను తక్షణమే మార్చుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పని ప్రదేశాల్లో తగినంత గాలి వెలుతురుతో పాటు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని రాంబాబు పేర్కొన్నారు. అగ్నిమాపక పరికరాల పనితీరును ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, అత్యవసర సమయాల్లో స్పందించేలా సిబ్బందికి మాక్ డ్రిల్స్ నిర్వహించాలని సూచించారు. భద్రతా నిబంధనలను అతిక్రమించి అజాగ్రత్తగా వ్యవహరించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వాహనదారులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం : సీఐ ఎం.వెంకటరమణ



**అనకాపల్లి టౌన్ ,మార్చి 30 (మనసులో మాట) :** జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా, ఎస్డిపిఓ అనకాపల్లి ఎం. శ్రావణి ఆదేశాల మేరకు, అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకట నారాయణ సబ్ ఇన్స్పెక్టర్లు శేఖరం, శేషగిరి రావు, ఆర్జునరావు, సత్యన్నారాయణ వారి ఆద్వర్యంలో అనకాపల్లి పట్టణంలోని ముఖ్య కూడళ్ల వద్ద వాహనదారులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అలా నడిపితే రూ. 10 ,000 జరిమానా లేదా జైలు శిక్ష విధించబడు తుందని తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ లేని వ్యక్తులకు తమ వాహనాన్ని ఇవ్వకూడదని సూచించారు. ముఖ్య ంగా రోడ్డు క్రాస్ చేస్తున్నప్పుడు యాక్సిడెంట్ జరిగే అవకాశం ఎక్కువగా ఉందని, కావున ఆగి చూసుకొని వెళ్ళవలెను, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థా నాలకు చేరుకోవాలని పోలీసులు ప్రజలను కోరారు.

# అర్ధాంతరంగా ఇళ్లు తొలగిస్తామనడం అన్యాయం

### - తొలగింపు ఆపాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను వేడుకున్న కాలనీ వాసులు



**పార్వతీపురం , మార్చి 30 (మనసులో మాట) :** గత 40ఏళ్లుగా నివాసముంటున్న మా ఇళ్లను అర్ధాంతరంగా తొలగిస్తామని 7వ సచివాలయ సిబ్బంది నోటీసులు జారీ చేశారని, ఇది అన్యాయమని పార్వతీపురం పట్టణం బైపాస్ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం పార్వతీపురం టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బోనెల విజయ చంద్రను కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బైపాస్ కాలనీ ప్రజలు మాట్లాడుతూ 40ఏళ్లుగా బైపాస్ కాలనీలో నివసిస్తున్నామని, ఈనెల 28వ తేదీన సచివాలయ సిబ్బంది వచ్చి నోటీసులు జారీ చేశారని, ఆ నోటీసులో సర్వే నెం.420 వరహాలగెడ్డ పక్కన కొంత భాగం ఆక్రమణకు గురైందని, ఆ స్థలంలో నిర్మించుకున్న కట్టడాలు మూడు రోజుల్లో తొలగించాలని పేర్కొన్నారన్నారు. గతంలో మా ప్రాంతం చాలాసార్లు వర్షపునీటి వరదలో ముంపునకు గురైందని, 20ఏళ్ల క్రితం పూర్తిస్థాయిలో మా కాలనీ ముంపునకు గురైతే ప్రభుత్వం రీసర్వే జరిపి రిటైనింగ్వాల్ నిర్మించిందన్నారు. అప్పటి నుంచి మా ఇళ్లను పునర్నిర్మాణం చేసుకొని జీవనం సాగిస్తున్నామని, ఇప్పుడు సచివాలయ ఉద్యోగులు వచ్చి ఈ ప్రాంతం ఆక్రమణకు గురైందని, మూడురోజుల్లో నిర్మాణాలు తొలగించాలని నోటీలసులు జారీ చేయడం అన్యాయమన్నారు. ఈ విషయంపై మీరు స్పందించి మాకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను బైపాస్ కాలనీవాసులు కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# శృంగవరపుకోట మండలంలో జాతీయ కమిషన్ పర్యటన వాయిదా



**శృంగవరపుకోట , మార్చి 30 (మనసులో మాట) :** జిందాల్ భూముల వ్యవహారంలో జరిగినఅక్రమాల విషయంలో నిజానిజాలను నిగ్గు తేల్చేందుకు జిందాల్ చుట్టుపక్కల ఉన్న గిరిజన గ్రామాలను సందర్శించేందుకు రావలసిన జాతీయ ఎస్టి కమిషన్ రాక వాయిదా పడింది.. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ మరియు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ సోమవారం నాడు వారి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు కీలక అంశాలను వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. శృంగవరపుకోటలో ఏర్పాటు చేయనున్న ఎం ఎస్ ఎం ఈ పార్కు ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లోనే ఉపాధి దొరుకుతుందని యువత వలస పోవాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ కృషితో ప్రముఖ సంస్థలు విశాఖ ప్రాంతంలో పెట్టుబడులు పెడుతున్నాయని తద్వారా రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో పోటీ పడేలా తీర్చిదిద్దు తామని చెప్పారు.. జండా సంస్థకు సంబ



ంధించిన భూ సేకరణలో పరిహారం లేదా R&R ప్యాకేజీ అందకపోయినా సమస్యలు ఉన్న రైతులు వెంటనే సంబంధిత ఎమ్మార్వో కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు... అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే కొందరు నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలును ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.. పరిశ్రమలు రావడం వలన కేవలం ఉద్యోగాలే కాకుండా రవాణా సేవా రంగాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. సమావేశం అనంతరం స్థానిక ఎస్టీ ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించడం జరిగింది.. జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జీ హుస్సేన్ పర్యటన నేపథ్యంలో ఈ ప్రాంతంలో పరిశ్రమల రాక మరియు స్థానిక గిరిజన ప్రజల సమస్యలను బోర్డు మెంబర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ వినతులు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ గొ శీపకృష్ణతో పాటు జిందాల్ బాధిత గిరిజనులు, టిడిపి కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కాలం చెల్లిన నిత్య అవసర వస్తువులను, అమ్మరాదు : డిమేండ్ చేసిన ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ బృందం



**చింతపల్లి , మార్చి 30 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం బలపం పంచాయితీ, ప్రతి ఆదివారం జరగబోయే సంతలో, కూరగాయల వ్యాపారులను, కిరణ్ షాప్ ఓనర్లను,చేపలు, చికెన్ మార్కెట్ల వాళ్లను, డిమాండ్ చేసిన ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ బృందం, ఈ క్రమంలో ఆర్టిఐ స్టేట్ వాయిస్ ప్రెసిడెంట్ పాంగి రాము మాట్లాడుతూ, తారీకు ముగిసిన వస్తువులను తెచ్చి వ్యాపారులు, అమ్ముతున్నా రని,దానివల్ల, కొనుక్కునే రైతులు తీవ్ర అనారోగ్యాలకు, గురవుతున్నారని, కూరగాయలను కూడా, ఎక్కువ రోజులు ప్లాస్టిక్ కవర్లో ప్యాకెట్ చేసి ఉంచుతున్నారని, అలా ఉంచినవి పురుగులు పట్టి, ఎన్నో కీటకాలతో తో కూడుకొని ఉంటాయని , అలాటి వాటిని కూడా అమ్మ రాదని,చేపలు చికెన్ వ్యాపారులు, ప్రాణాలతో ఉండే చేపలను కోళ్లను, తీసుకొచ్చి సంతలో అమ్మాలని, నచ్చిపోయి రెండు మూడు రోజుల్లో ఉన్న వాటిని అమ్ముతున్నారని, అలాంటి వాటిని కొనుక్కొని తింటున్న



ప్రజలు, ఎంతో అనారోగ్యాలకు గురవుతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు, సక్రమంగా తమ వ్యాపారాన్ని చేసుకోవాలని, డిమాండ్ చేశారు, ఈ క్రమంలో బలపం పంచాయితీ ప్రెసిడెంట్, రమేష్ నాయుడు, బలపం,పంచాయితీ ఎంపీటీసీ బాబురావు, పంచాయతీ పెద్దలు పాంగి రామకృష్ణ, ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ సభ్యులు, జి రామారావు, హ్యూమన్ రైట్స్ అల్లూరి జిల్లా కమిటీ, టీ, చిన్నబ్బాయి, ప్రజా సంకల్ప వేదిక జిల్లా కార్యదర్శి, బి పెంటయ్య, వి రాజు ఆర్టిఐ మండల్ ప్రెసిడెంట్, పి సత్తిబాబు మండల వాయిస్ ప్రెసిడెంట్, పి, యోసేఫ్ మండల సెక్రెటరీ, జి సోమరాజు హ్యూమన్ రైట్స్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, పి.కాంద్రు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్, ఎం చిట్టి బాబు.నాగేశ్వరరావు. పి వెంకన్న,పాంగి పాల్సు, కే శివయ్య, పి,లింగరాజు జి మోహన్, రాజుబాబు, చిరంజీవి, పంచాయతీ పెద్దలు, తదితర నాయకులు, నాయకులు కార్యకర్తలు, పాల్గొని డిమాండ్ చేశారు,

## నాటి మహాత్మ పర్యటన సందర్భంగా నేడు..స్వచ్ఛ కార్యక్రమం



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 30 :** జాతిపిత మహాత్మా గాంధీ జీ స్వాతంత్ర్య ఉద్యమం సమయం లో 1921 మార్చ్ 30న ప్రప్రథమంగా విజయనగరం రావడం జరిగింది. ఆ నాడు ప్రకాశం పార్కులో నాటి పెద్దలు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో గాంధీ ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకు ని విజయనగరంలో వారి పర్యటన గుర్తుగా మార్చ్ 30 వ తేదీ సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి ఆధ్వర్యంలోజరిగిన స్వచ్ఛకార్యక్రమం నిర్వహణ అనంతరం స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ పక్కన గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి సంస్థ సభ్యులు నివాళులర్పించడం జరిగింది..కార్యక్రమంలో గాంధి స్మారక నిధి సంస్థ ప్రతినిధులు.రొంగలి. పోతన్న. ధవల సర్వేశ్వరరావు. డైరెక్టర్ సుబ్బారాజు.. భానురాజా. జమ్ము. బంగారం. ఏ. బసవమూర్తి పి.షణ్ముఖరావు.చింతా నాగేశ్వరరావు.కొల్లి సత్యం కొల్లి. సింహాచలం. తది తరులు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణం

### - 14 మందికి డి.జి.పి. కమండేషన్ డిస్క్ అవార్డులు





**అనకాపల్లి టౌన్ , మార్చి 30 (మనసులో మాట) :** పోలీస్ శాఖలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, అసాధారణ ప్రతిభ కనబరిచిన అధికారులను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) ఇచ్చే ప్రతిష్టాత్మక 'డి.జి.పి. కమండేషన్ డిస్క్' అవార్డులు 2025 సంవత్సరానికి గాను ప్రకటించబడ్డాయి. ఈ పతకాల జాబితాలో అనకాపల్లి జిల్లాకు చెందిన 14 మంది పోలీస్ అధికారులు సిబ్బంది చోటు సంపాదించుకోవడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచింది. ఈ 14 అవార్డులలో 3 సిల్వర్ (వెండి) 11 బ్రాంజ్ (కాంస్య) పతకాలు ఉన్నాయి ఈ పథకాల్లో ఎల్.అప్పారావు, (సబ్బవరం పి.ఎస్.) వై.నరసింహ మూర్తి, (కె.డి.పేట పి.ఎస్.) కె.రమణ, (మునగపాక పి.ఎస్.)లు డీజీపీ సిల్వర్ డిస్క్ గ్రహీతలు. వై.తారకేశ్వర రావు, ఎస్సై (కె.డి. పేట పి.ఎస్.) బి.సురేష్ బాబు, ఎస్సై (ఐ.టి కోర్) బి.అప్పారావు, ఏఎస్సై- (కొత్తకోట పి.ఎస్.) బి.శ్రీనివాస రావు, హెచ్.సి- (సబ్బవరం పి.ఎస్.) ఎం.హేమంత కుమార్, హెచ్.సి- (డి.సి.ఆర్.బి) ఎస్.వరాహ బాబు, హెచ్.సి- (డి.ఎస్.బి) కె.చిరంజీవి, హెచ్.సి- (కె.డి.పేట పి.ఎస్.) బి.సత్యనారాయణ,లి పీసీ- (పరవాడ పి.ఎస్.) బి.గోవింద రావు, పీసీ- (ఐటి కోర్) పి.ఎస్.జి.పవన్ కుమార్,లి పీసీ- (పాయకరావుపేట పి.ఎస్.) ఏ.ఎస్.కృష్ణ మూర్తి,లి ఏ.ఆర్ పీసీ- (డి.ఏ.ఆర్.) డీజీపీ బ్రాంజ్ డిస్క్ లు వచ్చిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ పతకాలు సాధించిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఐటి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు, పీసీలు బి.గోవింద రావు, ఏ.ఎస్.కృష్ణ మూర్తి డి.సి.ఆర్.బి హెచ్.సి ఎం.హేమంత కుమార్ లకు ఎస్పీ స్వయంగా పతకాలు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ లక్షణా మూర్తి, సైబర్ క్రైమ్ సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు. "పోలీస్ సిబ్బంది నిరంతరం ప్రజల రక్షణ కోసం శ్రమిస్తూ, వృత్తిపరమైన నైపుణ్యాలను ప్రదర్శించాలి. ఇలాంటి అవార్డులు సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపుతాయని, భవిష్యత్తులో మరింత మంది సిబ్బంది ప్రశంసాపూర్వకమైన విధులు నిర్వహించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు."

## రౌడీ షీటర్లు తస్మాత్ జాగ్రత్త..సత్ప్రవర్తన కలిగి ఉండాలి : హార్బర్ డివిజన్ ఏసిపి చిట్టిబాబు హితవు



**మల్కాపురం , మార్చి 30 (మనసులో మాట) :** మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లకు విశాఖ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హార్బర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ చిట్టిబాబు పలు సూచనలు ఇస్తూ, మల్కాపురం పోలీస్ స్టేషన్లో పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, వారి కదలికలను నిత్యం గమనిస్తూనే ఉంటున్నామని, దీనిలో భాగంగానే బిఎన్ఎస్ 2023 (భారతీయ నాగరిక సురక్ష సంహిత) చట్టం ప్రకారం సెక్షన్ 129 (ఈ) ప్రకారం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో ఒక సంవత్సరం కాల వ్యవధి వరకు సెక్యూరిటీ బాండ్లతో పాటు ఒక్క లక్ష లేదా రెండు లక్షల రూపాయలు చెల్లించి బైండోవర్ చేసే విధంగా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు రిజిస్టర్ చేసుకుని అనంతరం సత్ప్రవర్తనతో మెలిగి శాంతి భద్రతలకు ఎటువంటి భంగం కలిగించకుండా, ఎటువంటి నేరాలకు పాల్పడకుండా ఉండాలని, ఎటువంటి నేరాలకు పాల్పడిన, ప్రోత్సహించిన కూడా చట్ట ప్రకారం బాండ్లలో ఒప్పందం ప్రకారం నిబంధనలను ఉల్లంఘించినట్లే అని అది నేరం కింద పరిగణించబడుతుందని , అటువంటి వారికి సెక్షన్ 141 ,142 జైలు శిక్షతో పాటు బాండ్లలో లో ఉన్న నగదును జప్తు చేయడం జరుగుతుందని, రౌడీ షీటర్లకు హెచ్చరిస్తూ ఇకనుంచి ఎటువంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన రౌడీషీటర్ల కు హెచ్చరించారు. సమావేశంలో మల్కా పురం శాంతి భద్రత విభాగ సిఐ గొలగాని అప్పారావు, ఎస్సై నాయుడు తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామ్ కీ ఫార్మా సిటీలో భారీగా గంజాయి దగ్ధం



**అనకాపల్లి టౌన్ , మార్చి 30 (మనసులో మాట) :** మాదకద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఈగల్ వింగ్ సంయుక్తంగా భారీ స్థాయిలో గంజాయి నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాం తాల్లో ఐదు వేర్వేరు కేసుల్లో ఎన్ సి బి స్వాధీనం చేసుకున్న సుమారు 1108 కిలోల గంజాయిని సోమవారం నాడు శాస్త్రీయ పద్ధతిలో దగ్ధం చేశారు. పరవాడ మండలం, తానం గ్రామంలోని రామ్ కీ ఫార్మా కంపెనీలో ఉన్న అత్యాధునిక ఇన్సినరేషన్ ప్లాంట్లో ఈ కార్యక్రమం జరిగింది. ఎన్సీబీ జోనల్ డైరెక్టర్ పంకజ్ కుమార్ ద్వివేది, సూపరింటెండెంట్ రాజన్ కుమార్, ఈగల్ ఎస్పీ నగేష్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ డిస్ట్రక్షన్ ప్రక్రియ పూర్తయ్యింది. బహిరంగంగా కాల్చకుండా, కాలుష్య నియంత్రణ ప్రమాణాలను పాటిస్తూ ఇన్సినరేషన్ మెషీన్ ద్వారా గంజాయి ని నిర్వీర్యం చేశారు



. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులతో పాటు ఎన్సిబి విభాగం ఇన్స్పెక్టర్ కె.కిరణ్బాబు ఈగల్ విభాగం ఇన్స్పె క్టర్లు డాక్టర్ కళ్యాణి, ధనుంజయ నాయుడు అనకాపల్లి ఈగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధి కారులు మాట్లాడుతూ, డ్రగ్స్ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని, యువతను వ్యస నాల బారి నుండి కాపాడేందుకు ఇటువంటి తనిఖీలు నిర్మూలన చర్యలు నిరంతరం కొనసా గుతాయని స్పష్టం చేశారు. పట్టుబడిన మత్తు పదార్థాలను ఎప్పటికప్పుడు కోర్టు అనుమతితో ఇలాగే ధ్వంసం చేస్తామని పేర్కొన్నారు.

## గంజాయి మత్తు పదార్థాలకు, దూరంగా ఉండాలని హెచ్చరించిన అన్నవరం ఎస్సై సాయిరామ్



**చింతపల్లి , మార్చి 30 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం బలపం పంచాయితీ కోరుకొండ, సంతలో ఇరువురి గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు యువతీ యువకులకు, గంజాయి, మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు, బానిసవ్వొద్దని, లేనిచో కఠిన చర్యలు తప్పవని, హెచ్చరించిన, అన్నవరం ఎస్సై సాయిరామ్, ఈ క్రమంలో సైబర్ నేరగాల గురించి అవగాహన కల్పిస్తూ, సైబర్ నేరగాళ్లు, మీకు ఫోన్లు చేసి ఓటీపీలు చెప్పమని, అడుగుతుంటారు, ఓటిపి విషయంలో కూడా జాగ్రత్త పడాలని, అమ్మ ఒడి పడలేదు రైతు భరోసా, అలాగే కొన్ని,ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలు అన్నిటిని కూడా, మీకు పడకపోవడానికి కారణం బ్యాంక్ అకౌంట్ నంబర్ చెప్పమని, చెప్తుంటారు, అలాంటి వాటిని అస్సలు నమ్మొద్దని, ప్రజలు ముందుగానే అప్రమత్తంగా ఉండాలని, సూచించారు, ఈ క్రమంలో బలపం పంచాయితీ సర్పంచ్,రమేష్ నాయుడు ఎంపీటీసీ, బాబురావు, పంచాయతీ పెద్దలు పి రామకృష్ణ, ఆర్టిఐ స్టేట్ వాయిస్ ప్రెసిడెంట్ పాంగి రాము, ఆర్టిఐ జిల్లా హ్యూమన్ రైట్స్, కమిటీ గెమ్మెలి రామారావు, తదితర నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## గురుప్రసాద్‌కు తెలుగు స్వర్ణ నందీ పురస్కారం



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 30 :** రాజమహేంద్రవరంలో జరిగిన జాతీయ సాంస్కృతిక వైభవోత్సవంలో శ్రీనాథ కవిసార్వభౌముని 13వ తరం వారసులు కావూరి శ్రీనివాస శర్మ చేతులమీదుగా విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన రచయిత, సాహితీవేత్త సముద్రాల గురుప్రసాద్ తెలుగు స్వర్ణ నందీ పురస్కారాన్ని స్వీకరించారు. తెలుగు సాహిత్యంలో విశేష కృషితో పాటు,తెలుగు భాష పరిరక్షణ కోసం చేస్తున్న కృషికి గాను పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు 10వ తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు, కవయిత్రి మొల్ల 14వ తరం వారసులు మున్నెల్లి శివశంకరయ్య, పిఠాపురం సంస్థాన రాజవంశీకులు రాజారావు వేంకట మహీపతి రామరత్నరావు బహద్దూర్, మాజీ పార్లమెంటు సభ్యులు మిడియం బాబూరావు, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## అప్పుల బాధ తాళలేక వ్యాపారి ఆత్మహత్యాయత్నం



**కంచరపాలెం , మార్చి 30 (మనసు లో మాట) :** అప్పుల బాధ తాళలేక ఓ కిరాణా వ్యాపారి జిల్లా కోర్టులోని జడ్జి ఎదురుగా ఆత్మ హత్యకు ప్రయత్నించిన సంఘటన కలకలం సృష్టిస్తుంది. వెంటనే కోర్టు సిబ్బంది గమనించి ఆ వ్యాపారిని కేజీహెచ్ కు తరలించడంతో ప్రాణపాయం తప్పింది. జగదాంబ జంక్షన్, ఎల్లమ్మ తోట సమీపంలో నివాసముంటున్న కే శ్రీనివాసరావు (42)కు భార్య, పిల్లలు ఉన్నారు. స్థానికంగా జయరాం కిరాణా జనరల్ స్టోర్ పేరుతో దుకాణాన్ని శ్రీనివాసరావు నడుపుతున్నాడు. వ్యాపారం సరిగా లేక ఇటీవల శ్రీనివాసరావు స్థానికంగా అప్పుల పాల య్యాడు. దీంతో ఫైనాన్సర్ లు తీసుకున్న డబ్బులు చెల్లించాలని కిరాణా దుకాణం వద్దకు చేరుకొని వేధించడం ప్రారంభించారు.

వేధింపులు తాళలేక సోమవారం ఉదయం సుమారు పదిన్నర గంటల సమయంలో జిల్లా కోర్టుకు చేరుకొని న్యాయమూర్తి ఎదురుగా తనకు న్యాయం చేయాలని, లేదంటే చావే గతి అని పురుగుల మందు సేవించి శ్రీనివాసరావు ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అక్కడే ఉన్న కోర్టు సిబ్బంది గమనించివెంటనే అతనిని 108 అంబులెన్స్ ద్వారా కేజీహెచ్ కు తరలించారు. వైద్యులు అతనిని పరిశీలించి శ్రీనివాసరావు సేవించిన పురుగుల మందును ప్రస్తుతం అతని చేత కక్కిస్తున్నారు. ప్రస్తుతానికి ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు చెప్పన్నారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు కేజీహెచ్ చేరుకొని ఆత్మహత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. సీఐ ఎర్రంనాయుడు నేతృతంలో రెండో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులకు సన్మానం



**చీడికాడ , మార్చి 30 (మనసులో మాట) :** మండలంలో బయలు పూడి చుక్కపల్లి చీడికాడలో పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తూ ఇతర మండలాలకు బదిలీపై వెళ్లిన నాగేశ్వరరావు రామలింగేశ్వరరావు సన్యాసిరావును ఎంపీపీ జయమ్మ ఎంపీడీవో హేమ సుందర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం చీడికాడ మండల పరిషత్ కార్యాలయంలో శాలువ కప్పి ఘనంగా సత్కరించారు అలాగే పదోన్నతి పై వెళుతున్న చెట్టుపల్లి తుని వలస అడివి అగ్రహారం పంచాయతీ కార్యదర్శుల మునిషా బేగం సుజాత వై అశోకును ఎంపీపీ జయమ్మ ఎంపీడీవో హేమ సుందర్ పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ధర్మి శెట్టి స్వాతి కిమిడి చిన్నమ్మలు కోనాం రిజర్వాయర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల చిన్నంనాయుడు మండలానికి చెందిన సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ముగిసిన బిజెపి శిక్షణా తరగతులు



**కే కోటపాడు , మార్చి 30 (మనసులో మాట) :** బిజెపి మండల ముఖ్య కార్యకర్తల ప్రశి క్షణా తరగతులు ఆదివారం సాయంత్రం తో ముగిసాయి. మండలంలోని కింతాడ శివారు బత్తివానిపాలెం గ్రామంలో గల విశాఖ డైరీ బల్క్ కూలింగ్ సెంటర్ ప్రాంగణంలో శనివారం సాయంత్రం ప్రారంభమైన ఈ శిక్షణా తరగతులు జిల్లా కార్యవర్గ సభ్యుడు శరడం సన్యాసినాయుడు, మండల బిజెపి అధ్యక్షురాలు పైలా అమ్మాజీ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణ తరగతుల్లో పలువురు వక్తలు మాట్లాడుతూ బిజెపి సైదాంతక పునాది అంశంపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బిజెపి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను గూర్చి కార్యకర్తలకు విశదీకరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సోషల్ మీడియాని కూడా మనం విస్తృతంగా ప్రచారం చేయాలని మన దేశ ప్రధాని పేదలకు దేశ అభివృద్ధికి చేస్తున్న పథకాలను అభివృద్ధి పనులను కార్యకర్తలకు వివరించారు.

ఆదివారం సాయంత్రం వరకు జరిగిన రెండు రోజుల శిక్షణ తరగతుల్లో వివిధ అంశాలపై కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం ద్వారా బిజెపిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే ధ్యేయంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు బిజెపి సీనియర్ నాయకులు చల్లా సత్యనారాయణమూర్తి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విశాఖ డైరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్, శరగడం సన్యాసినాయుడు, దొగ్గ ఈశ్వర ప్రసాద్, ఇమంది సన్యాసిరావు, సబ్బవరపు శివ, కొమార అప్పారావు తో పాటు వివిధ గ్రామాలకు చెందిన సుమారు 100 మందికి పైగా బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



**పార్వతీపురం , మార్చి 30 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం నియోజకవర్గంలో సోమవారం నాడు ఎం ఆర్ నగర్ పంచాయతీ లో గల మత్స్యకారులను కలిసిన పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన మోహన్ మత్స్యకారుల యొక్క సమస్యలు అడిగి తెలుసు కున్నారు.పార్వతీపురం నియోజకవర్గం పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతంకై ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మార్ నగర్ పంచాయతీలో గల మత్స్యకారులను కలిసి వారి యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు మత్స్యకారుల సంఘం నాయకులు ప్రభుత్వ రాయితీలు ఇప్పించాలని, చెరువుల లీజు తగ్గించాలని, చేప పిల్లలు పెంపకానికై చెరువులలో సరైన వసతులు కల్పించి మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు వృద్ధులైన మత్స్యకారులకు పెన్షన్ మంజూరు చేయాలి అని మత్స్యకార సొసైటీలో భాగముగా ప్రతి ఒక్క మత్స్యకారుడికి ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు మత్స్యకారుల డిమాండ్స్ను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని చెరువుల లీజు, మత్స్యకారుల సంక్షేమం కోసమై కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని మత్స్యకారుల సహాయ సహకారాలు కాంగ్రెస్ పార్టీకి అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్ల సింగు రవికుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలక రంజిత్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొక్కాపు వెంకటరమణ మరియు గ్రామ పంచాయతీ పెద్దలు పాల్గొన్నారు

## తెలుగును విస్మరించవద్దు : పద్మవిభూషన్ యార్లగడ్డ



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 30 :** నేటి తరం తెలుగును విస్మరించకూడదని తెలుగు భాషకు పట్టం కట్టాలని కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారగ్రహీత పద్మభూషణ్‌డాక్టర్ యార్లగడ్డ పిలుపునిచ్చారు. స్థానిక క్షత్రియ పరిషత్‌లో నవ్యాంధ్రా రచయిత్రుల సంఘం (నరసం) ఉత్తరాంధ్ర సదస్సు సంఘం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైయిన ఆయన మాట్లాడుతూ వ్యవహారిక భాషకోసం మహాకవి గురజాడ .గిడుగు చేసిన కృషి శ్లాఘనీయమని వారి ఆశయాలను నిరంతరం కొనసాగించేందుకు రచయితలు, కవులు,కృషి చేయాలని అన్నారు. 80 మందికి పైగా యువతులు తమ కలం ద్వారా కొత్త వాణిని కవితల ప్రక్రియలో విన్పించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఏ పూసపాటి అదితి గజపతి, జ్యోతి ప్రకాశనం చేసారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఎసఎం,



మంత్రి మరియుఎపి.నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీచైర్మన్ కొండపల్లి శ్రీనివాస్, ,నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షులు తేళ్ళ అరుణ,జిల్లాఅధ్యక్షులు,రచయిత్రి చివుకుల శ్రీలక్ష్మి, భోగరాజులక్ష్మి,తోపాటు పలురచయితల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాతృ భాష ప్రాధాన్యత,రాష్ట్రంలో నవ్యాంధ్ర రచయిత్రులు చేస్తున్న కృషిని అతిథులు అభినందించారు. పలు కవితా సంకలనాల పుస్తకాలు ఆవిష్కరించారు. ప్రముఖ ఆచార్యులు చిలుకూరి శాంతమ్మతోపాటు కవు లు,రచయితలను సత్కరించారు. సాహితీ,కార్యక్రమా లలో భాగంగా నర్తన శాల విద్యార్థులు నృత్యాలు గంట్యాడ మండలం ఎపి మోడల్ రెసిడెంట్ స్కూల్,కళాశాల విద్యార్థుల కవితా పఠనాలు పలువురిని ఆకట్టు కున్నా యి. 73మంది రచయిత్రులను సభలో సత్కరించారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు పరం చేయొద్దు : సిఐటీయు




**రోలుగుంట , మార్చి 30 (మనసులో మాట) :** మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రైవేటుపరం చేయొద్దని రోలుగుంట ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటీయు నాయకులు కే ప్రసన్న మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ పేరుతో ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రైవేటుపరం ప్రయత్నిస్తుందని ఈ పథకంలో జిల్లావ్యాప్తంగా నాలుగు వేల మంది మహిళలు పనిచేస్తున్నారని అన్నారు. పథకాన్ని ప్రైవేటుపరం చేస్తే ఈ 4000 మంది పరిస్థితి ఏంటి అని నిడదీశారు. ఈ పథకాన్ని ప్రైవేటుపరం చేయడం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు 10000 ఇవ్వాలని ఐడి కార్డులు ఇవ్వాలని యూనిఫారం భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు ఈరెల్లి చిరంజీవి మధ్యాహ్నం భోజనం సంగం నాయకులు అమ్మాజీ, రమ, వరహాలమ్మ, ఈశ్వరమ్మ, పాల్గొన్నారు.

## కొబ్బరి తోట వీధిలో సీతారాముల కళ్యాణం మహోత్సవం



**వి మాడుగుల ,మార్చి 30 (మనసులో మాట) :** మాడుగుల కొబ్బరితోట వీధిలో గల శ్రీ సీతారామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవ సందర్భంగా ఏకాదశి రోజు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వైభావంగా జరిగింది ఈ కళ్యాణంలో 12మంది దంపతులు కూర్చొని కళ్యాణం జరిపారు ఈ కార్యక్రమం కి సుమారు 300మంది భక్తులు పాలుగొని కళ్యాణం తిలకించి స్వామి వారి తలంబ్రాలు తీర్థ ప్రసాదం స్వీకరించరు. మంగళవారం ఆలయం వద్ద కొబ్బరితోట వీధి యూత్ ఆధ్వర్యంలోఅన్న ప్రసాద వితరణజరుగును శుక్రవారం రాత్రి 7గంటలకు శ్రీ సీతారాములు పుష్పాంజలి సేవ కార్యక్రమం ఉత్సవాలు ముగుస్తాయి, అని కార్యక్రమం నిర్వహకులు తెలియు చేశారు

## బాధితుల సమస్యలను చట్టపరిధిలో తక్షణమే పరిష్కరించాలి




**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 30 :** జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఆదేశాలతో ఎస్.సి.ఎస్.టి. సెల్ డీఎస్పీ ఎం.వీరకుమార్ సోమవారం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులకు తెలిపారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్పీ 31 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 10, కుటుంబ కలహాలకు సంబంధించినవి 2, మోసాలకు పాల్పడినట్లు 3, ఇతర అంశాలకు సంబంధించినవి 16 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారు లు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను అదనపు ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ సిఐ వైకుంఠ రావు, ఎసఐ ప్రభావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారి గోయి పూడ్చడంతో విరమించిన రాస్తా రోకో



**జియ్యమ్మవలస , మార్చి 30 (మనసులో మాట) :** ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు కూనేరు వద్ద జాతీయ రహదారిపై ఉన్న గోయి ని సోమవారం ఆర్.అండ్ బి అధికారులు పూడ్చివేశారు. 30వ తేదీ లోపు గాని ఈ గోయి పూడ్చపోతే 30వ తేదీన పెద్ద ఎత్తున చేస్తామన్న రాస్తారోకో విరమించుకోవడం జరిగిందని సి.పి.ఎం ప్రతినిధి సాంబమూర్తి తెలిపారు. కూనేరు తో పాటు చొల్ల పదం,ఇంద్రానగరం, మరియు గాంధీనగరం వద్ద ఉన్న గొయిలన్నీ జెసిపి తో అధికారులు పూర్తి చేసారని తెలిపారు. ఆ గోయి లోనికి వర్షపు నీరు వెళ్ళకుండా, పక్కకు వెళ్లే విధంగా జేసిబి తో పనిచేసారన్నారు. దీనివలన ఒరిస్సా ఇటు ఆంధ్రకు వచ్చిన ప్రయాణికులకు, వాహనదారులుకి కొంత ఊరట కల్గిందన్నారు. ఈ జాతీయ రహదారి పార్వతీపురం నుండి కూనేరు వరకు మధ్య మధ్యలో ఉన్న చిన్న చిన్న గోతులు పూడ్చి వేసి అటు వాహనదారులకు ఇటు ప్రయాణికులకు ఎటువంటి ప్రమాధాలు జరగకుండా రక్షణ కల్పించాలని కోరారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ పార్వతీపురం నుండి కూనేరు వరకు రహదారులపై పెద్ద పెద్ద గోయిలు వల్ల అనేక మంది ప్రయాణికులు ఆ గోతుల్లో పడి కాళ్ళు చేతులు విరిగిపోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా స్పందించి ఈ గొయిలు కప్పడానికి సహకరించిన రోడ్లు భవనాలు శాఖ అధికారులకు మరియు బొబ్బిలి గ్రామానికి చెందిన శ్రీనివాస కనస్ట్రక్షన్ యజమాని సంపంగి వేణు మరియు సాలపదం గ్రామానికి చెందిన జెసిపి ఓనర్ యాళ్ల సింహాచలం కు. అభినందనలు తెలిపారు.

### అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ బదిలీ

## నూతన కలెక్టర్‌గా నిశాంతి నియామకం



ఏ ఎస్ దినేష్ కుమార్



నిశాంతి

**పాడేరు రూరల్ , మార్చి 30 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న ఎ.ఎస్. దినేష్ కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ( ఏపీ ఎల్.ఎల్.సి) మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దినేష్ కుమార్ 2024 జూలై 27న అల్లూరి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

తన పదవీకాలం లో గిరిజన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమా ల కు ప్రాధాన్యత ఇచ్చి, ప్రభుత్వ పథకాల అమలులో చురుకుగా పాల్గొన్నారు. ఇక అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కలెక్టర్ గా ఐఏఎస్ అధికారి టి. నిశాంతిని ప్రభుత్వం నియమించింది. 2017 బ్యాచ్‌కు చెందిన ఆమె ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆమెను పదోన్నతిపై అల్లూరి జిల్లా కలెక్టర్‌గా నియమించారు

## పీఎం జన్మన్ గృహాలు ప్రారంభం



**డుంబ్రిగుడ , మార్చి 30 (మనసులో మాట) :** పీఎం జన్మన్ పథకంతో నూతనంగా నిర్మించిన గృహాలను మండలంలోని సాగర పంచాయతీ ముగిరిగూడ గ్రామంలో స్థానిక హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. కనీస వేతనాల సలహా మండలి రాష్ట్ర డైరెక్టర్ టి సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్షులు, ఆనందరావు. జనసేన పార్టీ అరకు ఇంచార్జ్ చిరంజీవి, ఎంపీడీవో ఎన్ విశ్వనాథ ,ఒక కూటమి నాయకులు రిబ్బాన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బి సింహాచలం,ఎంపీటీసీ దేవదాసు, లక్ష్మణ్, సర్పంచ్ ,హౌసింగ్ ఏఈఈ టి కృష్ణ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వరి, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ లో హోం మంత్రి ఆకస్మిక తనిఖీ



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 30 :** విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా హోం మంత్రి అనిత స్థానిక సబ్ జైలు మరియు రూరల్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలులో రికార్డులను పరిశీలించి, ఖైదీలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులు, సీసీ కెమెరాల పనితీరు మరియు మహిళా భద్రత కోసం పనిచేస్తున్న 'శక్తి టీమ్స్' పనితీరుపై సమీక్ష నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ పర్యటనలో మంత్రి అనితతో పాటు విజయనగరం ఎమ్మెల్యేఅదితి గజపతిరాజు,ఎస్పీ దామోదర్ పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## కేజీహెచ్ లో పేపర్ బోయ్ వెంకటరావు మృతిపై విచారణ



**కంచరపాలెం , మార్చి 30 (మనసులో మాట) :** గత నెల 14న నగరంలోని బెహరా ఆసుపత్రిలో జరిగిన పేపర్ బోయ్ కె. వెంకటరావు మృతి ఘటనపై కేజీహెచ్ సూపరిండెంట్ కార్యాలయంలో సోమవారం విచారణ జరిగింది. బెహరా ఆసుపత్రి డాక్టర్లు తప్పుడు వైద్యం వల్లే వెంకటరావు చనిపోయారనే ఫిర్యాదుపై పోలీస్ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసుపై జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ దృష్టికి తీసుకుని వెళ్ళగా దానిపై సమగ్ర విచారణకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆదేశాలు ఇచ్చిన విషయం విధితమే. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విచారణ చేసి అనంతరం వైద్య నిపుణుల కమిటీ విచారణ అవసరం ఉందని కేజీహెచ్ సూపర్డెంట్ కు రాయడం జరిగింది. దీంతో కేజిహెచ్ కు చెందిన ముగ్గురు వైద్య నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఆర్థోపెడిక్ శాఖాధిపతి డా.టి.భవాని ప్రసాద్, ఎమర్జెన్సీ మెడియేషన్ శాఖ ప్రొఫెసర్ డాక్టర్ వి . ఎస్ ఎన్.మూర్తి, అనస్థీషియా ప్రొఫెసర్ డా . కె.జానకి బాబు ఉన్నారు. వారు ఈ కేసుపై మృతుని కుమారుడు శ్యాం ప్రసాద్ , ఆయన బంధువుల నుండి ఘటనకు సంబంధించిన విషయాలను నమోదు చేసుకున్నారు. ఆసుపత్రి యజమాని డాక్టర్ రవితేజ కమిటీ ముందు హాజరయ్యారు. ఈ సందర్భంగా మృతుని కుమారుడు శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ గత నెల 14న బండి మీద నుండి కింద పడిన తన తండ్రి వైద్యం కోసం బెహరా ఆసుపత్రిలో చేర్చామని, మోకాళ్ళకు చిన్న ఆపరేషన్ అవసరమని చెప్పగా తాము అంగీకరించామన్నారు. అయితే గత నెల 16న ఆపరేషన్ థియేటర్లోకి తీసుకొని వెళ్లి ఎనస్తీషియా మందు ఇవ్వగానే తన తండ్రి చనిపోయారని వాపోయారు. డాక్టర్ల తప్పుడు వైద్యం వల్లే తండ్రి చనిపోయారని ఆరోపించారు. ఆసుపత్రి యజమాని డాక్టర్ రవితేజ తమ పట్ల దురుసుగా వ్యవహరించారని తెలిపారు. ఇలాంటి ఘటనలు బెహరా ఆసుపత్రిలో చాలా జరిగాయని దీనిపై న్యాయం చేయాలని వైద్య నిపుణులను వేడుకున్నారు. విచారణలో బంధువులు కూడా పాల్గొన్నారు.

## నకిలీ నేవల్ అధికారిగా నటించి ప్రజలను మోసం చేసిన వ్యక్తికి 12 సంవత్సరాల జైలు శిక్ష




**గాజువాక , మార్చి 30 (మనసులో మాట) :** నేవల్ అధికారిగా నకిలీగా నటిస్తూ పలువురు అమాయకులను మోసం చేసి డబ్బులు వసూలు చేసిన నిందితుడు గాడి సత్య సూర్య చలపతి రావు ఏ శశికాంత్ కు గాజువాక లోని అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ . శ్రీ లక్ష్మి 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు నేవీ యూనిఫాం ధరించి తనను నేవల్ అధికారిగా పరిచయం చేసుకుంటూ, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి పలువురు బాధితుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ క్రమంలో నకిలీ ఐడీ కార్డులు, అపాయింట్మెంట్ ఆర్డర్లు తయారు చేసి మోసాలకు పాల్పడ్డాడు. ఈ మేరకు 2016 సంవత్సరంలో న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నం.13/2016 కింద ఐపీసీ సెక్షన్లు 419, 420, 468, 471 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణకు హాజరు కాకపోవడంతో 2017 సంవత్సరంలో నిందితుడిపై నాన్–బైలబుల్ వారెంట్ (బీడీబి) జారీ చేయబడింది. అనంతరం నిందితుడు పరారీలో కొనసాగుతూ వచ్చాడు. చివరకు 2025 డిసెంబర్ నెలలో న్యూపోర్ట్ పోలీసులు నిందితుడిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా, కోర్టు రిమాండ్ విధించింది. అప్పటి నుండి నిందితుడికి బెయిల్ మంజూరు కాకుండా విచారణ కొనసాగించబడింది. కేసులో సాక్ష్యాధారాలు, బాధితుల వాంగ్మూలాలు మరియు స్వాధీనం చేసుకున్న నకిలీ పత్రాల ఆధారంగా నిందితుడిపై అభియోగాలు రుజువయ్యాయి. దీంతో న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30,000/- జరిమానా విధించి, బాధితులకు మొత్తం రూ.18,60,000/- పరిహారం చెల్లించాల్సిందిగా ఆదేశించింది. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసినసీఐ కామేశ్వర్రావు, న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, దర్యాప్తు అధికారి మరియు ప్రాసిక్యూషన్ అధికారులను విశాఖపట్నం నగర పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

## గిరిజనులను కించపరచిన ఎమ్మెల్యే అశోక్ తక్షణమే రాజీనామా చేయాలి

- ఎమ్మెల్యే అశోక్ ను తేదేపా నుండి బర్తరాఫ్ చేయాలి
- ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు డిమాండ్



**అరకులోయ , మార్చి 30 (మనసులో మాట) :** ఆదివాసి గిరిజన నాయకులను ,గిరిజన ప్రజలను కించ పరిచేలా వ్యాఖ్యలు చేసిన ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందళం అశోక్ తక్షణమే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గిరిజనులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి కాంగ్రెస్ పార్టీకోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. అరకులోయ కాంగ్రెస్ నియోజకవర్గ పార్టీ కార్యాలయ లో సోమ వారం విలేకరులతో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ టి సోమేశ్వరరావు మాట్లాడుతూ బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని వినతి పత్రాన్ని ఆదివాసి జేఏసీ ప్రతినిధులు జి. అప్పన్న, ఎస్. జగన్నాథ్ తదితరులు ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లినప్పుడు ఎమ్మెల్యే అసభ్య పదజాలంతో మాట్లాడటం అత్యంత దురదృష్టకరమన్నారు. ఎమ్మెల్యే అశోక్ పై కూటమి ప్రభుత్వం ఎస్సీ. ఎస్టీ అట్రాసిటీ కేసు తక్షణమే నమోదు చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజల సమస్యలువినాల్సిన ప్రజాప్రతినిధి అలా ప్రవర్తించడం గిరిజన సమాజాన్ని అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి నాయకులు గిరిజన హక్కులు చట్టాలను భంగం కలిగించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. కూటమి రాష్ట్ర ప్రభుత్వము గిరిజనులకు రాజ్యం కల్పించిన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. కూటమి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెగాడీఎస్ పేరుతో గిరిజనులకు దగా చేసి సుమారు 5వేల ఉపాధ్యాయ ఉద్యోగ పోస్టులను గిరిజనులకు దక్కకుండా గిరిజనేతరులకు కట్టబెట్టిందని ఎంతవరకు సమంజసమని గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే అశోక్ పదవిలో కొనసాగేందుకు నైతిక హక్కు కోల్పోయారని పేర్కొన్నారు. వెంటనే రాజీనామా చేసి గిరిజన నాయకులు, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజనుల సమస్యలపై చర్చించేందుకు వచ్చిన ప్రతినిధులను అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే అశోక్ ఆదివాసి గిరిజ నులకు క్షమాపణ చెప్పాలని లేనిచోరాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, రాస్తారోకోలు,ధర్నాలు, ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి, అరకులోయయూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టం నాయక్ బలబదర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు కుమీడిశెట్టి అచ్చిబాబు పాల్గొన్నారు.

## బి. కింతాడలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు

- తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు



**దేవరాపల్లి , మార్చి 30 (మనసులో మాట) :** రానున్న రోజుల్లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు నూతన విగ్రహ ఏర్పాటు చేయడం జరుగుతుందని మాడుగుల తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరావు తెలిపారు. మండలంలోని బోయిల కింతాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సోమవారం సమావేశమై భవిష్యత్తులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతి కీర్తిని ప్రపంచంలో నలుమూలల చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు అందరూ సమన్వయం కావడం సంతోషంగా ఉందన్నారు. ఆయన విగ్రహ ఏర్పాటు ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దీని కోసం అందరూ సహకరించాలని కోరారు. సమావేశానికి హాజరైన కార్యకర్తలకు, పార్టీ సీనియర్ నాయకులకు నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమర బాబురావు, కాసుబాబు, మాలి బాబు, వెంకీ నాయుడు, తుపాల ప్రసాద్, బియ్యపు అప్పారావు, కడిమి కృష్ణ, బొబ్బిలి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే ఫుడ్ కోర్ట్ ను తెరిపించాలి

ఆరో రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష



**కంచరపాలెం , మార్చి 30 (మనసులో మాట) :** రోడ్డున పడ్డ ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారులను జీవీఎంసీ, ప్రభుత్వ అధికారులు ఆదుకొని, వెంటనే తెరిపించాలని సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారుల రిలే నిరాహార దీక్ష సోమవారానికి ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ సెప్టెంబరు 19, 2025న మహిళా కళాశాల ఎదురుగా ఉన్న ఫుడ్ కోర్ట్ ను జీవీఎంసీ అధికారులు తొలగించడంతో అనేకమంది స్ట్రీట్ వెండర్స్ కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. ఉపాధి లేకపోవడంతో బ్యాంకు వడ్డీలు, ఫైనాన్సు, ఇళ్ళ అద్దెలు కట్టుకోలేక ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారులు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇప్పటికే ముగ్గురు చిరు వ్యాపారులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు, దోరాల కమిషనర్ తొలగించిన ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని బాధను వ్యక్తం చేశారు. రోడ్డున పడ్డ ఫుడ్ కోర్ట్ కార్మికులను ఆదుకొని, 2014 స్ట్రీట్ వెండర్స్ చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన నైట్ ఫుడ్ కోర్ట్ స్ట్రీట్ వెండర్స్ కి నష్టపరిహారం చెల్లించాలన్నారు. తొలగించిన షాపులను తిరిగి యధా స్థానంలో కొనసాగించి తమకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో అసోసియేషన్ కార్యదర్శి ఎం.లలిత కుమారి, సభ్యులు దుంగ శ్రీను, బొగ్గ శ్యామ్ ,లక్ష్మీ, అధిక సంఖ్యలో చిరు వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్గవి విద్యా మందిర్ పాఠశాల ఉత్సవ్

- పాఠశాలలో విద్యార్థులచే సైన్స్ ప్రాజెక్ట్స్, ఫుడ్ ఫెస్టివల్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ప్రదర్శన

**కశింకోట , మార్చి 30 (మనసులో మాట) :** భార్గవి విద్యా మందిర్ పాఠశాల ఉత్సవ్ లో భాగంగా సోమవారం భార్గవి పాఠశాల ఆవరణలో విద్యార్థుల చే తయారుచేయబడిన సైన్స్ ప్రాజెక్ట్స్, ఫుడ్ ఫెస్ట్ ,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. పిల్లల తల్లితండ్రులు పాఠశాల కి హాజరు అయ్యి పిల్లలు చేసిన సైన్స్ ప్రాజెక్ట్స్, ఫుడ్ ఫెస్ట్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్ ని తిలకించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తయారుచేసిన హెల్తీ ఫుడ్ ని క్రాఫ్ట్స్ ని కొనుగోలు చేయడం చేసి వారిని ప్రోత్సహించారు. తదనంతరం పాఠశాల యాజమాన్యం ఇచ్చిన విందులో పాల్గొని తమ పిల్లలను అత్యున్నతంగా తీర్చిది





న్నటువంటి పాఠశాల యాజమాన్యాన్ని ఎప్పటికీ కూడా తమ వంతు సహ కారం అందిస్తామని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇంతటి అత్యున్నతమైన కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయు ని ఉపాధ్యాయులకు పాఠశాల సిబ్బందికి భార్గవి స్కూల్ యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## జీవీఎంసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ధర్నాలో జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిమాండ్




**కంచరపాలెం , మార్చి 30 (మనసులో మాట) :** జీవీఎంసీ అన్ని విభాగాల్లో నెలకొని ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు పి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సోమవారం ఉదయం సమస్యల పరిష్కారానికి జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ధర్నా జరిగింది. అనంతరం ర్యాలీగా జీవీఎంసీ ప్రధాన ద్వారం వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ జీవీఎంసీ అన్ని విభాగాల్లో కాంట్రాక్టు, ఆప్కాస్ కార్మికుల స్థానం లో డెత్, రిటైర్మెంట్ సిక్కు, లాంగ్ ఆబ్సెంట్ పోస్టులను వెంటనే ఆప్కాస్ పద్ధతిలో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మినిట్స్ లో చేసుకున్న ఒప్పుకున్న ఒప్పందాలను అమలు చేయాలని కోరారు. అనంతరం యూనియన్ నేతలు జీవీఎంసీ కమిషనర్‌ను కలిసి సమస్యల పరిష్కారానికై వినతి పత్రాన్ని అంద జేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు టీ నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరుకుటిరాజు,గొలగానిఅప్పారావు, పారిశుద్ధ్యం, యు.జి.డి నీటి సరఫరా, క్లాప్ డ్రైవర్సు, లోడర్స్, వెటర్నరీ, మలేరియా, పార్కులు, ఈ సి ఓ బ్యాటరీ వెహికల్స్, డైలీవేజి, ఎస్ఎల్ఎఫ్ కార్మికులు, స్ట్రీట్ లైటింగ్, హౌస్ కీపింగ్ మ్యూజియం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేరుకే జీవీఎంసీ పిజిఆర్ఎస్..సమస్యలు పరిష్కరించబడవు



**కంచరపాలెం , మార్చి 30 (మనసులో మాట) :** పేరుకే జీవీఎంసీ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పి జె ఆర్ ఎస్) ను నిర్వహిస్తుందని, ఇక్కడ సమస్యలు పరిష్కరించబడవని వినతి పత్రలు అందజేస్తున్న వారు బాహటంగానే చెప్తున్నారు. జీవీఎంసీ పి జె ఆర్ ఎస్ లో వినతి పత్రం అందజేసిన రెండు వారాల తర్వాత సమస్య పరిష్కరించకుండానే పరిష్కరించబడినట్లు ఓ మెసేజ్ వస్తుండడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. దీంతో సమస్యల పరిష్కరించబడతాయని ఎంతో నమ్మకంతో పి జె ఆర్ ఎస్ లో వినతి పత్రాలు అందజేసే వారు అధికారుల పని తీరును తిట్టుకుంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ జోన్ 3, 16వ వార్డు విద్యానగర్ కాలనీ, భాను నగర్, మద్దిలపాలెం సర్వే నంబర్ 47 లో కృష్ణా కళాశాల సమీపంలో గల 47 గజాల గెడ్డ స్థలాన్ని ఆక్రమిస్తూ ఓ కన్స్ట్రక్షన్ కొద్దిరోజులుగా జరుగుతుంది. వాస్తవానికి 137 గజాల స్థలాన్ని యజమాని కొనుగోలు చేసి, సాయి కన్స్ట్రక్షన్ బిల్డర్ కు డెవలప్మెంట్ కి ఇచ్చారు. అయితే ఈ స్థలాన్ని ఆనుకుని ఉన్న 47 గజాల గెడ్డ స్థలాన్ని నిర్మాణ దారులు కలిపేసుకున్నారు. 137 గజాల స్థలాన్ని, 47 గజాల గెడ్డ స్థలాన్ని కలుపుకొని మొత్తంగా 181 గజాల జి ప్లస్ 3 నిర్మాణానికి ప్లానుకు జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో దరఖాస్తు చేసుకున్నారు. చాలాకాలంగా పెండింగ్లో ఉన్నప్పటికీ జోన్ 3 ఏసీపీ మధుసూదన్ రావు ను బిల్డర్ మేనేజ్ చేసుకుని అడ్డగోలుగా ప్లాన్ మంజూరు చేయించుకున్నారు. గెడ్డను ఆక్రమించడంతో పాటు జి ప్లస్ 3 నిర్మాణానికి అనుమతి తీసుకొని జి ప్లస్ 4 నిర్మాణం చేస్తుండడం విశేషం. ఈ వ్యవహారంపై సాక్షాత్తు జీవీఎంసీ కమిషనర్ ఫిర్యాదు అందుకున్న సమస్య పరిష్కరించకుండానే, పరిష్కరించ బడిందని ఫిర్యాదుదారునికి మెసేజ్ రావడం విశేషం. ఇదే తరహాలో సమస్యలు పరిష్కరించకుండానే పరిష్కరించబడినట్లు పి జె ఆర్ ఎస్ లో వినతి పత్రాలు అంద చేసిన వారికి మెసేజ్లు వస్తుండడంతో పీజేఆర్ఎస్ ఎందుకోసం నిర్వహిస్తు న్నారో అధికారులు సమాధానం ఇవ్వాలని వారంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు సత్వర న్యాయం జరగాలని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజేఆర్ఎస్ కు అధికారులు తూట్లు పొడుస్తుండడంతో సమస్యలు పరిష్కారం అన్నది నీటి మీద రాతే అని కామెంట్లు వినిపిస్తున్నాయి.

## సోలార్ ఎనర్జీ పేరుతో రైతుల భూములను తీసుకోవద్దని ధర్నా




**చీడికాడ , మార్చి 30 (మనసులో మాట) :** సోలార్ పవర్ ప్లాంట్ పేరుతో భూములు కోల్పోతున్న నాలుగు గ్రామాల రైతులు వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో చీడికాడ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి, మండల అభివృద్ధి కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూ మండలంలోజి. కొత్తపల్లి సర్వే నెంబరు 166 , 167 లో 40 ఎకరాలు అడవుల అగ్రహారం సర్వే నెంబరు 63లో 55 ఎకరాలు బైలపూడి సర్వే నెంబరు 122 లో 60 ఎకరాలు చిన్న గోవాడ సర్వే నెంబరు 2 లో 70 ఎకరాలు భూములలో గత 55 సంవత్సరాలుక్రితం రాష్ట్ర ప్రభుత్వం పేద రైతులకు వ్యవసాయం చేసుకొని నిమిత్తం డి పట్టా భూములను ప్రభుత్వం ఇచ్చింది. ఈ 225 ఎకరాల భూములను 320 పేద రైతు కుటుంబాలు తాతలు, తండ్రుల నాటి నుండి సాగు చేసుకుంటున్నారు. ఇటీవల ఈ భూములను కేంద్ర ప్రభుత్వం నిర్ణయం లో భాగంగా ఏపీ ఈపీడీసీఎల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 57.97 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ని నిర్మించనున్నట్లు ప్రకటించింది.

ఈ భూముల్లో ఉన్న రైతు కుటుంబాలు జీడి మామిడి, పామాయిల్, నువ్వులు, వేరుశనగ వంటి పంటలు పండించుకుంటూ, వాడిని వేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నిరుపేదలైన రైతులు నుండి ఈ భూములు తీసుకుంటే వీరు జీవనాధారం పోతుంది. కావున సోలార్ పవర్ ప్లాంట్ కి భూములు తీసుకోవద్దని ధర్నా నిర్వహించారు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం విద్యుత్ ప్రవేటికరంలో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్లను ప్రైవేటు సంస్థలకు అప్పగించారని అందులో భాగంగానే చీడికాడ మండలంలో నాలుగు గ్రామాల్ని గుర్తించి భూములు సేకరణకు పూనుకుంటున్నారని, ఈ బొమ్మల్లో ఉన్నది పేద రైతులు శేషు గొల్లవెల్లి రమేష్ అప్పలనాయుడు మత్స్య రాజు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్ కమెటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం



**కశింకోట , మార్చి 30 (మనసులో మాట) :** మండల పరిధిలోని జమ్మాధులపాలెం గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్రి సత్యనారాయణ, సెక్రెటరీ శకుంతల, సర్పంచ్ కరక రాజ్యలక్ష్మి శేషు, ఎంపిటిసి గూడెపు రాజు లక్ష్మి,కూటమి నాయకులు కరక రాజు, ఒమ్మి శ్రీనివాసులు, ఇతర కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. బి.రామ్మోహన్ రావు ,ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి సౌజన్య పాల్గొని వేసవిలో పశువుల పెంపకం లో మెలుకువలు తెలిపారు. అదేవిధంగా పశుసంవర్ధక శాఖలో ప్రభుత్వం పథకాలను అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ ఉచిత పశువైద్య శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్యమని,డాక్టర్ అల్ఫోన్సో జార్జ్,డాక్టర్ దయానా, సంచార పశువైద్య డాక్టర్ నికిత ఆధ్వర్యంలో 20 పశువులకు గర్భకోష చికిత్సలు 800 పశువులకు బాహ్యపరాన్న జీవుల , అంతర పరాన్న జీవుల చికిత్స, గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది గోపాలమిత్రులు రైతులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు గృహాలను అందించిన ఎమ్మెల్యే



**వి మాడుగుల , మార్చి 30 (మనసులో మాట) :** మాడుగుల మండలం వీర నారాయణం గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లను లబ్ధిదారు లకి తాళంచెవి ఇచ్చి మాడుగుల నియోజ కవర్గం శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ఆ యొక్క ఇంటిలోకి గృహప్రవేశం చేసే కా ర్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పల అప్పలరాజు, టిడిపి మండల అధ్యక్షు లు నందారపు సన్యాసిరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీ నారాయణ, టిడిపి పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు, మండల ఎన్డీఏ కూటమి నాయకు లు తదితరులు పాల్గొనడం జరిగింది,

## అడ్డురోడ్డు ఆర్డీవో కార్యాలయంలో పీజిఆర్ఎస్ కు 8 దరఖాస్తులు



**ఎస్ .రాయవరం , మార్చి 30 (మనసులో మాట) :** అడ్డరోడ్డు జంక్షన్ రెవిన్యూ కార్యాలయం కు ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదికలో 8 దరఖాస్తులు అందినట్లు డిప్యూటీ తాహసీల్దారు జి. నానాజీ తెలిపారు. సోమవారం అడ్డురోడ్డుజంక్షన్ ఆర్డీవో కార్యాలయం కు డివిజన్ పరిధిలో పలువురు తమ సమస్యలపై డిప్యూటీ తహసిల్దార్ కి ఫిర్యాదులు అందచేసారు. పలుగ్రామాల్లో భూ సమస్యలపై ఈదరఖాస్తులు వచ్చినట్లు ఆర్డీవో కార్యాలయం డిటి నానాజీ తెలిపారు. ఫిర్యాదులుపరిష్కారం కోసం ఆయా మండలాల అధికారులకు ఆన్ లైన్ లో పంపనున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 64 ఫిర్యాదుల స్వీకరణ

- సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు



**అనకాపల్లి టౌన్ , మార్చి 30 (మనసులో మాట) :** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, మొత్తం 64 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో భూ తగాదాలు – 31, కుటుంబ కలహాలు – 2, మోస పూరిత వ్యవహారాలు – 5, ఇతర విభాగాలకు చెందినవి – 26 ఉన్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశిసూ "ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలి. 7 రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు. చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలి అని తెలిపారు, ఫిర్యాదు దారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారు," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాగు భూములకు పట్టాలు మంజూరు చేయాలి



**కోటవురట్ల,మార్చి 30 (మనసులో మాట) :** కోటవురట్ల శివారు రాట్నాలపాలెం గ్రామానికి చెందిన ఎస్సీ, బీసీలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో రైతులు కలెక్టరేట్ వద్ద సోమవారం ఆందోళన నిర్వహించారు. 66 మంది రైతులు కోటవురట్ల రెవిన్యూ పరిధిలో 33 ఎకరాల్లో జీడి తోటలు సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి డేవిడ్ తెలిపారు. గతంలో ఎన్నోసార్లు పట్టాలు మంజూరు చేయాలని అధికారులకు మొరపెట్టుకున్నా ఎటువంటి స్పందన కనిపించలేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఇల్లు లేని వారికి స్థలాలు మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని కోరారు. అనంతరం కలెక్టర్ విజయ కృష్ణన్ కు వినతిపత్రం అందజేశారు.

# అభివృద్ధి బాటలో నెల్లిమర్ల నియోజకవర్గం

### సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలు చేసిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి





**నెల్లిమర్ల , మార్చి 30 (మనసులో మాట) :** విజయనగరం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన జరిగిన బడ్జెట్ మరియు జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న అంశాలతో పాటు పలు నూతన ప్రతిపాదనలను ఆమె మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మొదటిగా నెల్లమ్రి నియోజకవర్గం ప్రజల చిరకాల వాంఛ అయిన ఫైర్ స్టేషన్ గిరిప్రదక్షిణ రోడ్డు రైతు బజార్ మరియు పాఠశాల భవనాల మంజూరుకు కృషిచేసిన జిల్లా మంత్రివర్యులకు, తోటి మంత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

**సమావేశంలో ఎమ్మెల్యే మాధవి ప్రస్తావించిన ప్రధాన అంశాలు:**

**1. పారిశ్రామిక మరియు ఉపాధి రంగం:**
పూసపాటిరేగలో 100 ఎకరాల్లో లిబయో–సిమిలర్స్ పరిశోధన కేంద్రం మరియు ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరారు. కొంగవానిపాలెం ఎంఎస్ఎంఈ పార్క్ పనులను వేగవంతం చేయాలని, అలాగే నెల్లిమర్ల ఎం ఎస్ ఎం ఈ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీని జూన్ 2026 కల్లా పూర్తి చేయాలని కోరారు. స్థానిక డ్వాక్రా మహిళల కోసం ప్రతి మండలంలో నానో పార్కులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

**2. వైద్య మరియు మౌలిక సదుపాయాలు:**
నెల్లిమర్ల పి.హెచ్.సి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే నెల్లిమర్ల సి హెచ్ సి వద్ద ఆక్రమణలను తొలగించి అంతర్గత రోడ్లు, డ్రైనేజీ మరియు ఆక్సిజన్ పైప్‌లైన్ పనుల కోసం రూ. 60 లక్షలు కేటాయించాలని కోరారు. భోగాపురం సిహెచ్‌సి వద్ద ప్రహరీ గోడల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటుపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

**3. వ్యవసాయం మరియు మార్కెటింగ్:**
ముంజేరు గ్రామాన్ని ఆదర్శ వ్యవసాయ క్లస్టర్‌గా అభివృద్ధి చేసి, అక్కడ పాలు శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నెల్లిమర్ల పాత ఆర్టిసి బస్ స్టాండ్‌ను రైతు బజార్‌గా మార్చాలని, పూసపాటిరేగ మరియు డెంకాడలో కొత్త రైతు బజార్లను ఏర్పాటు చేయాలని కోరారు. జొన్నాడలో పశువుల సంత ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు.

**4. పర్యావరణం మరియు రవాణా:**
రామచంద్రపేట క్వారీల వల్ల ఎదురవుతున్న దుమ్ము కాలుష్యాన్ని అరికట్టాలని, కొత్త లీజులను నిలిపివేయాలని కోరారు. భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానంగా ఉన్న గ్రీన్ ఫీల్డ్ రోడ్లు (ముక్కం – భోగాపురం) మరియు కంచేరు – జి ఎన్ టి రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని కోరారు. చంపావతి నదిపై నందిగాం వద్ద నిర్మించిన సబ్ సర్ఫేస్ డైక్ మరమ్మతులు చేసి, సరిపల్లి – సాంగం మధ్య మరో డైక్ నిర్మించాలని ప్రతిపాదించారు.

**5. ఇతర అభివృద్ధి పనులు:**
వివిధ పంచాయతీల్లో వైకుంఠధామాల రోడ్ల కోసం రూ. 16 కోట్లు, డ్రైనేజీల కోసం రూ. 34 కోట్లు కేటాయించాలని మంత్రి కి నివేదించారు. భోగాపురంలో సబార్డినేట్ కోర్టు, జెన్–జీ, పోస్టాఫీసు ఏర్పాటు చేయాలని కోరారు. నెల్లిమర్ల నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నట్లు లోకం నాగ మాధవి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గాజువాక లో కిరాతకం..వివాహిత హత్య



**గాజువాక , మార్చి 30 (మనసులో మాట) :** మృతదేహం ముక్కలు చేసి ఫ్రిజ్‌లో దాచిన ప్రియుడు..గాజువాక ఎల్వీనగర్‌లో ఒళ్లు గగుర్పొడిచే దారుణం వెలుగుచూసింది. వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓవ్యక్తి తన ప్రియురాలిని అతి దారుణంగా హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో దాచిన ఘటన కలకలం రేపింది. గాజువాక సీఐ పార్థసారధి తెలిపిన వివరాల ప్రకారం తాటిచెట్లపాలేనికి చెందిన మౌనిక (29) అనే వివాహితకు,నేవీ టెక్నీషియన్ రవీంద్ర(35) తోగత మూడేళ్లగా పరిచయం ఉంది.భార్య పుట్టింటికి వెళ్లిన సమయంలో రవీంద్ర మౌనికను ఆదివారం మధ్యాహ్నం ఇంటికి పిలిపించాడు. ఆదివారం రాత్రి ఇద్దరి మధ్య గొడవ జరగడంతో ఆవేశంలో రవీంద్ర ఆమెను హతమార్చాడు. అనంతరం మృతదేహాన్ని ముక్కలుగా కోసి ఫ్రిజ్‌లో దాచాడు. మృతదేహం తలను దారపాలెం వద్ద పడేశాడు.?నిందితుడు స్వయంగా పోలీసులకు లొంగిపోవడంతో ఈదారుణం వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శరీర భాగాలను స్వాధీనం చేసుకున్నారు. గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పలు పాఠశాలల్లో ముగిసిన జిఎఫ్ఎన్ఎల్ పరీక్షలు



**చోడవరం , మార్చి 30 (మనసులో మాట) :** మండలంలోని 52 పాఠశాలలో 1902 మంది విద్యార్థులకు గ్యారంటీ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ( జి.ఎఫ్.ఎల్.ఎన్) ముగింపు పరీక్షలు సోమవారం పూర్తి చేసారు .ఆయా పాఠశాలలో ఉన్న ఒకటి నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల కనీస అభ్యసన సామర్థాలు పెంపు చేయడానికి తొలుత ప్రారంభ పరీక్షలు నిర్వహించారు. వీటి ఆధారంగా స్కై, మౌంటెయిన్, స్ట్రీమ్ లుగా విధ్యార్థు లను విభజించి 75 రోజులు ప్రణాళిక బోధన చేపట్టారు.అటు తర్వాత విధ్యార్థుల తెలుగు, ఆంగ్ల, గణితం పాఠ్యాంశాలపై తుది ముగింపు పరీక్షలు పూర్తి చేసారు. మండల విద్యాశాఖ అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్ఎంటిల సమక్షంలో పరీక్షలు నిర్వహించినట్లు సీఆర్ఎంటి కె.వి.ఎం.నాయుడు తెలిపారు.ఈ పరీక్షల ఆధారంగా విధ్యార్థుల అభ్యసన స్థాయిలను అంచనా వేసి ప్రగతిని నమోదు చేస్తామని ఆయన తెలిపారు . మండలంలోని నలుగురు సీఆర్ఎంటిలు డైట్ ఛాత్రోపాధ్యాయిని ఈ పరీక్షలు నిర్వహించారు.

## గ్రామాలభివృద్ధిలో అయిదు ఏళ్ళు సహకరించిన అధికారులుకు ధన్యవాదాలు



**ఎస్. రాయవరం , మార్చి 30 (మనసులో మాట) :** గ్రామపంచాయితీ సర్పంచ్ గా అయిదు ఏళ్ళ పదవి కాలంలో గ్రామాభివృద్ధికి సహకరించిన గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారుకు తిమ్మాపురం గ్రామసర్పంచ్ కర్రి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలియచేసారు. వచ్చేనెల 2వతేదీ తో గ్రామపంచాయతీ పాలకవర్గ పదవీకాలం ముగియు నుండటంతో సోమవారం తిమ్మాపురం పంచాయితీ సర్పంచ్ తోపాటు పాలకవర్గసభ్యులును స్థానిక గ్రామసచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయిదుఏళ్ళలోచేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కు సహకరించిన పాలకవర్గంకు పంచాయితీ కార్యదర్శి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలపరిషత్ ఎఓ రమేష్ బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వాకపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ మైలపల్లి శ్రీనివాస్ తోపాటుపాలకవర్గసభ్యులును ఆ సచివాలయం సిబ్బందిఘనంగా సత్కరించారు.

## అక్రమ నిర్మాణం కూల్చివేస్తాం : దొడ్డవరం ఆదివాసీ మహిళలు



**కొయ్యూరు , మార్చి 30 (మనసులో మాట) :** దొడ్డవరం గ్రామంలో కమ్యూనిటీ హాల్‌కు వెళ్లే మార్గాన్ని అడ్డంగా నిర్మిస్తున్న అక్రమ గృహ నిర్మాణాన్ని కూల్చివేస్తామని ఆదివాసీ మహిళలు హెచ్చరించారు. ఈ విషయాన్ని కొయ్యూరు తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీసు అధికారుల సమక్షంలో స్పష్టం చేశామని అన్నారు.మండలంలోని మర్రివాడ పంచాయతీ పరిధిలోని దొడ్డవరం గ్రామంలో కమ్యూనిటీ హాల్‌కు వెళ్లే దారిని అడ్డంగా తంటెపురెడ్డి వీర్రాజు, సాగెని సంధ్యారాణి దంపతులు శాశ్వత ఇల్లు నిర్మాణం ప్రారంభించగా గ్రామస్తులు అడ్డుకున్నారు. అనంతరం సంధ్యారాణి గిరిజనురాలిగా తనకు స్థలం కేటాయించాలని జిల్లా స్థాయి ఫిర్యాదులో కోరగా, ఒక సెంట్ స్థలాన్ని కేటాయిస్తూ తహసీల్దార్ రేకుల షెడ్డు నిర్మించుకోవాలని సూచించారని తెలిపారు.అయితే పంచాయతీ, గ్రామసభ అనుమతులు లేకుండానే కమ్యూనిటీ హాల్ మార్గంలోనే మళ్లీ నిర్మాణం ప్రారంభించడంతో గ్రామస్తులు మరోసారి ఫిర్యాదు చేశామన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, సంధ్యారాణికి కేటాయించిన స్థలంలోనే రేకులషెడ్డు వేసుకోవాలని తీర్మానం చేశామని చెప్పారు.అయినప్పటికీ తిరిగి అదే ప్రదేశంలో నిర్మాణం కొనసాగించడంతో గ్రామ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాన్ని తక్షణమే తొలగించాలని, లేనిపక్షంలో తామే కూల్చివేస్తామని హెచ్చరించారు.గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘ నాయకులు మొట్టడం రాజబాబు, నర్సి పాపారావు, బూరుగు వెంకటరావు, గొలిసింగి సత్యనారాయణ తదితరులు అధికారులను కోరారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ముగుస్తున్న సర్పంచుల పదవీ కాలం

- వైసీపీ జెండా ఎగురవేసేందుకు కలిసికట్టుగా పనిచేద్దాం
- కొయ్యూరు మండలంలో సర్పంచుల వీడ్కోలు సభలో వక్తలు



**కొయ్యూరు , మార్చి 30 (మనసులో మాట) :** మండలంలోని సర్పంచుల ఐదేళ్ల పదవీ కాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో, సోమవారం కొయ్యూరు మండలంలో సర్పంచుల వీడ్కోలు సమావేశం అత్యంత ఉత్సాహంగా జరిగింది. సర్పం చుల ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు పాల్గొని ప్రసంగించారు.

**పార్టీ బలోపేతమే లక్ష్యం:**
ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. పదవీ కాలం ముగిసినప్పటికీ ప్రజా సేవలో వెనకడుగు వేయకూడదని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి, మండలంలో మళ్లీ వైసీపీ జెండాను రెపరెపలాడించాలని, పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆకాంక్షించారు.

**అభివృద్ధిపై సమీక్ష:**
సర్పంచులు తమ ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను, ఎదుర్కొన్న సవాళ్లను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజలకు సేవ చేసే క్రమంలో జరిగిన లోటుపాట్లపై చర్చించడంతో పాటు, భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని సర్పంచులు స్పష్టం చేశారు.అనంతరం సర్పంచులు అందరికీ దుశాలవాలతో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీలువెంకటరమణ,అంబటి నూకాలమ్మ,మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు గాడి సత్యనారాయణ,రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ అచ్యుత్,రాష్ట్ర మహిళావిభాగం జాయింట్ సెక్రటరీ రాజులమ్మ, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన గిరి, రాష్ట్ర మాజీ బీసీ డైరెక్టర్‌గాడి నాగమణి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, సోషల్ మీడియా కన్వీనర్ బండి సుధాకర్, నాయకులు ధూపం శ్రీను, పెట్ల గాంధీ, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి వార్షికోత్సవ వేడుకలు





**దేవరాపల్లి , మార్చి 30 (మనసులో మాట) :** మండలంలోని ముషిడిపల్లి గ్రామం శివారు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి పంచాయతన ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు పెదనందిపల్లి శ్రీ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి తెల్లవారి నుంచే ధూప, దీప నైవేద్యములతో ప్రత్యేక పూజలు నిర్వహించి, 108 కలశాలతో అమ్మవారికి జలాభిషేకం చేశారు. అనంతరం కుంకుమార్చన, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల నుంచి వచ్చిన గ్రామాల భక్తులతో ఆలయ ప్రాంగణం భక్తజనంతో సందడిగా మారింది. దీంతో ఆలయ ప్రాంతం ఆధ్యాత్మికతతో వెల్లివిరిసింది.

## స్పెషల్ డ్రైవ్ పై ప్రధానోపాధ్యాయులతో సమావేశం



**నక్కపల్లి , మార్చి 30 (మనసులో మాట) :** విద్యాసంవత్సరం ముగింపు దశకు చేరుకున్న దృష్ట్యా రానున్న విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికపై మండలంలో ఉపాధ్యాయులు కసరత్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి 1 కే .నరేష్ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు, స్పెషల్ డ్రైవ్ పై ప్రధానంగా దృష్టి సారించారు. ఈ సమావేశానికి స్థానిక మండల అభివృద్ధి అధికారి బి చైతన్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి బడి ఈడు పిల్లలను ముఖ్యంగా 6- 14 వయస్సు వారిని పాఠశాలల్లో చేర్పించేలా చూడాలన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాదు పాయా లపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించా లన్నారు .అనంతరం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కే నరేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము పనిచేస్తున్న గ్రామాలలో వినూత్న పద్ధతుల ద్వారా కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలన్నారు.వందశాతం పిల్లలను ప్రభుత్వబ డులలోనే చేర్చేలా చూడాలన్నారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు .ఇంగ్లీష్ మీడియం లో బోధన. ఆధునిక బోధన విద్యా విధానము వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక చొరవ చూపే పాఠశాలలకు ఉపాధ్యాయులను అభినందిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో వసతులు. ఉచిత పాఠ్యపుస్తకాలు. యూనిఫాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం వంటి సౌకర్యాలను గ్రామాలలో ప్రజలకు తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా ఈ డ్రైవ్ వల్ల గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాల పిల్లలు నాణ్యమైన విద్యను పొందే అవకాశం కలుగుతుందన్నారు. ఉపాధ్యాయులు అందరూ అంకితభావంతో పనిచేసి, పాఠశాలలో విద్యార్థుల చేరికలపై దృష్టి సారించి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో మండలంలో అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

## విడిఏ పాయింట్లు వెంటనే పెంచి అమలు చేయాలి

**- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్**

**మునగపాక , మార్చి 30 (మనసులో మాట) :** ఏప్రిల్ నెలకి వీడిఏ పాయింట్స్ గెజిట్ కార్మికశాఖ విడుదల విడుదల చేసింది. ఈ జీవో పెంచి అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ అన్నారు. సోమవారం మునగ పాకలో విలేకరులతో విలేకరులతోగనిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ విడుదల చేసిన వి డి ఏ 37 పాయింట్లు విడుదల చేసిందని వాటిని వెంటనే పెంచి పరవాడ పరవాడ ఫార్మా, అచ్చుతాపురం ఎస్ ఈ జెడ్ ,ఇండస్ట్రియల్ పార్క్, జిల్లాలో జిల్లాలో అన్ని పరిశ్రమల్లో కార్మికులకు ఈ జీవో అమలకు కార్మిక శాఖ చర్యలు చేపట్టాలని గనిశెట్టి కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలువలన నిత్యావసర వస్తువులు ధరలుతో పాటు, పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్య ంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడిఎ పాయింట్స్ పెరగవలసి ఉన్నది. కానీ రాష్ట్ర ప్రభుత్వం అతి తక్కువ వీడిఏ పాయింట్స్ విడుదల చేసిందనిఏప్రిల్, అక్టోబర్ నెలల్లో వినమయ ధరల సూచిక ఆధారంగా వేరియబుల్ డియర్నెస్ అలవెన్స్ (వీడిఏ) పాయింట్స్ ను విడుదల చేయవలసి ఉన్నప్పటికీ ఏప్రిల్ నెల ఒకటి నుండి అమలు చేయ వలసిన జీవో కనీసం ఒక టీ కూడా సరిపోయినంత ఒకరోజువి డి ఎ పెరగలేదని గని శెట్టి తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేశారు. విడిఎ గెజిట్ నోటిఫికేషన్ విడుదల కార్మికులకు తీవ్రంగా నిరాశ కలిగిం చిందని బాగా పెరుగుతాదని కొండంత ఆశతోఉన్న కార్మికులకు నిరాసే మిగిలింది అన్నారు. అది యాజమాన్యాలకు ప్రయోజనం చేకూర్చాడమేనని గని శెట్టిఅన్నారు. తక్షణమే కార్మికశాఖ విడిఎ పాయింట్స్ పెంచి అమలు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## మై టిడిపి యాప్ వినియోగాన్ని విస్తరించాలి : శతక బొంజు బాబు

**- ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకు వెళ్ళాలి**



**హుకుంపేట , మార్చి 30 (మనసులో మాట) :** మండలంలో నిర్వహించే ప్రతిరోజు కార్యక్రమాలను "మై టిడిపి" యాప్‌లో నమోదు చేసి, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శతక బొంజు బాబు పిలుపు నిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి 21 నెలలలోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థాయిలో డోర్-టు-డోర్ ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి పంచాయతీలో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు సిరగం సూర్యకాంతం, అసెంబ్లీ ఐటీడీపీ అధ్యక్షుడు జర్నీ వెంకటరమణ, అరకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరుబిల్లి సూర్యకళ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు తామర్ల సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జ్ కుడేలి నూకరాజు, జన్ని మత్యరాజు, క్లస్టర్ కో-కన్వీనర్ పాడి సుమన్, తాడేపుట్టు సర్పంచ్ సోమేలి లక్ష్మయ్య, పాతకోట గ్రామ కమిటీ అధ్యక్షుడు కొర్ర నరసింగరావు, హుకుంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు దళాయి లక్ష్మణరావు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు కొర్ర నాగరాజు, మాజీ తెలుగు యువత అధ్యక్షుడు పల్టాసింగి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హుండీల ద్వారా రామతీర్థం దేవస్థానానికి రూ.18.08 లక్షలు ఆదాయం

**- దేవస్థానం ఈవో వై. శ్రీనివాసరావు వెల్లడి**



**నెల్లిమర్ల , మార్చి 30 (మనసులో మాట) :** రామతీర్థం దేవస్థానానికి హుండీల ద్వారా రూ.18 లక్షలు 8వేలు 722 ఆదాయం లభించినట్లు ఈఓ వై. శ్రీనువాసరావు వెల్లడించారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. తేదీ 17.02.26 నుంచి 29. 03. 2026 వరకూ 41 రోజులకు గాను ఈ ఆదాయం లభించినట్లు చెప్పారు. వెండి, బంగారం ఏమీ రాలేదని చెప్పారు. కొట్టాం గ్రూపు దేవాలయాల అధికారి జి శ్రీనువాసరావు పర్యవేక్షణలో ఈ లెక్కింపు నిర్వహించినట్లు చెప్పారు. హుండీల లెక్కింపులో దేవస్థానం సిబ్బంది, రామతీర్థం సచివాలయ సిబ్బంది, కరూర్ వైశ్య బ్యాంకు విజయనగరం బ్రాంచి సిబ్బంది, విజయనగరం శ్రీవారి సేవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లాలో అత్యంత వేడుకగా పి -4 వార్షికోత్సవం

**- స్పూర్తి కలిగించే రీతిలో మార్గదర్శకుల చొరవ**
**- కలెక్టర్ కె. దినేష్ కుమార్**
**- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**
**- ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బుజ్జి రెడ్డి**





**రంపచోడవరం , మార్చి 30 (మనసులో మాట) :** పోలవరం జిల్లా రంపచోడవరంలో సోమవారం సాయంత్రం స్థానిక ఐటిడిఎ పీఓ కార్యాలయ ఆవరణలో పి -4 వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని చింతూరు, రంపచోడవరం ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 2047 విజన్‌లో భాగంగా పి- 4 కార్యక్రమం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజంలో 10 శాతం మంది మార్గదర్శకులు ముందుకు వచ్చి, వెనుకబడిన 20 శాతం కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. 2026 -27 బడ్జెట్‌లో పోలవరం జిల్లాకు రూ.3 వేల కోట్ల గ్రాంట్ కేటాయించడం అభివృద్ధికి శుభ సూచకమని అన్నారు.సభాధ్యక్షురాలు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడని, పి- 4 కార్యక్రమం ద్వారా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కొత్త దిశలో అడుగులు వేయబడుతున్నాయని అన్నారు. ప్రతి కుటుంబాన్ని దత్తత తీసుకునే విధంగా ప్రజలను ప్రోత్సహిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్థానికంగా ఉండడం వల్ల ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త తయారు చేయడం ప్రభుత్వ లక్ష్యమని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బుజ్జి రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా పి -4 కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతా ల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ముందుకు రావాలని, గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.

### మార్గదర్శకుల సందేశం

:మార్గదర్శి సమ్మర్టన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వినయ్ మాట్లాడుతూ స్థానిక ప్రజల మూల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. చింతూరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవల మెరుగుదలకు పరికరాలు అందజేసి, 40 నుంచి 50 లక్షల రూపాయలు వ్యయం చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో లైటింగ్, ఇతర మౌలిక సదుపాయాల కోసం కోటి రూపాయల వ్యయం చేసినట్లు తెలిపారు. కార్పొరేట్ సంస్థలు, దాతల సహకారంతో ఈ కార్యక్రమాలు సాధ్యమయ్యాయని చెప్పారు.జమల్ ఖాన్ నేతృత్వంలో 70 నుంచి 80 బోర్లు త్రవ్వించడం, మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, గ్రామీణ రహదారుల మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని తెలిపారు. త్రి-ఫేస్ విద్యుత్, వ్యవసాయ ప్రోత్సాహ కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకురావచ్చని, 2047 నాటికి పోలవరం జిల్లా ఆర్థికంగా బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బొచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ పి--4 కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు, మార్గదర్శకాలను వివరించారు. చింతూరు ప్రాంతంలో పి 4 ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు.

### లబ్ధిదారుల స్పందనలు:

ఈ సందర్భంగా పలువురు బంగారు కుటుంబాలకు చెందిన లబ్ధిదారులు మాట్లాడుతూ పి -4 కార్యక్రమం ద్వారా తమ జీవన విధానంలో వచ్చిన మార్పులను వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పి -4 ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడిందని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో అందుతున్న సౌకర్యాల తో గ్రామీణ ప్రజలకు నూతన ఆశలు కలిగాయని పేర్కొన్నారు.

వర్చువల్ ప్రోగ్రాం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు వారి లైవ్ ద్వారా వారి ప్రసంగం పి -4 పై వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత, ,ఐటిడిఎ ఏ పీఓ జనరల్ డిఎన్వి రమణ, డి ఎం అండ్ హెచ్ ఓ పి. సరిత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాస రావు, డిప్యూటీ డైరెక్టర్లు షరీఫ్, రుక్మాండయ్య,ఎన్జీవోలు జమల్ ఖాన్, మంగతాయారు, నవీన్, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ పెద్దిరాజు, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి,ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ నాయకులు స్వప్న కుమారి, తీగల ప్రభ, బాపిరాజు, లోత లక్ష్మణ్, కారం సురేష్, జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దారులు ,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మార్గదర్శకులు, ,గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువజన సంఘాల సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ప్రమాదంలో ప్రజల ప్రాణాలు రోడ్డుకు అడ్డంగా తాళ్లు కట్టవద్దు

**అడ్డంగా తాడు కట్టడంతో యువకుడికి గొంతులో గాయాలు**



**హుకుంపేట , మార్చి 30 (మనసులో మాట) :** మండలంలోని రంగశిల పంచాయతీ పరిధిలో ఇటుకల పండగ సందర్భంగా రహదారిపై అడ్డంకులు ఏర్పరచడం వల్ల ఒక గిరిజన యువకుడు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ ఘటన చోటుచేసుకుంది. పట్టాం పంచాయతీ బైరొడివలస గ్రామానికి చెందిన కొర్ర ధర్మారావు ఈ ప్రమాదానికి గురయ్యాడు. వివరాల్లోకి వెళ్తే, ఇంటి అవసరాల కోసం బైక్‌పై వెళ్తున్న ధర్మారావు మార్గమధ్యంలో రహదారికి అడ్డంగా కర్రలు పాతి కట్టిన సన్నని ప్లాస్టిక్ తాడు గమనించలేకపోయాడు. వేగంగా వెళ్తున్న సమయంలో ఆ తాడు మెడకు తగలడంతో వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. ఈ ఘటనలో అతనికి మెడకు గాయమైంది. అదృష్టవశాత్తు పెద్ద ప్రమాదం తప్పింది. గ్రామాల్లో జరిగే పండుగలను శాంతియుతంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించు కోవాలని, అయితే ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా రహదారులపై తాళ్లు, అడ్డంకులు ఏర్పాటు చేయవద్దని స్థానికులు కోరుతున్నారు. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పిజిఆర్ఎస్ లో 14 అర్జీలు అరకులోయ ఎంపీడీవో లోవరాజు



**అరకులోయ , మార్చి 30 (మనసులో మాట) :** అరకులోయ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం (పిజిఆర్ఎస్ )ప్రజా సమస్యలు పరిష్కారం వేదిక నిర్వహించడం జరిగిందని అరకులోయ మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి లోవరాజు తెలిపారు. అందులో భాగంగా 14 పంచాయతీలకును పలు పంచాయతీల నుండి 14 ఆర్జీలు స్వీకరిం చడం జరిగిందన్నారు. అరకులోయ మండలం మారుమూల పంచాయితీ బస్కి పరిధిలోగల జాకారవలస, కంజారాతోట, మరియు బస్కి గ్రామాల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందనిమరియు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని అలాగేసుంకరమెట్ట పంచాయతీ గందవెట్ట గ్రామంలో అంగన్వాడి భవనం నిర్మాణ బకాయి బిల్లులు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని పెదలబుడు జీపీ శురభాగూడ గ్రామంలో సీసీ రోడ్డు మరియు కల్వట్లు నిర్మించాలని పెదలబుడు గ్రామ పంచాయితీకి చెందినపాలకవర్గ వార్డు సభ్యులుపిర్యాదు చేసారన్నారు. అలాగే మారుమూల సిరగం పంచాయితీ కొడుపుంజువలస నుండి రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అలాగే వర్ర తోకవలస,మంచి నీటి సదుపాయము కల్పంచాలని వర్ర గ్రామం లో సిసి రోడ్డు నిర్మించాలనివర్ర తోకవలస గ్రామం లో నూతన పాఠశాల భవనం మంజూరు కు చర్యలు చేపట్టాలని కొరకు, మాదల పంచాయితీ సరుబిడ్డ జంక్షన్ నుండి రాత్తగూడ వాయ పొట్టింగిపాడు పూర్తి కాకుండా నిలిచిపోయిన రోడ్డు ను పూర్తిచేయాలని ఫిర్యాదులు అందినట్టు ఎంపీడీవో లావరాజు స్పష్టం చేశారు. పిర్యాదు పై సంబందిత శాఖ ఉన్నత అధికారులకు నివేదికలు పంపిస్తూ తగు చర్యలు చేపట్టవలసిందిగా తెలపడ మైం దన్నారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండలతహసిల్దార్ వెలుగు ఏపీఎం మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఇంచార్జి ఈవో పీఆర్డి పై పెదలబుడు పంచాయితీ పాలకవర్గ సభ్యులు ఫిర్యాదు



**అరకులోయ , మార్చి 30 (మనసులో మాట) :** అరకులోయ మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ ఇంచార్జ్ ఈవో పీఆర్డి సత్యనారాయణ పై సోమవారం ఆ పంచాయతీ కి చెందిన పలువురు పాలకవర్గ సభ్యులు స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కారణ వేదిక ( పీజీఆర్ఎస్ ) లో ఎంపీడీవో లవరాజు కు ఫిర్యాదు చేశారు. గత కొన్ని నెలలుగా పంచాయతీ పాల కవర్గ సభ్యులు తో ఎటువంటి సమావేశాలు గ్రామసభ నిర్వహించ కుండానే నిర్వహించినట్లు అలాగే పాలకవర్గ సభ్యుల తీర్మాన ఆమోదం లేని పనులకు తప్పుడు బిల్లులు, తప్పుడు నివేదికల రికార్డు నమోదు చేస్తున్నారని, పాలకవర్గ సభ్యులు ఇన్చార్జి ఈవో పిఆర్డి పై ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాలక వర్గ సభ్యులు ఎల్ బి కిరణ్ కుమార్,, కడలి శివ, సత్యనారాయణ తదితరు లు మాట్లాడుతూ పెదలబుడు మేజర్ పంచాయతీ ఇంచార్జ్ ఈవో పి ఆర్ డి సత్యనారాయణ గత ఆరు నెలల్లో పాలకవర్గ సభ్యుల తీర్మానం లేకుండా తప్పుడు రికార్డులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. గత అక్టోబర్ 2 వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా జరగాల్సిన గ్రామసభ, దసరా పండుగ కావడంతో గ్రామసభను జరపలేదని,అయితే గ్రామసభ ఆవారంవ్యవధిలోనే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.అయితేమండలంలోని 13 గ్రామ పంచాయతీ ల్లో గ్రామసభ నిర్వహించగా, పెదలబుడు పంచాయతీలో మాత్రం గ్రామ సభ గ్రామసభ నిర్వహించలేదన్నారు.ఎటువంటి ఎజెండా నోటీసు, సమాచారం లేకుండా గత ఏడాది అక్టోబర్ నెలలో 3 వ తేదీ, 4 వ తేదీల్లో అలాగే ఈ ఏడాది జనవరి 5 వ తేది, 23 వ తేదీ, 26 వ తేదీ ల్లో గ్రామసభలు నిర్వహించినట్లు ఇంచార్జ్ ఈవోపీఆర్డి రికార్డులను పొందుపరిచారని వారు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ఈవోపిఅర్డీ కాలరాస్తూ, పంచాయితీ రాజ్ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. పాలకవర్గ సభ్యుల ప్రమేయం, తీర్మానంఆమోదం లేనిపనులకుబిల్లులుచెల్లించినట్లు చూపిస్తున్నారని చెప్పారు. దీనిపై అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి ఇన్చార్జి ఈ వో పీఆర్డి పై చర్యలు చేపట్టి, విధుల నుండి తొలగించాలని వారు పాలకవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదు పై ఎంపీడీవో లవ రాజు ను సంప్రదిం చగా పాలకవర్గ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారని పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు.

## పిఫోర్ విధానం సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది : ఎమ్మెల్యే మాధవి



**నెల్లిమర్ల , మార్చి 30 (మనసులో మాట) :** ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలతో పాటు సామాన్య ప్రజలు కూడా భాగస్వాములు కావాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన పిఫోర్ విధానం సమాజంలో విప్ల వాత్మక మార్పులు తీసుకువస్తుందని నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి అన్నారు. సోమవారం మండలంలోని మిరాకిల్ విద్యా సంస్థల ఆడిటోరియంలో నియోజకవర్గ స్థాయి పిఫోర్ మొదటి సంవత్సర వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే, నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి. వెంకటేశ్వరరావు, డెంకాడ ఎంపీపీ వాసుదేవరావు, టీడీపీ ముఖ్య నాయకులు కంది చంద్రశేఖర్ రావు, మరియు ఇతర అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ మొదటి వార్షికోత్సవం ముఖ్యమంత్రి గత ఏడాది మార్చి 30, ఉగాది పర్వదినాన ప్రారంభించిన 'స్వర్ణాంధ్ర 2047' కార్యక్రమం నేటితో ఏడాది పూర్తి చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.పిఫోర్ ప్రత్యేకత :గతంలో ఉన్న మోడల్‌కు 'ప్రజల' భాగస్వామ్యాన్ని జత చేస్తూ పిఫోర్ గా తీర్చిదిద్దారు. దీని ద్వారా సమాజంలో ఉన్న ఉన్నత వర్గాల వారు, సామాన్యులు కూడా తమకు తోచిన సహాయం చేస్తూ కటిక పేదరికంలో ఉన్నవారిని పైకి తీసుకువచ్చే అవకాశం కలిగింది. ముఖ్యమంత్రి గారి ముందుచూపు కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యంగా పెట్టుకోగా, మన రాష్ట్రం కూడా అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ఈ ప్రణాళికను అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ఎంపీడీఓలు, తహశీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా పిఫోర్ పథకం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై, ఈ పథకం ద్వారా తమ జీవితాల్లో వచ్చిన మార్పులను పంచుకున్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ పేదరిక నిర్మూలనలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## గాజువాక లో క్రికెట్ అకాడమీ ఏర్పాటు



**గాజువాక , మార్చి 30 (మనసులో మాట) :** క్రీడా శిక్షణకు పెరుగుతున్న ప్రాధాన్యత ఆటలతో శారీరక దారుఢ్యం మానసిక వికాసం చిన్నారులను మంచి క్రీడా కారులుగా తీర్చి దిద్దుతున్న గాజువాక క్రికెట్ అకాడమీ అని వక్తలు కొనియాడారు. క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా చిన్నారుల ఉత్తమ భవితకు అవకాశం ఏర్పడుతుందని వక్తలు పేర్కొన్నారు. సోమవారం భానోజీతోట లోని గాజువాక క్రికెట్ అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పాల్గొని ఆ సంస్థ సేవా సూర్తిని కొనియాడారు. పిల్లలకు ఆటలను చేరువ చేసే లక్ష్యంతో.. ఎటువంటి లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్న క్రికెట్ అకాడమీ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. బాలబాలికలకు, యువతకు మంచి క్రమశిక్షణను , నడవడికను నేర్పుతూ , సమాజమునకు భావి భారత పౌరులను తయారు చేసే ఓ పరిశ్రమగా గాజువాక క్రికెట్ అకాడమీ పనిచేస్తుందని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐ.ఓ.సీ. మేనేజర్ గిరిధర్ ప్రశంసించారు. అతి తక్కువ రుసుముతో నడుపుతున్న క్రీడా విద్యాలయము అని అన్నారు. సేవే పరమావధి అన్న సత్య సాయి పిలుపు నందుకొని ఈ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. గాజువాక క్రికెట్ అకాడమీ విద్యార్థులకుటీషర్ట్స్ ను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, గోల్డ్ మెడలిస్ట్ ఉరుకూటి కనకరాజు, కసిరెడ్డి వెంకటరమణ, ఆజాద్ దిన పత్రిక సంపాదకుడు పితాని సూర్య ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు నారాయణరావు తదితరులు హాజరై, క్రీడాకారులందికి టీ షర్టు పంపిణీ చేశారు. అకాడమీ లక్ష్యానికి చిన్నారుల తల్లిదండ్రులు అండగా నిలిచి విశాఖ ఖ్యాతిని నలుచెరగులా చాటాలని పేర్కొన్నారు. అలాగే పిల్లల ప్రవర్తనపై నిత్యం నిఘా ఉంచాలని కోరారు. అకాడమీ నిర్వాహకులు ఉరుకూటి రాజారావు, చట్టి వెంకటరమణ మరియు కసి రెడ్డి నూకరాజు, కోచ్ ప్రభవ్, బీమా పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం చేసిన కూటమి ప్రభుత్వం టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి డోలాంజనేయులు



**గాజువాక , మార్చి 30 (మనసులో మాట) :** రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమం పేదల జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గాజువాక నియోజకవర్గం పరిధి లో తలారువానిపాలెంలో టిడ్కో గృహ సముదాయాల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం ఇంచార్జ్ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి , టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మరియు బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు లబ్ధిదారులకు గృహాలను అందజేశారు. ఈ సందర్భంగా గాజువాకలో 1393 ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పేదల గృహ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. గతేడాది తొలి విడతలో 3 లక్షల ఇళ్లను పంపిణీ చేయగా, ఇప్పుడు రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తంగా గత 21 నెలల కాలంలోనే 5.50 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం ప్రభుత్వ పనితీరు, సంకల్పబలం స్పష్టంచేస్తోందన్నారు. 2019 నాటికే పూర్తయిన ఇళ్లను గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురిచేసి, కేవలం రంగులు మార్చే పేరుతో సుమారు రూ.300 కోట్లు దుర్వినియోగం చేసిందని పల్లా గారు ఆరోపించారు. మౌలిక వసతులు కల్పించకుండా, సిమెంట్ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, ఎస్‌టీపీ వంటి అవసరాలను పట్టించుకోకుండా ఇళ్లను ఖాళీగా ఉంచడం వైసీపీ పాలన వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇళ్ల కోసం డబ్బులు చెల్లించిన లబ్ధిదారులను మభ్యపెట్టి ఇళ్లను అందించకుండా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు సమీకరించి, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి గృహాలకు జీవం పోసిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యంతో పేదల గృహ కలను సాకారం చేస్తోందన్నారు. సంక్షేమం – అభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగే పాలనకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత వేగంతో గృహ నిర్మాణం, పంపిణీ కార్యక్రమాలను విస్తరిస్తూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో డీసీబీ ఛైర్మెన్ కోన తాతారావు, బీజేపీ నాయకులు కరణం రెడ్డి నర్సింగరావు, జోనల్ కమిషనర్ శేషద్రి, కోనూరి తాతారావు, చేబ్రోలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి యూనిట్ కన్వీనర్లుగా సురేష్, మాలిబాబు నియామకం



**దేవరాపల్లి , మార్చి 30 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు సందర్భంగా మాడుగుల నియోజకవర్గంలోని దేవరాపల్లి మండలానికి టీడీపీ యూనిట్ కన్వీనర్ గా కొల్లి సురేష్ ని, సోషల్ మీడియా కో యూనిట్ కన్వీనర్ గా సబ్బవరపు మాలి బాబుని నియమించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా వారిని ఘనంగా సన్మానించారు.

వారి నియామకం పట్ల మండల కేంద్రానికి చెందిన టిడిపి పార్టీ శ్రేణులు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, రైవాడ జలాశయం ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రునాయుడు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ సురేష్, మాలి బాబు సేవలు పార్టీకి ఎంతో అవసరమని వారు ఆకాంక్షించారు.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బొలిశెట్టి శ్రీనివాసరావుకు రాష్ట్ర ఉత్తమ కార్యకర్త అవార్డు ప్రధానం

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి లోకేష్ ల చేతులమీదుగా బొలిశెట్టి కి అవార్డు అందజేత
- ఉత్సహం నింపిన ఉండవల్లి లో టిడిపి సీనియర్ కార్యాకర్త లతో చంద్రబాబు సహఫంక్తి భోజన కార్యక్రమం
- శ్రీనివాసరావు కు అవార్డు పట్ల సర్వత్రా హర్షాతిరేఖాలు



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 30 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, అనకాపల్లి దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన ఛైర్మెన్ బొలిశెట్టి శ్రీనివాసరావు కు టిడిపి రాష్ట్ర ఉత్తమ కార్యాకర్త అవార్డు లభించింది. ఉండవల్లి లో ఆదివారం తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు పురష్కరించుకొని సిఎం చంద్రబాబు స్వగృహంలో ఉత్తమ కార్యాకర్తల అవార్డు ప్రధాన కార్యక్రమం జరిగింది. రాష్ట్ర స్థాయి లో 60 మందికి ఉత్తమ కార్యకర్తల అవార్డులకు ఎంపికయ్యారు. అలాగే టిడిపి లో చేసిన సేవలకు గుర్తింపు గా అనకాపల్లి కి చెందిన బొలిశెట్టి శ్రీనివాసరావు కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సిఎం నారా చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ల చేతులు మీదుగా శ్రీనివాసరావు రాష్ట్ర ఉత్తమ కార్యాకర్త అవార్డు అందుకోవడం జరిగింది. కాగా శ్రీనివాస రావు కు అవార్డు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి సీనియర్ నేత బొలిశెట్టి గత నలబై ఏళ్ళుగా తెలుగుదేశంపార్టీ కి అంకిత భావం తో పనిచేస్తున్నారు. క్రియశీలక సభ్యునిగా వ్యవహరిస్తున్న శ్రీనివాసరావు వివిధ హోదాలలో అనేక పార్టీ పదవులు సమర్ధవంతంగా నిర్వహించారన్న పేరొందారు. అందుకే వార్డు స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి జిల్లా స్థాయి లో పార్టీ పదవులు చేపట్టారు. ఇదిలావుంటే 1995 లో మున్సిపల్ కౌన్సిలర్ గా విజయం సాధించారు. అ తర్వాత పట్టణ తెలుగు యువత ప్రధానకార్యదర్శి, ఉమ్మడి విశాఖ జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త గా వ్యవహరించడం జరిగింది. అలాగే ప్రస్తుతం దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ గా బొలిశెట్టి శ్రీనివాసరావు కొనసాగుతున్నారు. ఏదేమైనా పార్టీలో శ్రీనివాసరావు విదేయతకు దక్కిన గౌరవం గా పలువురు భావిస్తున్నారు. ఏదేమైనా శ్రీనివాసరావు కు ప్రాధాన్యత కల్గిన నామినేట్ పదవి ని కేటాయిస్తే మరింత గౌరవం కల్గజేసినట్టు అవుతుందని పలువురు అంటున్నారు. ఇదిలావుంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సిఎం చంద్రబాబునాయుడు పార్టీ కార్యాకర్తలతో సహఫంక్తి భోజనం చేయడం తో మరింత అనుభూతి కల్గజేసింది. కాగా తనకు లభించిన ఈ అరుదైన గౌరవానికి కారకులైన మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు తదితరులకు బొలిశెట్టి శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఉత్తమ మార్గదర్శి అవార్డు అందుకున్న నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు



**నర్సీపట్నం , మార్చి 30 (మనసులో మాట) :** నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం పి4 జీరో పావర్టీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సమాజ సేవలో విశేష కృషి చేసిన నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావుకు ఉత్తమ మార్గదర్శి పురస్కారం ప్రదానం అందజేశారు. ఈ అవార్డును నర్సీపట్నం ఆర్డీవో వివి.రమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, బిసి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర చేతుల మీదగా అందజేశారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించబడిన పి4 (పబ్లిక్ ప్రైవేటు పీపుల్ పార్ట్నర్ షిప్) మోడల్లో భాగంగా ఈ పథకం ద్వారా ఆర్థికంగా బలమైన వ్యక్తులు, వెనుకబడిన కుటుంబాలకు మార్గదర్శకులుగా మారి వారి అభివృద్ధికి తోడ్పడుతున్నారు వెంకట కృష్ణారావు. కృష్ణారావు నర్సీపట్నం నియోజకవర్గంలో పలు గ్రామాలలో పేద కుటుంబాలను దత్తత తీసుకుని, వారికి ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు, విద్య, ఆరోగ్య సేవలను అందిస్తూ సమాజంలో ఒక ఆదర్శంగా నిలిచారు. ఆయన సేవలు పి4 కార్యక్రమానికి విశేష ప్రోత్సాహాన్ని అందించాయి. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ వెంకటకృష్ణారావు సేవలను అభినందిస్తూ యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ అవార్డు ఆయన చేసిన సామాజిక సేవలకు ఒక గుర్తింపుగా మాత్రమే కాకుండా మరింత సేవ చేయడానికి ప్రేరణగా నిలుస్తుందని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం తహాశీల్దార్ ఎల్.రామారావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పీటీసీ సుకల రవణమ్మ, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధం వద్దు - శాంతి ముద్దు

- భారత్‌లో యుద్ధ ప్రభావం సామాన్యులపై స్వతంత్ర విదేశాంగ విధానం అమలు చేయాలి




**పెదబయలు , మార్చి 30 (మనసులో మాట) :** పాడేరు డిగ్రీ కాలేజీలో ఆదివాసీ గిరిజన సంఘం గిరిజన సమాఖ్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యుద్ధం వద్దు – శాంతి ముద్దు అనే అంశంపై విస్తృత సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరసయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సామ్రాజ్య ఆధిపత్యం నశించాలి, యుద్ధాల ప్రభావం భారత సామాన్య ప్రజలపై భారం మోపుతుందని, స్వాతంత్ర్య విదేశాంగ విధానం (స్ట్రాటజిక్ ఆటానమీ / నాన్–అలైన్‌మెంట్ స్ఫూర్తి) అమలు ద్వారానే భారత ప్రయోజనాలు సాధ్యమవుతాయని నొక్కి చెప్పారు. సెమినార్‌లో మధ్యప్రాచ్యంలో (ఇరాన్–ఇజ్రాయెల్–అమెరికా సంఘర్షణ) మరియు ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధాలు భారతదేశంపై తీవ్రమైన ప్రభావం పడింది. భారత్ తన అవసరాలలో సుమారు 85–90% క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటుంది.

యుద్ధాల వల్ల ఆయిల్ ధరలు 100 బ్యారెల్‌కు చేరుకుంటే ఇంధన ధరలు పెరిగి ద్రవ్యోల్బణం తీవ్రమవుతుంది. రవాణా, పరిశ్రమలు, విద్యుత్ ఖర్చులు పెరిగి సామాన్యుల జీవన వ్యయం భారీగా పెరుగుతుంది. రూపాయి విలువ తగ్గి, కరెంట్ అకౌంట్ డెఫిసిట్ విస్తరిస్తుంది. జిడిపి వృద్ధి లి6.5–6.6%లికి పడిపోయే అవకాశం ఉంది. యుద్ధాల వల్ల ఎరువులు, వ్యవసాయ రసాయనాలు, ఎడిబుల్ ఆయిల్స్ (సన్‌ఫ్లవర్ ఆయిల్ వంటివి) ధరలు పెరుగుతాయి. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం సమయంలో ఎరువుల సరఫరా లోపం వల్ల భారత వ్యవసాయం దెబ్బతిన్నట్లు, ప్రస్తుత సంఘర్షణలో కూడా ఇలాంటి ప్రమాదం ఉంది. ఆహార ధాన్యాలు, కూరగాయలు, పల్సెస్ ధరలు పెరిగి ఆహార ద్రవ్యోల్బణం మరింత తీవ్రమవుతుంది. పేదలు, ఆదివాసీలు, గిరిజన సమాజాలు ఎక్కువగా ఇబ్బంది పడతారు. ఆర్థిక సంక్షోభం వల్ల నిరుద్యోగం పెరుగుతుంది. కార్మకులు, విద్యార్థులు, గ్రామీణులు, ముఖ్యంగా ఆదివాసీ సమాజాలు ఆర్థిక ఒత్తిడికి గురవుతారు. సామాజిక అసమానతలు, దారిద్ర్యం మరింత పెరిగి అస్థిరత ఏర్పడవచ్చు. సామ్రాజ్యవాద శక్తుల యుద్ధాల్లో భారత్ పాల్గొనకుండా, స్వతంత్రమైన, స్వాతంత్ర్యపూర్వక విదేశాంగ విధానాన్ని అమలు చేయాలి. యుద్ధాలు మానవాళికి వినాశనం తప్ప మేలు చేయవు. శాంతి, సార్వభౌమత్వం, అభివృద్ధి కోసం సంభాషణల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి. ఈ సెమినార్‌లో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధ కృష్ణ అధ్యక్షత న జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె. కార్తీక్, చిన్నరవు మరియు విద్యార్థులు, ఆదివాసీ యువకులు, గిరిజన సమాజ సభ్యులు పాల్గొని యుద్ధాలకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. యుద్ధాలు పేదలు, ఆదివాసీలు, సామాన్యులపైనే ఎక్కువ భారం మోపతాయని, లిశాంతి కోసం అన్ని వర్గాలు ఐక్యమవ్వాలనిలి పిలుపునిచ్చారు.



## పిజిఆర్ఎస్‌లో 150 అర్జీలు స్వీకరణ.. పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్



**రంపచోడవరం , మార్చి 30 (మనసులో మాట) :** పోలవరం జిల్లా రంపచోడవరం సోమవారం ఐ టి డి ఎ కార్యాలయ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో మొత్తం 150 అర్జీలు స్వీకరించగా, రెవెన్యూ క్లినిక్‌లో 2 అర్జీలు అందినట్లు కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యత, జవాబుదారీతనం తో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజలకు చేరువుగా అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి.. ప్రజల సమస్యల పరిష్కార మార్గంలో విధుల్లో నిర్లక్ష్యం సహించనని స్పష్టం చేశారు. పోలవరం జిల్లాను డిసెంబర్ 31న కొత్త జిల్లాగా ఏర్పాటు చేయడం రంపచోడవరం, చింతూరు ప్రాంత గిరిజనుల ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష నెరవేర్చడమేనని ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. గిరిజనుల సాధికారత దిశగా ప్రతి శాఖ కట్టుబడి పని చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో సందర్భాల్లో ఒక విషయం స్పష్టం చేసే వారని, వొచ్చిన అవకాశాలను అందిపుచ్చు కుని ఫలితాలు సాధించడం లో నిజమైన సంతృప్తి ఉంటుందని తెలిపారు. అందుకు అనుగుణంగా మనందరం ఒక టీం గా కలిసి పని చేయాలన్నారు. ఏ శాఖకు చెందిన సమాచారమైన, ఆ శాఖ అధికారులే ప్రత్యక్షంగా తెలియజేయాలని, మూడో వ్యక్తుల ద్వారా సమాచారం రావాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాలు, విద్యా శాఖ అంశాలు, లా అండ్ ఆర్డర్ లేదా ఇతర సంఘటనలపై వెంటనే సమాచారం అందించాలని సూచించారు. వివిధ మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న విషయాలు స్థానిక అధికారులకు తెలియక పోవడం , క్షేత్ర స్థాయిలో ఆయా శాఖల అధికారులు పని తీరుకు నిదర్శనం అన్నారు. ఫీల్డ్ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నేరుగా సమస్యలను పరిష్కరించాల్సిందిగా, పరిష్కారం కాని అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. మీ మీ స్థాయిలో పరిష్కారం అయ్యే వాటి విషయం లో నిర్లక్ష్యం ప్రదర్శించినా, సమస్యలు పరిష్కరించకపోయినా జిల్లా కేంద్రానికి పిలుపు ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో ఎలాంటి అలసత్వం సహించబోమని, ప్రతి శాఖ "100 శాతం ప్రజల సంతృప్తి" లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం 100 శాతం పెన్షన్లు ఇంటికే అందజేస్తున్నామని, 88 శాతం మంది ఎటువంటి డబ్బులు వసూలు చేయడం లేదని తెలిపారు. నియోజక వర్గ, మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించ నున్నట్లు కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.

**పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి – అర్జీల పరిష్కారం నేపథ్యంలో రాష్ట్ర స్థాయి సగటు దాటరాదు**

పిజిఆర్ఎస్ లో ఉన్న అర్జీలలో ఇంకా 171 అర్జీలు అధికారుల లాగిన్ లో పెండింగ్‌లో ఉన్నాయని, అందులో వాటర్ రిసోర్సెస్ 21, డీఆర్‌డీఏ 23, పంచాయతీరాజ్ 21 అర్జీలు ఉన్నాయని తెలిపారు. వీటిలో కొన్ని 24 గంటల్లో, మరికొన్ని 24–48 గంటల్లో పరిష్కరించాల్సి ఉందని పేర్కొన్నారు. అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తి స్థాయిపై ఆడిట్ నిర్వహించాలని, SLA పరిమితులను దాటకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మంగళవారం, గురువారం రాష్ట్ర స్థాయిలో సమీక్ష జరుగుతుందని తెలిపారు. మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి పథకాల అమలు పర్యవేక్షణ చేయాలని, నియోజకవర్గ స్థాయిలో జాయింట్ కలెక్టర్ ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తారని వెల్లడించారు. త్వరలో శాఖల వారీగా సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**స్వీకరించిన కొన్ని అర్జీలు**

దేవీపట్నం మండలం పాముగండి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు సీహెచ్. బుల్లియమ్మ తనకు రెండు కాళ్లు పనిచేయక జీవనోపాధి కష్టమైందని పేర్కొంటూ నెలకు రూ.15 వేల పెన్షన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. అడ్డతీగల మండలం గొండెలు గ్రామానికి చెందిన పి. ఉదయ భాస్కర్ కుమారి కుటుంబ సభ్యులు డీఎల్ఎస్‌సి కమిటీ హియరింగ్ జరగక ప్రభుత్వ పథకాల లబ్ధి కోల్పోతున్నామని, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరపున ఎటపాక మండలం చెన్నంపేటకు చెందిన కుంజా శ్రీను తదితరులు 1/70 చట్టం అమలులో లోపాలు ఉన్నాయని, నాన్–ట్రైబల్స్‌కు భూ బదలాయింపులపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని అర్జీలు సమర్పించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, డి ఆర్ వో పి.. అంబేద్కర్, డిప్యూటీ డైరెక్టర్ (ఎడ్యుకేషన్) రుక్మందయ్యా, పశు సంవర్ధక శాఖ డి డి షరీఫ్, పిడి డీఆర్డీఏ. డీ కమలాకర రావు, డి ఎమ్ హెచ్ వో డా పి సరిత , జిల్లా వ్యవసాయ అధికారి కె రామ్ మోహన్ రావు, జిల్లా ఉద్యన అధికారి దేవ దానం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు సంబంధించిన 2026-27 ఆర్థిక సంవత్సరానికి క్రెడిట్ సామర్థ్యం రూ. 2730 కోట్లుగా అంచనా : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**పాడేరు , మార్చి 30 (మనసులో మాట) :** జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ సోమవారం వీడియో సమావేశం మందిరంలో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డిసిసి) సమావేశంలో నాబార్డ్ రూపొందించిన జిల్లా స్థాయి క్రెడిట్ ప్లాన్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రణాళికలో ప్రాధాన్యతా రంగాల అభివృద్ధికి రూ. 2730 కోట్ల క్రెడిట్ సామర్థ్యాన్ని గుర్తించారు. ముఖ్యంగా వ్యవసాయం మరియు సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) రంగాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని బ్యాంకులు మరియు జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, భూమి స్థాయిలో క్రెడిట్ ప్రవాహాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల సహాయంతో పాటు రైతులకు నిరంతర అవగాహన కల్పించడం ద్వారా రుణాల వినియోగాన్ని పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ గౌరీ శంకర్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శనవీన్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మత్తు నాయుడు ప్రైమరీ సెక్టార్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజమే లక్ష్యం పి4తో మారనున్న 'బంగారు కుటుంబాల' తలరాతలు : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**పార్వతీపురం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 30 :** పేదరికం లేని సమాజమే లక్ష్యం: 'పి4'తో మారనున్న 'బంగారు కుటుంబాల' తలరాతలు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజ రాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పి 4 మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పి4' కార్యక్రమం రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా, తిరుపతిలో ముఖ్యమంత్రి నిర్వహించిన ఆన్‌లైన్ కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం జిల్లా కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ?9.5 లక్షల మంది రిజిస్ట్రేషన్.. 5 లక్షల మందికి లబ్ధి సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడమే ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9.5 లక్షల మంది సహాయం కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో సహాయం కోరిన వీరిని ప్రభుత్వం బంగారు కుటుంబాలుగా గుర్తిం చింది. ప్రభుత్వ చొరవతో, దాతలను (మార్గదర్శకులు) ఈ కుటుంబాలతో అనుసంధానం చేయడం ద్వారా కేవలం ఏడాది కాలంలోనే 5 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. పి3 నుంచి పి4 వరకు ఒక ప్రస్థానం గతంలో ప్రభుత్వం మరి యు ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా రోడ్లు, ఎయిర్‌పోర్టులు, పోర్టులు వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయని, అయితే ఇప్పుడు ముఖ్యమంత్రి గారు దీనికి 'ప్రజలను కూడా జోడించి పి4 గా మార్చారని వక్తలు వివరించారు. 1995లో ప్రవేశపెట్టిన జన్మభూమి కార్యక్రమం తరహాలోనే, ఇప్పుడు సమాజంలోని ధనవంతులు, పారిశ్రామికవేత్తలు పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారిని ఆర్థికంగా పైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టి. పార్వతీపురం వంటి గిరిజన మరియు వెనుకబడిన జిల్లాల్లో పారిశ్రామికవేత్తల కొరత ఉన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. అందులో భాగంగా ఈరోజు రాష్ట్రంలో మొత్తం 175 నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్న. ఇక్కడ స్థానిక మార్గదర్శకులు తక్కువగా ఉన్నందున విశాఖపట్నం వంటి నగరాల నుండి లేదా రాష్ట్ర స్థాయి నుండి పెద్ద ఎత్తున దాతలను ఈ జిల్లాలోని బంగారు కుటుంబాలకు అటాచ్ చేస్తాం. ఇది కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, ఒక సామాజిక బాధ్యత అని నేతలు స్పష్టం చేశారు. "డబ్బు ఉన్నవాడు మరింత సంపాదిస్తున్నాడు, పేదవాడు పేదవాడిగానే మిగిలిపోతున్నాడు.

# పేదరిక నిర్మూలనలో పీ4 కీలకం

**- పీ 4 తొలి వార్షికోత్సవ సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ నిమ్మల - ఉత్తమ మార్గదర్శులకు ఘన సత్కారం**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** సమాజంలో పేదరిక నిర్మూలనలో పీ4 ఎంతో కీలకంగా నిలుస్తోందని జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పీ4 కార్యక్రమం తొలి వార్షికోత్సవం సందర్భంగా నలుగురికి అవార్డులు అందజేశారు. పేదరిక నిర్మూలన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 (జీరో పావర్టీ) కార్యక్రమం ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా జిల్లాలో అత్యుత్తమ మార్గదర్శక సేవలు అందించిన నలుగురిని సోమవారం సాయంత్రం బొమ్మూరు కలెక్టరేట్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, కలెక్టర్ కీర్తి చేకూరి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి చేతుల మీదుగా అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్2047 లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రజలు, పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు కలిసి పేదరికాన్ని నిర్మూలించే దిశగా ఈ కార్యక్రమం కీలకంగా వనిచేస్తోందన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనతో సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఇది తోడ్పడుతోందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 10.97 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించి, 1.06 లక్షల మంది మార్గదర్శకులు వాటిని దత్తత తీసుకుని సహాయం అందిస్తున్నారని వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లాలో 67,801 కుటుంబాలను గుర్తించగా, 4,422 మంది మార్గదర్శకుల ద్వారా 27,333 కుటుంబాలకు సహాయం అందుతోందన్నారు.

పీ4 వారోత్సవం కేవలం విజయోత్సవం మాత్రమే కాకుండా భవిష్యత్తు లక్ష్యాలకు మార్గదర్శకమని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ పీ4 కార్యక్రమం వార్షికోత్సవాన్ని జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అవసరమైన వారికి సహాయం చేయాలనే భావన సమాజంలో పెరుగుతోందని, అదే లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యం అభివృద్ధికి కీలకమని చెబుతూ..దాతలు, లబ్ధిదారుల మధ్య వారధిగా అధికారులు పనిచేయాలని సూచించారు. జిల్లాలో 4,422 మంది మార్గదర్శకులు నమోదు అయ్యారని, ఇప్పటికే 27,333 కుటుంబాలకు సహాయం అందుతోందని తెలిపారు. విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలలో సమగ్ర అభివృద్ధి సాధించడమే పీ4 లక్ష్యమని స్పష్టం చేశారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం మంది, వెనుకబడిన 20 శాతం మందికి అండగా నిలవాలనే లక్ష్యంతో పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. దాతలు, లబ్ధిదారుల మధ్య ఈ కార్యక్రమం వారధిగా పనిచేస్తోందన్నారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం మరింత విస్తరించి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అవార్డులు అందుకున్న మార్గదర్శకులు సేవల వివరాలు..

ఆంధ్ర పేపర్ మిల్స్, రాజమండ్రి

కడియం మండలం కడియపు సవరం గ్రామంలో రూ.22 లక్షలతో డ్రెయినేజ్ ప్రాజెక్టు నిర్మాణం, రూ.18 లక్షలతో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టి పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడ్డారు. సంస్థ తరఫున బిజయ్ కుమార్ శంకు అవార్డు స్వీకరించారు.

అలాగే ఓఎన్జీసీ, రాజమహేంద్రవరం

బొమ్మూరు, కాతేరు, హుకుంపేట గ్రామాల్లో వృద్ధాల నిర్వహణకు వాహనాలు అందజేయడంతో పాటు, వంవిగాళ్ల నైపుణ్యాభివృద్ధికి భవన పునరుద్ధరణ చేపట్టారు. సీజీఎం ఆర్. ఎస్. రామారావు అవార్డు స్వీకరించారు.

రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ-జాబ్ మేళాల ద్వారా 900 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రజా సేవలో ఆదర్శంగా నిలవడం ద్వారా గుర్తింపు పొందారు. గన్నమనేని మురళీకృష్ణ, చైర్మన్ ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్

కపిలేశ్వరపురం ఆరోగ్య కేంద్రానికి ఆధునిక పరికరాలు, పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేసి సామాజిక సేవలో ముందంజలో నిలిచారు. వారి తరఫున రామ్ జీ అవార్డు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ్మూర్తి, సీపీఓ ఎల్. అప్పలకొండ, జిల్లా అధికారులు, మార్గదర్శకులు, బంగారు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ ఆరంభం వేళ.. యువత అప్రమత్తంగా ఉండాలి

**తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30** ఐపీఎల్ ఆరంభం వేళ..యువత బెట్టింగ్ రాయుళ్ల మోసపూరిత వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ హితవు పలికారు. క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెట్టింగ్ పేరుతో అమాయకులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. జిల్లా వ్యాప్తంగా బెట్టింగ్ పై ప్రత్యేక నిఘా నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు ఎస్పీ డీ నరసింహ కిషోర్ తెలిపారు. ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 112కు కాల్ చేయమని సూచించారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లను ఆసరాగా చేసుకుని, అమాయక ప్రజలు, యువతను లక్ష్యంగా చేసుకుని "సులభంగా డబ్బు సంపాదించవచ్చు" అనే మాయ మాటలతో క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బెట్టింగ్ అనేది కేవలం డబ్బు పోగొట్టుకోవడం మాత్రమే కాదు, అది మానసిక ఒత్తిడికి, కుటుంబ కలహాలకు, ఆత్మహత్యలకు దారితీస్తుందని, బెట్టింగ్ యాప్‌లకు నో చెప్పండి.. మీ భవిష్యత్తును కాపాడుకోండి అని ఎస్పీ నరసింహ కిషోర్ పిలుపునిచ్చారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఇది మీ కెరీర్‌పై ప్రభావం చూపుతుందని గుర్తుచేశారు. జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు. బెట్టింగ్ నిర్వహించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే డయల్ 112 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని ఎస్పీ నరసింహ కిషోర్ హెచ్చరించారు.

## జిల్లాలో 14,795 బంగారు కుటుంబాలు మార్గదర్శులతో

# అనుసంధానంతో అభివృద్ధి సాధించాయి

**- ఏలూరు జిల్లాలో 71,910 బంగారు కుటుంబాలు, 4841 మార్గదర్శులు గుర్తింపు**

**- పీ4 కార్యక్రమంలో మార్గదర్శులకు సన్మానం - ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య తో కలిసి ఏలూరు పీ4 కార్యక్రమంలో పాల్గొన్న - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



**ఏలూరు, మార్చి , 30 (మనసులో మాట)..** జిల్లాలో 14 వేల 795 కుటుంబాలను మార్గదర్శులతో అనుసంధానంతో అభివృద్ధిపథంలో నిలిచాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం జిల్లా, ఏలూరు నియోజకవర్గ స్థాయి మార్గదర్శకులను ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 71 వేల 910 బంగారు కుటుంబాలు, 4841 మార్గదర్శకులను గుర్తించామని వీరిలో 14 వేల 795 కుటుంబాలను మార్గదర్శులతో అనుసంధానంతో విద్యా, ఆర్థిక రంగాలలో అభివృద్ధి సాదించాయన్నారు. పీ4 కార్యక్రమంలో మార్గదర్శులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని వారికి అవసరమైన విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంతో ఆయా బంగారు కుటుంబాలు సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెంది గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ఆయా కుటుంబాలకు మెరుగైన జీవనోపాధి కల్పించడంతో వారిలో ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారన్నారు. ఇందుకు మార్గదర్శులను కలెక్టర్ అభినందించారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ పీ4 కార్యక్రమను సమాజంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా నిరుపేద కుటుంబాల సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. సదరు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, మరియు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ప్రణాళిక అమలులో భాగంగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకుని ఆయా కుటుంబాల అభివృద్ధికి సహకరిస్తారన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో మర్గదర్శులైన శ్రీ మండవ ట్రస్ట్ తరపున శ్రీమతి మండవ ఆశా ప్రియా, భీమడోలు మొండెలెజ్ ఇండియా ఫుడ్స్ తరపున డా. చల్లూరి బాబు, దెందులూరు నెక్స్టెన్ కంపెనీకి చెందిన ఏ .వి. సుబ్రహ్మణ్యం లను దుశ్శాలువా, మెమెంటో లతో సత్కరించి ప్రశంసాపత్రాలను కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య లు అందించారు.నితిన్ కృష్ణ కంపెనీకి చెందిన కొలుసు నితిన్ కృష్ణ కు వారు హాజరు కాలేకపోయినా కారణంగా మెమెంటో ను వారికి నేరుగా పంపించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఏలూరు నియోజకవర్గ స్థాయిలో ఎంపిక చేయబడిన మార్గదర్శులు నగరగంటి శ్రీహర్షిణి సత్యప్రభాకరరావు, దివ్వెల జయప్రకాశ్, ఎం.వి.వి.ఎస్. నాగేశ్వరరావులను ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా తిరుపతిలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పాల్గొన్న పీ4 కార్యక్రమను ప్రత్యక్ష ప్రసారం ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు, బంగారు కుటుంబాలు, మార్గదర్శులు తిలకించారు.



# ఆ సొసైటీలో అదృశ్య శక్తులు!

**- మహాజన సభకు రావడానికే భయపడుతున్న సభ్యులు, డైరెక్టర్లు**

**- ఈ సొసైటీలో మిస్టరీని ఛేదించకపోతే..ప్రమాదమే**

**- 'ది రాజమండ్రి గాంధీపురం కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ' నిర్వహణపై అనేక సందేహాలు**

**- మహాజన సభ నిర్వహణపై ముందొక మాట..వెనుకో మాట**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** భూతాలు దెయ్యాలూ లేవని కొట్టిపారేస్తారు కానీ..మొత్తం కథనం చదివిన తరువాత.. మీకూ ఎక్కడో డౌట్ రావచ్చు. ఉన్నాయేమో అనే సందేహం చిన్నగా మొదలవ్వొచ్చు. భూతాలు, దెయ్యాలు ఉన్నాయని నమ్మించటం నా ప్రయత్నం అస్సలు కానే కాదు..మనుషులను మించి పెద్ద భూతాలు అసలు లేనే లేవు అనుకోండి. మన రాజమహేంద్రవరం నగరంలో 'ది రాజమండ్రి గాంధీపురం కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ' నిర్వహణ, వ్యవహార తీరు, పాలకవర్గం నిర్ణయాలు.. ఇలా ఒకటొకటిగా పరిశీలిస్తే..ఇంత మిస్టరీ..మరే సొసైటీలోనూ చూసి ఉండరు. విని ఉండరు. ఎందుకంటే.. ఈ సొసైటీ పాలకవర్గం నీతి నిజాయితీగా ఉండాలని ఆరాటపడుతుంది. కానీ..ఏ దుష్ట శక్తి అడ్డుకుంటోందో తెలియదు కానీ..పారదర్శకంగా ఉండలేకపోతోందట. ఇది ఆ సొసైటీ సభ్యులు అనుభవపూర్వకంగా చెబుతున్న మాటలు. సభలూ సమావేశాలు పెట్టాలని సొసైటీ కింగ్ మేకర్ల ఆరాటం. అందుకు తగ్గ ఏర్పాట్లు చేసినా..ఎందుచేతనో ఆగిపోతుంటాయి. ఇదిగో ఇలాంటి చర్యలు చూసే..గాంధీపురం కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీలో దెయ్యాలు, భూతాలూ తిష్టవేశాయని చెప్పేది. ఈ సొసైటీలో సభ్యుల సంఖ్య బాగానే ఉంటుంది. కానీ మహాజన సభ పెడితే.. ఒక్కరో ఇద్దరో తప్పిస్తే ఎవ్వరూ కనిపించరు. కానీ విచిత్రం ఏమిటంటే.. మినిట్స్ పుస్తకంలో తీర్మానాలు, సభ్యుల సంతకాలు, ఏకాభిప్రాయ నిర్ణయాలు కనిపిస్తాయి. ఇప్పుడైనా కొద్దిగా అనుమానం వస్తోందా?. ఏదో దుష్టశక్తి మొత్తం వ్యవహారాన్ని నడిపిస్తోందని.

అంతెందుకు..ఈ నెల (మార్చి) 29న సొసైటీ సాధారణ మహాజన సభ నిర్వహించాలని భావించారు. అజండా కూడా సిద్ధమైంది. సొసైటీ జమా ఖర్చులు పరిశీలించి, ఆమోదించాలని, 2024-25 సంవత్సరపు ఆడిట్ రిపోర్టు ఆమోదించడం..ఇలా ఓ నాలుగు అంశాలతో అజెండా తయారు చేశారు. ఈ మహాజన సభ ఎలాగైనా గ్రాండ్ సక్సెస్ చేయాలని సొసైటీ అధికారులు, పాలకవర్గం నిర్ణయించారు. తీరా చూస్తే.. దుష్టశక్తి మళ్ళా అడ్డుపడింది. దీంతో.. షరా మామూలే అయింది. సంఘ సభ్యుల అభ్యర్థన మేరకు వాయిదా వేసేశారు. తదుపరి తేదీని త్వరలో తెలియజేస్తామని పాపం సొసైటీ అధ్యక్షుడు పత్రికలో వివరణ ఇచ్చుకోక తప్పలేదు. సొసైటీలో లోపాయికారిగా ఏమేమి అవుతున్నాయో ఎవరికి తెలుసు. అందరూ మాత్రం.. కావాలనే వాయిదా వేశారని ప్రచారం చాలా బలంగా వినిపిస్తోంది. ఈ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు నిబంధనలు అతిక్రమించి ఇష్టా రాజ్యంగా నడుపుతున్నారనేది గిట్టని వారి మాట. సొసైటీలో అంతా అక్రమాలేనట. సొసైటీ నిధులు ఎక్కడ దాస్తున్నారో తెలియక సభ్యులు రకరకాల ఆరోపణలు చేస్తున్నారు. నిబంధనలు ప్రకారం జాతీయ బ్యాంకులోనే భద్రపరచాలి. కానీ స్థానికంగా ఉన్న ఒక ప్రైవేటు ఫైనాన్స్ లో భద్రపరిచారని రూమర్లు. జాతీయ బ్యాంకులో కన్నా ఇక్కడైతేనే భద్రంగా ఉంటుందని సొసైటీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకుందని చెబుతున్నారు. సరే..నిధులు, రికార్డులు జాగ్రత్తగా చూడాల్సిన బాధ్యత సొసైటీ పాలకవర్గానిదే. కాకపోతే.. వాటికీ సవాలక్ష నిబంధనలు ఉంటాయి కదా. వాటిని తుంగలో తొక్కే అధికారం వీరికెక్కడిదని ప్రశ్నిస్తున్నారు సభ్యులు. ముందు రోజు మహాజన సభ అని పత్రికలో ప్రకటన ఇవ్వడం దేనికీ?, తీరా మహాజన సభ రోజున "వాయిదా పడింది" అన్న ప్రకటన. ఏంటీ జంతర్ మంతర్ మాయాజలం..అనేది సొసైటీ అధికార్లు, పాలకవర్గం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలిసి చేస్తున్నారా, తెలియక చేస్తున్నారా..ఈ నిర్ణయాలు వెనుక అదృశ్య హస్తం ఎవరిదో తెలియాలని "ది రాజమండ్రి గాంధీ పురం కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ" సభ్యులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# డామిట్..కథ అడ్డం తిరిగింది!

**- అత్యాశకు పోయి..అడ్డంగా దొరికిపోయి - యజమానినే దొంగగా పట్టించిన మొబైల్!**

**- 24 గంటల వ్యవధిలో దొంగతనాన్ని ఛేదించిన పోలీసులు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** అత్యాశకు పోయి..ఏకంగా పోలీసులనే బురిడీ కొట్టించటానికి వ్యూహం పన్నింది. తన వద్దనున్న బంగారానికి ఇన్సూరెన్స్ కవరేజ్ ఉందని గ్రహించిన ఆ మహిళ..బంగారం చోరీకి గురైందని చట్టాన్ని, పోలీసులను నమ్మించటానికి పడరాని పాట్లు పడింది. కానీ..పోలీసుల దర్యాప్తులో కథ అడ్డం తిరిగింది. ఆమె వినియోగించే మొబైలే..అసలు వ్యవహారాన్ని బట్టబయలు చేసేసింది. ఇంకేముంది. రక్షక భటుల నీడన..నేరక చేసితి నేరములూ..అని రోదిస్తోంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

ఈ నెల (మార్చి) 27వ తేదీ ఉదయం సుమారు 8 గంటలకు కోరుకొండ పోలీసు స్టేషన్ పరిధి కాపవరం గ్రామంలో నివాసం ఉంటున్న ముంద్రు పద్మ ఇంటికి గత రాత్రి నలుగురు వ్యక్తులు వచ్చారట. ముగ్గురు వ్యక్తులు తన కాళ్ళు, చేతులు కట్టివేసినట్లు, ఒక వ్యక్తి ఇంటి బయట ఉండినట్లు, ఇంట్లో ఉన్నటువంటి సుమారు 200 గ్రాములు బంగారు వస్తువులు, సెల్ ఫోను దొంగిలించుకు పోయారని బాధితురాలిగా చెప్పబడే ముంద్రు పద్మ ఆవేదన. ఈమె ఇచ్చిన సమాచారం మేరకు సమీపంలోని నార్త్ జోన్ డీఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది.. కానిస్టేబుల్ హరీష్, హోమ్ గార్డ్ రామన్న దొర ఇద్దరూ వెంటనే సంఘటనా ప్రాంతానికి చేరుకుని ఆమెని రెస్క్యూ చేసి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం చోరీ విషయమై ఆమె ఫిర్యాదు చేయగా ఈ సంఘటన తీవ్రంగా పరిగణించిన తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఉత్తర్వుల ప్రకారం సీసీఎస్ డీఎస్పీ సుభాష్, నార్త్ జోన్ ఇన్చార్జి డీఎస్పీ బీ రామకృష్ణ ఆధ్వర్యంలో కోరుకొండ సీఐ ఎస్వీవీఎస్ మూర్తి, సీసీఎస్ సీఐ బాల శౌరి, కొవ్వూరు రూరల్ సీఐ విజయబాబుతో కోరుకొండ సర్కిల్ పరిధిలో ఉన్న ఎస్ఐలు అంకారావు (కోరుకొండ), పవన్ కుమార్ (గోకవరం), రామ్ కుమార్ (సీతానగరం), కొవ్వూరు సీసీఎస్ ఎస్ఐ రవీంద్ర బాబు, కానిస్టేబుల్స్ సత్తిరెడ్డి, గోవిందు, చంద్రబోస్, పవన్, రమేష్, రాజా రమేష్, రవి, రామచంద్రలతో నాలుగు టీమ్స్ గా విభజించి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను సంఘటనా స్థలానికి రప్పించి నేరానికి సంబంధించిన కారణాలను పలు కోణాల్లో దర్యాప్తును ముమ్మరం చేశారు. టెక్నికల్ ఎవిడెన్స్, సీసీ ఫుటేజీ కలెక్ట్ చేశారు.

**డాగ్ స్క్వాడ్ క్లూ ద్వారా..**

డాగ్ స్క్వాడ్ లో గల డాగ్ ఇచ్చిన క్లూ ద్వారా ఫిర్యాది పోయినట్లు చెప్పిన సెల్ ఫోన్.. ఫిర్యాది ఇంటి లోపలే రికవరీ చేయడం విశేషం. ఈ టెక్నికల్ ఎవిడెన్స్ ద్వారా నేరం జరిగిన రోజు రాత్రి ఫిర్యాది ముంద్రు పద్మ తాను ముందుగా వేసుకున్న పథకం ప్రకారం సీసీ కెమెరాలకు నెట్ వచ్చే ఇంటిపై ఉన్న ఫైబర్ నెట్ కేబుల్ ని అర్ధరాత్రి సమయంలో కట్ చేసి, ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలకి ఒక క్లాత్ అడ్డంగా కప్పి, తన ఇంటి తలుపునకు ఉన్న గొళ్ళాన్ని లోపల నుంచి కట్టర్ తో కట్ చేసి, ఇంటి గేటుకి వేసిన తాళాన్ని తానే తాళం చేవితో ఓపెన్ చేసి సదరు తాళాన్ని అదే ఇనుప గేటుకు తగిలించి, తన ఇంట్లో ఉన్న బంగారాన్ని ఎవరో దొంగలు వచ్చి దొంగతనం చేశారని చెప్పి ఒక సీన్ క్రియేట్ చేసింది. ఇంట్లో ఉన్న వస్తువులన్నీ చెల్లాచెదురుగా ఇల్లంతా పడవేసి తన పథకం ప్రకారం కాళ్ళను తన ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ తాడుతో కట్టుకుని, చేతులకు విడివిడిగా అదే తాడును చుట్టుకుని తనను ఎవరో కట్టిపడేసే విధంగా కనిపించేటట్లు సంఘటన స్థలాన్ని తయారుచేసింది. సదరు బంగారంపై ఇన్సూరెన్స్ కవరేజ్ ఉందని విషయం తనకు తెలిసి సదరు బంగారం పోయినట్లు నమ్మించి ఇన్సూరెన్స్ సొమ్మును కాజేయాలనే దురుద్దేశంతో ఈ విధంగా చేయడానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ విధంగా తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసు వారిని తప్పుదోవ పట్టించిన సదరు ముంద్రు పద్మ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా పనిచేసిన సీసీఎస్ డీఎస్పీ సుభాష్, నార్త్ జోన్ ఇన్చార్జి డీఎస్పీ రామకృష్ణ, కోరుకొండ సీఐ ఎస్వీవీఎస్ మూర్తి, సీసీఎస్ సీఐ బాల శౌరి, కొవ్వూరు రూరల్ సీఐ విజయబాబు, కోరుకొండ సర్కిల్ పరిధిలో ఉన్న ఎస్ఐలు..కోరుకొండ ఎస్ఐ అంకారావు, గోకవరం ఎస్ఐ పవన్ కుమార్, సీతానగరం ఎస్ఐ రామ్ కుమార్, కొవ్వూరు సీసీఎస్ ఎస్ఐ రవీంద్ర బాబు, కానిస్టేబుల్స్ సత్తిరెడ్డి, గోవిందు, చంద్రబోస్, పవన్, రమేష్, రాజా రమేష్, రవి, రామచంద్ర లను తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ.. కోరుకొండ పోలీసు స్టేషన్, కోరుకొండ సర్కిల్ పరిధిలో గ్రామాలు సీసీ కెమెరాలు నిఘాలో ఉన్నాయన్నారు. కావున ప్రజలు ఆందోళన చెందవద్దని, అదే విధంగా ఇటీవల కాలంలో కోరుకొండ పోలీసు స్టేషన్ పరిధిలో గల శ్రీరంగపట్నం గ్రామంలో జరిగిన దొంగతనాన్ని సీసీ కెమెరాల సహాయంతో 24 గంటల వ్యవధిలోనే ఛేదించటం జరిగదన్నారు. అదే విధంగా రానున్న వేసవి సెలవులు సమయంలో ప్రజలు ఇతర ఊర్లకు, తీర్థ యాత్రలకు వెళ్లే సమయాల్లో తమ విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్ లలో జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలియజేశారు. తాము బయటకు వెళ్లే సమాచారం ను పోలీసు స్టేషన్ లో తెలియజేయాలని, బ్యాంక్ అధికారులకు, పెట్రోల్ బంకు లు నిర్వహించే యజమానులు, ఇతర ఏస్టాబెస్మెంట్స్ యజమానులు తమ లావాదేవీలను సీసీ కెమెరా పర్యవేక్షణలో జరిపే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ నరసింహ కిషోర్ సూచించారు.

# ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యం

**- సూపరింటెండెంట్ ఇంజనీర్ రీటా**

**- పీజీఆర్ఎస్ ద్వారా 34 అర్జీలు స్వీకరణ**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారం చూపాలని సూపరింటెండెంట్ ఇంజనీర్ రీటా అన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 34 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 4, రెవెన్యూకి సంబంధించి 11, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 9, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి 3, పింఛన్లకు సంబంధించి 6, అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించి ఒకటి ఉన్నాయి. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, పరిష్కారానికి చొరవ చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమస్య పరిష్కారం అయితే ప్రజలలో సంతృప్తి స్థాయి పెరుగుతుందని.. కనుక ప్రతి అర్జీదారునితో ముఖాముఖిగా మాట్లాడాలన్నారు. ఏ ఒక్క అర్జీ పెండింగ్ లో లేకుండా చూసుకోవాలన్నారు. నిర్ణీత గడువులోగా ఆయా సమస్యలకు పరిష్కారం చూపాలని.. ఇదే విషయాన్ని అర్జీదారునికి తెలియజేయాలన్నారు. గ్రీవెన్స్ అర్జీలపై ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, మేనేజర్ అబ్దుల్ మలిక్, ఈఈలు మదర్సా అలీ, మాధవి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## భీమవరంలో అత్యాధునిక డ్రోన్ షోరూమ్ ప్రారంభం

**- ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు, మంత్రి కొల్లు రవీంద్ర**

**- వ్యవసాయం, పోలీస్ రక్షణ రంగాలకు డ్రోన్లు కీలకం: జేడీకే సంస్థ**

భీమవరం, (మనసులో మాట) మార్చి 30 : పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నగరంలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ జేడీకే (జేడీకే ) సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక డ్రోన్ షోరూం మరియు శిక్షణ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు, ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జ్యోతి ప్రజ్వలన చేసి షోరూంను ప్రారంభించారు.

భవిష్యత్తు అంతా డ్రోన్లదే :

ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తు అంతా డ్రోన్ టెక్నాలజీపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పోలీస్ వ్యవస్థకు నిఘా కోసం, వ్యవసాయ రంగంలో పురుగుమందుల పిచికారీ కోసం, మరియు రక్షణ రంగంలో (యుద్ధాలలో) డ్రోన్ల వినియోగం అనివార్యమైందని తెలిపారు.

ప్రత్యేక శిక్షణా కేంద్రం:

వినియోగదారులు కేవలం డ్రోన్లను కొనుగోలు చేయడమే కాకుండా, వాటిని సురక్షితంగా మరియు సమర్థవంతంగా ఎలా ఆపరేట్ చేయాలో నేర్పించడానికి ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇలాంటి ఒక సమగ్ర కేంద్రం భీమవరంలో ప్రారంభం కావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు.

అత్యాధునిక పరిశోధనలు:

భవిష్యత్తులో కేవలం వస్తువులనే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో మనుషులను, మానవ అవయవాలను (ఆర్గాన్స్ ) ఒక చోట నుండి మరొక చోటకి వేగంగా తరలించే రోబోటెక్ టెక్నాలజీపై పరిశోధనలు జరుగుతున్నాయని, త్వరలోనే ఆ సేవలను కూడా అందుబాటులోకి తెస్తామని నిర్వాహకులు వివరించారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ మరియు జిల్లా ప్రజలు, రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంస్థ ప్రతినిధులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

## పెద్దాపురం మరిడమ్మ తల్లికి 7.20 లక్షల ఆదాయం



పెద్దాపురం (మనసులో మాట) మార్చి 30; దేశంలో ప్రసిద్ధి చెందిన కాకినాడ జిల్లా పెద్దాపురం మరిడమ్మ తల్లి ఆలయంలో సోమవారం హుండీల లెక్కింపు నిర్వహించగా అమ్మవారికి 7 లక్షల 20వేల 433 రూపాయల ఆదాయం లభించినట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం ఆలయ వంశపారంపర్య ధర్మకర్త చింతపల్లి శ్రీహర్ష అధ్యక్షతన హుండీల లెక్కింపు నిర్వహించారు. ముందుగా మరిడమ్మ తల్లికి అర్చకులు విజయ్, నాని, ప్రసాద్ శర్మ, వెంకట శాస్త్రి, శంకర శాస్త్రి హరిద్రాభిషేకం విశేష పూజలు నిర్వహించారు. 24 డిసెంబర్ 25 నుండి 30 మార్చి 26 వరకు హుండీల లెక్కింపు నిర్వహించగా 95 రోజులకు హుండీల ద్వారా 6 లక్షల 40వేల303 రూపాయలు, అన్నదాన హుండీల ద్వారా 80వేల130 రూపాయలు వెరసి 7 లక్షల 20వేల 433 రూపాయల ఆదాయం లభించినట్లు సహాయ కమిషనర్ విజయలక్ష్మి తెలిపారు. భక్తజన వరప్రదాయినిగా నీరు ప్రసిద్ధి చెందిన మరిడమ్మ తల్లి ఆలయంలో అన్నదాన పథకానికి భక్తులు సహకరించా లని విజయలక్ష్మి కోరారు. హుండీల లెక్కింపులో అధికారులు, పోలీసులు, భక్తులు పాల్గొన్నారు

## సోనియా గాంధీ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలి..

**- వేణుగోపాల స్వామి ఆలయంలో కాంగ్రెస్ శ్రేణుల పూజలు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, యూపీఏ మాజీ చైర్ పర్సన్ సోనియా గాంధీ సంపూర్ణ ఆరోగ్యంతో మళ్ళీ తిరిగి కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనాలని ఆ పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఆమె సంపూర్ణ ఆరోగ్యానికై రాజమండ్రి అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో స్థానిక గోదావరి గట్టున ఉన్న క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి ఆలయంలో సోమవారం పూజలు నిర్వహించారు. ఆమెకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆమె త్వరగా కోలుకుని మళ్లీ పార్టీని ముందుకు నడిపించేందుకు శక్తిని అందించాలని కోరుతూ ఈ పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా బాలేపల్లి మురళీధర్ తో పాటు కాంగ్రెస్ రాజమండ్రి పార్లమెంట్ కోఆర్డినేటర్ టీకే విశ్వేశ్వరరెడ్డి, పీసీసీ కార్యదర్శి బెజవాడ రంగారావు మీడియాతో మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన గాంధీ కుటుంబం నుంచి వచ్చిన సోనియా గాంధీ త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారన్నారు. ప్రస్తుతం అస్వస్థతతో సర్ గంగారాం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని తెలిపారు. కాంగ్రెస్ లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అక్కడే ఉండి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని వివరించారు. రెండు సార్లు ప్రధాన మంత్రి పదవిని సైతం తృణ ప్రాయంగా త్యజించి దేశం కోసం త్యాగం చేసిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని అన్నారు. ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా ఎంతో బలంగా పనిచేస్తోందని తెలిపారు. ఆమె త్వరగా కోలుకోవాలని కోరుతూ ఆలయాలతో పాటు మసీదులు, చర్చిల్లో కూడా ప్రార్థనలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆ క్షేత్రపాలక వేణుగోపాలస్వామి ఆమెకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ఇవ్వాలని వేడుకున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవత సుధాకర్, కిషోర్ కుమార్ జైన్, మేడవరపు భద్రం దొర, డాక్టర్ యాళ్ల వీరభద్రరావు, నిల్లా వీర్రాజు, బర్రె సుబ్రహ్మణ్యం, తాడాల కొండరాజు, జేటీ రామారావు, చిన్నం మురళీకృష్ణ, తాడి సూరిబాబు, పెచ్చెట్టి ధరణి పతి తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో అక్రమ కట్టడాలు

**- కాసుల కోసం రాబందుల్లా రాలిపోతున్న అధికార నేతలు**

**- అక్రమ నిర్మాణాలతో పండగ చేసుకుంటున్న ఈవీఎం ఎమ్మెల్యే**

**- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న కార్పొరేషన్ అధికారులు**

**- అక్రమంగా నిర్మించిన గౌతమి బిల్డింగ్ ను కూల్చివేయాలని హైకోర్టు ఆదేశం**

**- తాను లంచం తీసుకున్నట్టు ఈవీఎం ఎమ్మెల్యే నిరూపించాలని సవాల్**

**- హైకోర్టు ఆదేశాలు పాటించాలని పీజీఆర్ఎస్ లో మాజీ ఎంపీ మార్గాని భరత్ వినతి పత్రం అందజేత**





ఈవీఎం ఎ మ్మె ల్యే

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ప్రజలకు ప్రమాదకరంగా అక్రమ భవన నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని, అక్రమ నిర్మాణాలతో ఇవీఎం ఎమ్మెల్యే పండగ చేసుకుంటున్నారని, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ముడుపుల మత్తులో తేలుతున్నారని వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దేవి చౌక్ సమీపంలో పశువుల ఆసుపత్రి ఎదుట గౌతమి బిల్డింగ్ జీ ప్లస్ ఫోర్ లో నిబంధనలను అతిక్రమించి అక్రమంగా నిర్మించారని, ఈ భవనాన్ని కూల్చివేయాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు పరచాలని కార్పొరేషన్ సిటీ ప్లానర్ జీవీవీఎస్ మూర్తిని కోరారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ లో ఈ మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి భరత్ ఆయనకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్లాను ప్రకారం భవన నిర్మాణం జరగలేదని, సెట్ బ్యాక్ లేవని, పార్కింగ్ లేదని, భవిష్యత్తులో ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని నిలదీశారు. నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చారని సీపీ ని ప్రశ్నించారు. భరత్ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం చెప్పలేక తప్పించుకునే ధోరణిలో సీపీ మాట్లాడుతూ..బీపీఎస్ పథకం అమల్లో ఉందని, ఆదేశాలు హైకోర్టు ఆదేశాల్లో పేర్లు మారాయని, గ్రౌండ్ ఫ్లోర్ లో షాపులు మూసివేశామని పొంతన లేని సమాధానాలు చెప్పడంతో తాము హైకోర్టులోనే తేల్చుకుంటా మని ఆయనకు వినతి పత్రం అందజేశారు.

**అక్రమ నిర్మాణాలను జరిగితే ఈవీఎం ఎమ్మెల్యేకు పండుగే...**

వినతి పత్రం సమర్పించిన అనంతరం భరత్ కార్యాలయం బయట మీడియాతో మాట్లాడుతూ నగరంలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలను జరిగితే ఈవీఎం ఎమ్మెల్యేకు పండుగేనని, వెంటనే అతని అనుచరులు రాబందుల్లాగా వాలిపోయి లక్షల రూపాయలు ముడుపులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నిర్మాణం సైజును బట్టి ఐదు లక్షల నుంచి 50 లక్షల వరకు ముడుపులు వసూళ్ళు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలను నియంత్రించాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ముడుపులు మత్తులో పడి ఆక్రమణదారులను ప్రోత్సహిస్తున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని భరత్ విమర్శించారు. నగరంలో వందలాది అక్రమ భవన నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని.. జరుగుతున్నాయని వీటి వైపు కనీసం కన్నెత్తి చూసిన ప్రజా ప్రతినిధులు గాని , అధికారులు గానీ లేరన్నారు.

నిత్యం ఇటుగా రాకపోకలు సాగించే కమిషనర్ తో సహా అధికారులకు ఈ అక్రమ బిల్డింగ్ కనిపించలేదా అని ప్రశ్నించారు. ఈ బిల్డింగ్ జీ ప్లస్ ఫోర్ లో, ఎటువంటి సెట్బాక్ లు లేవని, భవిష్యత్తులో ఏవైనా ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్డింగ్ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని మహమ్మద్ ఉస్మాన్ అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. కార్పొరేషన్ అధికారులు విచారణ జరిపి నిర్మాణం అక్రమమని నిర్ధారణ చేసినట్లయితే చర్యలు తీసుకోవచ్చని ఆదేశించినట్లు భరత్ తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధి వత్తిడికి లొంగి యజమానిపైన గానీ, అక్రమ నిర్మాణాలపై కానీ చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇదే బిల్డింగ్ వ్యవహారంలో తాను ఐదు కోట్లు లంచాలు తీసుకున్నానని నగరమంతా కరపత్రాలు ముద్రించి పంపిణీ చేసి విష ప్రచారం చేశారని, అన్యాయంగా గెలిచారని ఎద్దేవా చేశారు. నిబంధనల ప్రకారం 22 శాతం పార్కింగ్ ఉండాలని సెట్ బ్యాక్ లు ఉండాలని, ఓపెన్ స్థలం ఉండాలని అయితే ఇవన్నీ ఎక్కడా కనిపించవన్నారు. నిబంధనలను అతిక్రమించిన బిల్డింగ్ యజమాని పైన చర్యలు మానేసి బీపీఎస్ పథకం అమల్లో ఉందని యజమానులకు వత్తాసుగా పలుకుతున్న కార్పొరేషన్ అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. ఎన్నికల ముందు తనపై చేసిన లంచాల ఆరోపణలు ఈవీఎం ఎమ్మెల్యే నిరూపించాలని, లేదంటే రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, అదే బిల్డింగ్ వద్ద నిలబడతానని నిరూపించినట్లైతే తాను క్షమాపణ చెప్తానని భరత్ సవాల్ చేశారు. మున్సిపల్ కమిషనర్ కు చిత్తశుద్ధి ఉంటే నిబంధనలు అతిక్రమించిన అక్రమ బిల్డింగులపై చర్యలు తీసుకోవాలని చేశారు. నగరంలో అధికారులు తీరు ప్రజాస్వామ్యపు స్ఫూర్తికి, రాజ్యాంగానికి, ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉందని విమర్శించారు. ఎమ్మెల్యే తండ్రి, మాజీ ఎమ్మెల్సీ దళితుల్ని కించపర్చిన కేసులో ఆదిరెడ్డి అప్పారావు పై పోలీస్ కేసు నమోదు చేస్తే బాధితులకు ప్రాథమిక హక్కుగా ఇవ్వవలసిన రశీదును ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరాకరించడం రాష్ట్రంలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం అవుతోందన్నారు.

క్రెడిట్ చోరీ చేయడంలో దేశంలో చంద్రబాబును మించిన వారు లేరని, రాష్ట్రంలో ప్రస్తుతం వచ్చిన పోర్టులు, పరిశ్రమలు గత జగన్ హయాంలో వచ్చినవేనని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. భరత్ వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు తదితరులు ఉన్నారు.



## నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే

**- కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** నగర పాలక సంస్థ చేపట్టే అభివృద్ధి పనుల్లో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు, కాల పరిధి తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. స్థానిక 9 వ వార్డులోని మహాలక్ష్మి నగర్ మెయిన్ రోడ్డు, శ్రీనివాస నగర్లో పూర్తయిన ఆర్సీసీ డ్రెయిన్ల నాణ్యతను ఇంజనీరింగ్ అధికారులతో కలసి సోమవారం ఉదయం ఆయన పరిశీలించారు. నగర పాలక సంస్థ చేపట్టిన ప్రతి పనిలో నాణ్యతలో ఎలాంటి పరిస్థితుల్లో రాజీ పడరాదని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. నిర్మాణ సమయంలోనే వార్డు సచివాలయ ఎమినిటి కార్యదర్శులు ప్రతి దశలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీ ప్రతినిధులు కూడా పనులను స్టేజిల వారీగా పరిశీలించి, రిపోర్ట్ సిద్ధం చేయాలని.. ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే తక్షణం తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే చేసిన పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలని.. కేటాయించిన నిధులు ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం వెంకటేశ్వర నగర్లో పూర్తయిన రహదారి నాణ్యతను పరిశీలించారు. ఈ పర్యటనలో ఎస్ఈ రీటా, డీఈ లోవరాజు, ఏఈ దుర్గాప్రసాద్, ఇతర ఇంజనీరింగ్, క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది ఉన్నారు.

## సుస్మిత ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** చరవాణిల విపరీత వాడకం వల్ల కంటి చూపులో దుష్పరిణామాలు ఏర్పడుతున్నాయని కంటి వ్యాధి నిపుణుడు డాక్టర్ జీడిగుంట వెంకట్రావు అన్నారు. నగర బ్రాహ్మణ మహిళ సంఘం ఆధ్వర్యంలో ప్రకాశం నగర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ ఇటీవల కంటి వైద్యంలో ఎన్నో ప్రక్రియలు ఆధునికంగా వచ్చాయని చెప్పారు. ప్రతివారు ఆరు నెలలకు ఒకసారి కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి వైద్య శిబిరాన్ని ప్రముఖ వైద్యురాలు కే అనురాధ ప్రారంభించారు. జిల్లా బ్రాహ్మణ అధ్యక్షురాలు ముదునూరి వాణిశ్రీ, ఏచూరి ప్రసన్న లక్ష్మి, బీజేపీ నాయకురాలు పన్నాల సంతోషి, నేత్ర శిబిరం ప్రాజెక్టు డైరెక్టర్ కాకరపర్తి మాధవి లత వ్యవహరించారు. బంగారు పతకం పొందిన కంటి వైద్య నిపుణురాలు కొమరగిరి సుస్మిత సుమారు 200 మందికి పైగా ఈ వైద్య శిబిరంలో కంటి పరిక్షలు చేసి వైద్య సూచనలు అందించారు. నగరంలోని పలు రంగాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. జిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు మాదిరాజు శ్రీనివాసు, నగర బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు దూర్వాసుల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కొమరగిరి ప్రసాద్, యూరాలజిస్టు డాక్టర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాల భూములను రక్షిస్తూ..

**- శిథిలావస్థలో ఉన్న ఆలయాలను పునర్ నిర్మించాలి**

**- జేసికి బీజేపీ వినతి**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** బీజేపీ ప్రతి సోమవారం ప్రజా సమస్యలను పీజీఆర్ఎస్ లో నివేదించే 'జనతా వారధి' కార్యక్రమంలో ఇటీవల జరిగిన అల్లర్లను ప్రస్తావిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా హిందూ ఆలయాల మొత్తం భూమి సుమారు 4.7 లక్షల ఎకరాలు లో 1.5 లక్షల ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయని, అభివృద్ధి పేరుతో ఎనిమిది వేల ఎకరాలు ప్రభుత్వం తీసుకుందని వాటిని రక్షిస్తూ శిథిలావస్థలో ఉన్న హిందూ ఆలయాల పునర్నిర్మాణం చేపట్టాలని బీజేపీ డిమాండు చేసింది. ఈ మేరకు తూర్పు గోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ హిందూ ఆలయ భూములు ఇతరులకు చేతుల్లోకి వెళ్ళటం అంగీకారయోగ్యం కాదని, వాటిని కాపాడటానికి భారతీయ జనతా పార్టీ ప్రయత్నిస్తోందన్నారు. ప్రభుత్వం కామన్ గుడ్ ఫండ్ ద్వారా ఆలయ నిర్మాణాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిక్కి నాగేంద్ర తో పాటు జిల్లా జనతా వారధి కన్వీనర్ కృష్ణంరాజు, యానాపు ఏసు, పడాల నాగరాజు, బీవీ రామారావు, నాగుల శివ తదితరులు పాల్గొన్నారు.

# గృహాల పంపిణీతో పేదల సొంతింటి కల సాకారం

**- 21 నెలల్లోనే 5.5 లక్షల ఇళ్లు అందజేత -2029 నాటికి 'హౌసింగ్ ఫర్ ఆల్' లక్ష్యం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** రాష్ట్రంలో పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గృహ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 2.5 లక్షల మంది లబ్ధిదారులు గృహ ప్రవేశం చేసుకోవడం సంతోషకరమని అన్నారు. ప్రతి పేద కుటుంబం తమ సొంత ఇంటిలో అడుగుపెడుతున్న ఈ క్షణం ప్రభుత్వానికి గర్వకారణమన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 21 నెలల్లోనే రెండోసారి భారీ స్థాయిలో ఇళ్ల పంపిణీ చేపట్టడం తమ కట్టుబాటుకు నిదర్శనమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. పేదలకు పక్కా ఇళ్లు అందించాలనే సంకల్పానికి నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పునాది వేశారని, అదే స్ఫూర్తితో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

వేగంగా ఇళ్ల నిర్మాణం..

గత 21 నెలల్లోనే మొత్తం 5.5 లక్షల ఇళ్లు లబ్ధిదారులకు అందించామని ఎమ్మెల్యే వాసు వివరించారు. ఇందులో పీఎంఏవై అర్బన్ కింద 4.52 లక్షలు, పీఎంఏవై గ్రామీణ్ కింద 78 వేల ఇళ్లు, పీఎం జన్మాన్ కింద 20 వేల ఇళ్లు ఉన్నాయని తెలిపారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో 2014-2019 మధ్య కాలంలో 8 లక్షలకు పైగా ఇళ్లు నిర్మించి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.

పెరిగిన ఆర్థిక సాయం..

పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయాన్ని గణనీయంగా పెంచినట్లు తెలిపారు. పీఎంఏవై అర్బన్ కింద సాయాన్ని రూ. 1.80 లక్షల నుంచి రూ. 2.50 లక్షలకు పెంచగా, గ్రామీణ్ కింద రూ. 2.39 లక్షలు అందిస్తున్నామని చెప్పారు. అదనంగా ఎస్సీ, బీసీ వర్గాలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు, పీవీటీజీలకు రూ. 1 లక్ష అదనపు సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్యలతో లక్షలాది కుటుంబాలకు భారీ ఆర్థిక లబ్ధి చేకూరుతోందన్నారు.

గత ప్రభుత్వంపై విమర్శలు..

గత ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల కార్యక్రమం దెబ్బతిందని ఎమ్మెల్యే వాసు ఆరోపించారు. అనేక ఇళ్లు రద్దు చేయడం, బిల్లులు పెండింగ్ పెట్టడం వల్ల పనులు నిలిచిపోయాయని అన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించలేదని మండిపడ్డారు.

2029 లక్ష్యంగా ముందడుగు..

రాష్ట్రంలో ఇల్లు లేని ఒక్క కుటుంబం కూడా లేకుండా చేయాలన్న లక్ష్యంతో తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. 2029 నాటికి మొత్తం 17.60 లక్షల ఇళ్లు నిర్మించి అందించడమే లక్ష్యమన్నారు. ఇప్పటికే 5.5 లక్షల ఇళ్లు పూర్తి కాగా, రానున్న రోజుల్లో మరిన్ని లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు. ప్రతి పేద కుటుంబానికి ఇల్లు లేదా ఇంటి స్థలం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా ఏప్రిల్ 1న జిల్లా వ్యాప్త నిరసనలను జయప్రదం చేయండి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు పిలుపు

**తణుకు (మనసులో మాట)మార్చి 30..** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కొత్త లేబర్ కోడ్‌లు కార్మికులను కట్టుబానిసలుగా మార్చేలా ఉన్నాయని మండిపడ్డారు. దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం, కనీస వేతనం, సామాజిక భద్రత వంటి హక్కులను ఈ కోడ్‌లు కాలరాస్తున్నాయని విమర్శించారు. కార్మికుల శ్రమను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేసే ఈ చట్టాలను అమలు చేయడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు.కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న 4 లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలి. కార్మికుల పని గంటలను పెంచే ఆలోచనను విరమించుకోవాలి. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో, పారిశ్రామిక ప్రాంతాల్లో జరిగే నిరసనల్లో కార్మికులు, కార్మిక సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసించాలని కోనాల భీమారావు కోరారు.

# క్రికెట్ బెట్టింగ్ తో జీవితాలు చిద్రం



**కాజులూరు (మనసులో మాట) మార్చి 30..** ఐపీఎల్ (ఞూ) క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమైన నేపథ్యంలో, మండలంలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన యువతను, తల్లిదండ్రులను ఉద్దేశించి పలు కీలక సూచనలు చేశారు.

**నిరంతర నిఘా:**

ఐపీఎల్ మ్యాచ్లు ప్రారంభమైన సందర్భంగా మండల వ్యాప్తంగా బెట్టింగ్ నిర్వాహకులపై, ఆన్‌లైన్ బుకీలపై ప్రత్యేక పోలీస్ లతో నిరంతర నిఘా ఏర్పాటు చేశాం అన్నారు.
బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా లేదా పాల్గొన్నా ఏపీ జూద చట్టం (ఞూ +ఖఎఱఅస్త్ర‌ూఞ్) ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తాం అన్నారు.
తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో బెట్టింగ్ యాప్‌ల ఉచ్చులో పడ వద్దని శ్రమించకుండా వచ్చే సొమ్ము శాశ్వతం కాదనీ, అది మీ భవిష్యత్తును అంధకారం చేస్తుందన్నారు
తమ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలనీ. స్మార్ట్ ఫోన్‌లలో వారు ఏ యాప్స్ వాడుతున్నారో, ఎవరితో మాట్లాడుతున్నారో అనేది గమనిస్తూ ఉండాలన్నారు
క్రికెట్ ఒక వినోదం మాత్రమే. దానిని జూదంగా మార్చి మీ కుటుంబాలను వీధిన పడేయకందని. ఒక్క తప్పుడు అడుగు మీ బంగారు భవిష్యత్తును, తల్లిదండ్రుల కలలను చిన్నాభిన్నం చేస్తుందన్నారు
కాజులూరు మండలంలో కొన్ని గ్రామాల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేశామనిమీ పరిసరాల్లో ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. .

# భూ సంబంధిత సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్ లు



**అమలాపురం (మనసులో మాట) మార్చి 30:** జిల్లాలో ప్రజల భూ సంబంధిత సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్ మరియు పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 178 అర్జీలు అందినట్లు తెలిపారు. ప్రతి అర్జీపై వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులతో సమస్యల స్వరూపం, పరిష్కార మార్గాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం అందించాలని సూచించారు. సమస్య పరిష్కారం అయిన వెంటనే అర్జీదారునికి సమాచారం అందించడంతో పాటు, పరిష్కారం కాని అర్జీలకు కారణాలను స్పష్టంగా తెలియజేయాలని తెలిపారు. డివిజన్, మండల, గ్రామ స్థాయిలలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాలకు సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరై స్థానిక స్థాయిలోనే సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు పైస్థాయికి వెళ్లే అవసరం లేకుండా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. ప్రతి శాఖ అధికారి తమ శాఖకు సంబంధించిన ఫిర్యాదుల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోపు పరిష్కారం చేయాలని సూచించారు. చిన్న సమస్యలైనా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని బాధ్యతగా తీసుకుని సమయపాలన, ప్రజాస్పందన, పారదర్శకత అనే మూడు సూత్రాల ఆధారంగా పరిపాలన కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి మమ్మీ, డ్వామా పీడీ ఎస్ మధుసూదన్ తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో భారీ ధర్నా



**ముమ్మిడివరం(మనసులోమాట) మార్చి 30..** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ముమ్మిడివరం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. దుర్గాప్రసాద్ హాజరై నిరసనను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ గారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు.ప్రధానంగా పలు అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.సమ్మె ఒప్పంద జీవో గత 17 రోజుల సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాలను తక్షణమే ప్రభుత్వం జీవో రూపంలో విడుదల చేయాలి.బకాయి వేతనాలు బదిలీపై పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 6 నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి.మ్యాన్ పవర్ పెంచాలి నగర పంచాయతీలోని 20 వార్డులలో పారిశుధ్య పనులకు సరిపడా మ్యాన్ పవర్‌ను (సిబ్బందిని) తక్షణమే నియమించాలి. టెక్నికల్ వేతనాలు ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు టెక్నికల్ వర్కర్లుగా గుర్తించి, తదనుగుణంగా వేతనాలు చెల్లించాలి. వయోపరిమితి మున్సిపల్ కార్మికుల పదవీ విరమణ వయోపరిమితిని 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలి. మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల కడుపు కొడుతూ పనులు చేయించుకోవడం అన్యాయమని, సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం మున్సిపల్ వర్కర్స్ అధ్యక్షులు పెట్టా శివప్రసాద్,సిఐటియు కో-కన్వీనర్ నిమ్మకాయల వెంకటేష్ తో పాటు పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులు పాల్గొని తమ డిమాండ్ల సాధన కోసం నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ వెంకటేశ్వరరావు ఎన్ అరుణ్ కుమార్ ,రాంబాబు ,కాకి రాంబాబు, పలివేల ప్రసాద్ ,పలివేల ఆనంద్ ,అప్పన్న ,నాగమణి, నాగమ్మ ,అరుణ్ కుమారి ,జగడం లక్ష్మి, పీ బాలకృష్ణ ,డి సతీష్,బి. రమణ, బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చేందుకు కృషి

### 50 లక్షల రూపాయల నిధులు తో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ యూనిట్ భవనాన్నిప్రారంభించిన కూటమి సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం



**కాజులూరు (మనసులో మాట) మార్చి 30..** దుగ్గుదుర్రు గ్రామ అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కొనసాగుతున్న నేపథ్యంలో, ఆరోగ్య సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తూ 50 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ యూనిట్ భవనంను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సీనియర్ కూటమి నాయకుడు వాసంశెట్టి సత్యం సోమవారం దుగ్గుదుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో రక్త పరీక్షలకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేస్తున్నప్పటికీ ఎంతో విలువైన మరిన్ని పరీక్షలు చేసేందుకు జిల్లా కేంద్రమైన కాకినాడ వెళ్లవలసి వచ్చేది స్థానికుల విజ్ఞప్తి మేరకు గ్రామ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న ఈ కేంద్రాన్నిభవిష్యత్తులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మార్పుతో దుగ్గుదుర్రు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు, ప్రసూతి సేవలు, మరియు సాధారణ చికిత్సలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయన్నారు
గ్రామస్తులు కూడా ఈ అభివృద్ధి కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు చిన్న చిన్న సమస్యలకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు గ్రామంలోనే మంచి వైద్య సదుపాయాలు లభించనున్నాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనం నిర్మాణం గ్రామ అభివృద్ధి దిశగా ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ తరహా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా రూపాంతరం చెందే దిశగా తీసుకునే తదుపరి చర్యలు గ్రామ ప్రజల ఆరోగ్య భద్రతకు మరింత బలాన్నిస్తాయని తెలిపారు. అనంతరం గ్రామంలో స్మశాన వాటికల వద్ద నిర్మించిన స్థాన ఘట్టాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనిరైజేషన్ అధికారి కెవి సుబ్బరాజు గ్రామ సర్పంచ్ పోతు వెంకటలక్ష్మి , సీనియర్ కూటమి నాయకుడు కోప్పిశెట్టి స్వామి నాయుడు కాజులూరు డిసి లకాని కృష్ణ చైతన్య, జ్యోతి కుమార్, పెనుమళ్ళ సహకార సంఘ అధ్యక్షుడు కొల్లు వెంకటేశ్వరరావు స్థానిక వైద్యాధికారులు సుప్రియ, స్వాతి, జనసేన మండల అధ్యక్షుడు బొండా వెంకన్న, కుడుపూడి కొండ , మేడిశెట్టి పెద్ద , రెడ్డి శేషారావు, వెలుగుబంటి శ్రీను, రంపాల రాజు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో జీరో పావర్టీ లక్ష్యం...

### విజయవంతంగా ఏడాది పూర్తి...



**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జీరో పావర్టీ – పి4 పాలసీ కాకినాడ రూరల్ నియోజకవర్గంలో అద్భుత ఫలితాలను ఇస్తోంది. 2025 ఉగాది పర్వదినాన స్వర్ణ ఆంధ్ర2047 లక్ష్యంతో ప్రారంభమైన ఈ వినూత్న కార్యక్రమం ఇప్పుడు విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. సోమవారం కాకినాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పసుపులేటి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ముఖ్య అతిథిగా పాల్గొని, గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని వెల్లడించారు. సమాజంలోని సంపన్న వర్గాలు (టాప్ 10శాతం) తమ వంతు బాధ్యతగా అట్టడుగున ఉన్న 20శాతం పేద కుటుంబాలను (బంగారు కుటుంబాలు) ఆదుకోవడమే ఈ విధానం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని, ప్రభుత్వం కేవలం సమన్వయకర్తగా ఉంటూ ప్రజలు, ప్రైవేట్ సంస్థలను ఈ యజ్ఞంలో భాగస్వాములను చేస్తోందని ఆయన వివరించారు. గడిచిన ఏడాది కాలంలో కాకినాడ రూరల్ పరిధిలో సుమారు 12,348 బంగారు కుటుంబాలను అధికారులు గుర్తించగా, వారికి అండగా నిలిచేందుకు 2,788 మంది మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఇప్పటికే 7,518 కుటుంబాలను దాతలు దత్తత తీసుకుని వారి ఉన్నతికి తోడ్పాటును అందిస్తున్నారు. ఈ క్రమంలో కార్పొరేట్ సంస్థలు, ఫౌండేషన్లు విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా ప్రముఖ మార్గదర్శి ప్రవీణ్ చక్రవర్తి రూ. 20 లక్షల వ్యయంతో 400 మంది గర్భిణీలకు పోషకాహార కిట్లు అందించడమే కాకుండా, 6 వేల మందికి పైగా విద్యార్థులకు ఉచిత విద్య, భోజన సౌకర్యాలు కల్పిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సుమారు రూ. 3.67 కోట్ల సి.ఎస్.ఆర్ నిధులతో వాకలపూడిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణం, పార్కుల అభివృద్ధి, అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణ పనులు చేపట్టింది. అలాగే జెమిని ఎడిబుల్ ఆయిల్ కంపెనీ రూ. 1.54 కోట్లతో సి.సి. డ్రైన్లు, తాగునీటి ఫిల్టర్ బెడ్ల ఏర్పాటుకు సహకరించింది. తదేకం, పంతం ఫౌండేషన్లు వికలాంగులకు ట్రైసైకిళ్లు, కృత్రిమ అవయవాల పంపిణీ, పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు, మత్స్యకార యువతకు ఉపాధి శిక్షణ వంటి సేవా కార్యక్రమాలతో అండగా నిలిచాయి. యూనివర్సల్ బయోటెక్, టైకీ ఇండస్ట్రీస్ వంటి సంస్థలు కూడా సామాజిక అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యాయి. ఈ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన డా. దివ్య సునీతా రాజ్ బుర్ర, సంజయ్ పి విశ్వస్ రావు వంటి మార్గదర్శులను సత్కరించారు. అందరూ కలిసికట్టుగా సాగిస్తున్న ఈ ప్రయాణం పేదరికం లేని స్వర్ణాంధ్ర నిర్మాణానికి గట్టి పునాది వేస్తోందని ఎమ్మెల్యే నానాజీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఎస్ మల్లిబాబు, మాజీ ఎమ్మెల్యే దంపతులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తిటిడిపి రాష్ట్ర కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా కాకినాడ రూరల్ కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు కూటమి నాయకులు రంభాల వెంకటేశ్వరరావు, శిరంగి శ్రీనివాస్, ముద్రగడ్డ రమేష్, బందారు మురళి, దూడలనారాయుడు, పాండ్రంకిరాజు పాల్గొన్నారు.



# పోలీసు పీజీఆర్ఎస్ నిర్వహించిన ఎస్పీ

### - 27 ఫిర్యాదులు అందాయి: ఎస్పీ నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం", (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తూర్పు గోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఎస్పీ ఉత్తర్వులు ఇచ్చారు.
కాగా సోమవారం పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 27 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ డీ నరసింహ కిషోర్ తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ల సమస్యపై సిపిఎం ఆందోళన



**పెద్దాపురం (మనసులో మాట) మార్చి 30;** పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలు తగ్గించాలని, సక్రమ పంపిణీ చేపట్టాలని కోరుతూ పెద్దాపురం నియోజకవర్గంలో సోమవారం సిపిఎం నేతలు ఆందోళన నిర్వహించారు. పెద్దాపురం రెవిన్యూ కార్యాలయం వద్ద సిపిఎం కన్వీనర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. గ్యాస్ కొరత లేదని చెబుతూ ప్రచారాలు ఆర్భాటాలు చేయుట మినహా క్షేత్రస్థాయిలో మాత్రం సామాన్యులకు గ్యాస్ లభించని దుర్భర పరిస్థితి ఏర్పడిందని సిపిఎం కన్వీనర్ క్రాంతి కుమార్ తెలిపారు. బ్లాక్ మార్కెట్ ను అరికట్టి పేద ప్రజలకు సక్రమంగా గ్యాస్ పంపిణీ చేపట్టాలని క్రాంతి కుమార్ తెలిపారు. కూనీరెడ్డి అప్పన్న, సత్యనారాయణ మహాపాతిన రాంబాబు రొంగల సుబ్బలక్ష్మి సిరిపురం మరిడయ్య తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో గ్యాస్ సమస్యలపై వినతి పత్రం అందించారు. సామర్లకోట రెవెన్యూ కార్యాలయం వద్ద సిపిఎం నేత బాలం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ బుక్ చేసిన 45 రోజులకు కూడా దక్కని పరిస్థితి నెలపొందని శ్రీనివాస్ ఆరోపించారు. జిల్లా నుండి ప్రకృతి సిద్ధంగా లభిస్తున్న గ్యాస్ను మహారాష్ట్ర గుజరాత్లకు తరలించి అంబానీ విదేశాల్లో అమ్ముకుంటున్నారని శ్రీనివాస్ సంచల ఆరోపణ చేశారు. పైప్లైన్ ద్వారా పేద ప్రజలకు గ్యాస్ పంపిణీ ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. డ్రైవింగ్ యూత్ తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కరణం ప్రసాదరావు సత్తిబాబు గోవిందరాజులు హరిబాబు పవన్ యువరాజు దుర్గ పద్మ దయామణి లలిత శిరీష చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రాడలో ఆకట్టుకున్న దూడల ప్రదర్శన

### -విజేతలైన దూడల యజమానులకు బహుమతుల ప్రదానం



**పిఠాపురం (మనసులో మాట) మార్చి 30:** పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడల ప్రదర్శన కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ ప్రదర్శనలో మొత్తం 36 దూడలను రైతులు ప్రదర్శించగా, పశు వైద్యాధికారులు వాటి ఆరోగ్యం, ఎదుగుదలను బట్టి ఉత్తమమైన వాటిని ఎంపిక చేశారు. విజేతలుగా నిలిచిన దూడల యజమానులకు (రైతులకు) మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా.అంబేద్కర్ మాట్లాడుతూ.. పాడి పశువుల పోషణలో మెళకువలు, దూడల సంరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. పాల్గొన్న ప్రతి రైతుకు ప్రోత్సాహకంగా మినరల్ బ్లాక్‌లు, పాల డబ్బాలు, బి-కాంప్లెక్స్ టానిక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా.సురేష్ బాబు, డా.మనోజ్, డా.రమేష్ చంద్ర, పశువైద్యాధికారులు డా.రంజిత్ సింగ్, డా.నవీన్, శ్రీమండల నారాయణ, పశుసంవర్ధక సహాయకులు, జనసేన గ్రామ అధ్యక్షుడు నంద్యాల జాన్ బాబు, బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన నాయకుడు పెంకే జగదీష్ తెలుగుదేశం పార్టీల కార్యకర్తలు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పాడా కార్యాలయంలో పీజీఆర్ఎస్ - 53 అర్జీల స్వీకరణ..



**పిఠాపురం, (మనసులో మాట)మార్చి 30:** పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) డాక్టర్ ఎన్.వి. శివరామ్ ప్రసాద్ స్వయంగా పాల్గొని, పిఠాపురం,పరిసర ప్రాంతాల ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ.. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 53 అర్జీలు అందాయని తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అర్జీదారులు తమ ఫిర్యాదుల స్థితిగతులను తెలుసుకోవడానికి నేరుగా '1100' టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని సూచించారు.



# శ్రీ హర్ష ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**రౌతులపూడి, (మనసులో మాట)మర్చి 30 :** మండలంలోని రౌతులపూడి గ్రామంలోని శ్రీ హర్ష ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని తరగతులలో వివిధ భాగాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కొరుప్రోలు బుజ్జిబాబు నాయుడు చేతుల మీదుగా మెడల్ బహుకరించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుజ్జిబాబు నాయుడు మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యతోపాటు విద్యార్థులలో దాగున్న ప్రతిభలను వెలికి తీసేందుకే ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని. విద్యార్థులను అన్ని విభాగాల్లో పరీక్షించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సన్మానించడం జరిగిందని బుజ్జి బాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాలి కృష్ణ, మరియు శ్రీ హర్ష ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంచానికే పరిమితమైన చిన్నారి

**సాయం కోసం తల్లిదండ్రులు ఎదురుచూపు**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** వెన్నుపూస సంబంధిత వ్యాధితో చిన్నారి వైద్యం అతి ఖరిదైనది కావడంతో మంచానికే పరిమితమయ్యాడు.దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులు సాయం కోసం ఆర్తిగా ఎదురుచూస్తున్నారు. కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామానికి చెందిన చిన్నారి మోసేజ్ రాయల్(4) వైద్య పరిస్థితి రోజురోజుకు ఆందోళనకరంగా మారుతోంది. ఇప్పటికే ఖరీదైన చికిత్స భారంతో సతమతమవుతున్న ఈ కుటుంబానికి ప్రతినెలా వచ్చే వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయి.తాత్కాలిక చికిత్సలో భాగంగా ఇవ్వబడుతున్న రిస్డిప్లామ్ సిరప్ 20 రోజులకు రూ.15 వేలు ఖర్చవుతుండగా, సగటున రెండు నెలలకు అది రూ.60 వేలకు చేరుతోంది.అదనంగా ప్రతి రోజు ఫిజియోథెరపీ కోసం రూ.500 ఖర్చవుతోంది. అంటే రెండు నెలలకు అక్షరాల రూ.90 వేల వరకు ఖర్చు తప్పనిసరిగా అవుతోంది.ఈ మొత్తం ఒక మధ్యతరగతి కుటుంబానికి భరించలేని భారం.చెప్పుల దుకాణంలో గుమాస్తాగా పనిచేస్తున్న తండ్రి ఆదాయం ఇంత భారీ ఖర్చులకు ఏమాత్రం సరిపోవడం లేదు. కుటుంబం తిన్నా తినకపోయినా,అప్పులు చేసైనా, ఏదోలా ఈ చికిత్స కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది.ఒక వైపు ప్రాణాల కోసం పోరాడుతున్న పసిబిడ్డ మరో వైపు ప్రతి రూపాయి కోసం ఆందోళన పడుతున్న తల్లిదండ్రులుడ ఈ పరిస్థితి హృదయ విదారకంగా మారింది.వెన్నుపూసకు సంబంధించిన వ్యాధి కావడంతో ఇప్పటికే అవయవాలు చచ్చుబడిపోయి మంచానికే పరిమితమయ్యాడు. తగిన చికిత్స అందకపోతే వెన్నుపూస పూర్తిగా దెబ్బతిని ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంది. శాశ్వత చికిత్స కోసం వాడే ఇంజక్షన్ ఖరీదుకే రూ.16 కోట్ల రూపాయలు అవసరమవుతుండగా, కనీసం ప్రస్తుత చికిత్సను కొనసాగించడమే కుటుంబానికి ఒక పెద్ద సవాల్‌గా మారింది.ఇలాంటి సమయంలో ప్రభుత్వ సహాయం, దాతల ఔదార్యం మాత్రమే ఈ చిన్నారి ప్రాణాలకు ఆశాకిరణంగా నిలవగలవు.ఇటీవల ఇదే రకమైన వ్యాధి సోకిన చిన్నారిని దాతలు, మంత్రి నారా లోకేష్ ఆదుకున్న విషయం తెలిసిందే. తమ చిన్నారికి సోకిన వ్యాధి చికిత్సకు తలకు మించిన ఖర్చు అవుతుండడంతో దాతలు, ప్రభుత్వం సహకరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం

**- ఈతకోటలో రూ.1.62కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించి, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు**

**- స్వచ్ఛరథాన్ని సద్వినియోగం చేసుకోవాలి**



**కొత్తపేట మనసులో మాట మార్చి 30..** కూటమి పాలనలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతంగా జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం రావులపాలెం మండలం ఈతకోటలో రూ.1.62కోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం నిధులు రూ.80లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు,ప్రారంభిం చారు. ఈ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులు రూ.82 లక్షలతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి. గ్రామంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛఆంధ్ర, స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛరథాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పారిశుద్ధ్యం నిర్వహణలో తడిచెత్త, పొడిచెత్త సేకరణ కీలకమన్నారు. "చెత్త ఇవ్వండి... సరుకులు తీసుకోండి" అనే నినాదంతో స్వచ్ఛరథం ముందుకు వస్తుందన్నారు. సేకరించిన చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా తమ ఇంటి ముందుకు వచ్చిన స్వచ్ఛరథానికి ఇచ్చి అందుకు తగినట్టుగా నిత్యావసరాలు పొందవచ్చన్నారు. స్వచ్ఛరదం వద్ద ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను అందించిన వారికి తగిన నిత్యావసర వస్తువులను అందజేశారు. వ్యర్థాల నిర్వహణలో ప్రతీ పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# రూ. 1.46 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**కె గంగవరం మండలంలో అభివృద్ధి జోరు - సచివాలయాలు, సిమెంట్ రోడ్లు ప్రారంభం**

**మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం మంత్రి సుభాష్**



**రామచంద్రపురం(మనసులో మాట), మార్చి 30..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె. గంగవరం మండలంలో రూ. 1 కోటి 46 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కె గంగవరం మండలం కోట గ్రామంలో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, దంగేరు గ్రామంలో రూ. 30 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, అదే గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు. అలాగే శివల గ్రామంలో రూ. 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ. 9 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు.



ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ నియోజవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేస్తూ ప్రాధాన్యత క్రమంలో పనులు కొనసాగిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాస్, ఎంపీడీవో ఎం శ్రీనివాస్, ఏఈ యేసు రత్నం, టిడిపి మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, రామచంద్రపురం రూరల్ మండలం అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు బలుసు శివప్రసాద్, డిసి అధ్యక్షులు నిడదవోలు సుబ్రమణ్యం, పప్పుల మసేను వెంకన్న, సిర్రా రాజకుమార్, రవ్వా భూషణం, కాటే సుబ్రమణ్యం, ఎంపీపీ పంపన నాగమణి,ఖండవల్లి శ్రీనివాసరావు, కొత్తపల్లి మురార్జీ, గాలి మకర జ్యోతి వెంకటేశ్వర్లు, మల్లిడి వెంకటరావు, ముంగి రమేష్ బాబు, గంద్రోజు శేషాద్రి, దంగేటి నాగేశ్వరరావు, చంద్రు వీర్రాజు చౌదరి, జగతా వెంకటరమణ, మేడిశెట్టి బాబి, చొల్లంగి వెదురులయ్య, కంచమర్తి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం అనంతరం ఏప్రిల్ 2 తో పదవీకాలం ముగుస్తున్న కోట గ్రామ పంచాయతీ పాలకవర్గం సర్పంచ్, వార్డు సభ్యులను మంత్రి సుభాష్ చేతుల మీదుగా సత్కరించారు. అదే గ్రామంలో శిధిలావస్థలో ఉన్న వంతెన మంత్రి సుభాష్ పరిశీలించారు.

# పెద్దాడ సూర్య కుమారికి లైఫ్ టైం అచీవ్మెంట్ తో ఘన సన్మానం

**- సేవా మూర్తులకు పాదాభివందనాలు దేశ చరిత్రలోనే సరస్వతీ గాన సభ ప్రత్యేక స్థానం**



**కాకినాడ (మనసులో మాట )మార్చి 30..** సద్గురు సంగీత విద్యాలయ వ్యవస్థాపకురాలు అంతర్జాతీయ గాయని పెద్దాడ సూర్యకుమారిని జీవిత సాఫల్య పురస్కారంతో సరస్వతీ గాన సభ కార్యవర్గం ఘనంగా సత్కరించింది. ఆదివారం రాత్రి కాకినాడ సూర్య కళామందిరంలో జరిగిన సరస్వతీ గాన సభ 122వ వార్షిక సంగీత నృత్య నాటకోత్సవాలు ( మూడవ విడత) కార్యక్రమంలో భాగంగా ఈ విశేష కార్యక్రమాన్ని వేలాదిమంది సంగీత అభిమానుల సమక్షంలో నిర్వహించారు. వివిధ రకాలపూలతో పెద్దాడ సూర్య కుమారిని పుష్పాభిషేకాని శిష్య బృందం నిర్వహించగా, వందలాది పూలమాలలతో నగర ప్రముఖులు, వివిధ సంగీత సంస్థల అధిపతులు, కళాకారులు ప్రముఖ పాత్రికేయులు, సేవా సంస్థ ప్రతినిధులు ఆమెను ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను అందజేసి ఆశీస్సులు పొందారు. కేంద్ర పూర్వపు మంత్రివర్యులు పళ్ళంరాజు ప్రత్యేకంగా దుశ్శాలువాతో సత్కరించి పుష్ప కుశ్వాన్ని అందజేశారు. అంతర్జాతీయ రోటర్ సంస్థ ప్రతినిధి సరస్వతి గాన సభ ఉపాధ్యక్షులు ఎల్ సత్యనారాయణ (టిక్కు) కస్తూరి దంపతులు విశేషమైన నూతన వస్త్రాలతో పెద్దాడ సూర్య కుమారుని సత్కరిస్తున్న సమయంలో సభ ప్రాంగణమంతా కరతళా ధ్వనులతో మారుమోగిపోయింది. సేవా మూర్తులుగా కాకినాడలో కీర్తించబడుతున్న భగీరథ శర్మ మరియు సీతాపతిరావులకు వినమ్రంగా పెద్దాడ సూర్యకుమారి పాదాభివందనం చేయడం అందరిని భక్తి భావనలో ముంచేత్తింది ఈ విశేష కార్యక్రమానికి స్వయంగా సుప్రీంకోర్టు న్యాయవాది సుందర రావు (న్యూఢిల్లీ) పాల్గొని సూర్యకుమారిని సత్కరించారు. హైదరాబాద్ లో వున్న ఆదిత్య విద్యాసంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

సరస్వతి గాన సభ అధ్యక్షులు డాక్టర్ ముళ్ళపూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాలు కాలంగా కాకినాడ నగరాన్ని కేంద్రంగా చేసుకొని శాస్త్రీయ సంగీత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అంతేకాకుండా సద్గురు సంగీత విద్యాలయాన్ని స్థాపించడమే కాక పలు సంగీత సంస్థలకు మార్గదర్శకంగా ఉంటూ విశేషమైన కార్యక్రమాలను నిర్వహించారని గుర్తు చేశారు. ఆమెను జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించుకోవడం మా అందరి అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. సంగీత స్రవంతి అనే సంస్థను స్థాపించి స్థానిక కళాకారులతో ప్రతినెలా సంగీత కార్యక్రమాలను నిర్వహిందడమే కాక గొప్ప సంగీత సేవ చేస్తున్నారని ఆయన ప్రస్తావించారు. కాకినాడ నగరంలో సుమారు 600కు పైగా శాస్త్రీయ సంగీత విద్వాంసులతో ఒకే వేదికపై త్యాగరాయ పంచరత్న కీర్తన కార్యక్రమాన్ని నిర్వహించడం కాకినాడ సంగీత చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అంశంగా ఆయన అన్నారు. సంగీత కార్యక్రమాల నిర్వహణలో ఎంతో ఓపికగా నిలబడి కార్యక్రమం విజయవంతానికి పెద్దాడ సూర్యకుమారి సహకరించడం మా అందరి అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఏనాడు ప్రతిఫలం ఆశించని వ్యక్తిగా సంగీత ప్రపంచంలో ఈమె పేరును ప్రత్యేకంగా లిఖించవచ్చుని, ఆడంబరాలకు,పొగడ్తలకు దూరంగా ఉండే వ్యక్తి మన మధ్య సంచరించడం శ్రీ త్యాగరాయుల వారసురాలిగా భావిస్తున్నామని నాగేశ్వరరావు కొనియాడారు. పెద్దాడ సూర్య కుమారి మాట్లాడుతూ అన్ని సంగీతాలకు మూలం శాస్త్రీయ సంగీతం అని అన్నారు. సినీ సంగీతం జానపద సంగీతం,వెస్ట్రన్ సంగీతం, ఇలా అనేక సంగీతాలకు శాస్త్రీయ సంగీతమే జీవనాధారం అని చెప్పాడు. సంగీత కార్యక్రమాల నిర్వహణకు సరస్వతీ గాన సభ కార్యవర్గం అందిస్తున్న సహాయ సహకారాలు ఎన్నటికీ మరువలేనని చెప్పారు సంగీత ప్రపంచంలోకి రావడానికి తమ భర్త రామచంద్రరావు నాన్న అంటే మా మామగారు ఎంతో సహకరించడమే కాక ప్రముఖ పండితులను తీసుకువచ్చి వారి వద్ద శిక్షణ ఇప్పించారని గుర్తు చేసుకున్నారు సంగీత ప్రపంచంలో ఎంతోమంది మహానుభావులను పిలిచి జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించిన సరస్వతీ గాన సభ కార్యవర్గం తనకు అటువంటి అవకాశం కల్పించడం పట్ల ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యవర్గం ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకురాగా తాను సున్నితంగా తిరస్కరించానని అయితే కమిటీ మొత్తం ఈ అంశాన్ని ఏకగ్రీవంగా నిర్ణయించిందని అన్నప్పుడు సరస్వతి గాన సభకు గౌరవాధ్యక్షులుగా ఉన్న తాను అంగీకరించక తప్పలేదని పెద్దడ సూర్య కుమారి వినమ్రంగా అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టిక్కు కార్యదర్శి మరియు కోశాధికారి ప్రముఖ న్యాయవాది వేవకాయ రామకృష్ణ సహాయ కార్యదర్శి చెరుకువాడ సత్యనారాయణ వెత్సా ఆనంద్ భగీరథ శర్మ, సీతాపతి రావు, రంగనాథరావు, ఎన్. మురళి, ఎం వీరభద్ర రెడ్డి, సుబ్బారావు భాస్కర్ రావు గోపి వల్లంరాజు సూర్య కుమారి జయరామ్ గోపాల్ పి సుబ్రహ్మణ్యం, కాశీ విశ్వనాథ్, అనిల్ కుమార్ తోపాటు పలు సంగీత సంస్థ నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం పెద్దాడ సూర్యకుమారి శిష్యులందరూ సంగీత కచ్చేరి చేశారు.



# పేదల అభివృద్ధి కోసం కృషి చేయండి :ఎమ్మెల్యే

**సామర్లకోట (మనసులో మాట) మార్చి 30;** పేద ప్రజల అభివృద్ధి అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కోరారు. సోమవారం సామర్లకోట రైతు భవనంలో పెద్దాపురం ఆర్డీవో ఎన్ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన పి 4 తొలి వార్షికోత్సవ సమావేశములో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బంగారు కుటుంబాల పేరుతో పేదల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చినరాజప్ప వివరించారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమానికే కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు జ్యోతి ప్రజ్వలన చేశారు. పెద్దాపురం నియోజకవర్గంలో పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్న లలిత ఇంట్రెస్ట్ అధినేత మట్టే అదీష్, పట్టాభి ఆగ్రో ఫుడ్స్ అధినేత శ్రీకృష్ణారావు లను ప్రశంస పత్రాలతో అభినందిస్తూ, ఎమ్మెల్యే చినరాజప్ప ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజా సూరిబాబు రాజు,మట్టే శ్రీనివాసరావు, ముసిరెడ్డి శ్రీరాములు, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్ స్థానిక నేతలు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ఐఎస్ఓ గుర్తింపు సాధించిన రావులపాలెం పంచాయతీకి అభినందనలు

**- సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ మునిరెడ్డికి సన్మానం**



**కొత్తపేట మనసులో మాట మార్చి 30..** ఐఎస్ఓ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డిజషన్ )గుర్తింపు పొందిన రావులపాలెం గ్రామ పంచాయతీ. సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, పూలదండలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.గ్రామం పరిశుభ్రత, అభివృద్ధి, పారదర్శక పాలనలో ఉన్నత ప్రమాణాలు పాటించడం వల్లే ఐఎస్ఓ గుర్తింపు సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి విజయాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి దుర్గాప్రసాద్, పంచాయతీ సిబ్బంది, నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు,పాల్గొన్నారు.

# ఏపీ బాల్యహక్కుల సంరక్షణ కమిషన్ సభ్యుడిగా ఉండవల్లి గాంధీబాబు బాధ్యతలు



**ఎటపాక ( మనసులో మాట)మార్చి 30:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యుడిగా ఉండవల్లి గాంధీబాబు నేడు మంగళగిరిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమిషన్ చైర్మన్, అధికారులు పాల్గొన్నారు. ఉండవల్లి గాంధీబాబు గతంలో కూడ సభ్యులుగా బాలల హక్కుల రక్షణ, విద్య, ఆరోగ్యం, బాల్య వివాహలు నివారణ వంటి రంగాల్లో అయన సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి బాల బాలికలకి సురక్షిత, ఆనందకరమైన భవిష్యత్తును నిర్మించడము కోసం బాలల హక్కుల పరిరక్షణ మరియు బాలల చట్టాలు అమలలో కమీషన్ ప్రధాన లక్ష్యం అని గాంధీబాబు పేర్కొన్నారు. గాంధీ బాబు సేవలను గుర్తించి ప్రభుత్వం రెండవసారి బాల్య హక్కుల సంరక్షణ కమిషన్ సభ్యుడిగా నియమించడం పట్ల ఏజెన్సీలోని ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

# కొనసాగుతున్న జిజిహెచ్, ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ ఆందోళన




**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మరియు రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద బుధవారం ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు 6వ రోజైన సోమవారం కొనసాగాయి. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు దీక్షలను ప్రారంభించారు. సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబుతో పాటు సెక్యూరిటీ గార్డ్స్ లంకే ధర్మ, కె. భాగ్యలక్ష్మి, శేరి దుర్గ, పోతుల దేవి, శేరి శివగంగ దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయ్ కుమార్ లతో పాటు చెక్కా ధర్మారావు, అప్పన్న, బాలరాజు, శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, సోమరాజు, ఆదినారాయణ, భాస్కరరావు, షఫీ ఖాన్, వివిఎన్ కుమార్, మూర్తి, నరేంద్ర, రాజేంద్ర, ప్రసాద్, పెద సత్తి తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ తొలి పర్యటన లోనే పోలవరం నిర్వాసితులలో నిరాశ

- నిర్వాసితులకు సంబంధం లేని గ్రామాల్లో కలెక్టర్ పర్యటన
- ముంపు గ్రామాలను, పునరావాసర కాలనీలను ఎందుకు సందర్శించలేదు
- ముంపు గ్రామాలు,పునరావాస కాలనీలలో పర్యటించండి
- సిపిఎం మండల కార్యదర్శి కాకా అర్జున్ దొర

**ఎటపాక( మనసులో మాట) మార్చి 30 :** పోలవరం జిల్లా నూతన కలెక్టర్ కే.దినేష్ కుమార్ ముంపు మండలాల తొలి పర్యటన పోలవరం నిర్వాసితుల పట్ల ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తుందంటూ సిపిఎం ఎటపాక మండల కార్యదర్శి కాక అర్జున్ దొర ఒక ప్రకటన లో తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు కు సంబంధంలేని పిచ్చుకలపాడు పంచాయతీలో పర్యటించి నిర్వాసితులకు న్యాయం చేస్తామంటూ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎటపాక మండలంలో 5 పునరావాస కాలనీలు నిర్మాణం జరుగుతున్నాయని, వాటిలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించలేదని నిర్వాసితులు గగ్గోలు పెడుతున్నారని, ప్రతి సంవత్సరం గోదావరి వరదలకు మండలంలో అనేక గ్రామాలు ముంపు గురవుతున్నాయని, వాటిని 41.15 కాంటూరు ముంపు లో చేర్చాలని అధికారులకు మొరపెట్టుకుంటున్నారని, కానీ అవేవీ పట్టించుకోకుండా ముంపులో లేని పిచ్చుకలపాడులో పర్యటించడం విమర్శలకు తావిస్తుందన్నారు. కలెక్టర్ ముంపు గ్రామాల్లో పర్యటిస్తే స్వాగతిస్తామని, కానీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలంటే రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలనే ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం పోలవరం జిల్లా ఏర్పాటు చేసిందన్నారు. కానీ కలెక్టర్ గారి తొలి పర్యటనతోనే జిల్లా ఏర్పాటు చేసిన ప్రాథమిక లక్ష్యాలను, నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం పక్కదారి పట్టించిందనే చర్చ జరుగుతుందన్నారు. అసలు నిర్వాసిత కాలనీలకు, ముంపు గ్రామాలకు వెళ్లకుండా కలెక్టర్ ని అడ్డుకున్నది ఎవరనీ ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు కోసం సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు తెలుసుకోవాలంటే ముంపు గ్రామాలలో, వారికి ఏర్పాటు చేస్తున్న పునరావాస కాలనీలో పర్యటించాలని కలెక్టర్ ను కాకా అర్జున్ దొర పత్రిక ప్రకటన లో కోరారు.

# పాదగయ క్షేత్రం హుండీ ఆదాయం రూ. 9.44 లక్షలు..



**పిఠాపురం,(మనసులో మాట) మార్చి 30:** ప్రముఖ పుణ్యక్షేత్రం, పిఠాపురం నియోజకవర్గంలోని శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానంలో (పాదగయ) సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనరు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఈఓలు కర్రి సోమరాజు, గంటి అశ్విని పర్యవేక్షణలో ఈ లెక్కింపు జరిగింది.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. గత 38 రోజులకు గాను (తేదీ: 20-02-2026 నుండి 30-03-2026 వరకు) భక్తులు సమర్పించుకున్న కానుకలను లెక్కించగా మొత్తం రూ. 9,44,515/- ఆదాయం వచ్చిందని తెలిపారు. ఇందులో ప్రధాన ఆలయ హుండీల ద్వారా రూ. 9,21,940/- మరియు అన్నదానం హుండీ ద్వారా రూ. 22,575/- ఆదాయం చేకూరిందని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితో పాటు భక్త బృందం, బ్యాంకు అధికారులు, పోలీసు రెవిన్యూ సిబ్బంది, అర్చకులు, పాల్గొని లెక్కింపు ప్రక్రియను పూర్తి చేశారు.

# పేదవాడి సొంతింటి కల సాకారం

- రాజమహేంద్రవరంలో రూ.494 కోట్ల విలువైన టిడ్కో గృహాల పంపిణీ
- అధునాతన సాంకేతికతతో నిర్మించిన ఇళ్లలో గృహ ప్రవేశాలు
- అన్ని మౌలిక సదుపాయాలతో లబ్ధిదారులకు అందజేత
- రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా కీలక ముందడుగు వేస్తూ, రాజమహేంద్రవరం పరిధిలో రూ.494 కోట్ల వ్యయంతో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేసిందని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం సమీపంలోని నామవరం శాటిలైట్ సిటీలో సోమవారం ఈ గృహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు పాల్గొని లబ్ధిదారులకు గృహ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో, నాణ్యమైన నిర్మాణంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిన ఈ గృహ సముదాయాలను సోమవారం లబ్ధిదారులకు నామవరంలో అధికారికంగా అప్పగించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన గృహ సముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు. ఈ సముదాయాల్లో అంతర్గత రహదారులు, త్రాగునీరు, విద్యుత్తు, పారిశుద్ధ్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయటం ద్వారా లబ్ధిదారులకు సౌకర్య వంతమైన జీవన వాతావరణాన్ని కల్పించామని తెలిపారు. అలాగే ఈ గృహ సముదాయానికి సమీపంలోనే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని, లబ్ధిదారులు తమ పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థల్లో చేర్పించాలని సూచించారు. త్వరలో జలజీవన్ మిషన్ ద్వారా గోదావరి నీటిని ప్రతి ఇంటికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా, ఈ సముదాయంలో చౌకధర దుకాణం, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. గృహాల నిర్మాణం మూడు విభాగాల్లో చేపట్టినట్లు ఆయన తెలిపారు. 300 చదరపు అడుగుల విభాగంలో లబ్ధిదారులపై ఎటువంటి భారం లేకుండా ప్రభుత్వం పూర్తి వ్యయాన్ని భరించగా, 365 మరియు 430 చదరపు అడుగుల విభాగాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు లబ్ధిదారుల తక్కువ వాటాతో, బ్యాంకు రుణ సదుపాయంతో ఇళ్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ఈ గృహ సముదాయాలను నిర్మించాయని తెలిపారు. ఈ గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించబడినందున లబ్ధిదారులు వెంటనే గృహప్రవేశాలు చేసి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఈ గృహ నిర్మాణాలను ప్రతిష్ఠాత్మకంగా పూర్తి చేసి అందజేసిందన్నారు. అడిషనల్ కమిషనర్ టీవీ రామలింగేశ్వర్ మాట్లాడుతూ షియర్ వాల్ టెక్నాలజీతో ఈ గృహాల నిర్మాణం చేపట్టడం వల్ల బలమైన నిర్మాణ నాణ్యత సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ యామన నారాయణ గౌడ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానపు యేసు, దాలిపర్తి వేమన, నిచ్చినకోళ్ళ సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను, బైరెత్తి సరోజినీ దేవి, చౌడాడ లాజర్, కురుసపూడి నాగేంద్రబాబు, సునీల్, మజ్జి సాయి, నాగబాబు, అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని

# గిరిజన గ్రామాలకు విద్యుత్సదుపాయం కల్పించాలి

- పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి ఆదివాసి గిరిజన సంఘ ఆధ్వర్యంలో వినతి



**ఎటపాక/రంపచోడవరం( మనసులో మాట) మార్చి 30:** ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాలకు కరెంటు సదుపాయం కల్పించాలని, పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి రంపచోడవరం ఐటీడీఏలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా నాయకులు కంభం శాంతిరాజు, సవలం రాము, వెంకట్రావు లు మాట్లాడుతూ ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీలో గల చింతలపాడు, మద్దిమడుగు, పూసుగూడెం, ఎర్ర కాలువ గ్రామాలకు కరెంటు సదుపాయం లేదని ఈ నాలుగు గ్రామాలలో సుమారు 200 కుటుంబాల నివసిస్తున్నాయని ఆ గ్రామాలకు కరెంటు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు చీకటిలో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ఈ నాలుగు గ్రామాలకు కరెంటు సదుపాయం కల్పించడానికి 2023 వ సంవత్సరంలో కరెంటు స్తంభాలు తీసుకొచ్చారని, కానీ అటవీ శాఖ నుండి అనుమతులు లేవని కారణంతో ఆ కరెంటు స్తంభాలు అలాగే వదిలేసి వెళ్లారని ఆ తర్వాత కొన్ని స్తంభాలను వేరే చోట అవసరం ఉందని తీసుకెళ్లారని అన్నారు. ఒకపక్క ప్రభుత్వం రాష్ట్ర మొత్తం అభివృద్ధి దిశగా సాగుతుందని గొప్పలు చెప్పుకునే ఈ కూటమి ప్రభుత్వానికి లక్ష్మీపురం గ్రామపంచాయతీ గ్రామాలకు సమస్యలను గుర్తించి విద్యుత్ సౌకర్యం లేకుండా చీకట్లో మగ్గాల్సిన రావడం నిజంగా సోషనీయమని అన్నారు. ఇప్పటికైనా ఈ కరెంటు సమస్య పరిష్కారం చేయాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి సమస్యలతో కూడినటువంటి వినతి పత్రాన్ని పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గారికి అందచేశారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే ఐటీడీఏ, జిల్లా కలెక్టర్ కార్యాలయాలను గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది గిరిజన సంఘ నాయకులు మరియు నాలుగు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాల పేటల్లోకి అంబేడ్కర్ ఆశయాలను తీసుకెళ్ళాలి

- ఎమ్మెల్యే దేవ వరప్రసాద్



**రాజోలు, మార్చి 30 మనసులోమాట:** అన్ని గ్రామాల్లో ఉన్న దళిత పేటల్లోకి అంబేడ్కర్ విగ్రహాలను మాత్రమే కాదు, అంబేడ్కర్ ఆశయాలను తీసుకెళ్లాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్లో నాలుగు మండలాల షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘాల నూతన కార్యవర్గ సమావేశం నియోజకవర్గ సంఘ అధ్యక్షులు పొలమూరి శ్యాంబాబు అధ్యక్షతన సోమవారం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పాల్గొన్నారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలోఎమ్మెల్యే మాట్లాడుతూ షెడ్యూల్డు కులాల పురోభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పాముల రాజేశ్వరిదేవి మాట్లాడుతూ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘానికి తోడ్పాటు అందిస్తామన్నారు. సంఘాలను విచ్ఛిన్నం చేసే కుట్రల నుండి షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ సమావేశంలో ఏప్రిల్ 12వ తేదీన మలికిపురంలో నిర్వహించబోయే అంబేడ్కర్ జయంతోత్సవ కార్యక్రమ కరపత్రాన్ని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, పాముల రాజేశ్వరిదేవి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ సమక్షంలో షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు నాలుగు మండలాలలోని ఎస్సీ సర్పంచ్ లను పూలమాల, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల సంఘాల అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్, గెద్దం ఫిలిప్ రాజు, గొల్లమందల చిట్టిబాబు, నీతిపూడి మహేష్, సంఘ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాపాక మహేష్, ఉపాధ్యక్షులు ముస్కుడి భాస్కరరావు, కుసుమ పెరుమళ్ళ కుమార్, కార్యదర్శిలు కొల్లాబత్తుల సతీష్, తాడి సహదేవుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతా సత్యాప్రసాద్, నాయకులు గెడ్డం సింహ, చింతా రాజబాబు, నల్లి శివకుమార్, తోటే ప్రతాప్, బత్తుల మురళీకృష్ణ, చిలకపాటి శ్రీధర్, కలిగితి పళ్ళంరాజు, నెల్లి దుర్గాప్రసాద్, దేవ దాయానంద్, గుట్టం జాషువా, తెన్నేటి బర్నబస్, నల్లి శ్రీను, తాడి మున్మోహన్, జిల్లెళ్ళ ఉదయ్, బొడ్డపల్లి ప్రసాద్, బుంగ శ్రీను,సర్పంచ్ లు రేవు జ్యోతి, నక్కా రామారావు, చొప్పల గుణనాద్, మట్టా ప్రసన్నకుమారి, జాలెం జనార్ధనరావు, నీతిపూడి సత్యనారాయణ, అడ్వకేట్ జాలెం భాస్కరరావు, డాక్టర్ బాబు, శేషు, శరత్, ఆనంద్, నామవరపు చిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పుదుచ్చేరి(యానం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లాడి కృష్ణారావు కి దుశ్శాలవ తో శుభాకాంక్షలు తెలిపిన మల్లాడి రాజేంద్ర ప్రసాద్

**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** కాకినాడ లోని స్థానిక ప్రముఖ సేవాసంస్థ మాల్లాడి చారిటబుల్ ట్రస్ట్ అధినేత మల్లాడి రాజేంద్రప్రసాద్ పుదుచ్చేరి (యానం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తూన్న మల్లాడి కృష్ణారావు ను ఘనంగా దుశ్శాలవ తో పాటుగా భారీ పుష్పాదండ తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మల్లాడి అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు మత్స్యకార నాయకులు అందరూ హాజరైనారు. మల్లాడి రాజేంద్ర ప్రసాద్. ఈ సందర్భంగా పత్రికాపూర్వకంగా మాట్లాడుతూ పుదుచ్చేరి(యానం ) ఎమ్మెల్యే గా పనిచేసిన సంగతి ఆయన ప్రజలకు హామీలు ఏదైతే ఇచ్చారో అన్ని దిగ్విజయంగా పూర్తి చేసినారని మళ్లీ ఆయనకే ఎమ్మెల్యే పదవి కట్ట పెడతారని అత్యధిక మెజార్టీతో గెలుపొందిస్తారని ఆశిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు పంతాడి వంశీ,తాడి మధు ,వైదాడి మళ్లీ ,పంతాడి సుఖేష్ ,కామాడీ విజయ్పెమ్మడి ఆనంద్ ,సంగాడి మహాలక్ష్మి ,గంపల సత్యానందం , ధోనె చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల లొంగుబాటుకు

# మానవతా దృక్పథం

- అడవిలో వారితో కలిసి భోజనం చేసిన ఎస్పై



**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో ఆదివారం ఒక ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ముగ్గురు మావోయిస్టులు లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో పార్తాపూర్ ఎస్పై రామేశ్వర్ చతుర్వేది స్వయంగా అడవులకు వెళ్లారు. దండకారణ్య అటవీ ప్రాంతంలో కాలినడకన వస్తున్న మావోయిస్టులకు ఆహారం అందుబాటులో లేదని తెలుసుకున్న ఎస్పై రామేశ్వర్ చతుర్వేది, మానవతా దృక్పథంతో వారికి భోజన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారితో కలిసి అడవిలోనే భోజనం చేయడం విశేషంగా నిలిచింది. పార్తాపూర్ ఏరియా కమిటీకి చెందిన రాధిక కుంజం, సందీప్ కడియం, రైను పద్మ అనే ముగ్గురు మావోయిస్టులు తమ వద్ద ఉన్న ఆయుధాలతో లొంగిపోగా, వారిని అధికారికంగా లొంగుబాటు ప్రక్రియలోకి తీసుకున్నారు. ఈ సంఘటనతో ఆ ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణలో మరో ముందడుగు పడిందని పోలీసు వర్గాలు తెలిపాయి.

# గుడ్ ఫ్రైడే, ఈస్టర్ వేడుకల దృష్ట్యా సమాధుల తోటల పరిశీలన

- కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ - ఎన్ వి వి సత్యనారాయణ





**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** రాబోయే గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పండుగల సందర్భంగా నగరంలోని సమాధుల తోటల్లో (బరియల్ గ్రౌండ్) శుభ్రత, మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో సోమవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.పి.వి. సత్యనారాయణ సాంబమూర్తి నగర్ మరియు సంజయ్ నగర్ ప్రాంతాల్లో ఉన్న క్రైస్తవ సమాధుల తోటలను పరిశీలించారు.

ఈ పరిశీలనలో అదనపు కమిషనర్ కీర్తి సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, ఈఈ రత్నమాల, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, ఇన్స్పెక్టర్ సుదర్శన్ తదితర అధికారులు పాల్గొన్నారు. సమాధుల తోటలలో శుభ్రత, చెత్త తొలగింపు, నీటి పారుదల, లైటింగ్ వంటి అంశాలపై సమగ్రంగా పరిశీలించి, అవసరమైన పనులు వెంటనే చేపట్టాలని అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా సమాధుల తోట కమిటీ సభ్యులు చేసిన అభివృద్ధి పనులను కమిషనర్ వివరించారు.. ముఖ్యంగా కమిటీ ఏర్పాటు చేసిన 5 స్తంభాలపై అమర్చిన 15 సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం పట్ల కమిషనర్ సత్యనారాయణ కమిటీ సభ్యులను అభినందించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఎన్ వి సత్యనారాయణ మాట్లాడుతూగుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పండుగల సందర్భంగా నగరంలోని సమాధుల తోటల్లో శుభ్రత, మౌలిక సదుపాయాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సమాధుల తోట కమిటీ అధ్యక్షుడు పి.యం. హెన్రీతో పాటు సైలస్ పాల్, అరుణ్ కుమార్, జాన్ ప్రసాద్, రాజబాబు, జైపాల్, ఆంద్రూస్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట...

**కపిలేశ్వరపురం (మనసులో మాట) మార్చి 30..** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. కపిలేశ్వరపురం మండలం, కపిలేశ్వరపురం గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు పారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.68.00 లక్షలతో నిర్మించిన సి.సి రోడ్లు, డ్రైన్లు ను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా రూ.36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ - 2 నిర్మాణంకు శంఖుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ ల పదవీకాలం పూర్తికావస్తున్న సందర్భంగా కపిలేశ్వరపురం సర్పంచ్ వార్డు మెంబర్లను ఎమ్మెల్యే వేగుళ్ళ దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం మండల టీడీపీ అధ్యక్షులు బలవరెడ్డి సత్తిబాబు, నెక్కంటి రాంజి, సర్పంచ్ సాక శ్రీనివాస్, నామాల బొజ్జియ్య, కొప్పిశెట్టి వాసు, నామాల శ్రీనివాస్, జుత్తుగ రాంప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ద్వారపూడి రైల్వే స్టేషన్ లో ప్రయాణీకుల సదుపాయాలు కల్పించండి

**ఎంపీ వచ్చి చెప్పినా దిక్కులేదు.... బీజేపీ డిమాండ్....**



మండపేట (మనసులో మాట ) మార్చి 30
మండపేట, రామచంద్రాపురం నియోజకవర్గాలకు సంబంధించిన ఏకైక రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని బీజేపీ సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, మద్దాల సుబ్బారావులు డిమాండ్ చేశారు. మండపేట లో కలెక్టర్ గ్రీవెన్స్ లో వారు వినతి పత్రాలు అందజేశారు.

మండపేట మండలం ద్వారపూడి గ్రామంలో ఉన్న రైల్వేస్టేషన్ లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ ద్వారపూడి స్టేషన్ లో అసౌకర్యాలపై ఉన్నత అధికారులకు చెప్పినా పట్టించుకొనే దిక్కు లేదని విమర్శించారు. కలెక్టర్ కీర్తి చేకూరి కి వినతి పత్రాలు అందజేశారు. ద్వారపూడి రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

ద్వారపూడి రైల్వేస్టేషన్ కోస్తాజిల్లాలో వాణిజ్యపరంగా బియ్యం, వస్త్రవ్యాపారం ద్వారా అతిపెద్ద రవాణా ఎగుమతులు దిగుమతులు జరుగుతున్న రైల్వేస్టేషన్ గా వివరించారు.

మండపేట, రామచంద్రపుం నియోజకవర్గాల ప్రజలకు అతి చేరువులో ఉందన్నారు. ఇక్కడనుండే ప్రయాణ రాకపోకలు చేస్తున్నారన్నారు. ఇక్కడ రైల్వేస్టేషన్ లో ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా డిస్ ప్లే బోర్డులు పనిచేయక ఏబోగి ఎక్కడ ఆగుతుందో తెలియక ప్రయాణీకులు మహిళలు,సీనియర్ సిటిజన్స్ లగేజీలతో తక్కువ సమయంలో రైలు ఎక్కలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.టాయిలెట్స్,పరిశుభ్రత,మంచినీటి సౌకర్యం, బయట పార్కింగ్ షెడ్డు వంటి పూర్తస్దాయిలో సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. స్వయంగా అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ ద్వారపూడి స్టేషన్ కు వచ్చి రైల్వే అధికారులు దృష్టికి ఇక్కడి సమస్యలు తీసుకుని వెళ్లారని పేర్కొన్నారు. ఎంపీ ఇక్కడ కు వచ్చి ఎనిమిది నెలలు అయిందని కనీసం రైల్వే అధికారులు పట్టించుకోలేదని వాపోయారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చాత్రాతి జానకిరాంబాబు, నియోకనవర్గ బిజెపి మాజీ కోక న్వీనర్ కంకటాల మురళీకృష్ణ, పాల్గొన్నారు.

## టూరిజం పేరుతో అధిక ధరలు అమ్ముతున్న వారిపై

# అధికారుల పర్యవేక్షణ చర్యలు ఏవి..?

- మారేడుమిల్లి నుండి చింతలపూడి రహదారి నాణ్యత లోపం పై తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.
- సీపీఎం ప్రాంతీయ కమిటీ డిమాండ్.



**రంపచోడవరం మనసులో మాట మార్చి 30..** మారేడుమిల్లి మండలంలో జరుగుతున్న టూరిజం వల్ల ఎవరికి ఉపయోగం ఉందని సీపీఎం పార్టీ రంపచోడవరం ప్రాంతీయ కమిటీ నాయకులు మట్ల.వాణిశ్రీ, ఈతపల్లి సత్యనారాయణ రెడ్డి లు అన్నారు. మండలంలో నిత్యావసర ధరలు, కూరగాయలు, చికెన్ వంటివి మైదాన ప్రాంతం కన్నా అధిక ధరలకు అమ్ముతున్నారని,దీనికి కారణం మండలంలో ఉన్నా అధికారుల పర్యవేక్షణ లోపల కళ్ళకి కట్టినట్టు కనపడుతుందని వారు అన్నారు. టూరిజాన్ని అడ్డు పెట్టుకొని వ్యాపారస్తులు ఎవరికి వారు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఏ వస్తువు కొనాలన్న మైదాన ప్రాంతం కన్నా ఇక్కడ అధిక ధరలు ఉంటున్నాయని, మారేడుమిల్లిలో నడుస్తున్న టూరిజమే ఇక్కడి గిరిజనులకు శాపమా అంటూ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తక్షణమే మండలంలో ఉన్నా అధికారులు ప్రతి వ్యాపారస్తుల దగ్గరికి వెళ్లి అధిక ధరలపై పర్యవేక్షణ చేసి వాటిని అరికట్టి గిరిజనులకు న్యాయం చెయ్యాలని వారు కోరారు. అలాగే ఈ మధ్య కాలంలో మారేడుమిల్లి నుంచి చింతలపూడి వరకు వేస్తున్న రహదారి పూర్తిగా నాణ్యత లోపించిందని కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకోవటానికి తూ తూ మంత్రగా రోడ్డు వేసి వదిలెయ్యాలని చూస్తే సీపీఎం ప్రాంతీయ కమిటీ చూస్తూ ఊరుకోదని వాణిశ్రీ, సత్యనారాయణ రెడ్డి లు హేచ్చరిక చేశారు, రోడ్డు సంబందించిన అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నాణ్యతపై పరిశీలన చేసి నాణ్యత నీ గుర్తించి చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

## విద్యార్థుల రక్తాన్ని జలగల్లా పీడిస్తున్న

# కాకినాడ ఆదిత్య విద్యాసంస్థలు

- యూనివర్సిటీ నిర్ణయించిన ఫీజు కన్నా రెట్టింపు వసూళ్లు
- క్యాంపస్ డ్రైవ్ ఆశ చూపించి పేద విద్యార్థుల పొట్ట కొడుతున్న వైనం
- కాండేషన్ పేరుతో అక్రమ వసూళ్లు
- విద్యా శాఖ అధికారులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి చర్యలు చేపట్టాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఫణీంద్ర కుమార్



**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** పేద విద్యార్థుల కు ఉన్నత విద్య అందిస్తామని ఉద్యోగం పక్కా అని ఆశ చూపించి విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు లూటీ చేస్తున్న కాకినాడ ఆదిత్య విద్యాసంస్థలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫణీంద్ర కుమార్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగం పొందాలని డిగ్రీ జాయిన్ అయ్యే విద్యార్థుల ను లక్ష్యంగా చేసుకుని విద్యార్థుల దగ్గరి నుంచి ప్రభుత్వ యూనివర్సిటీ నిర్ణయించిన ఫీజు కన్నా రెట్టింపు ఫీజు వసూలు చేస్తూ విద్యార్థులను నిలువెల్లా ఆదిత్య విద్యాసంస్థలు దోచుకుంటుందని తెలిపారు.

యూనివర్సిటీ పరిధిలో యూనివర్సిటీ నిర్ణయించిన అండర్ గ్రాడ్యుయేట్ ఫీజు 8000 నుంచి 14,500 వరకు ఉండగా ఆదిత్య విద్యాసంస్థలు మొదటి సంవత్సరం 41,000, రెండవ సంవత్సరం 42,000 మూడవ సంవత్సరం 43,000 వసూలు చేయడమే కాకుండా కాండేషన్ పేరుతో 75 శాతం హాజరు ఉంటే 500 రూపాయలు 65 శాతం హాజరు ఉంటే 1000 రూపాయలు వసూలు చేస్తూ లక్షలాది రూపాయలు విద్యార్థుల దగ్గర్నుంచి కొల్లగొడుతున్నారని ఆరోపించారు. అలాగే ల్యాబ్ ఫీజు, రికార్డు ఫీజు, బస్సు ఆలస్యమై లేటుగా వస్తే బయట ఉంచి మరీ ఫైన్ వసూలు చేయడం వాస్తవంగా యూనివర్సిటీ కి కాండేషన్ కట్టాలంటే చలానా తీసి కట్టాలి కాకినాడ ఆదిత్య విద్యాసంస్థలు ఎటువంటి చలానా బిల్లు ఇవ్వకుండా వసూలు చేస్తున్నారని అన్నారు. క్యాంపస్ డ్రైవ్ పేరుతో ప్రచార ఆర్భాటాలతో విద్యార్థులను మభ్యపెడుతూ కొంతమందికే తక్కువ ప్యాకేజీ తో ఉద్యోగాలు అందించి డిగ్రీ పూర్తయ్యాక విద్యార్థులు ఎక్కడ ఉద్యోగం పొందాలో తెలియక సతమతమవుతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ చదువుకునేందుకు నిర్ణయించిన గరిష్ట ఫీజు 18000 వేలు అయితే కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల యాజమాన్యం 40000 పైగా వసూలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం ఉన్నత విద్యాశాఖ అధికారులు దీనిపైన స్పందించకపోవడం విద్యార్థులు నిలువెల్లా మోసం చేయడమే అని తెలిపారు. తక్షణమే కాకినాడ ఆదిత్య విద్యాసంస్థలపైన సమగ్ర దర్యాప్తు నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఐక్యం చేసి ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధం అవుతామని దీనికి ఆదిత్య విద్యాసంస్థలు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జగదీష్, నవీన్, సిద్దు,మురళి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన

**- జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**గండేపల్లి (మనసులో మాట)మార్చి 30..** గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దొమ్మ శ్రీను ఆధ్వర్యంలో సచివాలయం రైతు సేవా కేంద్రాలను ప్రారంభించారు. రైతు సేవ కేంద్రానికి 23.94 లక్షలు, సచివాలయంకి 43 60 లక్షలు తో నిర్మించడం జరిగింది.ఈ సందర్భంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతులు నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కష్టాల్లోకి నెట్టిన పెద్ద ప్రభుత్వ పాలనలో అట్టడుగు స్థానానికి వెళ్లిపోయింది అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజలకు కావలసిన మౌలిక వసతులు ముఖ్యంగా రోడ్లు ,డ్రైనేజీలో యుద్ధ ప్రాతిపదికన వేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయడంతో పాటు రాష్ట్రానికి రాజధాని అయిన అమరావతిని అన్ని విధాల తీర్చి దిద్దడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాత్ర అభినందనీయమన్నారు. గత ప్రభుత్వంలో వదిలేసిన ప్రభుత్వ కార్యాలయాలను ఈ ప్రభుత్వంలో సమర్ధవంతంగా పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు .ఈ కార్యక్రమంలో గండేపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు. పిఎసిఎస్ అధ్యక్షులు దిడ్డి శ్రీను, అడబాల భాస్కరరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, ఎర్రంశెట్టి బాబ్జి, తెలగ రెడ్డి భద్ర రావు, ఎంపీడీవో హరికృష్ణ సత్య రెడ్డి. ఏవో చంద్రశేఖర్.

# మండపేట మున్సిపాలిటీని ఎస్సీ చైర్ పర్సన్ గా రిజర్వుడ్ చేయాలి...

**కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ లో విజ్ఞప్తి...**



**మండపేట (మనసులో మాట ) మార్చి 30..** మండపేట పురపాలక సంఘాన్ని వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ జనరల్ కు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు ధూళి జయరాజు డిమాండ్ చేశారు. మండపేట పురపాలక సంఘ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుంచి స్వయంగా కలెక్టర్ ఫిర్యాదులు స్వీకరించి అప్పటికప్పుడు సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జయరాజు మండపేట పురపాలక సంఘ చైర్పర్సన్ సీటును ఎస్సీలకు కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ 1958 అక్టోబర్ 1న మండపేట గ్రేడ్ త్రీ మున్సిపాలిటీగా ఏర్పడిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు పురపాలక సంఘాన్ని ఓసీ జనరల్, ఓసి మహిళ, బీసీ జనరల్, బిసి మహిళ మున్సిపల్ చైర్ పర్సన్ పదవి రిజర్వేషన్లు అయ్యాయన్నారు. ఎస్సీ కులం రిజర్వేషన్ కాకపోవడం అనేది శోచనీయమని పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 90% మున్సిపాలిటీలు అన్ని చైర్పర్సన్ ఎస్సీ రిజర్వేషన్ అయినప్పటికీ మండపేట మాత్రమే కాకపోవడం వివక్షతకు అద్దం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎన్నికలకు చైర్పర్సన్ ఎస్సీ రిజర్వ్ చేయిస్తారని మండపేట పట్టణ దళితుల పక్షాన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కోరినట్లు ఆయన వెల్లడించారు. రిజర్వేషన్ విధానాన్ని ప్రభుత్వం సమీక్షిస్తుందని ఇదంతా ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో జరిగే ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు.



# పేదల సాధికారతే లక్ష్యంగా పీ4 విధానం

- కమిషనర్ రాహుల్ మీనా
- పండుగలా పీ4 ప్రథమ వార్షికోత్సవం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 30:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "జీరో పావర్టీ - పీ4" (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్) కార్యక్రమ ప్రథమ వార్షికోత్సవం నగర పాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ రాహుల్ మీనా ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలుత పీ4 కార్యక్రమ తొలి ఏడాది విజయాలను ఎల్ఈడీ స్క్రీన్ లపై ప్రదర్శించారు. అనంతరం బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో పరస్పర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. బంగారు కుటుంబాలు అన్ని అంశాల్లో సాధికారత సాధించేలా.. వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా మార్గదర్శులు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తుండటం సంతోషదాయకమన్నారు. నగరంలో 3,091 బంగారు కుటుంబాలను గుర్తించగా.. వారిలో 708 కుటుంబాలను నగరంలోని సంపన్నులు, పారిశ్రామిక వేత్తలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, వ్యాపారులు దత్తత తీసుకున్నారన్నారు. ఇదే విధంగా వివిధ రూపాల్లో పేదలకు సేవలు అందించే వారిని గుర్తించి.. వారందరినీ పీ4 వేదిక మీదకు తీసుకురావాలన్నారు. మరింత మంది ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములైతే నిరుపేదలకు ఆసరా దొరుకుతుందన్నారు. నేడు బంగారు కుటుంబానికి ఎంపికైన వారి పిల్లలే సహకారం అందిస్తే రేపు మార్గదర్శకులుగా తయారవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం తిరుపతి సదస్సును వర్చువల్ గా వీక్షించారు. బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వడంలో ఆదర్శంగా నిలిచిన మార్గదర్శులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేయడంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, మార్గదర్శులు, బంగారు కుటుంబాలు పాల్గొన్నాయి.

# రైల్వే సౌకర్యాల కల్పనలో ఎంపీ

**- ఉదయ్ శ్రీనివాస్ కృషి అభినందనీయం - అడబాల**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న కాకినాడ నగరం నుండి 4 ప్రధాన నగరాలకు ప్రతిరోజు రైలు సర్వీసులు నడిపేందుకు రైల్వే శాఖ నుండి ఆమోదం పొందడంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు ఉదయ్ శ్రీనివాస్ చేసిన కృషి ఎంతో అభినందనీయమని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు .కాకినాడ జిల్లా నుండి విద్య ,ఉపాధి, వ్యాపార , వైద్యం తదితర అవసరాల కోసం ప్రతిరోజు నిత్యం వేలాది మంది రైళ్లలో రాజమండ్రి, హైదరాబాద్, మైసూర్, రాజస్థాన్లోని హిసార్ తదితర ప్రాంతాలకు వెళుతుంటారని అన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆయా ప్రాంతాలకు ప్రతిరోజు రైల్వే సర్వీసులు నడపాలని ఎంపీ ఉదయ శ్రీనివాస్ రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా దానిపై వారు వెంటనే స్పందించి ఆమోదం తెలిపారని అన్నారు. కాకినాడ ప్రజలు ఎంతో కాలం గా ఎదురుచూస్తున్న ఈ రైల్వే సౌకర్యాలు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో సాకార మయ్యాయని అన్నారు. పార్లమెంటరీ కార్యకలాపాలు, స్థానిక అభివృద్ధిలో నిరంతరాయంగా చేస్తున్న కృషికి గుర్తింపుగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు ఉదయ శ్రీనివాస్ సెంటర్ ఫర్ పబ్లిక్ ఒపీనియన్ ఇటీవల నిర్వహించిన తాజా సర్వేలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పొందడం గర్వకారణమని అన్నారు. ఈ సర్వేలో 10 కి 8.6 శాతం మార్కులు సాధించారని అన్నారు. కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజల మధ్య నిత్యం ఉంటూ అభివృద్ధి పనులలో క్రియాశీలక భాగస్వామి అవుతున్న ఎంపీ కేంద్రం కేటాయించిన నిధులను కూడా అత్యంత సక్రమంగా వినియోగిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో జిల్లా, రాష్ట్ర స్థాయి సమస్యలను ఇంచుమించు ప్రతిరోజు ప్రస్తావిస్తూ నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని చూర గుంటున్నారని అడబాల తెలిపారు.

# హిందూ దేవాలయ భూములను కాపాడాలని బీజేపీ వినతి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** జిల్లాలో హిందూ దేవాలయాల భూములు అన్యాక్రాంతమై దాతల ఆశయాలకు విఘాతం కలుగుతోందని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ కోరింది. ఈమేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కి హిందూ దేవాలయ భూముల రక్షణ, అక్రమణల నివారణ, శిథిలావస్థలో ఉన్న ఆలయాలు పునఃనిర్మాణం మరియు ప్రభుత్వ విధానాల పునఃపరిశీలనపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనతా వారిధి కో కన్వీనర్లు పెండెం శ్రీదేవి,బాలాజీ శంకర్ సింగ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మారే బుజ్జి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ రాంకుమార్, బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముసలిగంటి సురేష్,ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఘంటసాల గోవిందరాజు, ఎస్సీ మోర్చా నాయకులు కోలా అభిషేక్, పాలిక అజరయ్య, బిజెపి నాయకులు ఘంటసాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## జేసీని మర్యాదపూర్వకంగా కలిసిన ఐ అండ్ పీఆర్ డీడీ

**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ నూతన డిప్యూటీ డైరెక్టర్ నియమితులైన తిమ్మప్ప బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం కాకినాడ కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సమాచార శాఖ డీడీ తిమ్మప్ప జిల్లా రెవెన్యూ అధికారి డా.టీ.తిప్పేనాయాక్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పీఆర్వో పి.రవి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ సహాయ కార్యదర్శిగా బొక్క రాజు



**కాజులూరు (మనసులో మాట) మార్చి 30..** కాజులూరు మండలం ఆర్యవటం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొక్క రాజు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జర్నలిస్టుల వర్గంలో విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఎన్నిక ఆదివారం అమలాపురం కిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా బొక్క రాజు ఎన్నికయ్యారు. సేవా భావం, నాయకత్వ లక్షణాలు, జర్నలిస్టుల పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతీకగా భావించబడుతోంది.

బొక్క రాజు గత కొన్నేళ్లుగా జర్నలిజం రంగంలో చురుకుగా పాల్గొంటూ, స్థానిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సామాజిక సమస్యలు, ప్రజల కష్టాలు, ప్రభుత్వ పథకాల అమలులో ఉన్న లోపాలను వెలికి తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ క్రమంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో కూడా ఆయన ముందుండి పోరాడుతూ మంచి పేరు సంపాదించుకున్నారు.

ఏపిడబ్ల్యూజేఎఫ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో సహాయ కార్యదర్శిగా ఆయన ఎన్నిక కావడం కాజులూరు మండలంలోని జర్నలిస్టులకు కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. ఆయన నాయకత్వంలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి అభివృద్ధి, భద్రత వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టబడుతుందని సహచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు కాజులూరు మండలం జర్నలిస్ట్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు చందాల బాబి గౌరవ అధ్యక్షుడు తాడి వీర వెంకటరెడ్డి కార్యదర్శి చెల్లుబోయిన రాంబాబు కోశాధికారి వరడా వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు పాలిక వీరబాబు తుమ్మలపల్లి సత్తిబాబు జాయింట్ సెక్రెటరీ బుజ్జిరెడ్డి ,కాదా గణేష్ కుమార్ ,గురుబాబు ,అంజి బాబు ,నాగేంద్ర కుమార్

## శ్రీరామనవమి వేడుకలలో భాగంగా బుర్రకథ



**అనపర్తి (మనసులో మాట) మార్చి 30:** అనపర్తి పాత ఊరు శివాలయం వీధిలో ఉన్న రామాలయం లో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఈరోజు, ఆలయం వద్ద బుర్రకథ ఏర్పాటు చేశారు. అనపర్తి చెందిన బుర్రకథ బృందం ప్రేక్షకులను ఆ కట్టుకుంది. అంతరించిపోతున్న బుర్రకథలు, బుర్రకథ కలను ప్రోత్సహించే విధంగా కార్యక్రమం ఏర్పాటు చేశామని కమిటీ వారు తెలిపారు.

# రాజోలు నియోజకవర్గం అభివృద్దే లక్ష్యం: ఎమ్మెల్యే దేవా



**రాజోలు మార్చి 30, మనసులోమాట:** రాజోలు నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం శంకర గుప్తం గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం చేశారు. శంకరగుప్తం చిన్న వంతెన వద్ద రూ. 55 లక్షల ఆర్ అండ్ బి నిధులతో నిర్మించిన బి.టి రోడ్డు, కంసాలిపుంత సర్పంచ్ ఇంటి వద్ద రూ.18 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, పంచాయతీ సెంటర్ వద్ద రూ 3.80 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ ప్రవేశద్వారం, మదనగోపాల స్వామి గుడి వద్ద రూ 1.15 కోట్ల ఓఎన్జిసి, ఆర్ అండ్ బి నిధులతో నిర్మించిన బి.టి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ రాపాక ఆనందరావు ఏర్పాటు చేసి భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే ను సర్పంచి, పాలక మండల సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ గొల్లపల్లి అమూల్య, గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, జిల్లా రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చిన్న బాబురాజు, మార్క్ఫెడ్ డైరెక్టర్ గుండెబోగుల పెదకాపు, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గుబ్బల పణి కుమార్, మలికిపురం ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి, రాజోలు ఎంపీపీ కదలి శ్రీ దుర్గ, రాష్ట్ర నాటక విభాగం డైరెక్టర్ బందెల పద్మ, రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి మంగెన భూదేవినాని, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి అడబాల యుగంధర్, మలికిపురం మండల సర్పంచ్ సమైక్య అధ్యక్షులు యెనుముల నాగు, మలికిపురం మండల అధ్యక్షులు అడబాల సాయి, రాజోలు ఏడు క్లస్టర్ల ఇంచార్జ్ చాగంటి స్వామి, ముపర్తి నాని, బీజేపీ మండల అధ్యక్షులు మేడిచర్ల చాణిక్య, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గెడ్డం సింహ, జిల్లా పార్టీ కార్యదర్శి రాపాక నవరత్నం తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గం

### - కౌలు రైతులను గత, ప్రస్తుత ప్రభుత్వాలు మోసం చేసాయి...




**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా మహాసభ ఈనెల 30వ తేదీ సోమవారం కాకినాడ యుటిఎఫ్ భవనంలో ఏపీకౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. మహాసభ ప్రారంభం లో సంఘం పతాకాన్ని సంఘం సీనియర్ నాయకులు దంగేటి విగ్నేశ్వరావు ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిధిగాసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. హరిబాబు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కౌలు రైతులను గత, ప్రస్తుత ప్రభుత్వాలు మోసం చేశాయని విమర్శించారు. గత ప్రభుత్వం భూ యజమాని సంతకం అని పెట్టి మోసం చేస్తే ప్రస్తుత ప్రభుత్వం నూతన కౌలు చట్టం చేస్తానని చట్టం తీసుకురకుండా గాలిలో పెట్టి, కార్డులు ఇవ్వడం లేదని అన్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు 20 వేలు ఇస్తానని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు అయినా పైసా వేయలేదని వ్యవసాయం ఎలా సాగుతుందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మంత్రులు అందరికి సంఘం వినతిపత్రం ఇచ్చామని, న్యాయం చేస్తామని చెప్పి నేటికీ కౌలు రైతుల ఊసు తేవడం లేదని హరిబాబు అన్నారు. సంఘం రాష్ట్ర మహాసభ కృష్ణ జిల్లా ఉయ్యూరులో ఏప్రిల్ నెల25,26,27,28తేదీల్లో జరుగు తున్నాయని తెలియచేసారు. జిల్లా కార్యదర్శి వళ్ళు రాజబాబు కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు.జిల్లాలో 1,50,000 మంది కౌలు రైతులు ఉండగా 56 వేల మందికి మాత్రమే కౌలు కార్డులు ఇచ్చారని,వీటిలో సగం బొగస్ కార్డులు అని తెలియచేసారు.పంట రుణాలు అంతంతమాత్రంగానే కౌలు రైతులకు జిల్లాలో 150 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలియ చేసారు. అన్నదాత సుఖీభవ డబ్బులు 20 వేలు కౌలు రైతులకు వేస్తామని హామీ ఇచ్చి నేటికీ వేయలేదని అన్నారు.పంట నష్టం డబ్బులు కౌలు రైతులకు ప్రభుత్వం వేయడం లేదని, అలాగే పెరిగిన ఎరువులు ధరలు తగ్గించాలని అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అన్ని పంటలకు బోనస్ ప్రకటించాలని ఇటువంటి అనేక సమస్యలపై ఈ కాలంలో పోరాటాలు నిర్వహించమని తెలియచేసారు. ఈ మహాసభ లో ఈ క్రాప్ నమోదుకు ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తూ ఆందోళన చేపట్టాలని తీర్మానం చేయడం జరిగింది.జిల్లా లో వున్న ఓ.ఎన్. జి. సి, రిలయన్స్ గ్యాస్ లో 50 శాతం జిల్లా అవసరాలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయడం జరిగింది. దేవస్థానం కౌలు రైతులను గుర్తించి వారికి కార్డులు, రుణాలు ఇవ్వాలని సదస్సు నిర్వహించాలని మహాసభ నిర్ణయం చేసింది. ఈ మహాసభ లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి అప్పారెడ్డి మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులు కలిసి వ్యవసాయన్ని రక్షించుకోవడానికి ఉమ్మడి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే ఎస్ శ్రీనివాస్ మట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే ఉపాధి చట్టాన్ని రక్షించుకోవడానికి కలిసి పని చేయాలనిపిలుపునిచ్చారు.ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకు దక్కేందుకు సంఘం పోరాటం చేయాలని మహాసభ నిర్ణయం చేసింది. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాలకాలంలో నిర్వహించిన కార్యక్రమాలు సమీక్షించి, భవిష్యత్తు కార్యచరణ రూపొందించడం జరిగింది.మహాసభ నూతన కమిటీ 16 మందితో ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా వళ్ళు రాజబాబు, జిల్లా కార్యదర్శి గా ఎం. రాజశేఖర్, కోశాదికారీగా సి. హెచ్. సంతోష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా దడాల అబ్బులు, వి. నాగభూషణం జిల్లా సహాయ కార్యదర్శి గా ఇద్దరు ఎన్నికయినారు. ఈ మహాసభలో కౌలు రైతులు మల్లిపూడి నరసింహారావు, పెద్దింశెట్టి త్రిమూర్తులు, పాలెపు ఈశ్వరావు,పిల్లి నాని, రామకృష్ణ, దుర్గారావు, నామా వీరన్న తదితరులు పాల్గొన్నారు

# అమ్మమ్మ ఊరికి బ్రిడ్జి నిర్మించమని జిల్లా కలెక్టర్ ని వేడుకొన్న పదవ తరగతి విద్యార్థి కృషి విశాంత్



**రంపచోడవరం మనసులో మాట మార్చి 30..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం ధాన్యం పాలెం చిన్న మునకన గడ్డ గ్రామాల మధ్య చంద్రా కాల్వపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి 6 సంవత్సరాలు నుండి అసంపూర్తిగా ఆగిపోయి ఉందని పోలవరం జిల్లా నూతన కలెక్టర్ దినేష్ కుమార్ నీ గ్రీవెన్స్ లో కలిసి బ్రిడ్జి నిర్మాణము పూర్తి చేయమని వేడుకోగా సానుకూలంగా స్పందించి సత్వరమే పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివరాల్లోకి వెళితే కింటుకూరి క్రిషి వసంత్ వై.రామవరం మండలం కోట గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి , నవోదయ పెద్దాపురంలో ఇటీవల పదవ తరగతి పరీక్షలు పూర్తి చేసుకొని వచ్చి అందరిలా కాకుండా తన అమ్మమ్మ ఊరికి వచ్చినప్పుడు ఎంతో కాలంగా బ్రిడ్జి లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రజలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని , నేను కూడా మా అమ్మమ్మ ఊరు వెళ్ళడానికి చాలాసార్లు ఇబ్బంది పడ్డానాని జిల్లా కలెక్టర్ వారికి పబ్లిక్ గ్రీవెన్స్ లో వేడుకొన్నాడు.

చిన్న వయసులోనే తన ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చినందుకు , అక్కడున్న అధికారులు, ప్రజలు క్రిషీ వసంత్ కి అభినందనలు తెలియజేశారు.

### అధికారుల 'నిర్లక్ష్యపు' నీడలో జీరో పావర్టీ..

# ఆహ్వానానికే పరిమితమైన ఆసక్తి!

### - ముద్రణలో ఉన్న ఉత్సాహం.. నిర్వహణలో శూన్యం! - సమయ పాలన అటకెక్కిన వేళ...

### - ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్న అధికారులు... - జవాబుదారీతనం ఏది?



**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** ప్రభుత్వ ఆశయాలు ఎంత గొప్పగా ఉన్నా, క్షేత్రస్థాయిలో వాటిని అమలు చేయాల్సిన అధికారుల అలసత్వం వల్ల అవి ఎలా నీరుగారిపోతాయో చెప్పడానికి సోమవారం కాకినాడ రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో జరిగిన సంఘటన ఒక ఉదాహరణగా నిలిచింది. స్వర్ణాంధ్ర 2047 - జీరో పావర్టీ (పీ4) వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఆర్భాటంగా ఆహ్వాన పత్రికలు పంచిన యంత్రాంగం, తీరా కార్యక్రమ సమయానికి ముఖం చాటేయడం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. పేదరిక నిర్మూలన దిశగా అడుగులు వేస్తూ, బంగారు కుటుంబాల సాధనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ మేరకు కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ముఖ్య అతిథిగా, రెవెన్యూ డివిజనల్ అధికారి (అర్డీవో) ఎస్. మల్లి బాబు పర్యవేక్షణలో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి ఉంది. కానీ, నిర్ణీత సమయం దాటి గంటలు గడుస్తున్నా కార్యాలయం వద్ద అధికారుల జాడ లేకపోవడం గమనార్హం. సమావేశం కోసం నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు అధికారుల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూశారు. కనీసం సభకు వచ్చే అతిథులకు కూర్చునేందుకు సరైన ఏర్పాట్లు కూడా చేయకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యాన్ని ప్రతిబింబించింది. ఆహ్వాన పత్రికల్లో పేర్లు వేయించుకోవడానికి చూపిన శ్రద్ధ, కనీసం వేదిక వద్ద ఉండి కార్యక్రమాన్ని నడిపించడంలో క్షేత్రస్థాయి అధికారులకు కనీస చిత్తశుద్ధి లేకపోవడం విచారకరం. "పిలిచి పలకని అధికారులు ఉన్నంత కాలం, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావడం అసాధ్యం" అని సభకు వచ్చిన బాధితులు వాపోతున్నారు. కేవలం కాగితాల మీద లెక్కలు చూపడానికే అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారా? లేక ప్రజాప్రతినిధుల సమయాన్ని వృధా చేయడం వారికి అలవాటుగా మారిందా? అనే ప్రశ్నలు ఇప్పుడు ఉత్పన్నమవు తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి, ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని వీడాలని, ప్రభుత్వ కార్యక్రమాలను పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

### - జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మొత్తం 32 ఫిర్యాదులను స్వీకరించారు.వాటిలో భూ తగాదాలు 9, కుటుంబ కలహాలు 12 మరియు ఇతర విభాగాలకు చెందినవి 11 గా గుర్తించ బడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ జి. బిందు మాధవ్ మాట్లాడుతూ "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలని, వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు.ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్న ఎస్పీ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి శ్రద్ధ తో పని చేస్తున్నారని తెలిపారు.

## బ్రహ్మపురిలో మహా అన్న సమారాధన



**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 30:** మండల పరిధిలోని పిల్లంక శివారు బ్రహ్మపురిలో మహా అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీ సాయిబాబా ఆశ్రమంలో శ్రీరామావధూత యోగి సీతారామా బాబా ఆశీస్సులతో సాయిబాబా మాస్టారు ఆధ్వర్యంలో సప్త సప్తాహ మహాయజ్ఞం ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా 49 రోజులపాటు ఓంసాయి శ్రీసాయి జయజయసాయి, శ్రీరామ జయరామ, జయజయరామ అనే మహామంత్రంతో అఖండ నామ సంకీర్తన కార్యక్రమం ఘనంగా ముగిసిన నేపథ్యంలో మహా అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిల్లంక, బ్రహ్మపురి, కోలంక, కుయ్యేరు, ఇంజరం, సుంకరపాలెం, యానాం, గంగవరం తదితర గ్రామాలకు చెందిన వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ప్రతినిధులు. సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో పి4 సర్వే (జీరో పావర్టీ) కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ ఎమ్మెల్యే ఆనందరావు




**అమలాపురం (మనసులోమాట) మార్చి 30:** స్వర్ణాంధ్ర ఏ2047లో భాగంగా పి4 సర్వే (జీరో పావర్టీ) కార్యక్రమాన్ని డాక్టర్ బి అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కలెక్టర్ మహేష్ కుమార్లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్గదర్శి కుటుంబం 1020" లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారిని ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లడం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. పేదరిక నిర్మూలన అనేది కేవలం ఆర్థిక సహాయం అందించడం ద్వారా సాధ్యంకాదని, కుటుంబాల జీవన విధానంలో స్థిరమైన మార్పు తీసుకురావడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందుకోసం ప్రతి కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక పరిస్థితులను సమగ్రంగా విశ్లేషించి, వారికి తగిన విధంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ప్రతి మార్గదర్శి తనకు కేటాయించిన 10 నుండి 20 కుటుంబాల అభివృద్ధికి బాధ్యత వహిస్తూ, వారి జీవన ప్రమాణాలలో స్పష్టమైన మార్పు తీసుకురావాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. కుటుంబాల ఆదాయ వనరులను పెంపొందించడం, మహిళల ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడం, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించడం, పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చూడడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో గ్రామ సభల ద్వారా సుమారు 60,000 బంగారు కుటుంబాలను గుర్తించామన్నా రు. ప్రతి గ్రామంలో సగటున 4 నుండి 5 కుటుంబాలు ఉన్నట్లు నిర్ధారించామని,ఈ కుటుంబాలకు నిరంతర మార్గదర్శకత్వం అందించేందుకు మొత్తం 2,925 మంది మార్గదర్శులను ఎంపిక చేసి, వారిని సంబంధిత కుటుంబాలకు అనుసంధానం చేశామన్నారు. ఈ ప్రక్రియలో గ్రామస్థాయి ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ పారదర్శకతను కల్పించినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమం అమలులో ప్రభుత్వ శాఖలతో పాటు ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం కూడా కీలకంగా మారింది. ఓఎన్జీసీ (కాకినాడ, రాజమండ్రి), గెయిల్ (కాకినాడ), వేదాంత సెజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వంటి సంస్థలు తమ సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా సహకారం అందిస్తున్నాయి. మండల స్థాయిలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు.

అదనంగా, 2026 ఏప్రిల్ నుండి 2027 మార్చి వరకు జిల్లాకు రూ.1,64,188.45 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించబడిందన్నారు. ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించి పేదరిక నిర్మూలన, గ్రామీణాభివృద్ధి, ఉపాధి సృష్టి, మౌలిక వసతుల అభివృద్ధి వంటి రంగాల్లో విస్తృత కార్యక్రమాలు అమలు చేయనున్నారు. విశిష్ట మార్గదర్శకులైన దేవిశెట్టి శ్రీనివాస్ రావు (డీటీఓ), అలాగే ఓఎన్జీసీ కాకినాడ, రాజమండ్రి, గెయిల్ కాకినాడ, వేదాంత ఇండస్ట్రీస్ ప్రతినిధులను స్థానిక ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్లను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో కూడా మార్గదర్శకులను ప్రత్యేకంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి, స్మారక చిహ్నాలు ప్రదానం చేసి వారి సేవలను ప్రశంసించారు. సమాజాభివృద్ధిలో వారి పాత్ర కీలకమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో సేవలు కొనసాగించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎం మురళి కృష్ణ, అమలాపురం నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ డి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# కాకినాడ ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణకు కేంద్రం రూ. 72.42 కోట్లు మంజూరు

**- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** కాకినాడ ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణకు కేంద్ర ప్రభుత్వం రూ. 72.42 కోట్లు మంజూరు చేసినట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాకినాడ పరిసర ప్రాంతాల్లో వేలాదిమంది మత్స్యకారులకు జీవనోపాధి అందిస్తున్న ఫిషింగ్ హార్బర్ లో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, ఆధునికరణకు నిధులు కేటాయించాలని గత ఏడాది ఆగస్టులో కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ కు లేఖ రాయడంతో పాటు పలు మార్లు వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. దీంతో పాటు స్థానిక మత్స్యకారులు, నాయకులు అభిప్రాయాలను పరిణలోకి తీసుకుని మత్స్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అవసరమైన నిధుల కోసం అంచనాలు రూపొందించి నివేదికను ఢిల్లీలో సంబంధిత శాఖ అధికారులకు అందజేయడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం సోమవారం ఫిషింగ్ హార్బర్ ఆధునికరణకు రూ.
72.42 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధుల ద్వారా ఫిషింగ్ హార్బర్ లో రహదారుల నిర్మాణం, డ్రెడ్జింగ్, జెట్టీలు, అధునాతన కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, ప్రాసెసింగ్ యూనిట్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఫిషింగ్ హార్బర్ ఆధునికరణ ద్వారా కాకినాడ పరిసర ప్రాంతాల మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగవ్వడంతో పాటు కాకినాడ ఫిషింగ్ హార్బర్ ప్రధాన మత్స్యకార అభివృద్ధి కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఈ సందర్భంగా త్వరితగతిన నిధులు మంజూరుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతీ కుటుంబం ఎదగాలి, ప్రతీ గ్రామం అభివృద్ధి చెందాలి అనేదే పీ4 లక్ష్యం

**పీ4 ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**




**కొత్తపేట (మనసులో మాట) మార్చి 30..** 2047 వ సంవత్సరానికి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తవుతున్న సమయానికి పేదరికం లేని సమాజం నిర్మించడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 కార్యక్రమాన్ని చేపట్టినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన పీ4 ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ధనికులు, పేదల అభివృద్ధికి కృషి చేయాలనేదే పీ4 లక్ష్యం అన్నారు. ప్రతి కుటుంబం ఎదగాలి,ప్రతి యువకుడికి అవకాశాలు రావాలి, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనేదే స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 ఉద్దేశమన్నారు ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలు బంగారు కుటుంబాలుగా ఈ కార్యక్రమంలో ఉంటాయన్నారు. పీ4 అంటే ఆర్థిక సాయం మాత్రమే కాదని ఒక కుటుంబాన్ని దత్తత తీసుకోవచ్చని, ఒక గ్రామాన్ని అభివృద్ధి చేయవచ్చని,నైపుణ్య శిక్షణ ఇప్పించి ఉద్యోగ కల్పన చేయవచ్చని,సాయం అందించవచ్చున్నారు. గత ఒక సంవత్సరం కాలంలో కొత్తపేట నియోజకవర్గంలో పి4 కార్యక్రమం ద్వారా 8,629 బంగారు కుటుంబాలు నమోదు అయ్యాయన్నారు.ఇప్పటికే 1,995 కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకున్నారన్నారు. మొత్తం 372 మంది మార్గదర్శకులు ముందుకు వచ్చి సమాజ సేవలో భాగస్వాములు అయ్యారని కొనియాడారు. మరింత పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్రేయపురం మండలానికి చెందిన ఇద్దరు పీ4 మార్గదర్శకులు అల్లం వరప్రసాద్, కుసుంపూడి రామరాజులను సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు. వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మార్గదర్శులను ప్రశంసించారు.అనంతరం పీ4 వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న లైవ్ కార్యక్రమాన్ని అందరితో కలసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ధర్నాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రామా అడొద్దు.. ప్రజలు గమనిస్తున్నారు..

**తగిన రీతిలో బుద్ధి చెబుతారు - దోచుకోడానికి అమరావతి చట్టబద్ధత తీర్మానం - ఎమ్మెల్సీ తోట విమర్శ**



**మండపేట (మనసులో మాట) మార్చి 30..** మండపేట అమరావతి చట్టబద్ధత పేరుతో కూటమి ప్రభుత్వం హైడ్రామా ఆడుతోందని రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విమర్శించారు.వీరు చేసే జిమ్మిక్కులు అన్ని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. తగిన సమయంలో తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. దోచుకోవడానికి అమరావతి అంశం తెర పైకి తెచ్చారని దుయ్యబట్టారు.అమరావతి పేరుతో లక్షల కోట్లు కూటమి ప్రభుత్వం దోచుకుంటుందని ఆరోపించారు. మండపేట విజయ లక్ష్మీ నగర్ లోని వైసిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసన సభ లో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తున్నామంటూ తీర్మానం చేయడాన్ని తీవ్రంగా ఎద్దేవా చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తున్నామంటూ ప్రస్తావించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటివరకు రాజధాని అమరావతికి చట్టబద్ధత లేదా అంటూ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రజలను మాయ చేయడానికి అమరావతి రాజధాని అంటూ మసిపూసి మారేడు కాయ చేస్తున్నారే తప్ప అభివృద్ధి చేసిన సంఘటన ఎక్కడా లేదనీ విమర్శించారు. కూటమి ప్రవేశపెట్టే తీర్మానాలన్నీ జగన్మోహన్ రెడ్డి ని , వైసిపి పార్టీ ని విమర్శించడానికి తప్ప మరి ఏదైనా ఉందా అని ఎద్దేవా చేశారు. గతంలో ఐదు సంవత్సరాలు ప్రభుత్వ అధికారంలో ఉండి కూడా అమరావతి ని చట్టబద్ధం చేస్తూ తీర్మానం ఎందుకు చేయలేదనీ ప్రశ్నించారు. చంద్రబాబు అమరావతిని , పోలవరాన్ని ఏటీఎం కార్డుల దోచుకు తినడానికే వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇదే విషయం ప్రధానమంత్రి ఆరోజే చెప్పారన్నారు. అమరావతి పేరుతో లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెప్పి అందులో కమిషన్లను కోసం చంద్ర బాబు తన వారికి టెండర్లు ఇచ్చుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏంటి అవి ఎంత వరకు అమలు చేశారనీ నిలదీశారు. అసలు అమలు కానీ హామీలు ఎందుకు చేశారని నిలదీశారు. 50 ఏళ్ళు నిండిన మహిళలకు పింఛను ఇస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రతి మహిళ కు నెల కు 15 వందలు ఇస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. హామీ పై ప్రజలు నిలదీస్తారనే భయం కూటమి నేతలకు ఉందన్నారు.ఇవన్నీ కప్పి పుచ్చుకొనేందుకు తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థులకు పీజు రీయిబర్స్ మెంట్ బకాయిలు , 50 సంవత్సరాలకే ఇస్తానన్న పెన్షన్,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు అన్ని మర్చిపోయారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిపేందుకు చంద్రబాబు ఏ అర్హత ఉందన్నారు. పార్టీ పెట్టని వారు పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారు ఆవిర్భావ దినోత్సవం చేయవచ్చా అంటూ ప్రశ్నించారు.తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్టీ రామారావు చనిపోలేదన్నారు. వీరే చంపేశారన్నారు. ముఖ్యమంత్రి గా దింపేశారన్నారు. ఆయన మీద చెప్పులు విసిరి మానసిక శోభకు గురిచేసి ఆయన మృతికి కరకులయ్యారని దుయ్యబట్టారు. చంద్రబాబు ఆవిర్భావ దినోత్సవం చేసుకుంటున్నారంటే జనం నవ్వుకుంటున్నారనీ ఎద్దేవా చేశారు. పేదలకు ఆరోగ్యశ్రీని దూరం చేశారనీ ఆరోపించారు. కోట్ల నిధులు ఎగవేత ద్వారా ఆరోగ్య సేవలు అందక పేదలు పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారనీ దుయ్యబట్టారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని మోసం చేశారన్నారు. సుమారు ఆరు లక్షల ఉద్యోగాలు ఇచ్చిన మాట అడిగితే సమాధానం లేదని పేర్కొన్నారు. ఎవరికిచ్చారో ఏ కంపెనీలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. అమరావతి నీటి మునక వల్ల ఎంత ఇబ్బందో ఇప్పటికే ప్రజలు గమనించారని చెప్పారు. బాబు తాబేదారులకు లబ్ధి చేకూర్చే ఆలోచనలో భాగంగానే కూటమి ప్రభుత్వం అమరావతి హై డ్రామా చేస్తుందనీ విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్రవైసిపి కార్యదర్శి కర్రి పాపారాయుడు, జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు పిల్ల వీరబాబు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మందపల్లి రవి కుమార్ మెండు బాపిరాజు పోతంశెట్టి ప్రసాద్ జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట అయ్యప్ప, నియోజకవర్గ వైసీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు పలివెల మధు, నియోజకవర్గ వైసిపి మైనారిటీ విభాగం అధ్యక్షుడు షేక్ వల్లీ సాహెబ్, మాజీ కౌన్సిల్ ముమ్మిడివరపు బాపిరాజు, మేడిశెట్టి దుర్గారావు, సీతానగరం సర్పంచ్ వరదా చక్రవర్తి, సాధనాల శివ భగవాన్, వై రామకృష్ణ , యారమటి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ కు 534 అర్జీలు రాక...

**- రెవెన్యూ క్లినిక్ కు 24 అర్జీలు - నిర్ణిత సమయంలోగా అర్జీలను నాణ్యతతో పరిష్కారించాలి...**

**- కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్..**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** ప్రజా సమస్యలపై అందిన అర్జీల పరిష్కారం పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణిత సమయంలోగా అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జరిగాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, సీపీవో పీ.త్రినాథ్, డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాసు, డీఎంహెచ్ఓ డా.జె.నరసిహనాయక్, డీఎల్డీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జేసీ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 534 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందుతున్న అర్జీలపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలన్నారు. శాఖల వారిగా పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు జేసీ సూచించారు.

**రెవెన్యూ క్లినిక్ కు 24 అర్జీలు..**

రెవిన్యూ అంశాలలోని సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీ జీ ఆర్ ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్వో డా.టి.తిప్పే నాయక్.. కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, ఎన్.శ్రీధర్ కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సర్వే అధికారులతో కలిసి ప్రజల నుంచి మొత్తం 534 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏ లోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై అర్జీలు అందాయని డీఆర్వో తిప్పే నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్ రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం ఆర్థిక అసమానతలు లేని ఆదర్శ సమాజాన్ని సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

**- కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** పేదరికం, ఆర్థిక అసమానతలు లేని ఆదర్శ సమాజాన్ని సాధించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు తెలియజేసారు. సోమవారం సాయంత్రం స్థానిక స్మార్ట్ సిటీ సమావేశ హాలులో స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ లో భాగంగా పేదరిక నిర్మూలన లక్ష్యంగా జీరో పావర్టీ పి4 పాలసీ కార్యక్రమ వార్షికోత్సవ జిల్లా స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథులుగా శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ హాజరై జ్యోతి ప్రజ్వనతో కార్యక్రమాన్ని ప్రారంభాంచారు. కార్యక్రామనికి జాయింట్ కలెక్టర్ స్వాగతం పలుకుతూ పి4 కార్యక్రమాన్ని గత యేడాది ఉగాది సందర్భంగా మార్చి 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారని, ఈ సంవత్సర కాలంలో రాష్ట్రంలో 2 లక్షల 10 వేల బంగారు కుటుంబాల జీవితాలలో నవ వికాసం ఆవిష్కృతమైందన్నారు

కాకినాడ జిల్లాలో మొత్తం 77 వేల 555 బంగారు కుటుంబాలను గుర్తించగా, 10,108 మంది మార్గదర్సులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని, ఇప్పటి వరకూ 39,123 కుటుంబాలను దత్తత తీసుకుని వారి విద్య, ఆరోగ్యం, ఉపాధి అంశాలలో అండగా నిలిచారన్నారు. పి-4 వార్షికోత్సవ సందర్భంగా బంగారు కుటుంబాలకు అభినందనలు, వారికి బాసట కల్పిస్తున్న మార్గదర్శులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజక వర్గంలో 2 కోట్ల నిధులతో మెగా డెంటల క్యాంపు నిర్వహించి, 24,523 మందికి దంత ఆరోగ్య సేవలు, 3 వేల మందికి డెంటల్ కిట్లు అందించడంతో బాటు, ప్రజా భద్రత కొరకు 14 లక్షల నిధులతో పోలీస్ శాఖకు పెట్రోలింగ్ వాహనం, దివ్యాంగ పేదలకు 2 లక్షల నిధులతో దుకాణాలు అందించి రాష్ట్ర స్థాయిలో ఆదర్శ మార్గదర్శి పురస్కారం అందుకున్న ఎన్ఈఓ ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీస్ డైరక్టర్ డా. దివ్య సునీతా రాజ్ బుర్రా కు అతిధులు, ఆహూతులు అభినందనలు తెలిపారు.

జిల్లా స్థాయిలో 33 కోట్ల నిధులతో 88 సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు వసతులు, పెరుమాళ్లపురం డిగ్రీ కళాశాలలో 1.47 కోట్లతో అదనపు తరగతి గదులు కల్పించిన విశిష్ట మార్గదర్శి గా నిలిచిన దివిస్ లాబ్ సంస్థ అవార్డును సంస్థ హెచ్ ఆర్ హెడ్ సుధాకర్ కు అతిధులు అందజేసారు. 2.5 కోట్ల నిధులతో వాకలపూడిలో స్కిల్ డవలెప్మెంట్ సెంటర్ నిర్మాణం, 80 లక్షల నిధులతో 4046 మంది సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు వసతులు కల్పించిన విశిష్ట మార్గదర్శి సంస్థ కోరమాండల్ ఇంటర్నెషనల్ అవార్డును సంస్థ యూనిట్ హెడ్ కె.జగన్నాథం అందుకున్నారు. అలాగే సంక్షేమ హాస్టళ్ల వసతుల అభఘివృద్దికి 50 లక్షల నిధులు అందించిన ఎవెమ్ గ్రీన్ సంస్థ విశిష్ట మార్గదర్శి అవార్డును సంస్థ డిప్యూటీ పిడి కె.గంగాధర్ అందుకున్నారు. 14.90 లక్షలు నిధులతో ఐ క్యాంపు, కుట్టు మిషన్లు, దివ్యాంగ పరికరాలు అందించిన మార్గదర్శి తదేకం ఫౌండేషన్ అవార్టును వ్యవస్థాపకులు సందీప్, ఆరోగ్య సేవ రంగంలో విశేష సేవలు అందించిన బాదం బాలకృష్ణ, దృష్టీ హాస్పిటల్ వైద్యులు డా.మాధురి, అవిఘన్ డవలెపర్స్ తరపున సాయిరాజా, చేయూత సంస్థ తరపున ఎన్.రవికుమార్ మార్గదర్శి అవార్డులను అతిధులనుండి అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళికాధికారి పి.త్రినాథ్, కాకినాడ నగర అడిషనల్ కమీషనర్ సుధాకర్, మార్గదర్శులు, బంగారు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.



# గుర్రాల అమలకి తెలుగు స్వర్ణ నంది పురస్కారం

**ముమ్మిడివరం (మనసులో మాట) మార్చి 30..** ముమ్మిడివరం కు చెందిన సామాజిక సేవకురాలు, వాకర్స్ ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు, జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ఫీల్డ్ ఎడ్యుకేటర్ గుర్రాల అమల తెలుగు స్వర్ణ నంది పురస్కారాన్ని అందుకున్నారు. జన కళ్యాణి వెల్ఫేర్ సొసైటీ ఫీల్డ్ ఎడ్యుకేటర్ గా చేసిన సేవలను గుర్తించి మార్చ్ 29 ఆదివారం రాజమహేంద్ర వరం ప్రకాష్ నగర్ ధర్మం చర కమ్యూనిటీ హాల్ లో జరిగిన ఫిలిం త్రో ఫిక్స్ సొసైటీ వ్యవస్థాపకుడు డా. అద్దంకి రాజయోనానిర్వహణలో జరిగిన ఉగాది నంది అవార్డు ల ప్రధాన సభ లో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షుడు డా. కత్తి మండ ప్రతాప్ ఆధ్వర్యంలో ఆయన చేతుల మీదుగా ఉగాది నంది పురస్కారం ను గుర్రాల అమల అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, సంఘసేవకర్త, అంబేద్కర్ కోనసీమ జిల్లా రెడ్ క్రాస్ ట్రెజరర్ జల్లి సుజాత, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలు నర్సిపల్లి హారిక, టీ డీ పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ ,పిఠాపురం సంస్థనా రాజ వంశీకులు డా కావూరి శ్రీనివాస శర్మ , భక్త రామ దాసు 10వ తరం వారసులు కంచర్ల శ్రీనివాస్, భవాని తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 1160 మంది లబ్ధిదారుల సామూహిక గృహ ప్రవేశాలు

**- జిల్లాలో ఇంతవరకు 82,443 గృహాల మంజూరు**

**- 46,249 మంది లబ్దిదారులకు గృహాలు అందజేశాం**

**- ఉంగుటూరు మండలం అప్పారావుపేటలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలిసి సామూహిక గృహ ప్రవేశాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



**ఏలూరు, మార్చి , 30(మనసులో మాట)..** ఏలూరు జిల్లాలో సామూహిక గృహప్రవేశాలలో భాగంగా 1160 మంది పిఎంఏవై, ఎన్టీఆర్ గృహ లబ్దిదారులతో సామూహిక గృహప్రవేశాలు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు.ఉంగుటూరు మండలం అప్పారావుపేటలో సోమవారం పిఎంఏవై, ఎన్టీఆర్ గృహ సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో పిఎంఏవై, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద 82 వేల 443 మంది పేదలకు ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని, వాటిలో ఇప్పటివరకు 45 వేల 089 ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయి లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు. మరో 1160 ఇళ్ల లబ్దిదారులకు గృహాలను అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో సోమవారం పండుగ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించి లబ్దిదారులకు గృహాలను అందించడం జరిగిందన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో 123 ఇళ్ళు , దెందులూరులో నియోజకవర్గంలో 89, ఏలూరు లో 502, గోపాలపురంలో 12, కైకలూరులో 172, నూజివీడులో 119, పోలవరంలో 91, ఉంగుటూరు నియోజకవర్గంలో 52 ఇళ్ల నిర్మాణాలు పూర్తిఅయ్యాయయని, వాటిని లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ పేదరికమే అర్హతగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఎన్టీఆర్ గృహాన్ని మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో 5162 మంది లబ్దిదారులకు పిఎంఏవై, ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేయడం జరిగిందని, వీరిలో 4195 మందికి గృహ నిర్మాణాలు పూర్తిచేసి అందించడం జరిగిందన్నారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులను త్వరలో పూర్తిచేసి లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అప్పారావుపేటలోని గృహ లబ్దిదారురాలు శ్రీమతి టి. నాగలక్ష్మి గృహప్రవేశంలో కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని మహిళా లబ్దిదారులకు గృహాల తాళాలను కలెక్టర్, ఎమ్మెల్యేలు అందించారు.
అంతకుముందు గ్రామంలో పిఎం సూర్యఘర్ యోజన పథకం కింద లబ్ధిదారులు ఏర్పాటుచేసుకున్న సోలార్ యూనిట్ ను, ఉంగుటూరులో లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి గాను ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్ ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు ప్రారంభించారు.

# జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి పొందిన నిశాంతి ని సత్కరించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం( మనసులోమాట) మార్చి30:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా సమర్థవంతమైన సేవలు అందించిన టి. నిశాంతి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా పలువురు ప్రముఖులు సోమవారం ఆమెను కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు జెసి నిశాంతిని స్వయంగా కలిసి, ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అభివృద్ధిలో ఆమె చూపిన చొరవను ఎమ్మెల్యే ఈ సందర్భంగా కొనియాడారు. కొత్తగా బాధ్యతలు చేపట్టబోతున్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో కూడా ఆమె తనదైన ముద్ర వేయాలని, ఆ ప్రాంతాభివృద్ధికి మరింత కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయ వెంకటలక్ష్మి ఎమ్మెల్యే తనయుడు యువ నాయకులు రత్నాకరణ్ టి. నిశాంతి కి కలిసి హృదయపూర్వక అభినందనలు తెలియజేయగా స్థానిక నేతలు కార్యకర్తలు పాల్గొని ఆమెకు వీడ్కోలు పలికారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లికి ప్రజల బ్రహ్మారథం...

**- పూలు జల్లుతూ... హారతులిస్తూ.. ఘన స్వాగతం**
**- యువతకు ఉపాధి, పేదలకు ఇళ్లస్థలాలు, మెరుగైన విద్య వైద్యం అందించడమే లక్ష్యం - అశోక్**



**యానాం (మనసులో మాట) మార్చి 30:** యానాం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఇంటింటి ప్రచారశీలో భాగంగా సోమవారం మెట్టకుర్రు రమబాయి నగర్, ఆది ఆంధ్ర పేట, మదర్ థెరిసా నగర్, సాయిబాబా కాలనీలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. యానాం రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న అశోక్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూలు జల్లుతూ మహిళలు హారతులిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ప్రతీ గడపకూ వెళ్లి ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లపాటు తనకు అనేక అడ్డంకులు సృష్టించారని అయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని ఈసారి తాను అనుకున్న రీతిలో యానం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని భరోసా కల్పించారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలను ఎన్నటికీ మరువలేనన్నారు. తనను అభిమానించే వారందరినీ గుండెల్లో పెట్టుకుంటానని, ఎవరికి ఏ సమస్య వచ్చినా తన సమస్యగా భావించి పరిష్కరిస్తానని తెలిపారు. ముఖ్యంగా ఇల్లు లేని నిరుపేదలకీ ఇళ్ల పట్టాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. ఆయన వెంట పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు గొల్లపల్లి అభిమానులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో స్వర్ణ ఆంధ్ర 2047 - పి 4 ప్రథమ వార్షికోత్సవం..



**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 30:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "జీరో పావర్టీ పి 4" (స్వర్ణ ఆంధ్ర2047) కార్యక్రమం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, సోమవారం పాడా కార్యాలయంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మార్గదర్శులు బంగారు కుటుంబాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, గడిచిన ఏడాది కాలంలో పి 4 కార్యక్రమం ద్వారా సాధించిన విజయాలను వివరించారు. పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రయాణంలో విద్యావంతులు, స్థానిక సంస్థలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

పాడా పీడీ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ, ప్రస్తుత మార్గదర్శుల స్ఫూర్తితో నియోజకవర్గంలో మరిన్ని కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న వారిని అభినందిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తెలుగుదేశం నాయకులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతిఒక్కరికి సొంతిల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఒకేసారి 1920 మంది లబ్ధిదారులకు ఇళ్లు అందించడం మహోత్తర కార్యక్రమం**
**- భీమవరంలో టిడ్కో గృహాలకు సామూహిక గృహ ప్రవేశం .. ఎమ్మెల్యే అంజిబాబు**



భీమవరం, (మనసులో మాట) మార్చి 30 : ప్రతి పేదవానికి సొంతిల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన 1920 టిడ్కో గృహాలకు సోమవారం సామూహిక గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు గృహాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రతి పేదవానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా బృహత్తర గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాయని తెలిపారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన 1,920 టిడ్కో గృహాలను సామూహిక గృహప్రవేశాల ద్వారా లబ్ధిదారులకు అందజేయడం సంతోషకరమని పేర్కొన్నారు. పేదల జీవనోపాధిని మెరుగుపరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన కాలనీల్లో రేషన్, ఎల్పిజి గ్యాస్ సరఫరా వంటి మౌలిక సేవలు నిరంతరంగా అందించబడతాయని, కాలనీ వాసులు పరిశుభ్రతను కాపాడుకోవాలని సూచించారు. పొడి, తడి చెత్తను వేర్వేరుగా డస్ట్ బిన్లలో వేయాలని, కాలనీని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఇంకా గృహాలు పొందని లబ్ధిదారులకు జూన్ జూలై నెలలలోపు గృహాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న టిడ్కో గృహాలకు గృహప్రవేశాలు జరగడం ఆనందకరమన్నారు. మార్చి 2026 నాటికి 1920 ఇళ్లను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. పాలకొల్లు, తాడేపల్లిగూడెం నియోజక వర్గాలలో కూడా గృహాల పంపిణీ జరుగుతుందన్నారు. కాలనీలో డ్రైనేజీ, విద్యుత్, చెత్త సేకరణ వంటి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఫిర్యాదు రిజిస్టర్ ఏర్పాటు చేసినట్లు, అందులో నమోదు చేసిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం గాంధీనగర్ 7వ వార్డు లెప్రసీ కాలనీలో పీఎంఏవై 2.0 పథకం కింద నిర్మించిన గృహాలను ప్రారంభించి లబ్ధిదారులకు గృహాలను అందజేశారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఆర్డీవో కె ప్రవీణ్ కుమార్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు, లబ్ధిదారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇక ఇంటి ముంగిటకే రైతు బజార్




**కాకినాడ (మనసులో మాట) మార్చి 30..** డిజి రైతుబజార్'తో రైతు బజారు రేట్లకే డోర్ డెలివరీ ప్రారంభం రైతు నుంచి వినియోగదారునికి నేరుగా సరఫరా పట్టణ వినియోగదారులకు కొత్త సౌకర్యం సాంప్రదాయ రైతుబజార్ వ్యవస్థను డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌తో అనుసంధానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న సేవలను ప్రారంభించింది. డిజి రైతుబజార్' పేరుతో అందుబాటులోకి తీసుకువచ్చిన డి ఐ జి ఐ రైతు బజార్ యాప్, వెబ్‌సైట్ ద్వారా https://digirythubazaarap.com Android/iOS దిని ద్వారా వినియోగదారులు ఇప్పుడు కూరగాయలు, పండ్లు, పూలు, నిత్యావసరాలను ఇంటికే తెప్పించుకునే సౌకర్యం పొందుతున్నారు. రైతు నుంచి నేరుగా వినియోగదారునికి సరఫరా జరిగే విధంగా ఈ వ్యవస్థను రూపకల్పన చేయడం విశేషం. డి ఐ జి ఐ రైతు బజార్ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నమోదు పూర్తిచేసిన వినియోగదారులు తమకు అవసరమైన ఉత్పత్తులను ఎంపిక చేసుకుని ఆన్‌లైన్‌లో ఆర్డర్ ఇవ్వవచ్చు. సమీప రైతుబజార్ నుంచి సరుకులను సేకరించి నేరుగా ఇంటికే డెలివరీ చేసే విధానాన్ని అమలు చేస్తున్నారు. దీంతో మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, సరసమైన ధరలకు తాజా ఉత్పత్తులు అందే అవకాశం కలుగుతోంది. ప్రస్తుతం కాకినాడ ఆర్టీసీ రైతుబజార్‌లో ఈ సేవలను ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. అదేవిధంగా విశాఖపట్నంలో 11 రైతుబజార్లు, విజయవాడ, గుంటూరులో ఒక్కొక్క కేంద్రం ద్వారా సేవలు అందిస్తున్నారు. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతుబజార్లకు ఈ సేవలను విస్తరించే ప్రణాళికను మార్కెటింగ్ శాఖ రూపొందించింది. ఏపీ మార్కెటింగ్ శాఖతో పాటు ప్రైవేట్ టెక్నాలజీ భాగస్వామి 'మాచిట్' సంస్థ ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు లాజిస్టిక్స్, డిజిటల్ ట్రాకింగ్ వంటి అంశాలను సమన్వయం చేస్తున్నారు.

వినియోగదారులకు సౌలభ్యం రైతులకు లాభం.. పట్టణ ప్రాంతాల్లో వేగవంతమైన జీవనశైలిలో మార్కెట్‌కు వెళ్లే సమయం లేని వినియోగదారులకు ఈ యాప్ పెద్ద ఉపశమనం కలిగిస్తోంది. మరోవైపు రైతులకు నేరుగా మార్కెట్లో లభించడం ద్వారా మెరుగైన ధరలు అందే అవకాశం ఉంది. డిజిటల్ వాణిజ్యం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ మార్కెటింగ్‌ను సాంకేతికతతో అనుసంధానించడం కీలక పరిణామంగా భావించాలి. సరఫరా గొలుసులో పారదర్శకత పెరగడం, ధరల నియంత్రణ సాధ్యం కావడం, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి రావడం ఈ విధానం ప్రధాన ప్రయోజనాలు. అయితే డెలివరీ వ్యవస్థ సమర్థత, నిల్వ సదుపాయాలు, డి ఐ డి జి రైతు బజార్ యాప్ వినియోగంపై అవగాహన వంటి అంశాల కచ్చితంగా ఉంటే వినియోగదారులకు ఇది ఒక చక్కటి అవకాశంగా లభించనుంది.అందరికీ ఉపయోగకరంగా డిజీ రైతు బజార్ యాప్ అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. వినియోగదారులతో పాటు రైతులకు సౌకర్యవంతమైన సేవలు అందనున్నాయి. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు నిజాయితీ ధరలతో సురక్షితమైన పరిశుభ్రమైన కూరగాయలు అందించడం జరుగుతుంది. రైతులకు కూడా ఇది ఎంతో లాభదాయకంగా ఉండనుంది.

# ట్రావెల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్



**కాజులూరు (మనసులో మాట) మార్చి 30..** ట్రావెల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు గొల్లపాలెం తెలిపారు .సోమవారం గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గొల్లపాలెం నుండి హైదరాబాద్ వెళ్తున్న పలు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ గొల్లపాలెం ప్రాంతంలో ట్రావెల్స్ బస్సుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎస్సై మోహన్ కుమార్ చేపట్టిన స్పెషల్ డ్రైవ్ మంచి ఫలితాలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.. ప్రయాణికుల ప్రాణ భద్రతను ప్రధానంగా తీసుకుని ఆయన బస్సుల రికార్డులను సమగ్రంగా పరిశీలించడం, డ్రైవర్లు మరియు యాజమాన్యానికి అవసరమైన సూచనలు చేసేమన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సులు, పర్మిట్లు వంటి కీలక పత్రాలను పరిశీలించారు. చాలా సందర్భాల్లో చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని గుర్తుచేస్తూ, ఎస్సై మోహన్ కుమార్ కఠినంగా వ్యవహరించడం ద్వారా బాధ్యతాయుతమైన వాతావరణాన్ని సృష్టించారు. అలాగే, డ్రైవర్లకు రాత్రి వేళల్లో జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని, వేగ నియంత్రణ పాటించాలని, అలసటతో డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. ప్రయాణికుల భద్రతలో డ్రైవర్ పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. అవసరమైన చోట్ల హెచ్చరికలు జారీ చేసి, నియమాలు పాటించని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి చర్యలు రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయనీ తెలిపారు.. ట్రావెల్స్ యాజమాన్యాలు కూడా పోలీసుల సూచనలను గౌరవించి, తమ వాహనాలను సక్రమంగా నిర్వహించాలనీ. ప్రజలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం కోసం పోలీస్ శాఖ చేస్తున్న కృషికి ప్రయాణికులు సహకరించాలన్నారు. తనిఖీల్లో వీరబాబు శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీ4 ఉత్తమ సేవలకు ఉత్తమ మార్గదర్శి అవార్డు




**కోటనందూరు (మనసులో మాట) మార్చి 30..** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్ పి4 ద్వారా ఎంతోమంది దారిద్ర రేఖకు దిగువున ఉన్న పేదలను గుర్తించి వారికి సేవలు అందించి సమాజంలో ఉన్నత స్థాయికి తీసుకు వస్తున్న చాలా మంది ప్రముఖులలో కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కోటనందూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు ఒకరు. ఈయన చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వము ఉత్తమ మార్గదర్శి అవార్డుకు ఎంపిక చేసింది. నర్సీపట్నం నియోజకవర్గంలో 4గురు కు ఈ అవార్డులు లభించాయి. కేజీబీవీ పాఠశాలలో 70 బెంచీలు ఏర్పాటు, పెద్ద బొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ లో ఆర్వో ప్లాంట్, దివ్యాంగులకు సహాయక పరికరాలు, విద్యార్థులకు కిట్లు, 200 మంది పేదలకు దుప్పట్లు మరియు సామాజిక సంక్షేమ విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నందుకు ఈ అవార్డు వరించింది. ఈరోజు నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆర్డిఓ వి.వి. రమణ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన సూర్యచంద్ర చేతుల మీదుగా మార్గదర్శి బంగారు కుటుంబం 10-20 స్వర్ణాంధ్ర 2047 ప్రశంసా పత్రము అందించి సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడంలో నిజమైన ఆనందం ఉన్నదని, యువత ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేసి పేదలను సమాజంలో పైకి తీసుకురావాలని తెలియజేశారు. నన్ను గుర్తించి ఈ అవార్డు రావడానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కృష్ణారావుకు ఈ అవార్డు రావడం పట్ల పలువురు ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం తాహసిల్దార్ ఎల్ రామారావు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పిటిసి రమణమ్మ,మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే విప్లవాత్మక కార్యక్రమం పి-ఫోర్

**- రాష్ట్రంలో జీరో పావర్టీ లక్ష్య సాధన దిశగా ప్రభుత్వ కృషి**
**- జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**భీమవరం, (మనసులో మాట) మార్చి 30 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-ఫోర్ కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా తొలి వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం భీమవరం త్యాగరాజ్ భవన్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, పి-ఫోర్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే విప్లవాత్మక చర్యగా అభివర్ణించారు. సమాజంలోని అట్టడుగు, మధ్య తరగతి పేదవారిని గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆర్థిక అసమానతలను తగ్గించి బలహీన వర్గాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జిల్లాలో 49,118 బంగారు కుటుంబాలు గుర్తించబడగా, వాటిలో 22,762 కుటుంబాలను 2,331 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని తెలిపారు. సంపన్నులు, పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతూ తమ సామాజిక బాధ్యతను చాటుతున్నారని పేర్కొన్నారు. ఎన్నారైలు కూడా ముందుకు వచ్చి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ, ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్పొరేట్ సంస్థలు సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్నాయని, పి-ఫోర్ కార్యక్రమంలో వినియోగించే ప్రతి రూపాయికి సమగ్ర రికార్డులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని అధికారులను సూచించారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముందుచూపుతో ఈ పి-ఫోర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. పింఛన్లు, తల్లికి వందనం, రైతు భరోసా వంటి పథకాలతో పాటు మార్గదర్శకుల సహకారంతో పేదలకు మరింత చేయూత అందుతోందన్నారు. జిల్లాలో మరింత మంది మార్గదర్శకులు ముందుకు రావాలని కోరారు.

భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర2047 లక్ష్య సాధనలో భాగంగా పి-ఫోర్ కార్యక్రమం కీలకమని తెలిపారు. ఒక వ్యక్తి మరొకరికి చేసే ఆర్థిక సహాయం మొత్తం ఈ కార్యక్రమంలో భాగమేనని పేర్కొన్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పశుసంవర్థకశాఖ వెన్నెముక లాంటిది ఎమ్మెల్యే గిడ్డి



**అమలాపురం (మనసులోమాట) మార్చి30..** గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పాడి పరిశ్రమ వెన్నెముక లాంటిదని పీ గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి గన్నవరం మండలం రాజుల పాలెం గ్రామం వద్ద నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని పాడి రైతుల జీవనోపాధికి పశువుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదన్నారు. ఈ పశువైద్య శిబిరం ద్వారా పశువులకు ఉచిత వైద్య సేవలు, వ్యాక్సినేషన్ ద్వారా పశువుల కు శోకే వ్యాధుల నివారణ కోసం రైతులకు ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గా పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు అచ్చెన్నాయుడు మార్గదర్శకత్వంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు జనసైనికులు, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి ఉపాధ్యాయులకు భాగవత గ్రంథ వితరణ



**గోకవరం (మనసులో మాట), మార్చి 30 :** సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో సుప్రసిద్ధ విద్యా కేంద్రం జ్ఞాన సరస్వతి పాఠశాల ఉపాధ్యాయులకు భాగవత గ్రంథ వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబు మాట్లాడుతూ ప్రస్తుత మానవ సమాజంలో విద్యావంతుల, విద్యాధికుల సంఖ్య వృద్ధి చెందుతున్నప్పటికీ దానికి సమాంతరంగా నేరాలు, గోరాలు, మోసాలు, కుట్రలు, అన్యాయాలు, యుద్దాల సంఖ్య కూడా పెరుగుతుందని దీనికి అంతాటికి ఆధ్యాత్మిక స్పర్శ లేని మెటీరియల్ విద్యా విధానం మాత్రమేనన్నారు. ఎప్పుడైతే లౌకిక విద్యతో పాటుగా ధార్మిక విలువలతో కూడిన ఆధ్యాత్మిక విద్యను మేళవించి విద్యార్థులకు బోధిస్తారో అప్పుడు సమాజంలో మేధావులతో పాటుగా మహాత్ములు కూడా ఉద్భవిస్తారని అన్నారు. దీనిని సాధించాలి అనే లక్ష్యంతోనే విద్యా వ్యవస్థకు మూల స్తంభాలైన ఉపాధ్యాయులకు ఆధ్యాత్మిక గ్రంథాలు వితరణ కార్యక్రమాన్ని లక్షలాది రూపాయలు వెచ్చించి సూర్య పీఠం స్థలదాత అక్షింతల రాజా రాణి దంపతుల ఆర్థిక సహాయంతో చేపట్టామన్నారు. సహకరించిన జ్ఞాన సరస్వతి స్కూల్ చైర్మన్ కంచర్ల ప్రకాష్ , ఫౌండర్ డైరెక్టర్ బొడ్డేటి సురేష్ కి ట్రస్ట్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోసపాటి సుబ్బారావు, పిల్లంగోరు పాపారావు, నంగినీడి రాంబాబు, దేవిశెట్టి చక్రరావు తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప



ధాన్యం దోచుకుంటున్న వారిపై

# క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

## - పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

సర్వేపల్లి మనసులో మాట ( మార్చి 30)ధాన్యం దోచుకుంటున్నా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా సూచించారు. తోటపల్లి గూడూరు మండలం పేడూరు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి సోమవారం పర్యటించారు. రైతుల్ని మోసం చేయాలంటే వణుకు పుట్టాలని పుట్టికి 950 కిలోల వరకు తీసుకోవడం దుర్మార్గం మిల్లర్లు, దళారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే రైతు మరింత నష్టపోతారనీ మంత్రికి చూసించారు.

**ప్రతి రైతుకు కనీస మద్దతు ధర లభించాలి..**

30)గోతాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచడంతో పాటు ట్రాక్టర్లకు జీపీఎస్ నిబంధన తొలగించాలని సర్వేపల్లి నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కోరిన



సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని, వరికోతలను పరిశీలించడంతో పాటు రైతులతో మాట్లాడిన మంత్రి మనోహర్ పేదూరు పర్యటనతో



పాటు కలెక్టరేట్ లో జరిగిన సమీక్షలోనూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, చేపట్టాల్సిన చర్యలను మంత్రులు మనోహర్, రామనారాయణ రెడ్డి, కలెక్టర్ హిమాన్షుశుక్లా దృష్టికి తెచ్చిన సోమిరెడ్డి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని వ్యాపారులు, దళారులు దోచుకోవడం దుర్మార్గం ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయకపోతే రైతు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని దళారులు రైతుల దగ్గర తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎం.ఎస్.పీకి అమ్ముకుంటున్నారు ప్రభుత్వం 24 గంటల్లోనే రైతులకు నగదు చెల్లిస్తామని ప్రకటించినప్పటికీ..ధాన్యం కొనుగోలు చేసిన 2, 3 గంటల్లోనే నగదు జమవుతోందన్నారు. పుట్టి అంటే 860 కిలోలుగా దశాబ్దాలుగా ప్రామాణికం కొనసాగుతోంది..నెమ్ము ఉంటే 20, 30 కిలోలు అదనంగా తీసుకుంటే సరే..కానీ 100 కిలోలు ఎందుకివ్వాలి. రైతుల వద్ద అక్రమంగా అదనంగా ధాన్యం దోచుకుంటున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. గోతాల కొరత లేకండా చూడాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉంది..ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే గోతాలు అందుబాటులో ఉంచాలి. ధాన్యం తీసుకెళ్లే ట్రాక్టర్లకు జీపీఎస్ నిబంధన నుంచి మినహాయింపు ఇవ్వాలి కలెక్టర్ హిమాన్షు శుక్లా, జేసీ వెంకటేశ్వర్లు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.




# ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కు రాక

## - ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేయనున్న సీఎం

## - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు బ్యూరో, మనసులో మాట (మార్చి 30):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 01వ తేదీన నెల్లూరు జిల్లాలోని వింజమూరు మండలంలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 01వ తేదీ (బుధవారం) ఉదయం 10.00 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామంలోని నివాసం వద్ద హెలిప్యాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి, ఉదయం 11.00 గంటలకు వింజమూరులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 11.10 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి 11.15 గంటలకు వింజమూరు నార్త్ ఎస్సీ కాలనీలో నిర్వహించే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. 11.35 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 11.37 గంటలకు పాతూరు చెరువు బండకు చేరుకుని లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడతారు. మధ్యాహ్నం 12.00 గంటలకు ప్రజా వేదిక వద్ద నిర్వహించే సమావేశంలో పాల్గొని, మధ్యాహ్నం 1.40 గంటల వరకు కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 1.40 నుండి 2.10 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. మధ్యాహ్నం 2.10 గంటలకు బయలుదేరి 2.15 గంటలకు కేడర్ సమావేశ వేదికకు చేరుకుని, 2.15 నుండి 3.45 గంటల వరకు సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 3.55 గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకుని హెలికాప్టర్ ద్వారా కడపజిల్లా ఒంటిమిట్ట కు బయలుదేరి వెళ్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



ఏప్రిల్ 1వ తేదీన ఆరోగ్యశాఖ మంత్రి

# సత్య కుమార్ యాదవ్ ధర్మవరం రాక

## - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

**ధర్మవరం మార్చి 30 (మనసులో మాట)..** ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఏప్రిల్ 1వ తేదీ బుధవారం ధర్మవరం కు రానున్నారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. వారు మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు పుట్టపర్తి కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాల్లో ఏర్పాటుచేసిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో పాల్గొంటారని, తదుపరి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. కావున ప్రజలు తమ సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సొంతింటి కల సాకారానికి ప్రభుత్వం కృషి

## - 2029 నాటికి అర్హులందరికీ సొంత ఇళ్ళు

## - రెండో విడత గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో భవాని



**పలమనేరు మార్చి 30( మనసులో మాట) :** పేదల సొంతింటి సాకారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పలమనేరు ఆర్డిఓ మరియు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ భవాని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా పలమనేరు మున్సిపల్ పరిధిలోని గడ్డురు రోడ్డులో నిర్మించిన ఓ ఇంటిని ఆమె అధికారులతో కలిసి ప్రారంభించి గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... 2029 నాటికి రాష్ట్రంలోని అర్హులందరికీ సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేదలు ఈ పథకానికి అర్హులుగా వర్తిస్తారని ఆమె సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని ఆమె కోరారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఇంటిని ఆమె ప్రారంభించి లబ్ధిదారులచే గృహప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కుట్టి,గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడు, నాగరాజు,కిరణ్, బిఆర్సి కుమార్, నదీమ్, మురళీకృష్ణ, వీరప్ప, జగా ప్రభాకర్, కోటి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి

## నెల్లూరు రూరల్ మండల రైతులను రైస్ మిల్లర్లు, దళారుల దోపిడీ నుంచి కాపాడాలి - సిపిఐ

**నెల్లూరు బ్యూరో, మనసులో మాట (మార్చి 30):** నెల్లూరు రూరల్ మండల పరిధిలోని గ్రామాలలో వరి రైతులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర దక్కక తీవ్ర నష్టపోతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నెల్లూరు రూరల్ మండల సహాయ కార్యదర్శి వై. ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు, నెల్లూరు రూరల్ మండలంలోని కందమూరు, ములముడి, సౌత్ మోపూరు గ్రామాలలో పర్యటించిన వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ!



రైతు ఏడాది పొడవునా అప్పులు చేసి, ఎరువులు, విత్తనాలు, కూలీ ఖర్చులు, నీటి వ్యయం భరించి పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (మీస్రా) కూడా నేలమీద అమలు కాకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం రైతుకు మద్దతు ధర అందిస్తామని చెబుతున్నప్పటికీ, వాస్తవంగా గ్రామీణ స్థాయిలో రైతు చేతికి పూర్తి ధర చేరడం లేదని పేర్కొన్నారు.. నెల్లూరు రూరల్ మండలంలోని అనేక గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు సక్రమంగా అందుబాటులో లేకపోవడం, ధాన్యం కొనుగోలులో ఆలస్యం, గన్నీ సంచుల కొరత, తూకంలో అవకతవకలు, తేమ శాతం పేరుతో అన్యాయ కోతలు, చెల్లింపుల్లో జాప్యం వంటి సమస్యలతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

అలాగే కొన్ని గ్రామాలలో అధికారుల పర్యవేక్షణ పూర్తిగా బలహీనంగా ఉందని, ఫీల్డ్ స్థాయిలో సంబంధిత అధికారులు నిరంతర తనిఖీలు చేయకపోవడంతో రైస్ మిల్లర్లు, మధ్యవర్తులు (దళారులు) రైతులను దోచుకునే పరిస్థితి ఏర్పడిందని ,

రైస్ మిల్లర్లు రైతు ధాన్యాన్ని కొనుగోలు చేసే సమయంలో తేమ ఎక్కువగా ఉంది, నాణ్యత తక్కువగా ఉంది, బరువు తేడా ఉంది. అనే పేర్లతో క్వింటాల్‌కు వందల రూపాయలు కోత విధిస్తున్నారని, రైతుకు నిల్వ సౌకర్యం లేకపోవడం, అప్పుల ఒత్తిడి ఉండటంతో చివరికి తక్కువ ధరకు అమ్ముకునేలా రైతును బలవంతం చేస్తున్నారని అన్నారు.

ఇక ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద సమయానికి కొనుగోలు జరగకపోవడం, వెంటనే చెల్లింపులు లేకపోవడం వల్ల రైతులు దళారుల వైపు వెళ్లాల్సి వస్తోందని, దళారులు రైతు వద్ద నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి మిల్లులకు అధిక ధరకు అమ్ముతూ రైతు కష్టాన్ని లాభంగా మార్చుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సిపిఐ నెల్లూరు రూరల్ మండల సహాయ కార్యదర్శి వై. ఆదినారాయణ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే క్రింది చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు:

నెల్లూరు రూరల్ మండలంలోని అన్ని గ్రామాలలో వరి కొనుగోలు పరిస్థితిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలి.

ప్రతి కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక అధికారిని నియమించి రోజువారీ పర్యవేక్షణ చేయాలి.

ప్రభుత్వం ప్రకటించిన మీస్రా కంటే ఒక్క రూపాయి తక్కువకూ రైతు ధాన్యాన్ని కొనకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.

రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వెంటనే కేసులు నమోదు చేయాలి.

తేమ, తూకం, కటింగ్ పేర్లతో జరుగుతున్న అక్రమాలపై విజిలెన్స్ తనిఖీలు నిర్వహించాలి.

ధాన్యం ఇచ్చిన 48 గంటల్లోపు రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ చేయాలి.

గన్నీ సంచులు, తార్పాలిన్లు, తూకం యంత్రాలు, నిల్వ షెడ్లు తక్షణం అందుబాటులో ఉంచాలి.

ప్రతి గ్రామంలో రైతు ఫిర్యాదులు స్వీకరించే ప్రత్యేక హెల్ప్‌లైన్, ఫిర్యాదు కేంద్రం ఏర్పాటు చేయాలి.

అధికారుల పర్యవేక్షణ బలహీనంగా ఉన్న గ్రామాలను గుర్తించి ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి.

రైతు వద్ద నుంచే నేరుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పారదర్శక వ్యవస్థ అమలు చేయాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, రైస్ మిల్లర్లు దళారుల దోపిడీని అరికట్టాలని, లేకపోతే రైతులతో కలిసి "సిపిఐ"ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు, పి.లీల మోహన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, పముజుల హరి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజగోపాల్, సౌత్ మోపూరు ఉప సర్పంచ్ చల్ల నరసయ్య, చేనేత కార్మిక సంఘం నాయకులు మన్నెం రాంబాబు, దండు శేషయ్య వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు .

# పేదల సొంతింటి కల సాకారం

## - కడపలో ఘనంగా టిడ్కో గృహాల పంపిణీ..



**కడప, మనసులో మాట (మార్చి 30):** కడప నగరంలోని లక్ష్మీ నగర్‌లో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ , ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్ప మాధవి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డెప్ప శ్రీనివాసరెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన టిడ్కో ఇళ్లను, మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని మౌలిక వసతులతో పూర్తి చేసి పేదలకు అందజేయడం సంతోషంగా ఉంది. ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ధ్యేయం. లబ్ధిదారులు అందరూ తమ స్వంత ఇళ్లలో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాము అని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు స్వయంగా పట్టాలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్, యూనిట్, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పాల్గొన్నారు.



# రిషి విద్యాలయ విజయగాథ

## - మోక్షిత కి గిన్నిస్ రికార్డు




**ధర్మవరం మార్చి 30 (మనసులో మాట)..** హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన లో రిషి విద్యాలయ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని మోక్షిత కూచిపూడి నృత్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికేట్ సాధించింది అని డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ"మోక్షిత కృషి, నిబద్ధత ప్రశంసనీయం" అని అన్నారు. ప్రిన్సిపాల్ గోపీనాథ్ మాట్లాడుతూ, "రిషి విద్యాలయ విద్యార్థులకు చదువుతో పాటు వారి ప్రతిభను, నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుంది అని తెలిపారు. మోక్షిత విజయం మా పాఠశాలకు గర్వకారణం" అనితెలిపారు. సీఏఓ రవీంద్ర మాట్లాడుతూ, ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది" అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి మాట్లాడుతూ, క్రమశిక్షణ , పట్టుదల వల్లే ఈ స్థాయి సాధ్యమైంది" అని అభినందించారు. ఏఓ రంగారెడ్డి ఉపాధ్యాయులు మోక్షిత ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పాత బస్టాండును సందర్శించిన ఎమ్మెల్యే. నంద్యాల వరదరాజుల రెడ్డి

**కడప, మనసులో మాట (మార్చి 30):** ప్రొద్దుటూరు పాత బస్టాండ్ నందు ఉన్న కార్ల స్టాండును ఖాళీ చేయించి కార్లు బాడుగలకు పెట్టుకున్న వారు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో వారికి వేరే చోట కార్లు పెట్టుకోవటానికి స్థలం కేటాయించి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి. ప్రజల వినతుల మేరకు ప్రొద్దుటూరు పట్టణం కొర్రపాడు రోడ్డులో పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయనే నేపథ్యంలో 3 రోజుల కిందట మున్సిపల్ కార్యాలయం నందు అధికారులతో సమావేశమై కేవలం 2 రోజుల గడువులోనే పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్యను



పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి.నేడు పాత బస్టాండ్ ను సందర్శించి బస్సులు ఒక వైపు నుండి రావడానికి ఒక వైపు నుండి పోవడానికి మార్గాలు సిద్ధంచేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో =&దీ ణజు నరసింహులు,=ుజ ణవీ గంగాధర్,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,ఇవి సుధాకర్ రెడ్డి,కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు,పార్లమెంట్ కార్యదర్శి తలారి పుల్లయ్య,మాజీ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి,మార్తల గురివి రెడ్డి,బచ్చుల ప్రతాప్,తలారి రమేష్,రమణ, సంజీవ నగర్ నాగరాజు, పరమేష్, రవి, తిరుమలనాథ్,సాకం నాగేశ్వర్ రెడ్డి, దోడియం సుబ్బారెడ్డి, సుదర్శన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## ప్రైవేటు టీచర్లను అడ్మిషన్ల పేరుతో ఇంటింటికి తిప్పుతున్న కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ, చైతన్య

# యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి

### - డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్

**కడప, మనసులో (మార్చి 30):** కడప జిల్లా లో కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ,చైతన్య విద్యా సంస్థలు అడ్మిషన్ల పేరుతో అందులో పని చేస్తున్న ప్రైవేటు టీచర్లను ఇబ్బందులు ఎదుట వేధిస్తున్న యాజమాన్యాల పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రైవేటు టీచర్లు ను కార్పొరేట్ విద్యా సంస్థలు బానిసలుగా చూస్తున్నారని అన్నారు.ఇంటర్ పరీక్షలు ముగిసాయి అని, పదవ తరగతి పరీక్షలు ముగియక ముందే ప్రైవేటు టీచర్ల మెడపై కత్తి లాగా అడ్మిషన్ల ఒత్తిడి తెస్తున్నారని అన్నారు.వేసవిలో ఎండలు విపరీతంగా ఉంటే వారి ఆరోగ్యాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా అడ్మిషన్ల కోసం ఇంటింటికి తిప్పుతున్నారని టార్గెట్ లు పెడుతున్నారని అన్నారు.అడ్మిషన్లు తీసుకురాకపోతే వచ్చే విద్యా సంవత్సరం ఉద్యోగం ఉండదని,జీతం ఇవ్వమని ఇంక్రిమెంట్ పెంచమని బెదిరిస్తున్నారని అన్నారు.కార్పొరేట్ విద్యా సంస్థ ల ఒత్తిడికి రాష్ట్రంలో ప్రైవేటు టీచర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు.బి. ఎడ్,పిజి వంటి చదువులు చదివిన యువత ఉద్యోగాలు లేక బ్రతుకుదెరువు కోసం కడుపు కుటికోసం ప్రైవేటు,కార్పొరేట్ విద్యా సంస్థలలో నిరుద్యోగ యువత చేరుతున్నారని అన్నారు.ప్రభుత్వం ప్రైవేటు టీచర్ల కు ఉద్యోగ భద్రత కోసం చట్టం తేవాలని అన్నారు.ప్రైవేటు టీచర్ల కృషితో ర్యాంకులు సాధించి లక్షలు ఆర్జిస్తున్న యాజమాన్యాలు అందులో పని చేస్తున్న వారికి చాలి చాలని జీతాలు ఇస్తున్నారని అన్నారు.అధికారులు ప్రైవేటు టీచర్ల పై ఒత్తిడి తగ్గించాలని అడ్మిషన్ల పేరుతో వేధిస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలు నారాయణ,చైతన్య యాజమాన్యాల పై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని చర్యలు తీసుకోవాలని లేకుంటే విద్యా సంస్థల ముందు నిరుద్యోగుల తో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## గొట్లూరులో విషాదం బావిలో పడి బాలుడు మృతి




**ధర్మవరం మార్చి 30 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చింతలపల్లి వెంకి (12) అనే బాలుడు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే చింతలపల్లి నారాయణ స్వామి కుమారుడు వెంకి ధర్మవరం పట్టణంలోని ఋషి స్కూల్‌లో 6వ తరగతి చదువుతూ, అక్కడి హాస్టల్‌లో నివసిస్తున్నాడు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఇంటికి వచ్చిన వెంకి, ఆదివారం (29-03-2026) మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఆడుకోవడానికి బయటకు వెళ్లాడు.ఈ క్రమంలో గ్రామం బయట ఉన్న బావి వద్దకు వెళ్లిన బాలుడు అనుకోకుండా బావిలో పడిపోయాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు.సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అక్కడికి చేరుకుని బాలుడిని బయటకు తీసినప్పటికీ అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిసింది.ఈ ఘటనపై ధర్మవరం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషయాన్ని ఎస్సై రాజశేఖర్ వెల్లడించారు.బాలుడి మృతి కుటుంబంలో విషాదాన్ని నింపగా, గ్రామంలో శోకసంద్రం నెలకొంది.

# డవలూరు లో జంట హత్యలు





**నెల్లూరు బ్యూరో, మనసులో (మార్చి 30):** నెల్లూరు జిల్లా రూరల్ సబ్‌డివిజన్ పరిధిలోని కొదవలూరు మండలం గండవరం గ్రామంలో జరిగిన హత్యా ఘటనపై సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ డాక్టర్ . అజిత వేజెండ్ల గారు అడిషనల్ ఎస్పీ సి హెచ్ సౌజన్య రూరల్ డి ఎస్పి ఘట్టమననేని శ్రీనివాస రావు ఎస్ బి డి ఎస్పి ఏ శ్రీనివాసరావు గార్లతో ఘటనా స్థలాన్ని విజిట్ చేయడం జరిగింది. ఘటనాస్థలానికి చేరుకున్న వెంటనే అప్పటికే అక్కడ ఉన్న క్లూస్ టీమ్స్ మరియు డాగ్ స్క్వాడ్‌కు సాక్ష్యాల సేకరణపై తగిన ఆదేశాలు జారీ చేశారు. క్రైమ్ సీన్‌ను సమన్వయంతో నిర్వహిస్తూ, ప్రతి అంశాన్ని శాస్త్రీయ పద్ధతిలో పరిశీలించి సాక్ష్యాలను సేకరించాలని సూచించారు. ఈ హత్యా ఘటనపై వేగవంతమైన దర్యాప్తు చేపట్టేందుకు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కొడవలూరు ఇన్స్పెక్టర్ శ్రీ దుగ్గాప్రసాద్, బుచ్చి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ మాతంగి శ్రీనివాసరావు నెల్లూరు రూరల్ సీఐ శ్రీ వేణు, పొదలకూరు సీఐ శ్రీ జి .వెంకట్రావు మరియు కావలి రూరల్ పి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక టీంలు హంతకుల కోసం గాలింపు చర్యలు ప్రారంభించాయి. పోలీసులు కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యులను పరామర్శించి పోలీస్ తీసుకొంటున్న సత్వర చర్యలు గురించి తెలిపారు.

# ధర్మవరం పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనలపై ఆందోళన




**ధర్మవరం మార్చి 30 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా యువతలో నిర్లక్ష్య ధోరణి అధికమవుతుండటంతో రోడ్డు ప్రమాదాలు పెరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేటి తరం యువతలో అతివేగంగా వాహనం నడపడం ఒక స్టేటస్ సింబల్‌గా మారింది. ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకుండా వేగంగా దూసుకుపోవడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లు వినియోగించడం, బిగ్గరగా సంగీతం వింటూ ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. చిన్న పొరపాటు జరిగినా నియంత్రణ కోల్పోయి ప్రాణ నష్టం సంభవించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.అజాగ్రత్త కారణంగా అనేక కుటుంబాలు తీరని నష్టాన్ని ఎదుర్కొంటున్నాయి. వేగం ఇచ్చే కిక్కు కంటే, ఆ వేగం వల్ల కలిగే నష్టం ఎంతో భయంకరమని ఇటీవలి ప్రమాదాలు హెచ్చరిస్తున్నాయి. రోడ్ల పరిస్థితి ఒక కారణమైతే, వాహనదారుల నిర్లక్ష్యం ప్రధాన కారణంగా నిలుస్తోంది. పట్టణంలో వాహనాల సంఖ్య పెరిగినా, రహదారుల విస్తరణ జరగకపోవడం కూడా సమస్యను మరింత తీవ్రమవుతోంది.ఇక ట్రాఫిక్ నియంత్రణలో పోలీసుల నిర్లక్ష్యం కూడా స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం, సాయంత్రం మాత్రమే కొద్దిసేపు ట్రాఫిక్ నియంత్రణ నిర్వహించి, అనంతరం తమ పనులకు వెళ్లిపోతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.ప్రధాన కూడళ్లలో నిరంతర ట్రాఫిక్ పర్యవేక్షణ లేకపోవడం వల్ల పరిస్థితి అదుపు తప్పుతోందని అంటున్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచిస్తున్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, అతివేగాన్ని నియంత్రించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని అవగాహన కల్పిస్తున్నారు.రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు విజ్ఞప్తి చేస్తున్నారు.అయితే ఇప్పటికైనా ధర్మవరం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణను కట్టుదిట్టంగా అమలు చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలకు రాష్ట్ర స్థాయి స్వర్ణాంధ్ర పి.4 అవార్డుకు రోప్స్ సంస్థ ఎంపిక




**పలమనేరు మార్చి30 ( మనసులో మాట):** చిత్తూరు ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా రోప్స్ సంస్థ చైర్మన్ డాక్టర్.ధనశేఖరన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి అవార్డును రోప్స్ చైర్మన్ కి అందజేశారు.ఈ సందర్భంగా పి 4 (జీరో పోవేర్టీ ) మొదటి వార్షికోత్సవాన్నిపురస్కరించుకుని, పలమనేరు నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పలమనేరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి శ్రీదేవి పాల్గొని పి 4 కార్యక్రమంలో భాగంగా రోప్స్ సంస్థ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలకు అభినందనలు తెలిపారు.రోప్స్ సంస్థ తరపున మేనేజర్ డాక్టర్. పౌలు రాజ్ పాల్గొని పలమనేరు, కుప్పం నియోజకవర్గంలోని 4 మండలాల్లోని యానాది గిరిజన గ్రామాలలో విద్యా, వైద్య, సామాజిక,ఆర్థిక అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి మాట్లాడారు..... పి 4 వార్షికోత్సవం సందర్భంగా 12 మంది నిరుపేద,ఒంటరి యానాది గిరిజన మహిళలకు ఒక్కొక్కరికి 25 కిలోల చొప్పున బియ్యం, కందిపప్పు, వంట నూనె, పంచదార, రాగి పిండి, శనగలు కలిగిన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అదనంగా, 60 మంది నిరుపేద యానాది గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు, యానాది గిరిజన గ్రామాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు ఐదు చాపలు, వృద్ధ మహిళలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పలమనేరు కమీషనర్ రమణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ దిలీప్, మండలాల అభివృద్ధి అధికారుల తోపాటు టిడిపి, జనసేన,తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య లేకుండా చూడాలి

### - ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి



**బాలాయపల్లి (మనసు లో మాట):-** ఈ ఏడాది అధిక ఎండలు ఉన్నాయి దీంతో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 24 పంచాయతీల్లో 56 గ్రామాలలో ఎటువంటి తాగునీటి సమస్య లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేకంగా పెట్టి చర్యలు చేపట్టాలన్నారు.ఏప్రిల్ 27వ తేదీ నుంచి మే 12వ తేదీ వరకు 45 డిగ్రీల సెంటిగ్రేట్ ఉష్ణోగ్రత నమోదు అవుతుందని వాతావరణ శాఖ వెల్లడించి ఉంది కాబట్టి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ 11 గంటల లోపు పనులు పూర్తి చేసుకొని ఇళ్లల్లో ఉండాలని కోరారు. అంతేకాకుండా ఎక్కువగా అల్లని పానీయాలు తీసుకోవాలని తెలియజేశారు.చిన్న బిడ్డలు అస్వస్థకు గురైన వెంటనే దగ్గరలో ఉన్న వైద్యశాలకు తీసుకెళ్లి వైద్యం చేయించాలని చెప్పారు.మండలంలో ఉన్న ప్రతి ఒక్క అధికారి ప్రతి గ్రామాల్లో గ్రామసభల ద్వారా కానీ లేదా టామ్ టామ్ ద్వారా గాని ప్రతి ఒక్కరికి ఈ సమాచారం అందేలా ప్రత్యేకమైన చర్యలు చేపట్టాల్సిన బాధ్యత మనపై ఉందని హెచ్చరించారు.



# నూతన న్యాయవాదుల కమిటీ ఏర్పాటు

### నూతన అధ్యక్షులుగా పి. లక్ష్మీనారాయణ ఎంపిక

**ధర్మవరం మార్చి 30 (మనసులో మాట)..** పట్టణంలోని కోర్టులో గల బార్ అసోసియేషన్ కార్యాలయంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షులుగా పి.లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా కె. రామచంద్రారెడ్డి, జనరల్ సెక్రెటరీగా కె. కిషోర్ కుమార్, గ్రంథాలయ సెక్రెటరీగా నరసింహమూర్తి, కోశాధికారిగా బిల్లే రవి, సభ్యులుగా ఈ. ప్రసాద్, టి. బాబా ఫక్రుద్దీన్, పి. భార్గవి, జె. శివకుమార్, టి. వెంకటరామిరెడ్డి, పీవీ బీవీ ప్రసాద్ ఎంపికయ్యారు. అనంతరం నూతన కమిటీ వారు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. బార్ ను అభివృద్ధి బాటలో నడుపుతామని తెలిపారు. అనంతరం సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేసవి కాలంలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి

### - డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాగ్యలక్ష్మి, సిడిపిఓ జయంతి



ధర్మవరం మార్చి 30 (మనసులో మాట) వేసవికాలంలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని డాక్టర్ భాగ్యలక్ష్మి, సిడిపిఓ జయంతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాయి నగర్లో గల అంగన్వాడీ కేంద్రంలో పసిపిల్లల తల్లిదండ్రులకు వయోవృద్ధులకు ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న పిల్లలు, గర్భవతులు, వయోవృద్ధులు ఎండ సమయంలో మధ్యాహ్నం వేల అనవసరంగా బయట తిరగరాదని, రోడ్డుపై తినుబండారాలను తినరాదని, ద్రవపదార్థాలను ,నీళ్ల, మజ్జిగ, టెంకాయ నీళ్లు, ఇంటి యందు తయారు చేసుకున్న పళ్ళ రసాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. నిమ్మరసం కళ్ళు తిరగడం లాంటి సమయంలో ఓఆర్ ఎస్ ద్రవాన్ని సేవించాలని, ఓఆర్ఎస్ పాకెట్స్ అంగన్వాడీ కేంద్రములలో ఉచితంగా లభిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ఎండ సమయంలో తలకు టోపీ, గొడుగు లాంటివి , నూలు వస్త్రాలు,తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు చేసి డిపో మేనేజర్ కు ఓఆర్ఎస్ పాకెట్లను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ యూపీఎస్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత, ఎంఓ అసిస్టెంట్ అన్న లక్ష్మీనారాయణ, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాటు సారాయి తయారీదారులపై దాడి..

### ఒకరు అరెస్టు - పది లీటర్లు నాటు సారాయి స్వాధీనం.. ఎక్సైజ్ సీఐ చంద్రమణి



**ధర్మవరం మార్చి 30 (మనసులో మాట)..** అనంతపురం డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశాల మేరకు ధర్మవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ చంద్రమణి ఆధ్వర్యంలో నాటు సారాయి తయారీదారులు అమ్మకపుదారులపై దాడులు నిర్వహించారు. అనంతరం సిఐ చంద్రమణి మాట్లాడుతూ ఈ దాడుల్లో మండల పరిధిలోని నేలకోట తండా గ్రామములోని మారెమ్మ గుడి వద్ద నేలకోట తండా గ్రామానికి చెందిన వి ఆంజనేయులు నాయకులు అరెస్టు చేసి అతని వద్ద 10 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. తదుపరి కేసు నమోదు చేసి కోర్టుకు తరలించడం జరిగిందన్నారు. కోర్టు వారు రిమాండ్కు ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా నాటు సారాయి తయారుచేసిన, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా తరచుగా ఎక్సైజ్ నేరములు చేసే వ్యక్తులను పాత నేరస్తులను బైండోవర్ కేసులు కూడా నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. ఎవరైనా నాటు సారాయి తయారీదారుల గురించి గానీ అమ్మకము రవాణా చేసే వారి గురించి గానీ తెలిసిన యెడల మాకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

KANCHARLA

మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం

మంగళవారం 31 మార్చ్ 2026



# న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు!

## అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

## వామనరావు దంపతుల హత్యను గుర్తు చేసిన మంత్రి



**హైదరాబాద్, మార్చి 30 (మనుసులోమాట):**

రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లును ప్రభుత్వం తీసుకొస్తోందని మంత్రి శ్రీధర్ బాబు శాసనసభలో ప్రకటించారు. గత బీఆర్ఎస్ హయాంలో న్యాయవాదులు వామనరావు దంపతులు అత్యంత దారుణంగా హత్యకు గురైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పట్టపగలే రోడ్డుపై వారిని చంపడం సభ్య సమాజం తలదించుకునేలా చేసిందని ఆక్షేపించారు. బీఆర్ఎస్ నాయకుల ప్రోద్భలంతోనే ఆ హత్యలు జరిగాయని మంత్రి విమర్శించారు. అప్పట్లో వామనరావు కుటుంబ సభ్యులకు సరైన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘోరమైన ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకే ఈ పటిష్టమైన బిల్లును ప్రవేశపెడుతున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో హేట్ స్పీచ్ బిల్లు

## సెలెక్ట్ కమిటీకి పంపిన స్పీకర్!

### విద్వేష ప్రసంగాలకు ఇక చెక్.. 10 ఏళ్ల వరకు జైలు శిక్ష

### ప్రజాస్వామ్యానికి డెత్ వారెంట్ అన్న బీజేపీ



**హైదరాబాద్, మార్చి 30 (మనుసులోమాట):**

తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం హేట్ స్పీచ్ బిల్లును ప్రవేశపెట్టింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ బిల్లును మరింత లోతైన చర్చ కోసం సెలెక్ట్ కమిటీకి సిఫార్సు చేశారు. గత సోమవారమే రాష్ట్ర మంత్రిమండలి ఈ బిల్లుకు ఆమోదం తెలిపింది. సమాజంలో విద్వేషాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకువస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, ప్రసంగాల ద్వారా అశాంతి రేకెత్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటారు.

### కఠినమైన శిక్షలు.. భారీ జరిమానాలు

మతం, కులం, లింగం లేదా ఇతర కారణాలతో విద్వేషం రేపేవారిపై ఈ చట్టం ద్వారా ఉక్కుపాదం మోపుతారు. మొదటిసారి నేరం రుజువైతే 7 ఏళ్ల జైలు శిక్ష, 50,000 రూపాయల జరిమానా విధిస్తారు. రెండోసారి అదే నేరానికి పాల్పడితే శిక్ష 10 ఏళ్లకు పెరగడంతో పాటు 1,00,000 రూపాయల జరిమానా ఉంటుంది. ఈ నేరాలను నాన్ బెయిలబుల్‌గా పరిగణిస్తారు. మాటల ముద్రణ, ప్రచురణ లేదా ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా జరిగే సమాచార మార్పిడి కూడా ఈ చట్టం పరిధిలోకి వస్తుంది.

### అధికారులకు విశేష అధికారాలు

ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా జరిగే అసభ్యకర సమాచారాన్ని తొలగించాలని సర్వీస్ ప్రొవైడర్లను ఆదేశించే అధికారం అధికారులకు ఉంటుంది. మతం, జాతి, భాష, నివాసం వంటి అంశాల ఆధారంగా ఎవరినీ విమర్శించకూడదని ఈ బిల్లు స్పష్టం చేస్తోంది. సంఘాలు లేదా సమావేశాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే వారిపై నిఘా ఉంటుంది. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఇకపై జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందేనని ప్రభుత్వం హెచ్చరించింది. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు చేసే వారికి ఈ చట్టం హెచ్చరికగా నిలుస్తుంది.

### బీజేపీ తీవ్ర అభ్యంతరం

ఈ బిల్లు అత్యంత ప్రమాదకరమని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. ఇది కేవలం రాజకీయ కక్షసాధింపుల కోసమే తెచ్చారని ఆరోపించారు. ఆధారాలు లేకపోయినా అరెస్ట్ చేసేలా నిబంధనలు ఉన్నాయని.. ఇది ప్రజల గొంతు నొక్కడమేనని విమర్శించారు. ముఖ్యంగా సెక్షన్ 4 అనేది ప్రజాస్వామ్యానికి డెత్ వారెంట్ లాంటిదని ధ్వజమెత్తారు. హౌజ్ కమిటీ వేసి దీనిపై చర్చించాలని డిమాండ్ చేస్తూ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు.

# ఆహార కల్తీపై ఉక్కుపాదం

## ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తానన్న సీఎం

- హైడ్రా, ఈగల్ తరహాలోనే కల్తీ నిరోధానికి కొత్త విభాగం
- సన్నబియ్యం పథకానికి ఏడాది పూర్తి.. అసెంబ్లీలో ప్రజాప్రతినిధుల భోజనం
- బియ్యం మాఫియాకు చెక్ పెడతామన్న సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ , మార్చి 30 (మనుసులోమాట):**

రాష్ట్రంలో ఆహార కల్తీని అరికట్టడానికి ఒక ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే అమల్లో ఉన్న ఈగల్, హైడ్రా తరహాలోనే ఆహార కల్తీని నియంత్రించడానికి ఈ సరికొత్త విభాగం పనిచేస్తుందని తెలిపారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న కల్తీ నిరోధక చట్టాలను అధ్యయనం చేసి పటిష్టమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

### సన్నబియ్యం పథకానికి ఏడాది పూర్తి

రాష్ట్రంలోని 3.39 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేసే పథకం ప్రారంభమై ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో శాసనసభ సెంట్రల్ హాలులో ప్రజాప్రతినిధులకు సన్నబియ్యంతో భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని భోజనం చేశారు.

### బియ్యం మాఫియాకు చెక్

గతంలో రేషన్ షాపుల ద్వారా ఇచ్చిన దొడ్డుబియ్యం తినేవారు లేక అవి సన్నబియ్యంగా మారే మాఫియా చేతుల్లోకి వెళ్లేవని సీఎం తెలిపారు. అందుకే పేదలు తినగలిగేలా సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. దీనికోసం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. అడిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన చదువు, పౌష్టికాహారం అందించడమే తమ లక్ష్యమని సీఎం వివరించారు. రైతులు పంట మార్పిడి విధానాలను పాటిస్తూ వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపేలా అవగాహన కల్పిస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# 50 శాతం సీట్లు పెంచితే దక్షిణాదికి తీరని నష్టం

- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వెంటనే రాజీనామా చేయాలి
- కేసీఆర్ వల్లే నాకు గుర్తింపు.. మీడియా చిట్‌చాట్‌లో సీఎం



**హైదరాబాద్, మార్చి 30 (మనుసులోమాట):**

నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే దక్షిణ భారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యానికి దారితీస్తుందని.. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వితండవాదం చేస్తున్నారని.. ఆయనకు దక్షిణాది ప్రజలపై ప్రేమ ఉంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే తన ఉద్దేశమని.. పెంచిన తర్వాత కూడా రాష్ట్రాల మధ్య ఉన్న సీట్ల అంతరం మారకూడదని హితవు పలికారు.

సోమవారం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన ఆయన.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే తనకు మంచి గుర్తింపు వస్తోందని ఎద్దేవా చేశారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం ఎలా తెలిసిందో.. కేసీఆర్ గత వైఫల్యాల వల్లే తన ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రజలకు తెలుస్తున్నాయని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారని కొందరంటుంటే.. ఆయనను గృహ నిర్బంధం చేశారేమోనన్న అనుమానం తనకు ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ చెప్పిన దానికి.. చేసిన దానికి అసలు పొంతన లేదని విమర్శించారు. తాను రేపటి నుంచి 2 రోజుల పాటు కేరళలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని వెల్లడించారు.

### కేంద్ర నిధుల కోతపై ఆగ్రహం

కేంద్ర ప్రభుత్వం సెస్ పేరుతో భారీగా నిధులు వసూలు చేస్తూ రాష్ట్రాలకు మాత్రం కేవలం 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తోందని ముఖ్యమంత్రి మండిపడ్డారు. అది కూడా తమకు నచ్చిన రాష్ట్రాలకే ఎక్కువ కేటాయిస్తున్నారని ఆరోపించారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకంలో ఎలాంటి మార్పులు లేవని.. అది నిరంతరం కొనసాగుతుందని గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించారు. రైతులను చైతన్యపరచడంలో మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మండలిలో బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్!

- రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలపై భగ్గుమన్న విపక్షం
- మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని డిమాండ్
- పోడియంను చుట్టుముట్టిన ఎమ్మెల్సీలు.. మార్షల్స్ తో గెంటివేత
- 1 రోజు పాటు సభ నుంచి బహిష్కరణ
- తెలంగాణ చరిత్రలో మండలిలో సస్పెన్షన్ వేటు ఇదే తొలిసారి

**హైదరాబాద్, మార్చి 30 (మనుసులోమాట):**

శాసనమండలిలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అవినీతి, అక్రమాలపై భగ్గుమన్న బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటు పడింది. సభా కార్యక్రమాలను అడ్డుకుంటున్నారన్న కారణంతో కాంగ్రెస్ ప్రభుత్వం వారిని 1 రోజు పాటు సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరించింది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో శాసనమండలి సభ్యులను సస్పెండ్ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

### రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పై ఆందోళన..

అక్రమ మైనింగ్ వ్యవహారంలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పై హౌస్ కమిటీ వేయాలని, మంత్రి పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు సోమవారం మండలిలో పట్టుబట్టారు. చైర్మన్ పోడియం వద్దకు దూసుకెళ్లి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. అవినీతిపై ప్రభుత్వం సమాధానం చెప్పలేకే ఇలా గొంతు నొక్కుతోందని నిలదీశారు.

### సీఐడీ విచారణ ఉందన్న మంత్రి..

సభ్యుల ఆందోళనపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే శాసనసభలో సీఐడీ విచారణకు ఆదేశించారని సభకు తెలిపారు. పెద్దల సభ గౌరవాన్ని కాపాడాలని, సభ సజావుగా సాగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సైతం సభ్యులను శాంతించాలని, తమ తమ సీట్లలో కూర్చోవాలని పలుమార్లు కోరారు.

### మార్షల్స్ తో బయటకు..

మంత్రి, చైర్మన్ ఎంత నచ్చజెప్పినా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వెనక్కి తగ్గలేదు. ఆందోళనను మరింత ఉధృతం చేయడంతో.. సభకు అంతరాయం కలిగిస్తున్న వారిని సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్ బాబు తీర్మానం ప్రవేశపెట్టారు. దానికి సభ ఆమోదం తెలపడంతో.. 1 రోజు పాటు బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. అయినా వారు సభ నుంచి బయటకు వెళ్లకుండా పోడియం వద్దే బైటాయించడంతో, మార్షల్స్ ను పిలిపించి బలవంతంగా లాక్కెళ్లి బయటకు పంపించారు. కాగా, ఆదివారం శాసనసభ నుంచి కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. సోమవారంతో ఈ అసెంబ్లీ



సమావేశాలు ముగియనున్నాయి.

### గన్ పార్క్ వద్ద నిరసన..

మంత్రుల అవినీతిపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు గన్ పార్క్ వద్ద పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వాణి దేవి, దేశపతి శ్రీనివాస్, తక్కెలపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. శాసన మండలిలో కూడా ఇదే అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని వారు స్పష్టం చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# అక్రమాల పొంగులేటిని బర్తరఫ్ చేయాల్సిందే!

**హౌజ్ కమిటీ వేసి విచారణ జరపాలి: మధుసూదనాచారి**

**మంత్రి అవినీతి సాక్ష్యాలతో సహా బయటపడింది**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసన.. గన్ పార్క్ వద్ద ప్లకార్డుల ప్రదర్శన**

**హైదరాబాద్, మార్చి 30 (మనసులోమాట):**



రాజ్యాంగంపై ప్రమాణం చేసి ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన మంత్రే అవినీతికి పాల్పడటం సిగ్గుచేటని శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని ఆయన ఆరోపించారు. సోమవారం ఉదయం గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీలతో కలిసి ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

### సాక్ష్యాలు ఉన్నా చర్యలేవి?

ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ.. ప్రభుత్వానికి కట్టాల్సిన డబ్బులు కట్టకుండా, ఎటువంటి అనుమతులు లేకుండా రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ భారీగా మైనింగ్ అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. మంత్రి పొంగులేటి అవినీతిని సాక్ష్యాలతో సహా హరీశ్ రావు ఇప్పటికే బయటపెట్టారని గుర్తు చేశారు. ఈ అక్రమాల్లో స్వయంగా ముఖ్యమంత్రికి కూడా భాగస్వామ్యం ఉందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను కాజేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న మంత్రిని వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

### సభా సంఘం వేయాల్సిందే..

గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఓబులాపురం మైనింగ్ కేసులో అక్రమాలు జరిగాయని విపక్షాలు కోరగానే నాగం జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన సభా సంఘం వేశారని మధుసూదనాచారి గుర్తు చేశారు. అదే విధంగా ఇప్పుడు పొంగులేటి అక్రమాలపై కూడా తక్షణమే హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేయడం ఈ ప్రభుత్వ దుర్మార్గ వైఖరికి నిదర్శనమని ధ్వజమెత్తారు.

# సన్నబియ్యం పథకం క్రెడిట్ రేవంత్ రెడ్డిదే!

**అదే బియ్యంతో అసెంబ్లీ హాల్ లో ప్రజాప్రతినిధుల భోజనం**

**పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం: మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్, మార్చి 30 (మనసులోమాట):**

సన్నబియ్యం పంపిణీ పథకం క్రెడిట్ పూర్తిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ పథకం ప్రారంభమై సోమవారంతో ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా శాసనసభ హాలులో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి సన్నబియ్యం భోజనం చేశారు. ఈ బృహత్తర ఆలోచన రేవంత్ రెడ్డిదేనని మంత్రి ఉత్తమ్ కొనియాడారు.



### 14,560 కోట్ల రూపాయల ఖర్చు

సన్నబియ్యం పథకం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు 14,560 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని 86 శాతం మంది ప్రజలకు ఈ బియ్యం అందుతున్నాయని.. దీనివల్ల పేదలు కడుపునిండా తింటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఆహార భద్రత చట్టానికి తెలంగాణలో సంపూర్ణంగా న్యాయం చేస్తున్నామని చెప్పారు. ఆర్థిక భారం ఎంత పడినా ఈ పథకాన్ని ఆపకుండా నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

### రైతులకు 48 గంటల్లోనే పేమెంట్లు

రైతుల సంక్షేమంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో 40,000 కోట్ల రూపాయలు జమ చేశామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోపే ఆ సొమ్మును రైతుల బ్యాంక్ ఖాతాల్లో వేస్తున్నామని వివరించారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు జారీ చేస్తున్నామని.. ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ వాహనాలు ప్రారంభం!



**హైదరాబాద్, మార్చి 30 (మనసులోమాట):**

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజల కోసం ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహన సేవలను గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రారంభించారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) తన సీఎస్ఆర్ నిధులతో ఈ ప్రాథమిక క్యాన్సర్ పరీక్షల వాహనాన్ని రూపొందించింది. సోమవారం లోక్ భవన్‌లో గవర్నర్ ఈ వాహనాన్ని జెండా ఊపి అందుబాటులోకి తెచ్చారు. మెదక్ ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ వాహనంలో ఉన్న అత్యాధునిక సౌకర్యాలను మెదక్ ఎంపీ రఘునందన్ రావు గవర్నర్‌కు వివరించారు. ఆసుపత్రిలో ఉండే స్క్రీనింగ్ వసతులన్నీ ఈ మొబైల్ యూనిట్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ లక్షణాలను గుర్తించేందుకు ఈ వాహనం ఎంతగానో ఉపయోగపడుతుందని గవర్నర్ పేర్కొన్నారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే సరైన చికిత్స ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన సూచించారు.

# కోటి ఎకరాల టెండర్.. పొంగులేటి భూ దందా!

- వట్టినాగులపల్లిలో 1400 కోట్ల భూమిపై మంత్రి కన్ను
- బాధితులకు కేటీఆర్ పరామర్శ.. అండగా ఉంటామని హామీ
- జేసీబీలతో గోశాల కూల్చివేత.. గూండాలతో బెదిరింపులు
- నిజాయితీ గల అధికారిపై బదిలీ వేటు.. రేవంత్ సర్కార్‌పై నిప్పులు



**హైదరాబాద్, మార్చి 30 (మనసులోమాట):**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి, మంత్రులు అధికార పలుకుబడిని అడ్డుపెట్టుకుని సామాన్యుల భూములను అడ్డగోలుగా గుంజుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో భూ కబ్జాకు గురైన సతీశ్ షా కుటుంబాన్ని సోమవారం ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి పరామర్శించారు. బాధితులకు పార్టీ అండగా ఉంటుందని, అక్రమార్కుల ఆటలు సాగనివ్వబోమని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

### 1400 కోట్ల విలువైన భూమిపై కన్నేసిన మంత్రి..

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టినాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా నివసిస్తోందని తెలిపారు. దాదాపు 1400 కోట్ల రూపాయల విలువ చేసే ఈ 27 ఎకరాల ప్రైవేటు భూమిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కన్ను పడిందని ఆరోపించారు. భూమి ఇచ్చే ఉద్దేశం లేదని ఆ కుటుంబం చెప్పినప్పటికీ.. అధికార బలం చూపిస్తూ బెదిరింపులకు గురిచేశారని మండిపడ్డారు. ఒక అక్రమార్కుడిని అడ్డం పెట్టుకుని ఈ భూమిని గుంజుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కేవలం ఒకే నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని, కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టి సామాన్యులను బలి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అర్ధరాత్రి గూండాల అరాచకం..

నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలతో వచ్చి గోశాలను, కాంపౌండ్ వాల్ ను కూల్చివేసిన తీరును కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. సతీశ్ షాను సజీవంగా పాతిపెడతామని బెదిరించడం అమానుషమని అన్నారు. బాధితులకు రక్షణ కల్పించిన అజీబుల్లా ఖాన్ అనే నిజాయితీ గల పోలీసు అధికారిని తెల్లారే బదిలీ చేయించడమే ఈ ప్రభుత్వ అరాచకానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. హైకోర్టు ఆదేశాలు తమకు అనుకూలంగా ఉన్నప్పటికీ.. 70 మంది గూండాలతో వచ్చి బాధితులపై దాడులు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

### బాధితుల ఆవేదన..

వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా మాట్లాడుతూ.. 1968 నుంచి ఇక్కడే భూములను సాగు చేసుకుంటున్నామని, పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి స్థలం ఇవ్వాలని అడిగారని తెలిపారు. నిరాకరించడంతో మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా వచ్చి ఎటువంటి నోటీసులు లేకుండా సర్వే చేయించాడని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలు పల్లవి షా మాట్లాడుతూ.. గూండాలు తమ గార్డులను బంధించి, మొబైల్ ఫోన్లు గుంజుకుని తెల్లవారుజాము వరకు నిర్బంధించారని వాపోయారు. ఇక్కడి నుంచి వెళ్లకపోతే నరికిపారేస్తామని బెదిరించారని కన్నీరు పెట్టుకున్నారు. హైకోర్టు రక్షణ ఇచ్చినా ప్రభుత్వం విధ్వంసానికి పాల్పడటం దారుణమని పేర్కొన్నారు. ఈ భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాడుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# పొంగులేటి అక్రమాలపై గవర్నర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు!

- మంత్రిని బర్తరఫ్ చేయాలని కేటీఆర్ డిమాండ్
- అక్రమ మైనింగ్, భూకబ్జాలపై సాక్ష్యాధారాలు అందజేత
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 30 (మనసులోమాట):**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్రమ మైనింగ్, భూకబ్జాల పైన విచారణ చేపట్టాలని భారత రాష్ట్ర సమితి శాసనసభ పక్షం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కలిశారు. లోక్ భవన్‌లో గవర్నర్‌తో గంటకు పైగా సమావేశమైన నేతలు మంత్రి చేస్తున్న అక్రమాలను సాక్ష్యాధారాలతో వివరించారు. రాష్ట్రంలో అచ్చంగా ఎమర్జెన్సీ నాటి అరాచక పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇందిరా గాంధీ హయాంలో గవర్నర్ కూడా 19 నెలల పాటు జైలు శిక్ష అనుభవించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' కంపెనీ నిబంధనలను తుంగలో తొక్కిందని నేతలు ఆరోపించారు. జంట జలాశయాల పరిధిలో నిషేధం ఉన్నప్పటికీ మైనింగ్ చేస్తున్నారని తెలిపారు. ఎటువంటి లైసెన్సులు, పొల్యూషన్ బోర్డ్ అనుమతులు, విద్యుత్ కనెక్షన్లు లేకుండానే రెండేళ్లుగా వందల కోట్ల ప్రజా సంపదను కొల్లగొడుతున్నారని విమర్శించారు. వీటికి సంబంధించిన అన్ని ఆధారాలను గవర్నర్‌కు అందజేశారు. అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తితే ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను బహిష్కరించడం దారుణమని మండిపడ్డారు.

### న్యాయ విచారణకు డిమాండ్..

మంత్రి పొంగులేటిని వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే హోమ్ శాఖ ఉన్నందున రాష్ట్ర ఏజెన్సీలతో జరిగే విచారణపై తమకు నమ్మకం లేదని స్పష్టం చేశారు. అందుకే శాసనసభ్యులతో కూడిన సభా సంఘాన్ని వేయాలని లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పదవిలో ఉంటే విచారణను ప్రభావితం చేసే అవకాశం ఉందని.. అందుకే ఆయన్ను తొలగించాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ఈ విషయంలో సానుకూలంగా స్పందించినట్లు కేటీఆర్ తెలిపారు.

### రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజం..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి కంటే పెద్ద బ్లాక్ మెయిలర్ రాష్ట్రంలో ఎవరూ లేరని విమర్శించారు. గతంలో సమాచార హక్కు చట్టాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా సంపాదించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే పొంగులేటిని బర్తరఫ్ చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. అమృత్, ఫోన్ ట్యాపింగ్, సింగరేణి వంటి 14 కుంభకోణాలపై ఆధారాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని.. వాటిపై విచారణ జరిపించే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు.

# ప్రజాస్వామ్య గొంతుకను నొక్కేందుకే 'హేట్ స్పీచ్' బిల్లు!

- పౌర స్వేచ్ఛను హరించే క్రూరమైన ఆయుధం: కేటీఆర్
- వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

**హైదరాబాద్, మార్చి 30 (మనసులోమాట):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్' బిల్లుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. పౌర స్వేచ్ఛను హరించేందుకు ప్రభుత్వం ఒక 'క్రూరమైన ఆయుధాన్ని' సిద్ధం చేసిందని విమర్శించారు. విమర్శకుల నోళ్లు మూయించడమే ఈ నిరంకుశ చట్టం ప్రధాన ఉద్దేశమని ధ్వజమెత్తారు. ఈ బిల్లు చట్టంగా మారితే భావ ప్రకటన స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు వాటిల్లుతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. బిల్లులోని నిబంధనలు అస్పష్టంగా ఉన్నాయని.. అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా దీనిని రూపొందించారని ఆరోపించారు. ఇది కచ్చితంగా దుర్వినియోగానికి దారితీస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్షాలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ బిల్లు తెచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే 'ఫేక్ న్యూస్' పేరుతో జైలుకు పంపే ప్రమాదం ఉందన్నారు. అణచివేత ధోరణిని వీడి, వెంటనే ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జీవో 317 రద్దు చేయాల్సిందే!

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ**

**పీసీసీ చీఫ్‌గా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్**



**హైదరాబాద్, మార్చి 30 (మనసులోమాట):**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులను పట్టిపీడిస్తున్న జీవో నం. 317ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం ఆమె ఒక బహిరంగ లేఖ రాశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈ జీవోపై రేవంత్ రెడ్డి చేసిన విమర్శలను, ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా కవిత గుర్తు చేశారు. వన్ టైమ్ రిలీఫ్ కింద బాధితులందరినీ వారి స్వస్థలాలకు బదిలీ చేయాలని ఆమె కోరారు.

### అయోమయంలో ఉద్యోగుల భవిష్యత్తు..

2021 డిసెంబర్ 6న జారీ చేసిన ఈ జీవో వల్ల వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ సొంత జిల్లాలకు దూరమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కవిత లేఖలో పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో జీవో 317ను సమీక్షించి బాధితులకు న్యాయం చేస్తామని స్పష్టంగా హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుత మంత్రివర్గంలోని పలువురు నాయకులు కూడా గతంలో బాధితులకు అండగా ఉంటామని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. అప్పట్లో పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్‌కు లేఖ రాసిన విషయాన్ని కూడా కవిత గుర్తు చేశారు.

### వార్షిక బదిలీల ద్వారా ఊరట కల్పించాలి..

ఉద్యోగులు, ఉపాధ్యాయుల స్థానికత ఆధారంగా వారికి 'వన్ టైమ్ రిలీఫ్' కల్పించి స్వస్థలాలకు బదిలీలు చేపట్టాలని కవిత డిమాండ్ చేశారు. స్థానికతను గుర్తించే నిబంధనల్లో సమూల మార్పులు చేసి ప్రతి ఒక్కరికీ తమ సొంత జిల్లాల్లోనే పోస్టింగ్స్ వచ్చేలా చూడాలని కోరారు. అశాస్త్రీయమైన నిబంధనల వల్ల ఎనిమిదేళ్లు అంతకన్నా తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని, వారు తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### నివేదికను ఎందుకు దాస్తున్నారు?

జీవో 317 సమస్యల పరిష్కారానికి సీఎస్ శాంతి కుమారి ఆధ్వర్యంలో గతంలో ఏర్పాటు చేసిన సబ్ కమిటీ నివేదిక ఏమైందని కవిత ప్రశ్నించారు. ఏళ్లు గడుస్తున్నా ఆ నివేదికను ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదని నిలదీశారు. ఆ నివేదికను బహిర్గతం చేస్తేనే అసలు బాధితులు ఎంతమంది ఉన్నారనే దానిపై స్పష్టత వస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా కాలయాపన చేయకుండా ఇచ్చిన హామీని నిలబెట్టుకుని బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.

# నష్టాల్లో 11 ప్రభుత్వ రంగ సంస్థలు

- తెలంగాణ పబ్లిక్ సెక్టార్ పనితీరుపై కాగ్ సంచలన నివేదిక
- సింగరేణికి కీలక సూచనలు.. బొగ్గు రవాణా ఛార్జీలపై సమీక్ష
- 71 సంస్థల ఖాతాల్లో జాప్యం.. 9 సంస్థల నెట్ విలువ సున్నా
- నష్టాల్లో ఉన్న కంపెనీలను మూసివేయాలని సిఫారసు



**హైదరాబాద్, మార్చి 30 (మనుసులోమాట):**

తెలంగాణలోని ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక పరిస్థితి, పనితీరుపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటింగ్ జనరల్ (కాగ్) కీలక నివేదికను విడుదల చేసింది. 2023 మార్చి వరకు ఉన్న గణాంకాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. రాష్ట్రంలో అనేక ప్రభుత్వ సంస్థలు నష్టాల ఊబిలో కూరుకుపోయాయని, వాటి పనితీరును తక్షణమే సమీక్షించాలని కాగ్ ప్రభుత్వానికి సూచించింది. లాభాలు రాకుండా భారం అవుతున్న కంపెనీలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం ఆపాలని, అవసరమైతే వాటిని పూర్తిగా మూసివేయాలని సంచలన సిఫారసు చేసింది.

### కరిగిపోతున్న నెట్ విలువ..

రాష్ట్రంలో మొత్తం 83 ప్రభుత్వ రంగ సంస్థలు ఉండగా వాటి పరిస్థితి దారుణంగా ఉందని కాగ్ తన నివేదికలో వెల్లడించింది. అందులో ఇప్పటికే 16 సంస్థలు మూతపడ్డాయి లేదంటే లిక్విడేషన్ ప్రక్రియలో ఉన్నాయని వివరించింది. మిగిలిన 67 సంస్థల్లో ఏకంగా 49 సంస్థలు తమ ఆర్థిక ఖాతాలను సమర్పించడంలో తీవ్ర జాప్యం చేయగా.. మొత్తం 71 సంస్థలు సమయానికి వివరాలు ఇవ్వకపోవడంపై కాగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కేవలం 18 సంస్థల పనితీరును మాత్రమే విశ్లేషణకు తీసుకోగా అందులో 11 సంస్థలు నష్టాల్లో ఉన్నాయని.. కేవలం 6 సంస్థలు మాత్రమే లాభాల్లో ఉండగా.. 9 సంస్థల నెట్ విలువ నష్టాల కారణంగా పూర్తిగా కరిగిపోయిందని స్పష్టం చేసింది.

### సింగరేణికి కీలక ఆదేశాలు..

ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న సింగరేణి సంస్థకు కాగ్ పలు కీలక సూచనలు చేసింది. ఓబీఆర్ కాంట్రాక్టుల్లో భద్రతా నిబంధనలను కఠినతరం చేయాలని, అలాగే బొగ్గు రవాణా ఛార్జీలను పునఃసమీక్షించాలని పేర్కొంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా.. తవ్విన గనులను తిరిగి నింపడానికి నది ఇసుకను వాడటం తగ్గించాలని సూచించింది. దానికి బదులుగా ప్రాసెస్ చేసిన బూడిద లేదా గనుల ఉపరితల పదార్థాలను వినియోగించాలని తెలిపింది. ఈ మార్పుల ద్వారా అటు పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ఇటు వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని అభిప్రాయపడింది.

### పాలనలో వైఫల్యాలు..

ప్రభుత్వ రంగ సంస్థల్లో కార్పొరేట్ గవర్నెన్స్ నిబంధనలు గాలికి వదిలేశారని కాగ్ విమర్శించింది. విశ్లేషణకు తీసుకున్న 15 సంస్థల్లో 9 కంపెనీలు కనీసం స్వతంత్ర డైరెక్టర్లను కూడా నియమించలేదని తెలిపింది. ఎక్కడా ఇండిపెండెంట్ డైరెక్టర్ల సమావేశాలు జరగకపోవడం గమనార్హం. 5 సంస్థల్లో ఆడిట్ కమిటీలు లేవు, 9 సంస్థల్లో ఎన్ఆర్‌సీ కమిటీలు ఏర్పాటు కాలేదని నివేదిక ఎత్తిచూపింది. ఈ లోపాల వల్ల పారదర్శకత లోపించి సంస్థల ఆర్థిక పరిస్థితి దిగజారుతోందని కాగ్ హెచ్చరించింది. అకౌంటింగ్ నిబంధనలను పాటించని సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

# కృష్ణా నదిలో దూకి కౌలు రైతు ఆత్మహత్య

**రెండేళ్లుగా సాగులో నష్టాలు.. కుటుంబాన్ని పోషించేందుకు హైదరాబాద్‌కు వలస**

**పిల్లలను చూసి వెళ్తూ ప్రాణాలు తీసుకున్న నాగరాజు**

**నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలో విషాదం**

**నారాయణపేట, మార్చి 30 (మనుసులోమాట):**

నారాయణపేట జిల్లాలో తీరని విషాదం చోటుచేసుకుంది. అప్పుల బాధ తాళలేక ఓ కౌలు రైతు నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాడు. కన్న భూతల్లిని నమ్ముకుని సాగు చేసిన ఆ రైతుకు గత 2 ఏళ్లుగా ప్రకృతి కన్నెర్ర చేయడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. చివరికి కృష్ణా నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కృష్ణ మండలంలోని గుడేబడ్లూరులో సోమవారం వెలుగుచూసింది. ఈ ఘటనతో మృతుడి కుటుంబంలో పెను విషాదం నెలకొంది. గుడేబడ్లూరు టై రోడ్డు చెక్‌పోస్టు వద్ద నివసించే నాగరాజు (55) కృష్ణా పరివాహక ప్రాంతంలో భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. గత 2 ఏళ్లుగా ఆయన పండించిన వరి పంట ఆశించిన స్థాయిలో దిగుబడి ఇవ్వలేదు. వాతావరణ మార్పులు, తెగుళ్ల కారణంగా తీవ్రంగా నష్టపోయిన నాగరాజుకు అప్పులు కొండలా పెరిగిపోయాయి. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి పెరగడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన ఈ విడత సాగుకు దూరంగా ఉన్నాడు.

### వలస వెళ్లినా తీరని వేదన..

సాగు కోసం చేసిన అప్పులు తీర్చేందుకు, తన కుటుంబాన్ని పోషించుకోవడానికి వేరే దారి లేక నాగరాజు హైదరాబాద్‌కు వలస వెళ్లాడు. అక్కడ చిన్న చిన్న పనులు చేస్తూ కూలీగా మారాడు. 2 రోజుల క్రితమే తన భార్యాపిల్లలను చూసేందుకు సొంత గ్రామానికి వచ్చాడు. తన కుటుంబాన్ని చూసి సంతోషంగా వెనక్కి వెళ్తాడనుకున్న నాగరాజు.. మనసులో ఉన్న అప్పుల బాధను దిగమింగుకోలేకపోయాడు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో కృష్ణ బ్రిడ్జిపై నుంచి నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. నదిలో నుంచి నాగరాజు మృతదేహాన్ని బయటకు తీశారు. అప్పుల బాధ భరించలేకనే తన భర్త ప్రాణాలు తీసుకున్నాడని మృతుడి భార్య పోలీసుల వద్ద విలపించిన తీరు అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. ఈ ఘటనతో గుడేబడ్లూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తీరని శోకంలో ఉన్న ఆ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని స్థానికులు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# నల్లగొండలో ఆర్టీసీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

- ప్రైవేట్ విద్యుత్ బస్సుల విధానానికి వ్యతిరేకంగా నిరసన
- సంస్థను నిర్వీర్యం చేస్తున్నారంటూ ఆగ్రహం
- రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రోడ్డెక్కిన సిబ్బంది



**నల్లగొండ, మార్చి 30 (మనుసులోమాట):**

టీజీఎస్ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ డిపో జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ప్రైవేట్ విద్యుత్ బస్సుల విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ కార్మికులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈవీ బస్సులు గో బ్యాక్.. ఆర్టీసీ స్థలాల్లో ఆర్టీసీ బస్సులే ఉండాలి.. ఆర్టీసీ సిబ్బందే వాటిని నడపాలి.. అంటూ పెద్ద పెట్టున నినదించారు. ప్రైవేట్ ఈవీ బస్సులను ఆర్టీసీ స్థలాల నుండి వెళ్లగొట్టాలని డిమాండ్ చేశారు.

### సంస్థ నిర్వీర్యానికి కుట్ర

ప్రభుత్వమే నేరుగా ఈవీ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలని, వాటిని సంస్థే నడపాలని కార్మికులు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ ఈవీ బస్సులను ప్రోత్సహిస్తూ సంస్థను నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. కొత్త నియామకాలు చేపట్టకుండా పనులు ప్రైవేట్ వారికి అప్పగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు.

### పోరాటాన్ని ఉధృతం చేస్తాం

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర జేఏసీ ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చిందని నాయకులు తెలిపారు. రాబోయే రోజుల్లో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే అన్ని పోరాటాల్లో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు బి. నరేందర్, బాసాని వెంకటయ్య, జిల్లా నాయకులు ఎన్ఆర్‌సీ రాజు, టీజే రావు, డిపో నాయకులు ఏఎల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 30 వేల లంచం డిమాండ్ చేసిన ఎస్సై!

**ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టివేత**

**వాహనాల విడుదల కోసం బాధితుడి నుంచి వసూళ్లు**

**రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న మహబూబ్ నగర్ బృందం**

**నాగర్‌కర్నూల్, మార్చి 30 (మనుసులోమాట):**

నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల ఎస్సై ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. ఒక కేసుకు సంబంధించి బాధితుడి నుండి 30 వేల రూపాయల లంచం డిమాండ్ చేయగా.. సోమవారం 20 వేల రూపాయలు తీసుకుంటుండగా మహబూబ్ నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ బృందం ఆయనను అదుపులోకి తీసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఇసుక సరఫరా చేస్తున్న ఓ వ్యక్తికి సంబంధించిన ట్రాక్టర్, జేసీబీని ఈ నెల 5న పట్టుకున్న ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేశారు. ఈ వివరాలను జిల్లా మైనింగ్ అధికారులకు తెలపగా.. వారు ఆ వాహనాలకు 60 వేల రూపాయల జరిమానా విధించారు. బాధితుడు ఈ నెల 7వ తేదీన ఆ జరిమానా సొమ్మును చెల్లించి, వాహనాల విడుదల కోసం పత్రాలను ఎస్సైకి అందజేశారు. అయితే 30 వేల రూపాయలు అదనంగా ఇస్తేనే వాహనాలను వదులుతానని ఎస్సై డిమాండ్ చేశారు. మైనింగ్ జరిమానా కట్టిన తర్వాత కూడా మళ్లీ డబ్బులు అడుగుతుండటంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఎస్సై లంచం అడిగిన వాయిస్ రికార్డింగ్‌లు, ఇతర ఆధారాలను అధికారులకు అందజేశారు. పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు సోమవారం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. బాధితుడి నుండి 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఎస్సై హరి ప్రసాద్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ బాలకృష్ణ తెలిపారు.

# జీతాల కోసం ఆశావర్కర్ల ధర్నా!

**జాతీయ రహదారిపై భారీగా నిలిచిన వాహనాలు**

**6 నెలలుగా అందని వేతనాలు.. రోడ్డెక్కిన వందలాది మంది మహిళలు**



**మహబూబ్‌నగర్, మార్చి 30 (మనుసులోమాట):**

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆశావర్కర్లు జడ్చర్ల సమీపంలోని కావరమ్మపేట జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గత 6 నెలలుగా తమకు వేతనాలు అందడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వందలాది మంది మహిళలు రోడ్డుపై బైఠాయించారు. ఈ ధర్నా కారణంగా హైదరాబాద్, కర్నూలు జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. తమకు రావాల్సిన జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వేతనాలు లేక కుటుంబాలు గడవడమే కష్టంగా మారిందని, పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ కష్టాన్ని గుర్తించడం లేదని, వెట్టి చాకిరీ చేయించుకుంటూ వేతనాలు నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. ధర్నాను విరమించాలని పోలీసులు కోరగా వారు ససేమిరా అనడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆశావర్కర్లను అక్కడి నుంచి తొలగించేందుకు పోలీసులు నానా అవస్థలు పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు రాతపూర్వక హామీ ఇచ్చే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.




# ట్యాక్స్ కట్టాలని పెట్రోల్ బంక్ ముందు మున్సిపల్ నిరసన!

**ఆటోలు, ట్రాక్టర్లతో దారి అడ్డుకున్న మున్సిపల్ సిబ్బంది**

**బకాయిలు చెల్లించకపోతే సీజ్ చేస్తామని హెచ్చరిక**

**తాండూరు, మార్చి 30 (మనుసులోమాట):**

తాండూరు పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఉన్న ఇలాహీ ఫీలింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) ముందు సోమవారం మున్సిపల్ అధికారులు వినూత్న నిరసన చేపట్టారు. ఆస్తి పన్ను చెల్లించనందుకు నిరసనగా మున్సిపల్ ఆటోలు, ట్రాక్టర్లను బంక్ ముందు నిలిపి పన్ను కట్టాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.

### సీజ్ చేస్తామని అధికారుల హెచ్చరిక

బంక్ యాజమాన్యం తక్షణమే బకాయి పడ్డ ఆస్తి పన్ను చెల్లించాలని అధికారులు డిమాండ్ చేశారు. ఒకవేళ ట్యాక్స్ కట్టకపోతే పెట్రోల్ బంక్‌ను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పట్టణంలోని ఇతర బకాయిదారులు కూడా వెంటనే తమ పన్నులను చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని అధికారులు కోరారు.

# చిత్తశుద్ధి ఉంటే ఓవైసీపై చర్య తీసుకోండి!

**తెలంగాణ ప్రభుత్వానికి బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సవాల్**

**రాజ్యసభలో ఓబీసీ అంశంపై విపక్షాల అడ్డంకులు**



**న్యూఢిల్లీ, మార్చి 30 (మనుసులోమాట):**

హేట్ స్పీచ్ బిల్లుపై ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. మొదట అక్బరుద్దీన్ ఓవైసీపై చర్యలు తీసుకోవాలని ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వానికి అటువంటి చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. రాజ్యసభలో ఓబీసీ రిజర్వేషన్ల అంశాన్ని తాను ప్రస్తావిస్తే కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు అడ్డుకున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు.

### ఓబీసీల గొంతు నొక్కుతున్నారు

సోమవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్, అన్ని విపక్ష పార్టీలు ఏకమై తన గొంతు నొక్కే ప్రయత్నం చేశాయని లక్ష్మణ్ ఆరోపించారు. ఓబీసీ జాబితాలో ముస్లింలను మూకుమ్మడిగా చేరుస్తున్నారని.. దీనివల్ల అసలైన ఓబీసీలు వెనకబడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓబీసీల పొట్ట కొట్టే ప్రయత్నం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే సైతం తనను మాట్లాడనీయకుండా అడ్డుకున్నారని తెలిపారు.

### ఓట్ల కోసం రిజర్వేషన్లు

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను ఒక కులంగా గుర్తించి ఓబీసీ జాబితాలో చేర్చి 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని లక్ష్మణ్ చెప్పారు. బెంగాల్, తమిళనాడు, కేరళ, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నారని విమర్శించారు. కేవలం ఒక వర్గం ఓట్ల కోసమే పార్టీలు ఇలా కక్కుర్తి పడుతున్నాయని మండిపడ్డారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ఉన్న స్థానాల్లో కూడా ముస్లింలే పోటీ చేశారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన పట్నం మహేందర్ రెడ్డి

**అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జీవంగి మాజీ సర్పంచ్ భర్త**

**ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్**



**బషీరాబాద్, మార్చి 30 (మనుసులోమాట):**

తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలం జీవంగి మాజీ సర్పంచ్ నవనీత భర్త సుదర్శన్ రెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఆయనను పరామర్శించారు. మలక్ పేటలోని శ్రీహిత ఆసుపత్రికి వెళ్లిన మహేందర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఎండీ ఏలియా, ఇతర వైద్యులతో మాట్లాడిన మహేందర్ రెడ్డి.. సుదర్శన్ రెడ్డికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆయన తండ్రి, సీనియర్ నాయకుడు మాణిక్ రెడ్డితో కూడా మాట్లాడి ఆరోగ్యం గురించి వాకబు చేశారు. సుదర్శన్ రెడ్డి త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటారని భరోసా ఇచ్చారు. మాజీ సర్పంచ్ నవనీతతో పాటు ఇతర కుటుంబ సభ్యులకు మహేందర్ రెడ్డి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ పరామర్శలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ వర్ధన్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో నేడు జాబ్ మేళా..

**100 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ!**

**మెడ్ ప్లస్ గ్రూపులో నియామకాలు.. 18 నుండి 30 ఏళ్ల వారికి అవకాశం**

**అర్హులైన అభ్యర్థులు నేరుగా హాజరు కావాలని సూచన**

**హైదరాబాద్, మార్చి 31 (మనుసులోమాట):**

ఉస్మానియా యూనివర్సిటీలోని ఎంప్లాయిమెంట్ బ్యూరో (యూఈఐజీబీ/ఎంసీసీ) ఆధ్వర్యంలో మెడ్ ప్లస్ గ్రూప్ సహకారంతో నేడు ఉదయం 11 గంటలకు భారీ జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఓయూలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ నియామక ప్రక్రియ జరుగుతుంది. మెడ్ ప్లస్ గ్రూపులోని ఫార్మసిస్ట్, అసిస్టెంట్ విభాగాలకు చెందిన మొత్తం 100 పోస్టులను ఈ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు.

**అర్హత ఇతర వివరాలు**

డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ లేదా ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. దరఖాస్తుదారుల వయస్సు 18 నుండి 30 ఏళ్ల మధ్య ఉండాలని ఎంప్లాయిమెంట్ బ్యూరో చీఫ్ టీ. రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన ఫార్మసిస్టులకు నెలకు 19,000 రూపాయలు, అసిస్టెంట్ ఫార్మసిస్టులకు 12,756 రూపాయల వరకు వేతనం అందుతుందని వివరించారు.

**సర్టిఫికెట్లతో నేరుగా హాజరు కావాలి**

ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యా అర్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో నేడు నేరుగా ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్దకు రావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం హెచ్ఆర్ సాయి శైలేష్ (9666662481) ను సంప్రదించవచ్చని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ నేటి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పరిశ్రమల్లో అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి!

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశం**

**ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక పటిష్ట అమలు**

**మున్సిపల్ బడ్జెట్ సమావేశాలపై దిశానిర్దేశం**




**మెదక్, మార్చి 30 (మనుసులోమాట):**

వేసవి కాలంలో పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. సోమవారం పరిశ్రమల మేనేజర్ ప్రకాష్ రావు, ఇతర అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వివిధ శాఖల అనుమతులను నిర్ణీత గడువులోగా మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి రాయితీలను కూడా మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

**అగ్నిప్రమాదాల నివారణే ముఖ్యం**

ఎండల తీవ్రత దృష్ట్యా కర్మాగారాల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని రక్షణ ఏర్పాట్లను నిరంతరం పరిశీలించాలని కర్మాగార శాఖ అధికారులను కోరారు. పరిశ్రమల యాజమాన్యాలు భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చూడాలని స్పష్టం చేశారు.

**ప్రజా పాలన లక్ష్యాల సాధన**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక జిల్లాలో పటిష్టంగా అమలు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కర్మాగార అధికారులు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధార్థ స్కూల్ ఫీజుల దోపిడీ!

- ఏకంగా 30 వేల నుండి 40 వేల వరకు పెంపు
- యాజమాన్యం దౌర్జన్యంపై రోడ్డెక్కిన తల్లిదండ్రులు
- స్కూల్ గేటు ముందు భారీ ధర్నా.. మేనేజ్మెంట్ హుకూంపై ఆగ్రహం
- ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని పేరెంట్స్ డిమాండ్



**మేడ్చల్, మార్చి 30 (మనుసులోమాట):**

కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీకి అంతులేకుండా పోతోంది. మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌లోని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజుల పేరుతో సామాన్యుల నడ్డి విరుస్తున్నారంటూ సోమవారం పాఠశాల గేటు ముందు బైటాయించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.

**భారీగా పెరిగిన ఫీజు భారం..**

సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజులను అడ్డగోలుగా పెంచేసింది. ఒక్కో విద్యార్థిపై సుమారు 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు అదనపు భారం మోపింది. ఇంత భారీగా పెంచిన ఫీజులను కచ్చితంగా కట్టాల్సిందేనని, లేదంటే కుదరదని యాజమాన్యం హుకూం జారీ చేయడంతో తల్లిదండ్రులు షాక్‌కు గురయ్యారు. స్కూల్ మేనేజ్మెంట్ దౌర్జన్యం భరించలేక వారంతా ఏకమై రోడ్డెక్కారు.

**జలగల్లా రక్తం పీలుస్తున్నారు..**

కార్పొరేట్ విద్యా సంస్థలు జలగల్లా మారి సామాన్య ప్రజల రక్తాన్ని పీలుస్తున్నాయని ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను వ్యాపారంగా మార్చి అందినకాడికి దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# శిక్షణా పొందిన సర్వేయర్లకు సర్టిఫికెట్ల ప్రదానం!

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా చేతుల మీదుగా పంపిణీ**

**మొత్తం 100 మందికి ధ్రువీకరణ పత్రాల అందజేత**



**మహబూబ్ నగర్, మార్చి 30 (మనుసులోమాట):**

మహబూబ్ నగర్ జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. రెండో బ్యాచ్‌కు చెందిన 80 మంది సర్వేయర్లు 52 రోజుల శిక్షణతో పాటు 40 రోజుల అప్రెంటిస్ పూర్తి చేసుకున్నారు. వీరందరూ తుది పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రెండో బ్యాచ్‌తో పాటు మొదటి బ్యాచ్‌లో గతంలో పరీక్ష తప్పి, సప్లిమెంటరీలో ఉత్తీర్ణులైన మరో 20 మందికి కూడా కలెక్టర్ ధ్రువీకరణ పత్రాలను ప్రదానం చేశారు. సర్వే రంగంలో శిక్షణ పొందిన వీరంతా జిల్లాలో భూ రికార్డుల నిర్వహణ, ఇతర సర్వే పనుల్లో కీలక పాత్ర పోషించనున్నారు. పారదర్శకమైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జేఎల్బీ హరిప్రియ పాల్గొన్నారు. వీరితో పాటు సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ అశోక్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న సర్వేయర్లను అధికారులు ఈ సందర్భంగా అభినందించారు.

# ఏప్రిల్ 2 నుండి గ్రామ సభలు.. సిద్ధంగా ఉండాలి

**కలెక్టర్ కే. హైమావతి**

**సిద్ధిపేట, మార్చి 30 (మనుసులోమాట):**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గ్రామ సభల్లో అన్ని శాఖలకు సంబంధించిన పథకాల అమలు వివరాలను ప్రజలతో పంచుకోవాలని స్పష్టం చేశారు. ఇందుకోసం శాఖల వారీగా పూర్తి వివరాలను సిద్ధం చేసి ఆయా మండలాల ఎంపీడీఓలకు పంపాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ వంటి పథకాల వివరాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. సన్నవడ్లకు బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డుల జారీ తదితర అంశాలను సభల్లో చర్చించాలని ఆదేశించారు. లబ్ధిదారులను సభల్లో మాట్లాడించడం ద్వారా పథకాల ఫలితాలను అందరికీ తెలియజేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగులకు వాహనాల పంపిణీ వంటి కార్యక్రమాలపై కూడా సమాచారం సేకరించాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ నెలలో నిర్వహించనున్న రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నిరోధం వంటి సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీఆర్ఓ నాగరాజమ్మ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి!

**యువతకు ఈగల్ ఫోర్స్ డీఎస్పీ బిక్షపతి రావు పిలుపు**

**కోస్గి ఇంజనీరింగ్ కళాశాలలో విస్తృత అవగాహన సదస్సు**

**ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు కార్యక్రమం**

**కోస్గి, మార్చి 30 (మనుసులోమాట):**

99 రోజుల ప్రజా పాలన ఉ ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కోస్గి పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు, యువతకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. స్టేట్ ఈగల్ ఫోర్స్ డీఎస్పీ బిక్షపతి రావు, కోస్గి ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరంగా వివరించారు.

**డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ.. వాల్ పోస్టర్ల ఆవిష్కరణ**

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు అవగాహన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈగల్ ఫోర్స్ డీఎస్పీ బిక్షపతి రావు మాట్లాడుతూ.. యువత దేశ భవిష్యత్తు అని, మత్తు పదార్థాలు వారి బంగారు జీవితాలను నాశనం చేస్తాయని హెచ్చరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోనుకాకుండా తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. సమాజం నుండి డ్రగ్స్ నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినా లేదా అక్రమంగా రవాణా చేస్తున్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని డీఎస్పీ కోరారు. ఇందుకు సంబంధించి డ్రగ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ నాయక్, ఎక్సైజ్ అధికారి శ్రావణి, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బేకరీపై ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడి!

**పాడైన గుడ్లు, పురుగులతో కేకుల తయారీ**

**అపరిశుభ్ర వాతావరణం.. 9000 రూపాయల నిల్వ నాశనం**

**ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ రద్దు.. యాజమాన్యంపై కేసు నమోదు**



**కరీంనగర్, మార్చి 30 (మనుసులోమాట):**

కరీంనగర్‌లోని రేకుర్తి ప్రాంతంలో ఉన్న గణేష్ బెంగళూరు బేకరీపై సోమవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బేకరీ నుండి ఆర్డర్ చేసిన ఎగ్ పఫ్ నుండి తీవ్రమైన దుర్వాసన వస్తోందని వినియోగదారుల నుండి ఫిర్యాదు అందడంతో అధికారులు ఈ చర్య చేపట్టారు. సాయంత్రం 4 గంటల సమయంలో బేకరీ ఆవరణను తనిఖీ చేయగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. కేకులు, ఎగ్ పఫ్ తయారీలో పూర్తిగా పాడైన, పగిలిన గుడ్లను వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. వంటగది ప్రాంతం అంతా అశుభ్రంగా ఉండటమే కాకుండా.. మైదా, క్రీముల్లో పురుగులు కనిపించడం గమనార్హం. ఫ్రీజర్‌లో భద్రపరిచిన షుగర్ సిరప్, క్రీముల్లో సైతం పురుగులు ఉండటాన్ని అధికారులు తీవ్రంగా పరిగణించారు. నిల్వ ఉంచిన ప్రాంతంలో 14 ట్రేల నిండా సుమారు 420 పగిలిన గుడ్లు ఉన్నాయి. ఈ కుళ్ళిన గుడ్ల వల్ల వంటగది మొత్తం ఈగలతో నిండిపోయి భయంకరంగా ఉంది. సుమారు 7,000 రూపాయల విలువైన పాడైన కేకులతో పాటు మొత్తం 9,000 రూపాయల విలువైన నిల్వలను అధికారులు అక్కడికక్కడే నాశనం చేశారు. నిబంధనలను అతిక్రమించినందుకు బేకరీకి సంబంధించిన ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. అవసరమైన మార్పులు చేసే వరకు బేకరీ నిర్వహణకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఫుడ్ సేఫ్టీ చట్టం 2006 ప్రకారం బేకరీ యాజమాన్యంపై అడ్జుడికేషన్ చర్యలు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు.

# కొత్త ఆర్థిక సంవత్సరం.. కొత్త రూల్స్!

**ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న కీలక ఆర్థిక మార్పులు**




## పన్నుల విధానం నుంచి ఈపీఎఫ్ఓ వరకు కొత్త నిబంధనలు

- సామాన్యుడి జేబుపై నేరుగా ప్రభావం చూపే అంశాలివే..
- ముందే జాగ్రత్త పడకపోతే ఆర్థిక నష్టాలు తప్పవు!

బిజినెస్ డెస్క్ - మనసులో మాట

మార్చి 31తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది. ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27) ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలు కీలకమైన ఆర్థిక నిబంధనలు మారబోతున్నాయి. ఆదాయపు పన్ను మొదలుకొని, బ్యాంకింగ్, పెట్టుబడుల వరకు అనేక అంశాల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి. సామాన్యుడి జేబుపై నేరుగా ప్రభావం చూపే ఈ కొత్త రూల్స్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవడం ఎంతో అవసరం. ఆ మార్పులేంటో ఇక్కడ చూద్దాం..

### కొత్త పన్ను విధానమే డిఫాల్ట్

ఏప్రిల్ 1 నుంచి ఆదాయపు పన్నుకు సంబంధించి 'కొత్త పన్ను విధానం' డిఫాల్ట్ ఆప్షన్‌గా మారుతుంది. పాత పన్ను విధానం కావాలనుకునే వారు ప్రత్యేకంగా దాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. లేకపోతే ఆటోమేటిక్‌గా కొత్త విధానంలోకి మారిపోతారు. ఉద్యోగులు తమ సంస్థలకు ముందే ఈ విషయాన్ని స్పష్టం చేయాలి. ఏ విధానం ఎంచుకుంటే పన్ను ఆదా అవుతుందో ముందే లెక్కలు వేసుకోవడం మంచిది.

### ఈపీఎఫ్ఓ ఖాతాల ఆటోమేటిక్ బదిలీ

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఖాతాదారులకు ఇది గొప్ప ఊరట. ఏప్రిల్ 1 నుంచి 1 కంపెనీలో ఉద్యోగం మానేసి వేరే కంపెనీలో చేరినప్పుడు, పాత ఈపీఎఫ్ ఖాతాలోని డబ్బు ఆటోమేటిక్‌గా కొత్త ఖాతాలోకి బదిలీ అవుతుంది. గతంలోలాగా దీనికోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఈ నిబంధనతో కోట్లాది మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది.

### ఫాస్టాగ్ కేవైసీ తప్పనిసరి

వాహనదారులకు ఇది చాలా ముఖ్యమైన గమనిక. ఏప్రిల్ 1 నాటికి ఫాస్టాగ్ కేవైసీ (నో యువర్ కస్టమర్) అప్‌డేట్ చేసుకోకపోతే, ఆ ఖాతాలు పనిచేయవు. బ్యాంకులు ఇప్పటికే ఖాతాదారులకు ఈ మేరకు మెసేజ్‌లు పంపుతున్నాయి. కేవైసీ పూర్తి చేయని ఫాస్టాగ్‌లను టోల్ ప్లాజాల వద్ద బ్లాక్‌లిస్ట్‌లో పెట్టే అవకాశం ఉంది.

### ఎన్పీఎస్ ఖాతాలకు టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పీఎస్) ఖాతాల్లో భద్రతను పెంచేందుకు పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అథారిటీ ఏప్రిల్ 1 నుంచి టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ విధానాన్ని తీసుకొస్తోంది. ఇప్పటివరకు కేవలం ఐడీ, పాస్‌వర్డ్‌తో లాగిన్ అయ్యే అవకాశం ఉండేది. ఇకపై పాస్‌వర్డ్‌తో పాటు ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని కూడా తప్పనిసరిగా నమోదు చేయాలి.

### క్రెడిట్ కార్డుల నిబంధనల్లో మార్పులు

చాలా బ్యాంకులు తమ క్రెడిట్ కార్డుల నిబంధనలను ఏప్రిల్ నుంచి మారుస్తున్నాయి. ముఖ్యంగా విమానాశ్రయాల్లోని లాంజ్ యాక్సెస్, కార్డులపై వచ్చే రివార్డ్ పాయింట్ల విషయంలో కఠిన నిబంధనలు అమలు కానున్నాయి. గత 1 నెలలో కనీస ఖర్చు చేస్తేనే ఉచిత లాంజ్ యాక్సెస్ ఇచ్చేలా ఎస్బీఐ, ఐసీఐసీఐ లాంటి బ్యాంకులు కొత్త రూల్స్ పెట్టాయి.

### మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులపై ఆంక్షలు

మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడిదారులు మార్చి 31 లోపు తమ పాన్, ఆధార్ వివరాలతో కేవైసీ ప్రక్రియను పూర్తి చేయకపోతే ఏప్రిల్ 1 నుంచి ఇబ్బందులు తప్పవు. కేవైసీ లేని ఖాతాల నుంచి కొత్తగా పెట్టుబడులు పెట్టడానికి కుదరదు. ప్రతి నెలా కట్ అయ్యే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) లావాదేవీలు కూడా మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉంది.

# భయపెడుతున్న యుద్ధం!

**కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు..**




- ఒకే రోజు 1636 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- 22331 వద్ద ముగిసిన నిఫ్టీ.. బ్యాంకింగ్ షేర్ల కుదేలు
- 95 దాటేసిన రూపాయి.. భగ్గుమన్న ముడిచమురు
- మదుపర్ల సంపద భారీగా ఆవిరి.. ఇదే కారణాలు..

బిజినెస్ డెస్క్ - మనసులో మాట

దేశీయ స్టాక్ మార్కెట్లలో సోమవారం రక్తపాతం నెలకొంది. అంతర్జాతీయంగా నెలకొన్న తీవ్ర ప్రతికూల పరిస్థితుల దెబ్బకు సూచీలు పేకమేడలా కుప్పకూలాయి. ముఖ్యంగా అమెరికా, ఇరాన్ మధ్య ముదురుతున్న యుద్ధ భయాలు మదుపర్లను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. దీనికి తోడు ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకడం, రూపాయి మారకం విలువ చారిత్రక కనిష్టానికి పడిపోవడం మార్కెట్ల పతనానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజున మార్కెట్లు ఈ స్థాయిలో పతనం కావడం మదుపర్లకు తీవ్ర నిరాశను మిగిల్చింది. ఉదయం నష్టాలతోనే ప్రారంభమైన సూచీలు.. రోజంతా అదే తీరును కొనసాగించి భారీ నష్టాలతో ముగిశాయి.

### పతనమైన సూచీలు ఇవే..

బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 1636 పాయింట్లు పతనం చెంది 71947 వద్ద ముగిసింది. అటు ఎన్ఎస్ఈ నిఫ్టీ 488 పాయింట్లు కోల్పోయి 22331 వద్ద స్థిరపడింది. మార్కెట్ ఆరంభం నుంచే అమ్మకాల వెల్లువ కనిపించింది. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్స్, ఆటోమొబైల్ రంగాల షేర్లు భారీగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మార్చి 31న మహావీర్ జయంతి సందర్భంగా మార్కెట్లకు సెలవు కావడంతో.. ఈ ఆర్థిక సంవత్సరానికి (2025-26) ఇదే చివరి ట్రేడింగ్ రోజుగా నిలిచింది. వరుసగా రెండు సెషన్లలో సెన్సెక్స్ 3326 పాయింట్లు కోల్పోవడం గమనార్హం.

### మార్కెట్ల పతనానికి ప్రధాన కారణాలు

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. మధ్యప్రాచ్యానికి అమెరికా అదనపు బలగాలను పంపుతోందన్న వార్తలు ప్రపంచ మార్కెట్లను వణికించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో యుద్ధం మరింత కాలం కొనసాగే ప్రమాదం ఉందన్న ఆందోళనలు తీవ్రమయ్యాయి. ఆ ప్రభావం ఆసియా, యూరప్, అమెరికా మార్కెట్లపై తీవ్రంగా పడింది. విదేశీ మార్కెట్లు పతనం కావడంతో దేశీయ మార్కెట్లలోనూ ఆ భయం స్పష్టంగా కనిపించింది.

### ఆకాశాన్ని తాకుతున్న ముడిచమురు ధరలు

యుద్ధం కారణంగా గల్ఫ్ ప్రాంతం నుంచి చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్న భయంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు మండిపోతున్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా బ్యారెల్‌కు 115 డాలర్లు దాటేసింది. మన దేశం ఎక్కువగా చమురు దిగుమతులపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో.. ఈ ధరల పెరుగుదల దేశ ఆర్థిక వ్యవస్థకు, ద్రవ్యోల్బణానికి తీవ్ర ముప్పుగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### చారిత్రక కనిష్టానికి రూపాయి.. పరుగుపెడుతున్న విదేశీ నిధులు

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చరిత్రలో తొలిసారిగా 95 మార్కును దాటేసింది. ఒకే రోజు భారీగా పతనం చెంది 95.23 స్థాయికి పడిపోయింది. రూపాయి పతనం, ముడిచమురు ధరల పెరుగుదల కారణంగా విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు మన మార్కెట్ల నుంచి తమ నిధులను భారీగా వెనక్కి తీసుకుంటున్నారు. క్రితం సెషన్‌లో ఒక్కరోజే వీరు 4367 కోట్ల రూపాయల విలువైన షేర్లను విక్రయించారు. ఈ నెలలో రికార్డు స్థాయిలో విదేశీ నిధులు వెనక్కి వెళ్లడం మార్కెట్లను కుంగదీస్తోంది.

### ఆర్బీఐ నిర్ణయంతో కుప్పకూలిన బ్యాంకింగ్ షేర్లు

దేశీయ విదేశీ మారకద్రవ్య మార్కెట్లో బ్యాంకుల నికర ఓపెన్ పొజిషన్ల పరిమితిని 100 మిలియన్ డాలర్లకు పరిమితం చేస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తీసుకున్న తాజా నిర్ణయం బ్యాంకింగ్ రంగంపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ నిర్ణయంతో బ్యాంకులు తమ వద్ద ఉన్న డాలర్లను విక్రయించాల్సి రావడం వల్ల ఆ రంగం షేర్లలో భారీ అమ్మకాలు చోటుచేసుకున్నాయి. నిఫ్టీ బ్యాంక్ సూచీ దాదాపు 3.82 శాతం పతనం కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

### ఆవిరైన లక్షల కోట్ల సంపద

సోమవారం నాటి భారీ పతనంతో మదుపర్ల సంపద ఆవిరైపోయింది. బీఎస్ఈలో నమోదైన కంపెనీల మొత్తం మార్కెట్ విలువ ఒక్కరోజే దాదాపు 9 లక్షల కోట్ల రూపాయల మేర కరిగిపోయింది. గత రెండు సెషన్లను పరిగణనలోకి తీసుకుంటే ఏకంగా 18 లక్షల కోట్ల రూపాయల సంపద తుడిచిపెట్టుకుపోయింది. చిన్న, మధ్య తరహా షేర్లలోనూ తీవ్ర అమ్మకాల ఒత్తిడి కనిపించింది. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 2.5 శాతానికి పైగా నష్టపోయాయి. భవిష్యత్తులో యుద్ధ వాతావరణం సద్దుమణిగి, ముడిచమురు ధరలు అదుపులోకి వస్తే తప్ప మార్కెట్లు కోలుకునే పరిస్థితి కనిపించడం లేదని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. అప్పటివరకు మదుపర్లు ఆచితూచి అడుగువేయాలని సూచిస్తున్నారు.



# పసిడికి బ్రేక్.. వెండి స్థిరం!

**కొద్దిగా తగ్గిన బంగారం ధరలు.. కేజీ వెండి 2,50,000**

**హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ 1,47,280**

- యుద్ధ భయాలు, అంతర్జాతీయ పరిణామాలే అమాంతం పెరుగుదలకు కారణం
- పెట్టుబడిదారుల్లో తీవ్ర ఆందోళన

బిజినెస్ డెస్క్ - మనసులో మాట

గత కొన్ని రోజులుగా చుక్కలు చూపిస్తున్న పసిడి ధరలు సోమవారం కాస్త శాంతించాయి. రికార్డు స్థాయిల నుంచి స్వల్పంగా కిందికి దిగివచ్చాయి. అటు వెండి ధరల్లో పెద్దగా మార్పులు నమోదు కాలేదు. అంతర్జాతీయంగా నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతపై నెలకొన్న సందిగ్ధత దేశీయ మార్కెట్లలో బంగారం, వెండి ధరల్లో తీవ్ర ఒడిదొడుకులకు దారితీస్తున్నాయి. ముడిచమురు ధరల పెరుగుదల, డాలర్ బలపడటంతో మదుపర్లు ఆచితూచి అడుగులేస్తున్నారు.

### హైదరాబాద్‌లో ధరలు ఇవే..

స్థానిక హైదరాబాద్ మార్కెట్లో సోమవారం బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 1 గ్రాము ధర 81 రూపాయలు తగ్గి 14,728 వద్దకు చేరుకుంది. దీంతో 10 గ్రాముల ధర 1,47,280 పలికింది. ఆభరణాల తయారీకి వాడే 22 క్యారెట్ల బంగారం 1 గ్రాము ధర 75 రూపాయలు తగ్గి 13,500 కు చేరింది. 10 గ్రాముల ధర 1,35,000 వద్ద నమోదైంది. అలాగే 18 క్యారెట్ల బంగారం 1 గ్రాము ధర 11,046 వద్ద కొనసాగుతోంది. మరోవైపు వెండి ధరల్లో ఎలాంటి మార్పు కనిపించలేదు. 1 కిలో వెండి ధర 2,50,000 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. 1 గ్రాము వెండి 250 రూపాయలు, 10 గ్రాముల వెండి 2,500 పలుకుతోంది.

### మార్చి నెలలో రికార్డుల మోత..

ఈ మార్చి నెలలో పసిడి, వెండి ధరలు మునుపెన్నడూ లేని విధంగా చారిత్రక గరిష్టాలను తాకాయి. నెల ప్రారంభంలో 24 క్యారెట్ల బంగారం 1 గ్రాము ఏకంగా 17,308 వద్ద జీవితకాల గరిష్టాన్ని నమోదు చేసింది. వెండి కూడా ఏకంగా 1 కిలో 3,15,000 రూపాయల స్థాయికి చేరి అందరినీ కంగుతినిపించింది. ఆ తర్వాత కొద్దిరోజులుగా క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. అయినప్పటికీ సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు బంగారం కొనాలంటేనే భయపడే స్థాయిలో ధరలు కొనసాగుతుండటం గమనార్హం.

### ధరల హెచ్చుతగ్గులకు ప్రధాన కారణాలివే..

బంగారం, వెండి ధరలు ఇంతలా హెచ్చుతగ్గులకు లోనుకావడానికి ప్రధానంగా అంతర్జాతీయ పరిణామాలే కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు:** అమెరికా, ఇరాన్ మధ్య ముదురుతున్న యుద్ధ వాతావరణం ఇన్వెస్టర్లను భయపెడుతోంది. ఇలాంటి సంక్షోభ సమయాల్లో షేర్ల కన్నా బంగారాన్నే సురక్షితమైన పెట్టుబడిగా భావించి కొనుగోళ్లు పెంచుతారు. దీనివల్ల మధ్యలో ధరలు అమాంతం పెరిగాయి.

**మండిపోతున్న క్రూడాయిల్:** గల్ఫ్ ప్రాంతంలో యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 115 డాలర్లు దాటింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం మళ్లీ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**వడ్డీ రేట్ల తగ్గింపుపై సందిగ్ధత:** ద్రవ్యోల్బణం భయాలతో అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఇప్పట్లో తగ్గించే అవకాశం లేదన్న వార్తలు వస్తున్నాయి. వడ్డీ రేట్లు తగ్గితే బంగారం ధరలు పెరుగుతాయి. కానీ రేట్లు అలాగే ఉంచుతారన్న అంచనాలతో డాలర్ ఇండెక్స్ బలపడింది. ఫలితంగా బంగారం, వెండి ధరలు గరిష్టాల నుంచి కాస్త కిందకు దిగొచ్చాయి.

భవిష్యత్తులో యుద్ధ వాతావరణం మరింత ముదిరితే పసిడి ధరలు మళ్లీ రికార్డులను బద్దలు కొట్టే ప్రమాదం లేకపోలేదని బులియన్ మార్కెట్ పండితులు అంచనా వేస్తున్నారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో ఈ ధరల పెరుగుదల సామాన్యులకు తీవ్ర భారంగా మారుతోంది.

# మీ డేటా భద్రమేనా?

## స్మార్ట్ యుగంలో పొంచి ఉన్న డేటా గల్లంతు ముప్పు



## '3-2-1' ఫార్ములా పాటిస్తే మేలు

- ఏప్రిల్ ఫూల్ కాకముందే మేల్కోవాలన్నదే ప్రధాన ఉద్దేశం
- సమాచార భద్రతపై ప్రత్యేక కథనం
- నేడే ప్రపంచ బ్యాకప్ దినోత్సవం!

ఫీచర్స్ డెస్క్ - మనసులో మాట

ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరి జీవితం స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్ల చుట్టూనే తిరుగుతోంది. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు ఎన్నో ఫొటోలు, వీడియోలు, ముఖ్యమైన పత్రాలను డిజిటల్ రూపంలోనే దాచుకుంటున్నాం. ఒక్కసారి ఊహించుకోండి.. ఫోన్ నీళ్లలో పడిపోయినా, ల్యాప్‌టాప్ పాడైపోయినా అందులో ఉన్న అమూల్యమైన జ్ఞాపకాలు, అత్యవసర డాక్యుమెంట్ల పరిస్థితి ఏంటి? క్షణాల్లో జీవితకాలపు డేటా ఆవిరైపోతుంది. ఇలాంటి విపత్తుల నుంచి ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఏటా మార్చి 31న 'ప్రపంచ బ్యాకప్ దినోత్సవం' నిర్వహిస్తున్నారు.

### ఏప్రిల్ ఫూల్స్ డేకు ముందు రోజే ఎందుకు?

ఈ దినోత్సవాన్ని సరిగ్గా ఏప్రిల్ 1కి ఒక్క రోజు ముందు జరుపుకోవడం వెనుక ఒక ఆసక్తికరమైన కారణం ఉంది. ఏప్రిల్ 1న అందరూ ఫూల్స్ డే జరుపుకుంటారు. తమ డేటాను పోగొట్టుకుని ఎవరూ ఏప్రిల్ ఫూల్స్ కాకూడదన్నదే మార్చి 31న ఈ రోజును జరుపుకోవడంలోని అసలు ఉద్దేశం. 2011లో ఇంటర్నెట్ వేదికగా కొందరు టెక్నాలజీ నిపుణులు చర్చించుకుంటున్నప్పుడు ఈ ఆలోచన పుట్టింది. అప్పటినుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా దీనిని ప్రత్యేకంగా పాటిస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ల వాడకం విపరీతంగా పెరిగిన మన దేశంలో దీని ఆవశ్యకత ఇప్పుడు ఎంతైనా ఉంది.

### డేటా ఎలా గల్లంతవుతుంది?

మన డేటా పోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. పొరపాటున డిలీట్ బటన్ నొక్కడం, మొబైల్ ఫోన్లు చోరీకి గురికావడం, వైరస్ దాడులు, సైబర్ నేరగాళ్లు చేసే ర్యాన్సమ్‌వేర్ దాడులు ప్రధాన కారణాలు. ప్రతి నిమిషానికి ప్రపంచవ్యాప్తంగా సుమారు 113 మొబైల్ ఫోన్లు చోరీకి గురవుతున్నాయన్నది ఒక అంచనా. సర్వేల ప్రకారం 30 శాతం మంది ప్రజలు తమ జీవితంలో ఒక్కసారి కూడా తమ డేటాను బ్యాకప్ చేసుకోలేదని తేలింది. హార్డ్ డిస్క్ క్రాష్ అవ్వడం వల్ల ఏళ్ల తరబడి కష్టపడి చేసిన ఆఫీసు ప్రాజెక్టులు సైతం కనుమరుగైపోతున్నాయి.

### జ్ఞాపకాలను కాపాడుకుందాం..

గతంలో ఫొటో ఆల్బమ్స్, డైరీలు ఉండేవి. ఇప్పుడు అన్నీ మొబైల్ స్క్రీన్ పైనే కనిపిస్తున్నాయి. ఒక చిన్న పొరపాటు మీ పదేళ్ల జ్ఞాపకాలను తుడిచేస్తుంది. అందుకే ప్రతిరోజూ లేదా కనీసం ప్రతి వారమైనా ఫోన్‌లో ఉన్న డేటాను సురక్షితమైన చోట భద్రపరుచుకోవాలి. మీ ల్యాప్‌టాప్‌లో ఆటోమేటిక్ బ్యాకప్ ఆప్షన్ ఆన్ చేసి పెట్టుకోవడం ఉత్తమం. ఇంకెందుకు ఆలస్యం.. ఏప్రిల్ ఫూల్ కాకముందే, ఈ రోజే మీ డేటాను సురక్షిత ప్రాంతానికి మార్చుకోండి

### పాటించాల్సిన '3-2-1' ఫార్ములా ఇదే..

డేటా భద్రత అనగానే చాలామందికి ఒకటే సందేహం వస్తుంది. దీన్ని ఎలా భద్రపరుచుకోవాలి? టెక్నాలజీ నిపుణులు దీనికోసం '3-2-1' అనే అద్భుతమైన ఫార్ములాను సూచిస్తున్నారు.

**3 కాపీలు:** మీ ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పుడూ కనీసం 3 కాపీలుగా దాచుకోవాలి. (ఒకటి ఒరిజినల్, మరో 2 బ్యాకప్ కాపీలు).

**2 వేర్వేరు సాధనాలు:** ఈ కాపీలను ఒకే చోట కాకుండా 2 వేర్వేరు స్టోరేజ్ సాధనాల్లో భద్రపరచాలి. అంటే పెన్ డ్రైవ్, ఎక్స్‌టర్నల్ హార్డ్ డిస్క్ లాంటివి వాడాలి.

**1 ఆన్‌లైన్ స్టోరేజ్:** ఒక కాపీని కచ్చితంగా ఇంటికి దూరంగా, అంటే క్లౌడ్ స్టోరేజ్‌లో (గూగుల్ డ్రైవ్, వన్ డ్రైవ్, ఐక్లౌడ్ లాంటివి) దాచుకోవాలి. దీనివల్ల ఇంట్లో దొంగతనం జరిగినా, అగ్నిప్రమాదం జరిగినా డేటా భద్రంగా ఉంటుంది.

# గుర్తింపు కోసం పోరాటం!

## సమానత్వమే వారి లక్ష్యం..

### నేడు అంతర్జాతీయ ట్రాన్స్‌జెండర్ల గుర్తింపు దినోత్సవం

- చట్టాలు ఉన్నా.. ఆచరణలో ఆమడదూరంలో హక్కులు
- అవమానాలను దాటి అన్ని రంగాల్లో ఎదుగుతున్న వైనం
- కుటుంబాల మద్దతు, ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతో అవసరం

ఫీచర్స్ డెస్క్ - మనసులో మాట

ప్రకృతి సృష్టించిన ప్రతి జీవికి బతికే హక్కు ఉంది. కానీ, పుట్టుకతో వచ్చిన సహజమైన శారీరక, మానసిక మార్పుల వల్ల సమాజంలో ఒక వర్గం తీవ్ర వివక్షను ఎదుర్కొంటోంది. వారే ట్రాన్స్‌జెండర్లు. సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు కోసం, ఆత్మగౌరవంతో బతకడం కోసం వారు చేస్తున్న పోరాటం అంతాఇంతా కాదు. వారి ఉనికిని గుర్తిస్తూ, వారు సాధించిన విజయాలను గౌరవిస్తూ ప్రతి ఏటా మార్చి 31న 'అంతర్జాతీయ ట్రాన్స్‌జెండర్ల గుర్తింపు దినోత్సవం' జరుపుకుంటారు.

### ఈ దినోత్సవం ఎలా మొదలైందంటే..

చాలా ఏళ్ల పాటు ట్రాన్స్‌జెండర్ల సంస్మరణ దినోత్సవాన్ని మాత్రమే పాటించేవారు. అంటే హింసకు గురై మరణించిన వారిని గుర్తుచేసుకుంటూ ఆ రోజును గడిపేవారు. కానీ, బతికి ఉన్న వారి జీవితాలను, వారు సాధిస్తున్న విజయాలను వేడుకగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో 2009లో అమెరికాకు చెందిన ట్రాన్స్‌జెండర్ హక్కుల కార్యకర్త రాచెల్ క్రాండల్ ఈ దినోత్సవానికి శ్రీకారం చుట్టారు. అప్పటినుంచి ప్రపంచవ్యాప్తంగా మార్చి 31ని వారికి గుర్తింపునిచ్చే ప్రత్యేకమైన రోజుగా పాటిస్తున్నారు.

### సమాజంలో చీకటి బతుకులు..

ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొనే ప్రధాన సమస్య వారి సొంత ఇంటి నుంచే మొదలవుతుంది. తమ బిడ్డల్లో మార్పులను గమనించిన తల్లిదండ్రులు.. పరువు పోతుందన్న భయంతో వారిని ఇంట్లోంచి గెంటేస్తున్నారు. దీంతో చిన్న వయసులోనే వారు వీధుల పాలవుతున్నారు. బడుల్లో తోటి విద్యార్థుల హేళన తట్టుకోలేక చదువుకు దూరమవుతున్నారు. అద్దెకు ఇల్లు దొరకక, సరైన ఉద్యోగ అవకాశాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బతుకుదెరువు కోసం కొందరు బిక్షాటన చేస్తూ.. కొందరు వ్యభిచార కూపంలో కూరుకుపోతున్నారు. అత్యవసర వైద్యం కోసం ఆస్పత్రులకు వెళ్లినా అక్కడ వారికి అవమానాలే ఎదురవుతున్నాయి.

### చట్టాలు చెబుతున్నదేంటి?

మన దేశంలో 2014 ఏప్రిల్ 15న సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చింది. ట్రాన్స్‌జెండర్లను 'మూడవ లింగం' (థర్డ్ జెండర్)గా అధికారికంగా గుర్తించింది. పౌరులందరికీ వర్తించే ప్రాథమిక హక్కులు వారికీ వర్తిస్తాయని స్పష్టం చేసింది. విద్యాసంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆ తర్వాత 2019లో పార్లమెంట్ 'ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ చట్టం' తీసుకువచ్చింది. ఈ చట్టాల ప్రకారం వారికి విద్య, ఉద్యోగం, వైద్యం లాంటి రంగాల్లో సమాన అవకాశాలు దక్కాలి. కానీ వాస్తవ పరిస్థితుల్లో ఈ చట్టాల అమలు నత్తనడకన సాగుతోంది.

### మారుతున్న కాలం.. సాధిస్తున్న విజయాలు..

ఎన్ని అడ్డంకులు ఎదురైనా.. ఎందరు అవమానించినా కొందరు ట్రాన్స్‌జెండర్లు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారు. తమ సత్తా ఏంటో ప్రపంచానికి చాటిచెబుతున్నారు. కష్టపడి చదువుకుని పోలీస్ ఆఫీసర్లుగా, డాక్టర్లుగా, న్యాయవాదులుగా, జర్నలిస్టులుగా ఉన్నత స్థానాల్లో స్థిరపడుతున్నారు. సామాజిక సేవలో ముందుంటూ, రాజకీయాల్లోనూ చురుగ్గా పాల్గొని ప్రజాప్రతినిధులుగా ఎన్నికవుతున్న వారు కూడా ఉన్నారు. తమలాంటి వారి అభ్యున్నతి కోసం ఎన్జీవోలు స్థాపిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

### తెలంగాణలో మారుతున్న ముఖచిత్రం..

ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో వారి కోసం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోంది. సమాజంలో వారికి గౌరవం దక్కేలా, ట్రాఫిక్ నిర్వహణలో సహాయకులుగా నియమించి సరికొత్త ఉపాధి అవకాశాలు కల్పించింది. వారి ప్రత్యేక ఆరోగ్య అవసరాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో 'మైత్రి క్లినిక్స్' ఏర్పాటు చేసింది. వారు సొంతంగా వ్యాపారాలు చేసుకుని, ఆర్థికంగా స్థిరపడేందుకు 100 శాతం సబ్సిడీతో 75 వేల రూపాయల వరకు రుణాలు అందించే పథకాన్ని కూడా ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వారి కోసం ప్రత్యేకంగా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తోంది. ఇలాంటి అడుగులు వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయి.



### మారాల్సింది మనమే..

ట్రాన్స్‌జెండర్లు కూడా మన సమాజంలో ఒక భాగమే అన్న కనీస స్పృహ ప్రతి ఒక్కరిలో కలగాలి. వారిని హేళన చేయడం మాని, తోటి మనుషులుగా గౌరవించాలి. అన్నింటికంటే ముఖ్యంగా కుటుంబ సభ్యులు వారిని దూరం చేసుకోకుండా అక్కున చేర్చుకోవాలి. అప్పుడే వారు రోడ్ల మీదకు రాకుండా ఆత్మగౌరవంతో బతకగలుగుతారు. ప్రభుత్వాలు సైతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేసి, వారికి విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. అప్పుడే ఈ దినోత్సవానికి నిజమైన అర్థం పరమార్థం

ప్రపంచంలో అత్యంత అందమైన నగరాల్లో పారిస్ ముందు వరుసలో ఉంటుంది. పారిస్ అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది 'ఈఫిల్ టవర్'. ప్రేమకు, కళలకు, అద్భుతమైన ఇంజనీరింగ్ నైపుణ్యానికి అది ఒక నిలువెత్తు నిదర్శనం. ఆకాశాన్ని తాకేలా గర్వంగా తలెత్తుకుని నిలబడిన ఆ ఇనుప కట్టడం వెనుక ఎంతో ఆసక్తికరమైన చరిత్ర దాగి ఉంది. 1889 మార్చి 31న ఈ టవర్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఆ చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఏటా మార్చి 31న 'ఈఫిల్ టవర్ దినోత్సవం' జరుపుకుంటారు.

# పారిస్ అందం.. అద్భుత కట్టడం!

- విమర్శల నుంచి ప్రపంచ అద్భుతంగా ఎదిగిన తీరు
- కూల్చేయాలనుకున్న టవర్.. ఇప్పుడు ఫ్రాన్స్ తలమానికం
- ఇనుప రాక్షసుడిలా ఉందన్న నోళ్లే ఇప్పుడు కీర్తిస్తున్నాయి

ఫీచర్స్ డెస్క్ - మనసులో మాట

ఫ్రెంచ్ విప్లవం జరిగి 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 1889లో పారిస్‌లో ఒక భారీ ప్రపంచ ప్రదర్శనను నిర్వహించారు. ఆ ప్రదర్శనకు వచ్చే సందర్శకులను ఆకట్టుకునేలా ఒక భారీ కట్టడాన్ని నిర్మించాలని ఫ్రాన్స్ ప్రభుత్వం భావించింది. దీనికోసం ప్రముఖ ఇంజనీర్ గుస్టావ్ ఈఫిల్ ఒక అద్భుతమైన డిజైన్‌ను రూపొందించారు. ఆయన పేరు మీదుగానే దీనికి ఈఫిల్ టవర్ అని పేరు పెట్టారు. 1887 జనవరి 26న దీని నిర్మాణ పనులు మొదలయ్యాయి. పగలూ రాత్రీ వందలాది మంది కార్మికులు కష్టపడి పని చేశారు. సరిగ్గా 2 ఏళ్ల 2 నెలల 5 రోజుల్లో.. అంటే 1889 మార్చి 31 నాటికి ఈ అద్భుత కట్టడాన్ని పూర్తి చేశారు.

### విమర్శల నుంచి ఖ్యాతి దాకా..

ఇప్పుడు ప్రపంచమంతా ఈ టవర్‌ను చూసి ఆశ్చర్యపోతోంది. కానీ అది నిర్మిస్తున్న తొలి రోజుల్లో అక్కడి కళాకారులు, మేధావుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ అందమైన నగరంలో ఇలాంటి ఒక భారీ ఇనుప రాక్షసుడు దేనికంటూ నానా మాటలు అన్నారు. ఈ కట్టడం వల్ల నగర సౌందర్యం దెబ్బతింటుందని ఆందోళనలు చేశారు. మొదట్లో ఈ టవర్‌కు కేవలం 20 ఏళ్ల పాటు మాత్రమే అనుమతి ఇచ్చారు. 1909లో దీన్ని పూర్తిగా కూల్చేయాలని ప్రభుత్వం అప్పట్లో ఒక నిర్ణయానికి వచ్చింది.

### కూల్చివేత నుంచి ఎలా బయటపడిందంటే..

20 ఏళ్ల గడువు ముగియడంతో దీన్ని తొలగించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అయితే ఈ టవర్ సృష్టికర్త గుస్టావ్ ఈఫిల్ చాలా తెలివిగా దాని పైభాగంలో ఒక రేడియో యాంటెన్నాను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొద్దిరోజులకే మొదటి ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆ సమయంలో సైన్యానికి రేడియో సందేశాలు పంపేందుకు, శత్రువుల కదలికలను పసిగట్టేందుకు ఈ టవర్ పైనున్న యాంటెన్నా చాలా కీలకంగా మారింది. అలా సైనిక అవసరాలకు ఎంతగానో ఉపయోగపడటంతో దీన్ని కూల్చేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.



### ఇంజనీరింగ్ అద్భుతం..

ఈ టవర్ నిర్మాణంలో 18000 ఇనుప భాగాలను వాడారు. వాటిని కలపడానికి ఏకంగా 25 లక్షల రివెట్లను ఉపయోగించారు. ప్రస్తుతం ఈ టవర్ ఎత్తు 330 మీటర్లు. ఏటా ఈ టవర్‌ను చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి 70 లక్షల మందికి పైగా పర్యాటకులు వస్తుంటారు. రాత్రి వేళల్లో వేలాది విద్యుద్దీపాల వెలుగుల్లో ఈఫిల్ టవర్ మెరిసిపోతూ సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తుంది. ప్రారంభంలో విమర్శలు ఎదుర్కొన్న ఈ కట్టడం.. నేడు ఫ్రాన్స్ దేశానికే ప్రపంచవ్యాప్తంగా అపారమైన కీర్తిని తెచ్చిపెడుతోంది.




# గర్ల్ ఫ్రెండ్‌కు భారీ గిఫ్ట్

## మహికా శర్మకు 1.7 కోట్ల లగ్జరీ కారు గిఫ్ట్ ఇచ్చిన హార్దిక్ పాండ్యా!

**ముంబై:** టీమ్ ఇండియా స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా మరోసారి వార్తల్లో నిలిచారు. తన విలాసవంతమైన జీవనశైలితో ఎప్పుడూ అందరి దృష్టిని ఆకర్షించే పాండ్యా, తాజాగా తన గర్ల్‌ఫ్రెండ్ మహికా శర్మకు అత్యంత ఖరీదైన కానుకను అందజేశారు. సుమారు రూ. 1.7 కోట్ల విలువైన మెర్సిడెస్ బెంజ్ వీ-క్లాస్ లగ్జరీ కారును ఆమెకు బహుమతిగా ఇచ్చి సర్‌ప్రైజ్ చేశారు. ఇటీవలే రూ. 12 కోట్ల విలువైన అల్ట్రా లగ్జరీ ఫెరారీ కారును సొంతం చేసుకున్న పాండ్యా, తక్కువ వ్యవధిలోనే ఈ ఖరీదైన గిఫ్ట్ ఇవ్వడం విశేషం. కొత్త కారుతో పాండ్యా-మహి కా దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలను చూసిన అభిమానులు రకరకాలుగా స్పందిస్తున్నారు. మరోవైపు, ఐపీఎల్‌లోనూ హార్దిక్ జోరు కొనసాగిస్తున్నారు. ఆదివారం వాంఖడే స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత పోరులో హార్దిక్ సారథ్యంలోని ముంబై ఇండియన్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్‌పై ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అటు మైదానంలో విజయాలు, ఇటు వ్యక్తిగత జీవితంలో లగ్జరీ గిఫ్ట్‌లతో హార్దిక్ పాండ్యా సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తున్నారు.

# సీఎస్‌కేకు షాక్!

## బర్సపారలో రాయల్స్ హవా..

### వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీ..

### 8 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ఘన విజయం.







**గౌహతి:** లోని బర్సపార స్టేడియంలో మార్చి 30న జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీ (కేవలం 17 బంతుల్లో 52 పరుగులు) ఈ మ్యాచ్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విజయం రాయల్స్ కు పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మెరుగుపరచుకోవడంలో సహాయపడగా.. సీఎస్ కేకు ఈ ఓటమి ఒక పెద్ద హెచ్చరికగా మారింది.

### సీఎస్ కే బ్యాటింగ్ వైఫల్యం.. జేమీ ఓవర్టన్ ఒంటరి పోరాటం

టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ భారీ స్కోరు సాధించడంలో విఫలమైంది. మొదటి ఓవర్ నుండే రాయల్స్ బౌలర్లు తమ దూకుడును ప్రదర్శించి సీఎస్ కే వికెట్లను వెంటవెంటనే పడగొట్టారు. జేమీ ఓవర్టన్ ఒక చివరన పోరాడి 43 (36 బంతుల్లో) పరుగులు చేసి సీఎస్ కేకు కొంత గౌరవప్రదమైన స్కోరు అందించారు. కానీ ఇతర బ్యాటర్ల నుండి ఆయనకు సరైన మద్దతు లభించలేదు. కార్తీక్ శర్మ (18), సర్ఫరాజ్ ఖాన్ (17) కొంతవరకు ప్రయత్నించారు. రవీంద్ర జడేజా రాయల్స్ తరపున ఆడటం ఈ మ్యాచ్ లో అత్యంత ఆసక్తికరమైన అంశం. జడేజా రాయల్స్ తరపున బౌలింగ్ చేసి కీలకమైన 2 వికెట్లు (2/18, 3 ఓవర్లలో) పడగొట్టారు. జోఫ్రా ఆర్చర్ (2/19), నంద్రే బర్గర్ (2/26), అన్షుల్ కాంబోజ్ (2/27) కూడా రెండు వికెట్లు చొప్పున పడగొట్టి సీఎస్ కేకు భారీ షాక్ ఇచ్చారు. ఫలితంగా సీఎస్ కే 19.4 ఓవర్లలో కేవలం 127 పరుగులకే ఆలౌట్ అయింది.



### రాయల్స్ విధ్వంసం.. వైభవ్ సూర్యవంశీ తుఫాను ఇన్నింగ్స్

128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి రాజస్థాన్ రాయల్స్ బరిలోకి దిగింది. వారు లక్ష్య ఛేదనను ఒక సాధారణ వ్యవహారంగా మార్చేశారు. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మొదటి బంతి నుండి సీఎస్ కే బౌలర్లకు చుక్కలు చూపించారు. కేవలం 17 బంతుల్లోనే 52 పరుగులు చేసి విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. ఈ యువ ఆటగాడి దూకుడు, షాట్ ఎంపిక చాలా అద్భుతంగా ఉన్నాయి. అతని పేలుడు ఆరంభం రాయల్స్ కు విజయానికి మంచి పునాది వేసింది. సూర్యవంశీ అవుట్ అయిన తర్వాత యశస్వి జైస్వాల్ సంయమనంతో బ్యాటింగ్ చేశారు. ఆయన 38 (36 బంతుల్లో) పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. ధ్రువ్ జురెల్ కూడా 18 (9 బంతుల్లో) పరుగులు చేశారు. ధ్రువ్ జురెల్ అవుట్ అయ్యాక జైస్వాల్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్ ను సురక్షితంగా ముగించారు. రాయల్స్ కేవలం 12.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసి విజయం సాధించింది. వారు 47 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్ ను ముగించారు.



### టాస్ నిర్ణయం సరైంది

ఈ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నారు. బర్సపార పిచ్ సాధారణంగా భారీ స్కోర్లకు అనుకూలిస్తుంది. కానీ ఇక్కడ రాయల్స్ బౌలర్లు మొదటి ఓవర్ నుండే ఒత్తిడిని పెంచి సీఎస్ కే బ్యాటర్లను నియంత్రించడంలో విజయం సాధించారు. జోఫ్రా ఆర్చర్, నంద్రే బర్గర్, అన్షుల్ కాంబోజ్‌తో కూడిన పేస్ దళం, రవీంద్ర జడేజా, జూరెల్ ల స్పిన్ దాడి సీఎస్‌కేకు పెద్ద సమస్యగా మారింది. ఈ పిచ్ పై స్కోర్ తక్కువగా ఉన్నప్పటికీ బౌలర్లకు కొంతవరకు సహకారం లభించినట్లుంది.

# సబలెంకా సన్‌షైన్ డబుల్

## మియామి ఓపెన్ టైటిల్ కైవసం

**మియామి (యూఎస్ఏ) :** టాప్ సీడ్ అరీనా సబలెంకా ఖాతాలో మరో ఘనత. ఇటీవలే ఇండియన్ వెల్స్ గెలిచిన ఈ బెలారస్ బామ.. తాజాగా ఆదివారం ముగిసిన మియామి ఓపెన్‌లోనూ మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుని 'సన్‌షైన్ డబుల్' సాధించింది. ఫైనల్‌లో సబలెంకా.. 6-2, 4-6, 6-3తో నాలుగో సీడ్ కోకో గాఫ్ (యూఎస్ఏ)ను చిత్తుచేసింది. టెన్నిస్‌లో గ్రాండ్‌స్లామ్ ఈవెంట్స్ తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ టోర్నీల (ఇండియానా వెల్స్, మియామి ఓపెన్)ను ఒకే సీజన్‌లో గెలిచిన ప్లేయర్లకు సన్‌షైన్ డబుల్ గెలిచిన ఆటగాళ్లుగా గుర్తింపు దక్కుతుంది. 2022లో పోలండ్ అమ్మాయి ఇగా స్వియాటెక్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి ప్లేయర్ (మొత్తంగా ఐదో) క్రీడాకారిణీగా రికార్డులకెక్కింది.



# డబ్ల్యూటీటీ కంటెండర్ ట్యూనిషియా

## రన్నరప్‌గా మనూష్-దివ్య జోడీ..

## పురుషుల డబుల్స్ ఫైనల్లో మనూష్-హర్మీత్!




**ఢిల్లీ:** ట్యూనిషియా వేదికగా జరుగుతున్న వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) కంటెండర్ ట్యూనిస్-2026 టోర్నీలో భారత ప్యాడ్లర్లు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నారు. ఆదివారం జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్స్‌లో భారత అగ్రశ్రేణి జోడీ మనూష్ షా, దివ్య చిటాలె పోరాడి ఓడి రన్నరప్‌గా నిలిచారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ తుది పోరులో స్పెయిన్‌కు చెందిన అల్వారో రుబెల్స్, మరియా షావో జోడీ 3-1 (11-9, 11-13, 12-10, 11-5) తేడాతో విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. తొలి గేమ్ కోల్పోయిన తర్వాత రెండో గేమ్‌లో అద్భుతంగా పుంజుకున్న భారత ద్వయం స్కోరును సమం చేసినప్పటికీ, నిర్ణయాత్మక మూడో గేమ్‌లో పాయింట్ల వేటలో వెనుకబడి రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ఏడాది ఇప్పటికే మస్కట్ కంటెండర్ టైటిల్ గెలిచిన మనూష్-దివ్య జోడీకి ఇది మరో మెరుగైన ఫలితం.

### పురుషుల డబుల్స్‌లో టైటిల్ వేట:

మరోవైపు పురుషుల డబుల్స్‌లో మనూష్ షా, హర్మీత్ దేశాయ్ జోడీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. శనివారం రాత్రి జరిగిన సెమీఫైనల్‌లో భారత జోడీల మధ్య హోరాహోరీ పోరు సాగింది. ఇందులో రెండో సీడ్ మనూష్-హర్మీత్ ద్వయం 3-2 (9-11, 5-11, 11-7, 11-5, 11-8) తేడాతో భారత్‌కే చెందిన స్నేహిత్-ఆకాష్ జోడీపై అద్భుతమైన 'కమ్ బ్యాక్' విజయాన్ని నమోదు చేసింది. తొలి రెండు గేమ్‌లు కోల్పోయినప్పటికీ, పట్టువదలని విక్రమార్కుల్లా వరుసగా మూడు గేమ్‌లు గెలిచి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఫైనల్స్‌లో ఫ్రాన్స్‌కు చెందిన ఫ్లోరియన్ బౌరాసాడ్, ఎస్టెబన్ డోర్ జోడీతో వీరు తలపడ్డారు.

# ప్రజ్ఞానంద బోణీ..

## అనీశ్ గిరిపై విజయం

**సైప్రస్ :** ప్రతిష్టాత్మక క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో భారత యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద అదిరిపోయే బోణీ కొట్టాడు. ఆదివారం జరిగిన ఓపెన్ కేటగిరీ తొలి పోరులో ప్రజ్ఞానంద 1-0 తేడాతో నెదర్లాండ్స్ జీఎం అనీశ్ గిరిపై అద్భుత విజయం సాధించాడు. తన కంటే మెరుగైన ర్యాంక్‌లో ఉన్న గిరిపై ప్రజ్ఞానంద తనదైన ఆధిపత్యం ప్రదర్శించాడు. గేమ్‌లో ఒక దశలో గిరి ఆధిక్యం కనబరిచినా అతను చేసిన తప్పిదాన్ని అనుకూలంగా మలుచుకున్న ప్రజ్ఞానంద విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు మహిళల కేటగిరీలో దివ్యాదేశ్‌ముఖ్..అన్నా ముజుచిక్‌తో గేమ్ డ్రా చేసుకోగా, వైశాలి రాంబాబు, బిబిసారా అసబుయేయా మధ్య గేమ్ డ్రాగా ముగిసింది.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## సితార ఎంటర్‌టైనర్‌లో నితిన్

చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న టాలీవుడ్ యంగ్ హీరోల్లో ఒకరు నితిన్. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తున్న నితిన్ తాజాగా కొత్త ప్రాజెక్టును రివీల్ చేశాడు. సోమవారం నితిన్ కు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ కొత్త సినిమాను ప్రకటించారు. టాలీవుడ్ లీడింగ్ ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్ మెంట్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ప్రొడక్షన్ నంబర్ 43గా రాబోతున్న ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోయేది ఎవరనేది క్లారిటీ రావాల్సి ఉంది. స్టైలిష్ లుక్‌లో ఉన్న నితిన్ తాజా స్టిల్‌లో కనిపిస్తుండగా.. ఇంతకీ ఈ మూవీ ఎలాంటి స్టోరీతో రాబోతుంది. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరనే దానిపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. నితిన్ నటించిన ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, తమ్ముడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మూవీ లవర్స్‌ను నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో ఈ సారి ఎలాగైనా మంచి హిట్ కొట్టాలని చూస్తున్నాడు నితిన్. మరి నితిన్‌కు ఈ సినిమానైనా కలిసొస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్.



## చిరుతో మరోమారు బాబీ సినిమా

మన శంకర వరప్రసాద్ గారు అనే చిత్రంతో మంచి హిట్ కొట్టిన చిరంజీవి ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం తన కెరీర్‌లో 158వ చిత్రంగా రూపొందుతుంది. ఈ చిత్రాన్ని గతంలో 'వాల్తేరు వీరయ్య'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన దర్శకుడు కేఎస్ రవీంద్ర (బాబీ) తెరకెక్కిస్తున్నారు. ఈ హిట్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'వాల్తేరు వీరయ్య' తర్వాత బాబీ మెగాస్టార్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చూపించబోతున్నారని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.తాజా సమాచారం ప్రకారం, ఈ క్రేజీ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ 20, 2026 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. బెంగాల్ బ్యాక్‌డ్రాప్‌లో తండ్రీకూతుళ్ల భావోద్వేగాలతో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ కథను రూపొందించినట్లు సమాచారం. ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత భారీ బ్జడెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. టాలీవుడ్ మాత్రమే కాకుండా ఇతర ఇండస్ట్రీల నుంచి కూడా ప్రముఖ నటులను ఎంపిక చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.సినిమా కాస్టింగ్ విషయంలో కూడా ఆసక్తికర విషయాలు బయటకు వస్తున్నాయి. మెగాస్టార్‌కు భార్య పాత్రలో నేషనల్ అవార్డ్ విన్నర్ ప్రియమణి నటించనున్నట్లు తెలుస్తోంది. కూతురు పాత్రలో 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ ఎంపికైనట్లు సమాచారం.

## ప్రకాశ్‌రాజ్‌కు మాతృవియోగం

విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి సువర్ణలత (86) సోమవారం ఉదయం బెంగళూరులోని స్వగృహంలో కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆమె ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచారు. తల్లితో ఎంతో ఆత్మీయ అనుబంధం కలిగిన ప్రకాశ్ రాజ్, షూటింగ్‌లతో బిజీగా ఉన్నప్పటికీ తరచూ ఆమెను పరామర్శించేవారు. మరణవార్త తెలియగానే వెంటనే బెంగళూరుకు చేరుకున్న ఆయన, కుటుంబ సభ్యులతో కలిసి అంత్యక్రియల ఏర్పాట్లలో పాల్గొన్నారు. ఈ విషాద ఘటనపై పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ, 'ప్రకాశ్ రాజ్ గారి మాతృమూర్తి సువర్ణలత గారి మరణ వార్త తెలిసి తీవ్రంగా విచారించాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. ఈ దుఃఖ సమయంలో ప్రకాశ్ రాజ్ గారికి, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు. ప్రకాశ్ రాజ్ కుటుంబం ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొనాలని సినీ వర్గాలు, అభిమానులు కోరుకుంటున్నారు.





## సల్మాన్‌తో వంశీ పైడిపల్లి మూవీ

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌తోవంశీ పైడిపల్లి సినిమా చేయనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వెలువడింది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఇది రానున్నట్లు తెలుపుతూ ఓ ఫొటో షేర్ చేసింది. ఏప్రిల్ నుంచి దీని షూటింగ్ ప్రారంభం కానున్నట్లు వెల్లడించింది. ఇందులో హీరోయిన్‌గా నయనతారను ఎంపిక చేసినట్లు కూడా ఇటీవల వార్తలు వచ్చాయి. బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. త్వరలోనే నటీనటుల వివరాలు పంచుకోనున్నారు. 2027లో దీన్ని విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ 'మాతృభూమి'లో నటిస్తున్నారు. దీనితోపాటే వంశీ సినిమాను కూడా మొదలు పెట్టనున్నట్లు తెలుస్తోంది. భారీస్థాయిలో దీన్ని తెరకెక్కించనున్నారు. నిజానికి సల్మాన్‌కు మంచి హిట్ పడి చాలాకాలం అయింది. మరోవైపు వంశీ కూడా చివరిగా విజయ్ హీరోగా 'వారసుడు' రూపొందించారు. అది అనుకున్న స్థాయిలో అంచనాలను అందుకోలేకపోయింది. అప్పటినుంచి సల్మాన్ ప్రాజెక్ట్ పైనే వర్క్ చేశారు. దీంతో ఈ ప్రాజెక్ట్ ఇద్దరికీ కీలకంగా మారింది.



## ఓటీటీలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని

శివాజీ, లయ, రోహన్ నటించిన తాజా చిత్రం సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని. మార్చిలో థియేటర్‌లో విడుదలై నవ్వులు పంచిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఏప్రిల్ 3 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ నవ్వులు పూయించారు. శ్రీరామ్ (శివాజీ) నిజాయతీపరుడైన పంచాయతీ కార్యదర్శి. కొత్తకోట సమీపంలోని హార్స్‌లీహిల్స్‌లో భార్య ఉత్తర (లయ), కొడుకు బిట్టు అలియాస్ నితిన్ (రోహన్)తో కలిసి జీవిస్తుంటాడు. ఓ దీపావళి రోజున వాళ్ల ఇంటికి ఆ ఊరి ఎస్సై విక్రమ్ వాసుదేవ్ (ప్రిన్స్) వస్తాడు. అతనికి ఆడవాళ్ల పిచ్చి. అప్పటికే శ్రీరామ్‌తో ఓసారి గొడవ జరుగుతుంది. దీంతో అతనిపై పగ పెంచుకున్న విక్రమ్.. ఇంట్లో తను లేదని తెలిసి ఉత్తరపై అఘాయిత్యానికి ప్రయత్నిసాడు. కట్ చేస్తే.. అనూహ్యంగా శ్రీరామ్ కొడుకు చేతిలో ఆ ఎస్సై హత్యకు గురవుతాడు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్య కేసు నుంచి తన కుటుంబాన్ని కాపాడుకునేందుకు శ్రీరామ్ ఏం చేశాడు? రూ.కోటి డబ్బుతో ఉన్న తన గిఫ్ట్ బ్యాగ్ ఎత్తుకెళ్లారంటూ స్థానిక ఎమ్మెల్యే తిమ్మప్ప (శరత్ లోహితాశ్వ) గ్యాంగ్ శ్రీరామ్ వెంట పడటానికి కారణమేంటి? ఈ మొత్తం కథకు కానిస్టేబుల్ సుధీర్ (ధనరాజ్)కు ఉన్న సంబంధం ఏంటి? అన్నది చిత్ర కథ.

## రూ.1,365 కోట్లు సాధించిన ధురంధర్ 2

### దరుంధర్ చూసి పాఠాలు నేర్చుకోవాలన్న ఆర్జీవి

రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కిన దురంధర-2 చిత్రం తొలిరోజు నుంచే వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.1,365 కోట్లు తన ఖాతాలో వేసుకుంది. దీంతో మొదటిభాగం ఆల్‌టైమ్ కలెక్షన్ల రూ.1,307 కోట్లను ఈ సీక్వెల్ కేవలం 11 రోజుల్లోనే దాటేసింది. ఇకపోతే ఉలవురు ప్రముఖులు ఈ చిత్రాన్ని ప్రశంసిస్తూనే ఉన్నారు. తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి సోషల్ మీడియా వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిత్య ధర్ తెరకెక్కించిన తాజా చిత్రం 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనంపై స్పందిస్తూ.. చిత్ర పరిశ్రమలోని ప్రముఖుల మౌనాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సినిమా సాధించిన విజయం ఒక 'అణుబాంబు' లాంటిదని ఆయన అన్నారు. ఆదిత్య ధర్ చిత్ర పరిశ్రమ కింద ఒక అణుబాంబును పేల్చారు. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. మిగిలిన చిత్ర పరిశ్రమ అంతా మౌనం పాటిస్తోంది. 'ధురంధర్ 2' పేలుడు ధాటికి అందరూ అంతరిక్షంలోకి వెళ్లారేమో.. అందుకే వారి చప్పట్లు ఇక్కడికి వినిపించడం లేదు. బహుశా వారంతా ఇది కేవలం ప్రచారమే అని, త్వరలోనే తగ్గిపోతుందని తమలో తాము గుసగుసలాడుకుంటున్నారేమో. అలా అనుకుంటూ మళ్లీ పాత కాలపు మూస సినిమాలను తీయాలని చూస్తున్నారు. లేదా ఈ సినిమా అద్భుతమైన విజయాన్ని చూసి, తాము తీస్తున్న సినిమాలు దీని ముందు నిలవలేవని అనుకొని మౌనంగా ఉంటున్నారేమో అంటూ వ్యాఖ్యానించారు. కళ్ళెదుట డైనోసార్ లాంటి సినిమా నిలబడి నిప్పులు కురిపిస్తుంటే, దాని బాక్సాఫీస్ గర్జనతో భూమి కంపిస్తుంటే.. కళ్లు మూసుకోవడం సరైన పద్ధతి కాదు. నా సహచరులందరికీ నేను ఇచ్చే సలహా ఒక్కటే.. 'ధురంధర్ 2' సినిమాను ఒక పాఠంలా చదవండి. దీన్ని చూసి మీ చిత్రాల్లో మార్పులు చేసుకోండి' అని ఆర్జీవీ సలహా ఇచ్చారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861